

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి



మంగళవారం | 6-3-2018 | పేజీలు: 16 + 16 | వెల: రూ.5.00 | సంపుటి: 14 సంచిక: 235 | శ్రీహేవళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, పాల్గుణమాసం, బహుళపక్షం; తిథి: పంచమి రా. 12.58 తదుపరి షష్ఠి; నక్షత్రం: స్వాతి రా. 9.04 తదుపరి విశాఖ; వర్జ్యం: రా. 3.01-4.43; దుర్ముహూర్తం: ఉ. 8.56-9.43, రా. 10.21-11.08; అమృతఘడియలు: మ. 12.00-1.39; రాహుకాలం: మ. 3.00-4.30; సూర్యోదయం: 6.34; సూర్యాస్తమయం: 6.20 | నిజామాబాద్ సిటీ*

Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Bangalore and Chennai

దేశవ్యాప్త చర్చ

జాతీయ అజెండా తయారీకి కేసీఆర్ కార్యాచరణ



బెంగాలీలు ఎవరికీ తలవంచరు: మమత

"బీజేపీ తదుపరి టార్గెట్ బెంగాలేనని కొందరు అంటున్నారు. కానీ, దేశం కోసం మా టార్గెట్‌ను ఢిల్లీకే గురి పెట్టాం. మా టార్గెట్ ఎర్రకోట. ఢిల్లీ చలో! ఎర్రకోటకు చలో! నేతాజీయే మనకు ఆదర్శం. బెంగాలీలు ఎవరికీ తలవంచరు"

-పురూలియాలో సోమవారం బెంగాల్ సీఎం మమతా బెనర్జీ

నిపుణులు, వివిధ వర్గాలతో భేటీలు

హైదరాబాద్, ఢిల్లీ, కోల్‌కతా, ముంబై, చెన్నై, బెంగళూరుల్లో సమావేశాలు

సీఎం కేసీఆర్‌కు అజిత్ జోగి ఫోన్

ప్రత్యామ్నాయంలో చేరేందుకు ఓకే

డీఎంకే నేత స్టాలిన్‌తో మమత చర్చలు

ఇద్దరం కలిస్తే 75 సీట్లు మనవేనని వ్యాఖ్య

ములాయం, ఉద్ధవ్, బీజేడీ నేతలకూ ఫోన్

వామపక్షాలనూ చేర్చుకోవాలని నిర్ణయం



హైదరాబాద్/న్యూఢిల్లీ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): మూడో ఫ్రంట్ దిశగా అడుగులు ముందుకు పడుతున్నాయి. కాంగ్రెస్, బీజేపీయేతర ప్రత్యామ్నాయం దిశగా ముఖ్యమంత్రి కేసీఆర్ కసరత్తు ముమ్మరం చేశారు. పలువురు నేతలు ఆయనకు ఫోన్ చేసి మద్దతు తెలుపుతుంటే.. మరోవైపు, కేసీఆర్‌తో మాట్లాడిన తర్వాత పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా వివిధ పార్టీల నేతలతో చర్చలు ముమ్మరం చేశారు. కాంగ్రెస్, బీజేపీయేతర కూటమి రూపం సంతరించుకుంటోందని 'పీటీఐ' వార్తా సంస్థ పేర్కొంది. ఇక, జాతీయ స్థాయిలో

మిగతా 6వ పేజీలో...

అదో భ్రాంతి

మూడో ఫ్రంట్ మిథ్య

మాకూ 23-24 మిత్రపక్షాలున్నాయి

చేతులు కలిపేందుకు చిన్న పార్టీలు రెడీ

కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్

6



లోక్‌సభలో ప్రతిపక్షాలతోపాటు వెల్‌లోకి దిగి ఆందోళన చేస్తున్న తెలంగాణ రాష్ట్ర సమితి ఎంపీలు



కేసీఆర్ కూటమి సంగతేంటి?

శీలంతో మన్మోహన్ ఆరా

జితేందర్‌తో జైట్లీ, నిర్మల తదితరుల మంతనాలు

6

డ్రెస్సులు మార్చడమే మోదీ పని

విదేశీ ప్రయాణాలు తప్ప.. దేశానికి చేసిందేమీ లేదు

బ్యాంకుల లూటీ వెనుక మోదీ సర్కారు ఉన్నట్టు అనుమానం

లెఫ్ట్ కేసీఆర్‌కు మద్దతివ్వాలి

చంద్రబాబు సైతం ఆహ్వానితుడే

టీఆర్ఎస్‌లో నంబర్-2 ఎవరూ లేరు: కడియం





నిజామాబాద్ జిల్లాలోని ప్రజాచైతన్య బస్సుయాత్రలో ఉత్తమ్ కుమార్ రెడ్డి; నందిపేటలో హాజరైన జనం

రాష్ట్రంలో రైతులనే పట్టించుకోనోడు..

ఢిల్లీలో ఏం చేస్తడు!

ఫెడరల్ ఫ్రంట్ పేరుతో డ్రామా

ప్రజలను పక్కదారి పట్టించే మైండ్‌గేమ్

మాకు 70 సీట్లు ఖాయమంటున్న సర్వేలు

ఎన్నికల నాటికి పుంజుకొని 100 గెలుస్తాం

టీఆర్ఎస్‌కు దక్కేది 10 సీట్లే: ఉత్తమ్

కేసీఆర్ కుటుంబాన్ని గోదారిలో తొక్కాలి: షబ్బీర్

నిజామాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా పట్టించుకోని సీఎం కేసీఆర్.. ఢిల్లీకి వెళ్లి ఏం చేస్తారని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఫెడరల్ ఫ్రంట్ పేరుతో డ్రామాలాడుతున్నారని విమర్శించారు. సోమవారం నిజామాబాద్ జిల్లా నందిపేట, భీమ్‌గల్ మండలాల్లో జరిగిన ప్రజా చైతన్య బస్సుయాత్రలో ఆయన ప్రసంగించారు. బంగారు

మిగతా 6వ పేజీలో...

ప్రగతిభవన్ ముట్టడి.. ఉద్రిక్తం

మోదీని కించపరిచారంటూ బీజేపీ నిరసన

నాయకులు, పోలీసుల మధ్య తోపులాట

లక్ష్మణ్, కిషన్‌రెడ్డి, ప్రభాకర్ గృహ నిర్బంధం

3



మండుతున్న ఎండలు

తాండూరులో 38 డిగ్రీలు

ఒంటిపూట బడి 15 నుంచే!

3

ఈనెల నుంచే యూరియా బస్తా 45 కిలోలు

16

అసైన్డ్ క్రమబద్ధీకరణకు 31.12.17 కటాఫ్

కమిటీతో సంబంధం లేకుండా రీ అసైన్.. ఉత్తర్వులు జారీ

3

15న రాష్ట్ర బడ్జెట్!

12 నుంచి అసెంబ్లీ భేటీ

సాగుకు ప్రత్యేక బడ్జెట్ లేదు

3



ఇంక్యుబేషన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కేటీఆర్; చిత్రంలో ఉప ముఖ్యమంత్రి కడియం తదితరులు

కొత్త కలలు కనండి

ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

వినూత్న ఆవిష్కరణలు చేయండి

వరంగల్‌కు మరో 4 ఐటీ కంపెనీలు

స్టార్టప్‌లకు సర్కారే తొలి వినియోగదారు

కాకతీయ టెక్స్‌టైల్ పార్కును ఆదర్శ వస్త్ర పరిశ్రమగా తీర్చిదిద్దుతాం: కేటీఆర్

కేటీఆర్‌లాంటి ఐటీ మంత్రి ఉంటే ఇండియా అమెరికాను ఎప్పుడో మించిపోయేది: కడియం

సంగెం/పరకాల/వరంగల్ అర్బన్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): 'విద్యార్థులూ.. ఉద్యోగాల కోసం వేచి చూడకండి. పదిమందికి ఉద్యోగావకాశాలు కల్పించేలా ఎదగండి. భవిష్యత్తులో బహుళజాతి కంపెనీల్లో ఉద్యోగావకాశాలు తగ్గుతాయి. ఆ కంపెనీలు యాంత్రీకరణ దిశగా సాగుతాయి. ఉద్యోగాలు ఇవ్వగలిగే స్థాయిలో ఉండేది కేవలం స్టార్టప్ సంస్థలే. అందుకే సృజనాత్మకతతో వినూత్న ఆవిష్కరణలు చేయండి.' అని విద్యార్థులకు ఐటీ, మునిసిపల్ శాఖల మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి.. ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్నోవేషన్ ఎక్స్ఛేంజ్ ఐటీ ఇంక్యుబేషన్ సెంటర్‌ను

మిగతా 3వ పేజీలో...

రాజ్యసభకు సంతోష్!

ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం

జాతీయ రాజకీయాలపై దృష్టితోనే!

మిగిలిన రెండు స్థానాలపై సస్పెన్స్

11న టీఆర్ఎస్ అభ్యర్థుల వెల్లడి

12న నామినేషన్ల దాఖలు



హైదరాబాద్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోగినపల్లి సంతోష్‌కుమార్‌కు ఆ పార్టీ తరఫున రాజ్యసభ బెర్త్ ఖాయమైంది. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లనున్న క్రమంలోనే సీఎం కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. తెలంగాణలో మూడు రాజ్యసభ స్థానాలకు సోమవారం నోటిఫికేషన్ వెలువడింది. అసెంబ్లీలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేల

మిగతా 2వ పేజీలో...



ఆస్కార్ 2018 అవార్డుగ్రహీతలు సామ్ రాక్‌వెల్ (ఉత్తమ సహాయ నటుడు), ఫ్రాన్సెస్ మెక్‌డోర్మండ్ (ఉత్తమ నటి), అలిసన్ జానీ (ఉత్తమ సహాయ నటి), గ్యారీ ఓల్డ్‌మన్ (ఉత్తమ నటుడు) (ఎడమ నుంచి కుడికి వరుసగా)

ది షేప్ ఆఫ్ ఆస్కార్!

ఉత్తమ నటి ఫ్రాన్సెస్.. ఉత్తమ నటుడు గ్యారీ ఓల్డ్‌మన్

ఉత్తమ చిత్రం, దర్శకుడు సహా 'ది షేప్ ఆఫ్ వాటర్'కు 4 అవార్డులు

'డంకర్క్'కి మూడు అవార్డులు.. శశి కపూర్, శ్రీదేవిలకు నివాళి

అమెరికాలోని లాస్ ఏంజిల్స్, డాల్బీ థియేటర్‌లో 90వ ఆస్కార్ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. 'ది షేప్ ఆఫ్ వాటర్'కి నాలుగు అవార్డులు వచ్చాయి. రెండో ప్రపంచ యుద్ధ నేపథ్యంలో తెరకెక్కిన రెండు చిత్రాలకు కలిపి ఐదు అవార్డులు వచ్చాయి. అందులో క్రిస్టోఫర్ నోలన్ తీసిన 'డంకర్క్'కి మూడు, 'డార్కెస్ట్ అవర్'కి రెండు వచ్చాయి. ఇదే వేదికపై భారతీయ నటులు శశికపూర్, శ్రీదేవిలకు నివాళులర్పించారు.







చిక్కుల్లో చిదంబరం

గీతాంజలికి సాయం చేసినది ఆయనే

బంగారం దిగుమతి స్కీంలో ఛోక్సీ సంస్థకు అనుమతి

2014 ఫలితాల రోజున సంతకం

ఎవరికెంత ముట్టిందో తెలియాలి

ఇది సిగ్గుచేటుకు పరాకాష్ఠ

మా పాలనలో ఎన్‌పీఏల్లేవ్

రాహుల్.. మీరేమంటారు

నిలదీసిన కేంద్ర మంత్రి రవిశంకర్



టీడీఎస్‌లో భారీ స్కామ్

రూ.3,200 కోట్లు మింగిన 447 కంపెనీలు

ఆదాయ పన్ను శాఖ దర్యాప్తులో వెల్లడైన నిజాలు

11

న్యూఢిల్లీ, మార్చి 5: పంజాబ్ నేషనల్ బ్యాంకు వ్యవహారంలో ఉక్కిరిబిక్కిరవుతున్న బీజేపీ- ఓ కొత్త బాంబు పేల్చింది. వజ్రాల వ్యాపారి మేహుల్ ఛోక్సీ (నీరవ్ మోదీ మామ)కి అసలు సాయం చేసినది కాంగ్రెస్సేనని, దీనికి అప్పటి ఆర్థికమంత్రి పి.చిదంబరమే బాధ్యుడని ఘాటుగా ఎత్తిపొడిచింది. "వజ్రాభరణాల సంస్థలు స్వతంత్రంగా బంగారం దిగుమతి చేసుకోడానికి వెసులుబాటు కల్పిస్తూ 2013లో నాటి యూపీఏ సర్కారు 80:20 స్కీంను

మిగతా 16వ పేజీలో...





నిజమైన శత్రువులు..



పరంజ్యోతి Paramjyothi

లోకంలో ఏ కారణం వల్లనైనా ఒకరి నుంచి ఆశించిన ప్రయోజనం సిద్ధించకపోతే వారిని శత్రువులుగా చూడటం కద్దు. ఎవరి వల్లనైనా మరొకరికి హాని కలిగితే ఆ ఇరువురి మధ్య శత్రుత్వం ఏర్పడవచ్చు. ఒకరు ఎదుగుతుంటే చూడలేకపోవటం వల్ల శత్రుత్వం కలుగవచ్చు. అయితే.. ఈ శత్రుత్వాలేవీ నిజమైనవి కావు. ఎంత ఘోరమైన శత్రువులైనా ఒక్కోసారి మంచి మిత్రులు అయిపోవచ్చు. మనిషికి నిజమైన శత్రువులు.. వారిలో ఉండే కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలే. ఇవి సామాన్యులను పతనమొందిస్తాయి. మధ్యములను అధములుగా మారుస్తాయి. ఇవే మహాత్ములలో ఉంటే.. లోకకల్యాణానికి కారణమవుతాయి. ఉదాహరణకు.. పరాశరుడు సత్యవతిని కామించడం వల్ల వ్యాసభగవానుడు జన్మించాడు. శ్రీరాముని కోపం వల్ల కామాంధుడైన రావణ సంహారం జరిగింది. విశ్వామిత్రుడు వశిష్ఠుని హోమధేనువు నందినిని లోభించటం వల్ల తాను బ్రహ్మర్షి అయ్యాడు. పరమశివుడు మోహినిని చూసి మోహించటంవల్ల హరిహరపుత్రుడైన ధర్మశాస్త (అయ్యప్ప) పుట్టాడు. దక్షప్రజాపతి మదగర్వంవల్ల భక్తలోకాలను అనుగ్రహించే దశ మహా విద్యాధిదేవతలు అవతరించారు. ఇంద్రుని మాత్సర్యం వల్ల.. గోవర్ధనగిరిని ఎత్తిన కృష్ణుని గొప్పతనం లోకానికి తెలిసింది. మనం కూడా సత్త్వగుణాన్ని అలవరచుకుంటే ఈ అంతఃశత్రువులు జాడ కూడా లేకుండా అంతరించిపోతాయి. మంచి గ్రంథాలను చదవడం, మంచివారితో స్నేహం చేయడం, సాత్విక ఆహారాన్ని తీసుకోవడం వల్ల సత్త్వగుణం పెరుగుతుంది. దీని వల్ల వ్యక్తులకు, సమాజానికి కూడా శ్రేయస్సు కలుగుతుంది.

-ఆచార్య రాణీ సదాశివ మూర్తి

లోకం తీరు



ఉష్ణోగ్రతలు

కేంద్రం	గరిష్ఠం	కనిష్ఠం
నిజామాబాద్	38.5	21.8
మహబూబ్‌నగర్	38.4	20.5
ఖమ్మం	38.0	19.0
ఆదిలాబాద్	37.5	20.0
హైదరాబాద్	37.3	19.1



మోదీజీ.. ఆ మాట ఎవరన్నారు?

కాంగ్రెస్ పార్టీ నన్ను తమ పార్టీ ముఖ్యమంత్రిగా భావించడం లేదా? ఆ మాట మీతో ఎవరన్నారు మోదీజీ? నేనైతే చెప్పలేదు.. మా పార్టీ హైకమాండ్ నాపై మీకు ఫిర్యాదు చేసిందా ఏమిటి?

- కెప్టెన్ అమరీందర్ సింగ్, పంజాబ్ ముఖ్యమంత్రి



ఇండియా.. సిరియా అవుతుంది!

"అయోధ్యలో రామమందిర సమస్య పరిష్కారం కాకపోతే ఇండియా.. సిరియాలా మారుతుంది. వివాదాస్పద స్థలంలో ప్రార్థనలు చేయడాన్ని ఇస్లాం అంగీకరించదు. ముస్లింలు అయోధ్యపై హక్కులను వదులుకోవాలి. అది వారు ప్రార్థనలు చేసే స్థలం కాదు. శ్రీరాముడు మరో స్థలంలో జన్మించినట్లు మనం చెప్పలేం"

- శ్రీశ్రీ రవిశంకర్, ఆర్ట్ ఆఫ్ లివింగ్

నేటి పెట్రో ధరలు (లీ.)

పెట్రోల్	డీజిల్
పాత ధర రూ.76.58	పాత ధర 68.33
కొత్త ధర రూ.76.66	కొత్త ధర 68.40
పెరిగింది : 08 పైసలు	పెరిగింది : 07 పైసలు



హెచ్ఐవీకీ ఉందో ప్రతిరక్షకం!

▸▸ కోతులపై ప్రయోగం విజయవంతం

వాషింగ్టన్, మార్చి 5: హెచ్ఐవీని నాశనం చేసే మందులు లేవు. తీవ్రత తగ్గించడానికి మాత్రమే కొన్ని ఔషధాలు ఉన్నాయి. ఆ మందులు తీసుకున్నన్ని రోజులు సమస్య ఉండదు. ఆపితే వైరస్ శక్తిని పెంచుకొని మరింత దాడి చేస్తుంది. ఏళ్ల తరబడి ఒకే రకం ఔషధాలు వాడినా దాన్ని తట్టుకునే సామర్థ్యాన్ని పెంచుకుంటాయి. హెచ్ఐవీని అణిచివేసి ఉంచడానికి హెచ్ఐవీ కాక్‌టెయిల్ మందు వేసుకుంటారు. అయితే, ఎలాంటి చికిత్స అవసరం లేకుండా ఒక ప్రతిరక్షకం సహాయంతో ఈ ప్రాణాంతక వైరస్‌ను శాస్త్రవేత్తలు అణిచివేయగలిగారు. అమెరికాలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అలర్జీ అండ్ ఇన్‌ఫెక్షస్ డిసీజెస్ పరిశోధకులు హెచ్ఐవీ వైరస్ ఉన్న కోతుల్లో ప్రతిరక్షకాన్ని ప్రవేశపెట్టి వైరస్ ప్రభావాన్ని 6నెలలు అణిచివేసి ఉంచారు. పూర్తి స్థాయి పరిశోధనలు చేయాల్సి ఉంది.

వారాంతపు గుండెపోటు యువకుల్లో రెండింతలు

లండన్, మార్చి 5: గుండెజబ్బు గల యువకులు మరణ ముప్పును వారాంతాల్లో రెండింతలు ఎదుర్కొంటున్నారు. పనివారాలతో(వీక్‌డేస్) పోల్చితే వారాంతాల్లో ఆస్పత్రుల్లో చేరిన గుండెజబ్బుగల యువకులు రెండింతలు చనిపోయే అవకాశం ఉందని ఓ అధ్యయనం పేర్కొంది. ఇటలీలో 80 వేల మంది గుండెజబ్బు రోగులపై మిలాన్ యూనివర్సిటీ పరిశోధకులు అధ్యయనం నిర్వహించారు. గుండెజబ్బు రోగులను ఇటలీలోని లోంబార్డి ఆస్పత్రిలో 2010 జనవరి నుంచి 2014 డిసెంబరు మధ్య చేర్పించారు. పనివారాలతో పోల్చితే వారాంతాల్లో ఆస్పత్రిలో చేరిన వారిలో మరణ ముప్పు 13% ఎక్కువ ఉందని పరిశోధకులు కనుగొన్నారు. 45 ఏళ్లలోపు వయసున్న వారు వారాంతాల్లో గుండెపోటుతో చనిపోయే ముప్పు రెండింతలు ఉంది. వారాంతాలో చేరిన వారికి చికిత్స చేయడానికి(గుండెకు రక్త సరఫరాను పునరుద్ధరించడం) ఎక్కువ సమయం తీసుకోవడమే ఇందుకు కారణమని భావిస్తున్నారు.

అధ్యాపకుల్లేరు.. అనుమతీ రాలేదు!

వివిధ వైద్యవిద్య కోర్సులకు ఎంసీఐ ఎర్రజెండా

హైదరాబాద్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ప్రొఫెసర్ల కొరత ప్రభావం రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలపై మరోసారి పడింది. ప్రొఫెసర్ల కొరతతో ఆయా ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కొత్తగా ప్రారంభించాలనుకున్న వైద్యవిద్య కోర్సులకు భారత వైద్య మండలి(ఎంసీఐ) సోమవారం అనుమతి నిరాకరించింది. నిజామాబాద్ వైద్యకళాశాలకు సంబంధించి ఎండీ అనాటమీ, మైక్రోబయాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, పాథాలజీ, ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ కోర్సులకు అనుమతి నిరాకరించింది. అలాగే గాంధీ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎండీ ఎమర్జెన్సీ మెడిసిన్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్, ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎండీ ఎమర్జెన్సీ మెడిసిన్, ఆస్పత్రి అడ్మినిస్ట్రేషన్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ కోర్సులకు అనుమతి లభించలేదు. వరంగల్ కాలేజీలో ఎండీ ఎమర్జెన్సీ మెడిసిన్, ఇమ్యూనో హెమటాలజీ కోర్సులకుకూడా అనుమతి లభించలేదు. అలాగే నిమ్స్ ఆస్పత్రికి కూడా ఎండీ బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్, ఇమ్యూనో హెమటాలజీ కోర్సులకు ఎంసీఐ అనుమతి నిరాకరించింది. ఈ కోర్సులన్నీ చాలా అరుదైనవని, దేశంలోని 420 వైద్య కళాశాలల్లో కేవలం 20 కాలేజీల్లో మాత్రమే ఉన్నాయని ఉన్నతాధికారులు చెబుతున్నారు. మన దగ్గర ఇలాంటి కోర్సులకు సంబంధించిన అధ్యాపకులు లేకపోవడంవల్లనే ఎంసీఐ అనుమతి లభించలేదని తెలుస్తోంది. కొత్త కోర్సులు కావడం, అందులో నిష్ణాతులైన ప్రొఫెసర్లు లేకపోవడం వల్లే అనుమతి ఇవ్వలేదని సమాచారం. ప్రస్తుతానికి ఎంసీఐ అనుమతి నిరాకరించినా లోటుపాట్లను సవరించుకుంటే మరోసారి అవకాశం దక్కుతుందని అధికారులు చెబుతున్నారు. ప్రొఫెసర్లు వరుసగా పదవీ విరమణ చేస్తుండటం, కొత్తగా నియామకాలు లేకపోవడంతోనే ఇలాంటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. వైద్యవిద్య అధ్యాపకుల పదవీ విరమణ వయసు పెంచితే ఈ పరిస్థితి దాపురించేది కాదని కొందరు ప్రొఫెసర్లు అభిప్రాయపడుతున్నారు.

దద్దరిల్లిన లోక్‌సభ

రిజర్వేషన్ల అధికారం రాష్ట్రాలకే ఇవ్వాలి

▸▸ వెల్‌లో గళమెత్తిన టీఆర్ఎస్ ఎంపీలు

న్యూఢిల్లీ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ రెండో విడత బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన తొలిరోజు సోమవారమే లోక్‌సభ దద్దరిల్లింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 16/4ని సవరిస్తూ రిజర్వేషన్ల అమలు అధికారాన్ని పూర్తిగా రాష్ట్రాలకే కల్పించాలని ఒత్తిడి తెచ్చేందుకు టీఆర్ఎస్ నిరసన వ్యూహాన్ని ఎంచుకుంది. దానిలో భాగంగా, టీఆర్ఎస్ ఎంపీలు జితేందర్ రెడ్డి, వినోద్‌కుమార్, కవిత, ప్రభాకర్ రెడ్డి, బూర నర్సయ్య గౌడ్, బాల్క సుమన్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్లకార్డులు పట్టుకుని పెద్దఎత్తున నిరసన స్వరం వినిపిస్తూ వెల్‌లోకి దూసుకొచ్చారు. రాష్ట్రంలో మైనారిటీలు, గిరిజనులకు రిజర్వేషన్లు పెంచుతున్నామని, దాంతో, రాష్ట్రంలో మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించుతున్నాయని, ఈ పరిణామం సుప్రీం ఆదేశాలకు భంగకరంగా మారిందని, అందుకే తెలంగాణ పంపించిన రిజర్వేషన్ల బిల్లును రాజ్యాంగ సవరణ ద్వారా తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలనే ప్రధాన డిమాండ్‌తో నినాదాలిచ్చారు. సభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ పోడియంలోకి వచ్చి ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ డిమాండ్లను తెలిపారు. అందరూ తమ తమ స్థానాల్లో కూర్చోవాలని స్పీకర్ ఎన్నిసార్లు అభ్యర్థించినా వినకపోవడంతో సభను 10 నిమిషాల్లోనే వాయిదా వేశారు. అనంతరం, మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి ప్రారంభమైనా అదే పరిస్థితి కొనసాగింది. దీంతో, మరో 5 నిమిషాలు వేచి చూసి, సభను మరుసటి రోజుకు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. సభ జరగడానికి ముందు, వాయిదా పడిన సమయంలో టీఆర్ఎస్ ఎంపీలు జితేందర్ రెడ్డి, కవిత, వినోద్‌లు తృణమూల్ కాంగ్రెస్, అన్నా డీఎంకే సభ్యులతో ఎక్కువసేపు తమ డిమాండ్‌పై చర్చించడం గమనార్హం.

నేడు గాంధీ విగ్రహం దగ్గర ధర్నా: జితేందర్‌రెడ్డి



మారిన పరిస్థితులకు అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించే అధికారాన్ని రాష్ట్రాలకు ఇవ్వాలన్న ప్రధాన డిమాండ్‌తోనే లోక్‌సభలో నిరసన గళం వినిపించామని లోక్‌సభలో టీఆర్ఎస్‌పీపీ నేత జితేందర్ రెడ్డి తెలిపారు. దీనిపై వాయిదా తీర్మానం కూడా ఇచ్చామని చెప్పారు. దీనిపై మంగళవారం ఉదయం పార్లమెంట్ ప్రారంభం కావడానికి ముందు గాంధీ విగ్రహం దగ్గర కూడా నిరసన వ్యక్తం చేస్తామని చెప్పారు. దేశవ్యాప్తంగా చదువులు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఒక్కో రాష్ట్రానికి ఒక్కో విధంగా ఉన్నాయని, అందుకే రాష్ట్రాలకు స్వేచ్ఛ ఇవ్వాలని ఎంపీ వినోద్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన తీర్మానాన్ని కేంద్రం ఎందుకు తొక్కిపెట్టిందో చెప్పాలంటూ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టామని వివరించారు.

అటవీ అనుమతులకు గ్రీన్‌సిగ్నల్

న్యూఢిల్లీ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కాళేశ్వరం ప్రాజెక్టులకు అటవీ అనుమతులు, భూముల మళ్లింపును ఆమోదిస్తూ అటవీ సలహా మండలి ఇప్పటికే సిఫారసు చేసిందని కేంద్రమంత్రి మహేష్ శర్మ వెల్లడించారు. ఈ మేరకు రాజ్యసభలో టీఆర్ఎస్ ఎంపీ ధర్మపురి శ్రీనివాస్ అడిగిన ఓ ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

నీరుపారుదల ప్రణాళిక వస్తేనే సీడబ్ల్యూసీ అనుమతి

న్యూఢిల్లీ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : నీటిపారుదల ప్రణాళిక వస్తేనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి సీడబ్ల్యూసీ అనుమతి వస్తుందని కేంద్ర జలవనరుల శాఖ సహాయ మంత్రి అర్జున్ రాంమేగ్వాల్ రాజ్యసభలో తెలిపారు. ఎంపీ మహ్మద్ అలీఖాన్ అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు.

మాతృభాషల వివరాలివ్వండి: వినోద్

న్యూఢిల్లీ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : దేశంలో ఎవరెవరు ఏయే మాతృభాషలు మాట్లాడుతున్నారో తెలిపే 2011 జనాభా గణన వివరాలు వెల్లడించాలని ఎంపీ వినోద్‌కుమార్ ప్రత్యేక ప్రస్తావన ద్వారా లోక్‌సభలో ప్రభుత్వాన్ని కోరారు. రాజ్యాంగంలో మొదట 12 భాషలుండేవని.. ఆ తరువాత అవి 22కు పెరిగాయన్నారు. ప్రతి పదేళ్లకోసారి మాతృభాషలు మాట్లాడే వారి వివరాలు సేకరించాలని రాజ్యాంగం చెబుతోందని వివరించారు. దీని ప్రకారం 2011 వివరాలు వెంటనే వెల్లడించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పుట్టిన రోజే ఆఖరి రోజైంది!

గుండె ఆగి చనిపోయిన చిన్నారి



లహరి (ఫైల్)

చొప్పదండి, మార్చి 5: ఆడుతూ పాడుతూ ఆనందంగా గడపాల్సిన ఆ చిన్నారికి పుట్టినరోజే ఆఖరి రోజైంది. ఎనిమిదేళ్ల ప్రాయంలోనే గుండె ఆగి చనిపోయింది. టీచర్లు, తోటి విద్యార్థులకు చాక్‌లెట్లు పంచిపెట్టిన కొద్దిసేపటికే ఇక సెలవంటూ శాశ్వతంగా నిద్రపోయింది. కరీంనగర్ జిల్లా చొప్పదండిలో సోమవారం జరిగిన ఈ విషాద సంఘటన అందరిని కలిచివేసింది. గ్రామానికి చెందిన గోలిపెల్లి బుచ్చయ్య, రామమ్మల కూతురు లహరి(8) స్థానిక బాలికల ప్రాథమిక పాఠశాలలో 2వ తరగతి చదువుతోంది. చిన్నప్పుడే లహరి గుండెకు రంధ్రం ఉందని గుర్తించిన వైద్యులు ఆ వయస్సులో ఆపరేషన్ చేయడం కుదరదని స్పష్టం చేసినట్లు సమాచారం. సోమవారం (మార్చి 5న) లహరి పుట్టిన రోజు. కొత్త బట్టలు వేసుకొని పాఠశాలకు వెళ్లింది. ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులకు చాక్‌లెట్లు పంచిపెట్టింది. అవి సరిపోకపోవడంతో.. మరిన్ని చాక్‌లెట్లు తీసుకు రావాలని ఆయాను దుకాణానికి పంపించారు. ఆయా తిరిగి వచ్చేసరికే లహరి స్కూల్లోనే కుప్పకూలిపోయింది. వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తీసుకెళ్లగా, పరీక్షించిన వైద్యులు చిన్నారి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ఇంకో విషాదమేంటంటే.. లహరి తండ్రి బుచ్చయ్య ఇటీవలే మరణించడం.

అర్ధరాత్రి సినిమాలు చూస్తున్నాడని..

కుమారుడి చెయ్యి నరికిన తండ్రి

పహాడిషరీఫ్/హైదరాబాద్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): అర్ధరాత్రి సినిమాలు చూడడం మానేయ్.. సెల్‌ఫోన్లో చిత్రాలు చూడకు.. అని కుమారుడికి చిలకకు చెప్పినట్లు చెప్పాడు ఆ తండ్రి. ఆ మాటను పెడచెవిన పెట్టడంతో మందలించాడు.. అయినా వినిపించుకోకపోవడంతో ఆగ్రహానికి గురైన ఆ తండ్రి.. కత్తితో కుమారుడి చెయ్యి నరికేశాడు. వాదియె హుదా బస్తీకి చెందిన మహ్మద్ ఖయ్యూం ఖురేషీ(45) ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఇతడి కుమారుడు మహ్మద్ ఖాలెద్ ఖురేషీ ఓ కేబుల్ ఆపరేటర్ వద్ద పనిచేస్తున్నాడు. రాత్రి ఇంటికొచ్చిన తర్వాత అర్ధరాత్రి దాటే దాకా సినిమాలు, సెల్‌ఫోన్‌లో చిత్రాలు చూస్తున్నాడు. ఈ విషయంపై పలుమార్లు తండ్రి మందలించాడు. అయినా వినకపోవడంతో ఆగ్రహానికి గురైన ఖయ్యూం.. కుమారుడు సోమవారం తెల్లవారుజామున నిద్రలో ఉండగానే కత్తితో అతడి కుడి చెయ్యి నరికాడు. స్థానికుల ద్వారా సమాచారమందుకున్న పోలీసులు ఖాలెద్‌ను ఆస్పత్రికి తరలించి, ఖయ్యూంను అరెస్టు చేశారు.

వెయిటేజీ సరికాదని హైకోర్టుకు నివేదిక

హైదరాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పోటీ పరీక్షల్లో అందరికీ సమాన అవకాశాలు కల్పించాల్సి ఉందని సీనియర్ న్యాయవాది సరసాని సత్యంరెడ్డి ఉమ్మడి హైకోర్టుకు నివేదించారు. వివిధ విభాగాల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వెయిటేజీ పేరుతో మార్కులు కేటాయిస్తే ఓపెన్ కేటగిరీలో మంచి మార్కులు వచ్చినా ప్రయోజనం ఉండదని ఆయన పేర్కొన్నారు. వెయిటేజీ మార్కులు ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ విజయలక్ష్మిల ధర్మాసనం సోమవారం తుది విచారణ చేపట్టింది. తెలంగాణలో సాఫ్ట్‌నర్స్, మెడికల్ ఆఫీసర్స్. సివిల్ అసిస్టెంట్ సర్జన్, టీఎస్ ట్రాన్స్‌కో భర్తీ చేస్తున్న ఇంజనీరింగ్ పోస్టుల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వెయిటేజీ మార్కులు ఇవ్వడం సరికాదని న్యాయవాది నివేదికలో పేర్కొన్నారు.

విభజన చట్టం అమలు కోసం వ్యాజ్యం

న్యూఢిల్లీ, మార్చి5(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం అమలు చేయాలంటూ సీఎల్పీ ఉపనేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి సుప్రీంకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. న్యాయమూర్తులు జస్టిస్ ఏకే సిక్రీ, జస్టిస్ అశోక్ భూషణ్‌లతో కూడిన ధర్మాసనం ముందుకు సోమవారం ఈ వ్యాజ్యం విచారణకు వచ్చింది. చట్టంలోని అంశాలు అమలుచేయడం ప్రభుత్వ బాధ్యతనీ, దానికి వ్యాజ్యం ఎందుకని తొలుత ధర్మాసనం ప్రశ్నించింది. గతంలో ఇలాంటి సందర్భాల్లో సుప్రీంకోర్టు విచారణ చేసిందని, దానికి సంబంధించిన వివరాలు ధర్మాసనానికి సమర్పిస్తామని పిటిషనర్ తరపు న్యాయవాది శ్రావణ్‌కుమార్ నివేదించారు. వ్యాజ్యంలోని వివరాలు ప్రతివాదులకు అందించాలని పిటిషనర్‌ను ధర్మాసనం ఆదేశించింది.

ఎటువంటి పత్రాలు పెండింగ్‌లో పెట్టొద్దు

▸▸ అగ్రిగోల్డ్ యాజమాన్యానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): అగ్రిగోల్డ్ సంస్థను టేకోవర్ చేయడానికి ముందుకు వచ్చిన ఎస్సెల్-జీ గ్రూపు సంస్థకు ఆస్తులు, అప్పులకు సంబంధించిన ఎటువంటి డాక్యుమెంట్లను పెండింగ్‌లో పెట్టొద్దని అగ్రిగోల్డ్ యాజమాన్యాన్ని హైకోర్టు ఆదేశించింది. డిపాజిటర్లను మోసం చేసిన అగ్రిగోల్డ్ యాజమాన్యంపై సీబీఐ దర్యాప్తు చేయించడంతోపాటు డిపాజిటర్లకు న్యాయం చేయాలంటూ ఏజెంట్లు, డిపాజిటర్ల అసోసియేషన్ ప్రతినిధులు రమేష్‌బాబు, తిరుపతిరావు వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యాలు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వి. రామసుబ్రమణియన్, జస్టిస్ ఎస్వీ భట్‌లతో కూడిన ధర్మాసనం ముందు మరోసారి విచారణకు వచ్చాయి. ఎస్సెల్ గ్రూపు తరపు న్యాయవాది వాదిస్తూ... అగ్రిగోల్డ్ ఆస్తులు, అప్పులకు సంబంధించిన మరికొన్ని డాక్యుమెంట్లు సేకరించాల్సి ఉందని కోర్టుకు తెలిపారు.

రాజ్యసభకు సంతోష్!

(మొదటి పేజీ తరువాయి)

బలం దృష్ట్యా ఆ పార్టీ 3 స్థానాలనూ కైవసం చేసుకునే అవకాశం ఉంది. ఒక స్థానం కోసం సంతోష్‌కుమార్ పేరును ఖరారు చేశారు. మొదటి నుంచి టీఆర్ఎస్ కుటుంబ సభ్యుడిగా ఉన్న సంతోష్‌కుమార్ గత 15 ఏళ్లుగా కేసీఆర్ వెన్నంటి ఉన్నారు. టీఆర్ఎస్ అధ్యక్షుడిగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతల నిర్వహణలో ఆయనకు సహకరిస్తున్నారు. పార్టీ అంతర్గత వ్యవహారాల్లో, తెలంగాణ ఉద్యమం సమయంలో సంతోష్‌కుమార్ తెరవెనుక క్రియాశీలక పాత్ర పోషించారు. అధినేతకు, పార్టీ శ్రేణులకు మధ్య సమన్వయకర్తగా వ్యవహరించారు. జాతీయ రాజకీయాల్లోకి వెళ్తానని ప్రకటించిన సీఎం కేసీఆర్ ఢిల్లీతో పాటు వివిధ రాష్ట్రాల పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఈ పరిస్థితుల్లో కేసీఆర్ ఆరోగ్యం, వ్యక్తిగత అవసరాలు, క్షేత్ర స్థాయి నుంచి పార్టీ స్థితిగతులు తెలిసిన వ్యక్తిగా వివిధ స్థాయిల్లో అన్ని రకాలుగా సమన్వయం చేసుకునేందుకు సంతోష్‌కుమార్.. కేసీఆర్ వెంట ఉండటం శ్రేయస్కరమని టీఆర్ఎస్ సీనియర్లు భావించారు. రాజ్యసభ సభ్యుడి హోదాలో కేసీఆర్ వెంట ఉంటే పార్టీకి కలిసి వస్తుందని, జాతీయ స్థాయిలో వివిధ పార్టీలతో అధినేత తరఫున నేరుగా సంప్రదింపులకు వీలు చిక్కుతుందని భావించిన సీనియర్ల ఒత్తిడి మేరకే సంతోష్‌కుమార్‌కు రాజ్యసభ సీటు ఇవ్వాలని సీఎం కేసీఆర్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇక మిగిలిన రెండు స్థానాల్లో పార్టీ అభ్యర్థులపై సస్పెన్స్ కొనసాగుతోంది. అందులో ఒకటి యాదవులకు ఇవ్వాలని సీఎం కేసీఆర్ ఇప్పటికే నిర్ణయించారు. రెండో స్థానాన్ని ఏ సామాజిక వర్గానికి ఇవ్వాలనేది ఖరారు చేస్తే అభ్యర్థి ఎంపిక కష్టం కాదని పార్టీ ముఖ్యులు అంటున్నారు. టీఆర్ఎస్ తరఫున ముగ్గురు అభ్యర్థుల పేర్లను ఈ నెల 10 లేదా 11న అధికారికంగా వెల్లడించే అవకాశం ఉందని, చివరి రోజైన 12న వారు నామినేషన్లు దాఖలు చేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి.

ఎన్‌కౌంటర్ ఎఫ్ఐఆర్‌లో

తప్పులు

▸▸ 2013లో ఘటన జరిగినట్లు నమోదు

▸▸ దిద్దుబాటు చర్యల్లో చర్ల పోలీసులు

▸▸ సైబర్ ల్యాబ్‌కు ఎలక్ట్రానిక్ పరికరాలు

హైదరాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఇటీవల తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌కు సంబంధించి చర్ల పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో తప్పులు దొర్లాయి. ఈ నెల 2న పోలీసులు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరుగగా.. పోలీసులు మార్చి 2, 2013 నాడు ఈ ఘటన జరిగినట్లు ఎఫ్ఐఆర్ (నంబరు 29/2018)లో పేర్కొన్నారు. ఈ తరహా తప్పులను సరిదిద్దడం అంత సులభమైన పని కాదని ఉన్నతాధికారులు చెబుతున్నారు. స్థానిక పోలీసులు తమ తప్పును పేర్కొంటూ.. హైదరాబాద్‌లోని టెక్నికల్ సర్వీసెస్ అధికారులకు ఈమెయిల్ పంపాల్సి ఉంటుంది. వారు ఆ విన్నపాన్ని పరిశీలించి.. ఆ ఒక్క ఎఫ్ఐఆర్‌కు సంబంధించి స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)కు మార్పులు చేసే సదుపాయం (ఎడిట్ ఆప్షన్) కల్పిస్తారు. తప్పులను సరిదిద్ది.. తిరిగి ఎఫ్ఐఆర్‌ను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వెంకటాపురం అటవీ ప్రాంతంలో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మహిళలు సహా.. పదిమంది మావోయిస్టులు, ఒక గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మృతిచెందిన విషయం తెలిసిందే. శుక్రవారం తెల్లవారు జామున కాల్పులు ప్రారంభమవ్వగా.. ఉదయం 11.30 వరకు కొనసాగినట్లు పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. కూంబింగ్‌లో ఉన్న బలగాలపై మావోయిస్టులు కాల్పులు జరపడంతో.. పోలీసులు ఎదురుకాల్పులకు దిగాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఘటనాస్థలంలో మావోయిస్టుల మృతదేహాల వద్ద ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. వాటిని విశ్లేషించేందుకు హైదరాబాద్‌లోని ఎఫ్ఎస్ఎల్‌కు పంపినట్లు తెలిసింది. ఎఫ్ఎస్ఎల్ నివేదిక వస్తే.. మావోయిస్టులు ఎవరెవరితో ఫోన్‌లో మాట్లాడారు? ల్యాప్‌టాప్‌లో ఏం సమాచారం ఉందో తెలుస్తుందని అధికారులు చెబుతున్నారు.



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్మానుష్యంగా మారిన కలెక్టరేట్ రోడ్డు

ఇవేం ఎండలు!

▸▸ మార్చి మొదటివారంలోనే మంటలు

▸▸ నేడు, రేపు, ఎల్లుండీ ఇదే పరిస్థితి

▸▸ వాతావరణ శాఖ అధికారుల వెల్లడి

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

శివరాత్రితో చలి శివశివా అని వెళ్లిపోగానే మొదలైన ఎండలు.. రోజురోజుకూ పెరిగిపోతున్నాయి! సోమవారం నిజామాబాద్, ఖమ్మం, హకీంపేటల్లో సాధారణం కంటే 3 డిగ్రీలు.. భద్రాచలం, హన్మకొండ, మెదక్, రామగుండంలో 2 డిగ్రీల మేర ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఖమ్మం, నల్లగొండల్లో అయితే రాత్రి ఉష్ణోగ్రతలు సైతం 4 డిగ్రీల మేర అధికంగా నమోదయ్యాయి. సోమవారం తాండూరులో 38.1 డిగ్రీలు.. హైదరాబాద్‌లో 37.3 డిగ్రీల మేర గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో మంగళవారం పలు ప్రాంతాల్లో సాధారణం కంటే 2-3 డిగ్రీల మేర అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతవారణ శాఖ ప్రకటించింది. ఈ ఎండలు ఇలాగే ముదిరి ఏప్రిల్ రెండో వారం లేదా మూడో వారానికి 40 డిగ్రీల మార్కును దాటే అవకాశం ఉందని.. వాతావరణ అంచనాలను వెలువరించే యాక్యువెదర్ వెబ్‌సైట్ పేర్కొంది. ఏప్రిల్ 4 నుంచి జూన్ 5 వరకూ 38 డిగ్రీలకు పైగాఉష్ణోగ్రతలు నమోదవుతాయని అంచనా వేసింది.

కరెంటు వాడకం..

ఎండల దెబ్బకు ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల వాడకం పెరుగుతుండడంతో ఆ మేరకు విద్యుత్ వినియోగం కూడా పెరుగుతోంది. సోమవారం ఉదయం 7:38 గంటలకు తెలంగాణలో 9852 మెగావాట్ల డిమాండ్ నమోదయింది. ఎస్పీడీసీఎల్ పరిధిలో మధ్యాహ్నం 4 గంటలకు 6315 మెగావాట్ల డిమాండ్ రికార్డయింది. డిమాండ్ ఇలాగే పెరిగి.. ఏకంగా 11 వేల మెగావాట్లకు చేరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

వేసవి కార్యాచరణకు 'భగీరథ'తో చెల్లు

హైదరాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): వేసవికి భూగర్భ జలాలు అడుగంటడం.. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీటి కష్టాలు తీర్చే ప్రణాళికలు రచించడం సర్వసాధారణం. అయితే, ఈసారి అలాంటి ప్రణాళికలేవీ లేవని.. మిషన్ భగీరథ ద్వారా ఈ సమస్యను అధిగమించనున్నామని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. ఏటా వేసవిలో గ్రామాల్లో తాగునీటి వెతలు తీర్చేందుకు ప్రభుత్వం దాదాపు రూ.100 కోట్లు కేటాయించేది. నీటి ఎద్దడి తీవ్రంగా ఉండే ప్రాంతాల్లో బోర్ల మరమ్మతులు, పైపులు వేయడం, పైప్‌లైన్ నిర్మాణాలు, వీలైతే పైప్‌లైన్ లేదా ట్యాంకర్ల ద్వారా రవాణా చేయడం, తాగునీటి పథకాల మరమ్మతులకు ఆ సొమ్మును వినియోగించేవారు. ఈసారి అలాకాకుండా అన్ని గ్రామాలకు ఈనెల 20 నాటికి భగీరథ నీటిని చేర్చాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. దీనికి సంబంధించి ప్రధాన పనులు పూర్తి కావస్తున్నా.. అన్ని గ్రామాలకూ తాగునీటిని అందించడం కష్టమేనని తెలుస్తోంది.

కొత్త కలలు కనండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. సృజనాత్మకతకు, నిబద్ధతతో కూడిన పరిశోధనలకు గొప్ప అవకాశాలు ఉన్నాయన్నారు. నవతరం యువత పాత ఆలోచనలకు స్వస్తి చెప్పి కొత్త ఆలోచనలకు పురుడు పోయాలని సూచించారు. డాక్టర్, ఇంజనీర్ మాత్రమే కావాలన్న ఆలోచనల నుంచి బయటపడాలని, ఇతర రంగాల్లోనూ అద్భుత ఫలితాలు సాధించవచ్చన్నారు. ఈ ఇంక్యుబేషన్ సెంటర్ కేవలం ఎస్ఆర్ కళాశాల విద్యార్థులకే కాక దేశవ్యాప్త పరిశోధనలపై ఆసక్తి ఉన్న విద్యార్థులందరూ ఉపయోగించుకోవచ్చని యాజమాన్యం చెబుతోందన్నారు. వరంగల్‌లో తెలంగాణ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ కూడా ఉందని చెప్పారు. ఇక, ఐటీ రంగంలో దేశంలోనే ఎక్కువ ఇంక్యుబేషన్ సెంటర్లు ఉన్న నగరం హైదరాబాద్ మాత్రమేనని స్పష్టం చేశారు. బెంగళూర్‌కు ఐటీలో మైసూర్ శాటిలైట్ నగరంగా ఉన్నట్లే.. హైదరాబాద్‌కు వరంగల్ శాటిలైట్ నగరం అవుతుందన్నారు. 'వరంగల్ ఐటీ సెంటర్‌లో ఇప్పటికే ప్రతిష్ఠాత్మక సైయంట్ కంపెనీ వచ్చింది. వెయ్యి మందికి దశలవారీగా ఉద్యోగాలు కల్పించేందుకు సైయంట్ కంపెనీ క్యాంపస్ నిర్మాణం చేపడుతోంది. టెక్ మహీంద్రా కంపెనీ కూడా వరంగల్‌లో తమ శాఖను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంది. మరో నాలుగు ఐటీ కంపెనీలు ఇక్కడికి వచ్చేట్లు ప్రయతిస్తా.' అని మంత్రి హామీ ఇచ్చారు. 'ఆధునిక సాంకేతికత ప్రజలకు ఉపయోగపడకపోతే వ్యర్థమని సీఎం కేసీఆర్ అంటారు. ఏదైనా గొప్ప ఆవిష్కరణ చేసి ఆయన దృష్టికి తీసుకెళితే దాని వల్ల ప్రజలకు ఏయే ప్రయోజనాలుంటాయని ప్రశ్నిస్తారు. నిజమే ప్రజలకు ప్రయోజనం చేకూర్చని సాంకేతికత నిష్ప్రయోజనమే' అని చెప్పారు. సృజనాత్మకతకు, పరిశోధనలకు పెద్ద చదువులు అవసరం లేదని కేటీఆర్ అన్నారు. యాదాద్రి జిల్లాకు చెందిన చింతకింది మల్లేశం.. తన తల్లి బాధను చూసి చలించి కండెలు తిప్పే యంత్రాన్ని కనిపెట్టారని, ఇప్పుడు ఆ యంత్రం ఎంతోమంది పద్మశాలి తల్లుల కష్టాలు తీర్చేందుకు ఉపయోగపడుతోందన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన హాకథాన్‌లో ప్రదర్శించిన విద్యార్థుల ఆవిష్కరణలు కూడా ఎంతో గొప్పగా ఉన్నాయని అన్నారు.కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, ఆరూరి రమేశ్, తాటికొండ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



పరకాలలో సభలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో కడియం

స్టార్టప్ కంపెనీలకు తొలి వినియోగదారు ప్రభుత్వమే

'సాంకేతికత ఎవరి అబ్బ సొత్తు కాదు. నవీన ఆలోచనలతో ఆవిష్కరణలకు విద్యార్థులు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉంది. 2014 వరకు మన రాష్ట్ర పాలకులు టెక్నాలజీని పట్టించుకున్న పాపానపోలేదు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐటీరంగం మీద ప్రత్యేక దృష్టి పెట్టాం. సరికొత్త స్టార్టప్ కంపెనీలకు ఆహ్వానిస్తున్నాం. ఆర్థిక చేయూతనందిస్తున్నాం. కొత్త ఆలోచనలతో ముందుకు వస్తే రాష్ట్ర ప్రభుత్వమే ఆర్థికంగా సాయం చేస్తుంది. అంతేకాదు, యువత ఆవిష్కరణలకు ప్రభుత్వమే తొలి వినియోగదారు అవుతుంది.' అన్నారు. సంగెం, గీసుగొండ మండలాల పరిధిలో ఏర్పాటు చేయనున్న కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును మంత్రి కేటీఆర్ సందర్శించారు. ఈ సందర్భంగా దేశంలోనే ఆదర్శ వస్త్రపరిశ్రమగా ఈ టెక్స్‌టైల్ పార్కును తీర్చిదిదుదతామని చెప్పారు. తెలంగాణ ఇండస్ట్రీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి టెక్స్‌టైల్ పార్కులో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యుత్తు కోత లేకుండా 8 ఎకరాల విస్తీర్ణంలో 132 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. టెక్స్‌టైల్ పార్కులో నీటి కొరత లేకుండా ధర్మసాగర్ నుంచి కాకుండా పక్కనున్న ఎల్గూర్ రంగంపేట చెరువు నుంచి నీటిని తరలించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వరంగల్ రూరల్ జిల్లా పరకాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన కేటీఆర్.. పశువుల సంతలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. పరకాల అభివృద్ధికి ఎన్ని కోట్లైనా ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పరకాల నగర పంచాయతీ అభివృద్ధి కోసం రూ.15కోట్లు కేటాయించామన్నారు.

కేటీఆర్ లాంటి ఐటీ మంత్రి ఉంటే..

'కేటీఆర్ లాంటి ఐటీ మంత్రి ఇంతకు ముందే భారత్‌లో ఉండి ఉంటే ఎప్పుడో అమెరికాను దాటిపోయే వాళ్లం. ఇది నేనంటున్న మాట కాదు. పారిశ్రామిక దిగ్గజం రతన్‌టాటా అన్న మాట.' అని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి అన్నారు. ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కడియం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలంతా కేటీఆర్‌ను చూసి గర్వపడుతున్నారన్నారు. 'కేటీఆర్ తమ పార్టీ నాయకుడు అనో.. సీఎం కుమారుడు అనో పొగడటం లేదు.' అన్నారు. చిన్న ట్యుటోరియల్ కాలేజీతో ప్రస్థానం మొదలు పెట్టి ఏకంగా 100 విద్యాసంస్థలు, 50వేల మంది విద్యార్థులకు విద్యను అందించే మహా సామ్రాజ్యాన్ని నిర్మించిన ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత వరదారెడ్డిని అభినందిస్తున్నానన్నారు.

బండ్లగూడ ఆర్టీఏ అధికారులపై చర్యలు

» 'రవాణా'లో అవినీతిని సహించను: మహేందర్‌రెడ్డి



హైదరాబాద్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): బండ్లగూడ ఆర్టీఏ కార్యాలయంలో చోటు చేసుకున్న అవినీతిపై రవాణా శాఖ మంత్రి పి.మహేందర్‌రెడ్డి సీరియస్ అయ్యారు. లైఫ్‌ట్యాక్స్ వసూళ్లలో అవినీతికి పాల్పడిన నలుగురు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. సోమవారం రవాణాశాఖ కమిషనరేట్‌లో ముఖ్యకార్యదర్శి సునీల్ శర్మ, జేటీసీ రమేశ్ తదితరులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. బండ్లగూడ ఆర్టీవో పురుషోత్తంను కమిషనరేట్ కార్యాలయానికి అటాచ్ చేయాలన్నారు. అవినీతి సొమ్మును అధికారుల నుంచి రికవరీ చేయాలన్నారు. బండ్లగూడ ఆర్టీఏ కార్యాలయంలో అవినీతిపై ఆంధ్రజ్యోతి ఇటీవల కథనాన్ని ప్రచురించిన విషయం తెలిసిందే. రవాణాశాఖలో అవినీతికి ఆస్కారం లేకుండా ఆన్‌లైన్ వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని అధికారులను ఆదేశించారు. రవాణా శాఖ కార్యాలయాల వద్ద దళారులు కనిపించకూడదని మంత్రి హెచ్చరించారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

వచ్చే సీజన్‌లో 80 కోట్ల చేపపిల్లల పంపిణీ

» మార్చి 15 నుంచి ఆక్వా ఎక్స్‌పో: తలసాని



హైదరాబాద్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): వచ్చే సీజన్‌లో 80 కోట్ల చేపపిల్లల ను ఉచితంగా పంపిణీ చేస్తామని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. ప్రస్తుత సీజన్‌లో 11,067 నీటివనరులు, 12 బహుళార్థక ప్రాజెక్టుల్లో 52 కోట్ల చేపపిల్లలను విడుదల చేశామన్నారు. సిఫా ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఇక్కడి హెచ్ఐసీసీలో ఆక్వాఎక్స్‌పో పేరుతో ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు అంతర్జాతీయ ఎగ్జిబిషన్ జరగనుంది. సోమవారం సచివాలయంలో ఎక్స్‌పో నిర్వాహకులతో మం త్రి సమావేశమయ్యారు. ఈ ఎగ్జిబిషన్‌కు ప్రతి జిల్లా సొసైటీని పిలుస్తున్నామని ఆయన తెలిపారు.హైవేలు, టూరిస్టు స్థలాల్లో ఫుడ్ కోర్టుల ఏర్పాటుకు ప్లాన్ చేస్తున్నామన్నారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో నాయీ, విశ్వ బ్రాహ్మణ, రజకుల అభివృద్ధికి ప్రభుత్వం కార్యక్రమాలు ప్రకటిస్తుందన్నారు.

● హరీశ్ బాల్కొండకు వస్తే చంపేస్తాం

» మాజీ విప్ అనిల్ సంచలన వ్యాఖ్యలు



భీమ్‌గల్, మార్చి 5: రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు నిజామాబాద్ జిల్లా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వచ్చి 15 టీఎంసీల నీటిని మిడ్‌మానేరుకు ఎత్తుకువెళ్లారని, ఆయన బాల్కొండకు వస్తే చంపిపారేస్తామని మాజీ విప్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఈరవత్రి అనిల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం రాత్రి నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్‌లో జరిగిన ప్రజా చైతన్య యాత్రలో ఆయన మాట్లాడారు. హరీశ్‌రావు నీళ్ల దొంగ అని, కేటీఆర్ లుచ్చా అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎంపీ కవిత బతుకమ్మ అంటూ రైతుల బతుకును పట్టించుకోవడం లేదన్నారు. శ్రీరాంసాగర్ నీటిని అక్రమంగా తీసుకువెళ్లినా.. ఎవరూ మాట్లాడలేదని అన్నారు. కాళేశ్వరం రీడిజైన్ పేరుతో మెదక్, సిద్ధిపేట్, సిరిసిల్ల ప్రాంతాలకు నీరందిస్తూ, జిల్లాకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు.

● త్వరలో కాంగ్రెస్ పేపర్, చానల్: ఉత్తమ్

నిజామాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ తరఫున త్వరలో పేపర్, న్యూస్ చానల్‌ను తీసుకురానున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. సోషల్ మీడియాను మరింత సమర్థంగా వినియోగిస్తామని, ప్రతి కార్యకర్తకూ పార్టీ సమాచారం చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా చైతన్య బస్సుయాత్రలో భాగంగా సోమవారం నిజామాబాద్ జిల్లా నందిపేటలో ఉత్తమ్ మాట్లాడారు. రాష్ట్రంలో నాలుగేళ్లుగా టీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న దమననీతిని ఎండగట్టేందుకు ప్రతిపక్ష పార్టీగా తాము బస్సు యాత్ర చేస్తుంటే ప్రధాన పత్రికలు, చానళ్లు సరైన ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆరోపించారు. తమ సభలకు వేలాది మంది వస్తుంటే.. దాని నుంచి దృష్టి మళ్లించడానికి ప్రగతిభవన్‌లో జరిగే కార్యక్రమాలను బ్యానర్లుగా ఇస్తున్నాయని అసహనం వ్యక్తం చేశారు.

● 'బీటీ' ధర రూ.725కు మించొద్దు: సర్కారు

హైదరాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : బీటీ పత్తి విత్తన ప్యాకెట్ ధర రూ. 725 మించకుండా చర్యలు తీసుకోవాలని పత్తి విత్తన ధరలపై ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీకి తెలంగాణ వ్యవసాయశాఖ స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా బీటీ పత్తి విత్తనాలకు ఒకటే ధర నిర్ణయించేందుకు కేంద్రం కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. సోమవారం జరిగిన సమావేశానికి తెలంగాణ తరఫున సీడ్ సర్టిఫికేషన్ డైరెక్టర్ కేశవులు హాజరై అభిప్రాయాన్ని వెల్లడించారు. మోన్‌శాంటో కంపెనీకి రాయల్టీ ఇవ్వకూడదని, విత్తనాల ధరల్లో తేడాలు లేకుండా చూడాలని విన్నవించారు.

● 15 నుంచి ఒంటిపూట బడులు!

హైదరాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఇందుకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ ప్రతిపాదనలు పంపినట్లు సమాచారం.

● వెబ్‌సైట్‌లో స్టాఫ్ నర్సు హాల్‌టికెట్లు

హైదరాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): వైద్య విధాన పరిషత్, వైద్య ఆరోగ్య శాఖలోని స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా నిర్వహించే పరీక్ష హాల్‌టికెట్లను టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో ఉంచింది. అభ్యర్థులు కమిషన్ వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని టీఎస్‌పీఎస్సీ సెక్రటరీ వాణీప్రసాద్ సూచించారు.

● 10న ఏపీ, తెలంగాణ ఏజెన్సీ బంద్

హైదరాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఆదివాసీల మనుగడ కోసం ఈ నెల 10న ఏజెన్సీ ఏరియా బంద్‌కు పిలుపునిస్తున్నట్లు గిరిజన ఐక్యవేదిక సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంది. బీసీల్లోని బోయలు, మత్స్యకారుల్ని గిరిజనుల్లో చేర్చేందుకు ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని, దీన్ని అడ్డుకునేందుకు ఉద్యమం చేయాలని నిర్ణయించినట్లు ఐక్యవేదిక కార్యనిర్వాహక అధ్యక్షుడు కృష్ణ మేడ తెలిపారు

● 'రియల్' చట్టంపై అధ్యయనానికి కమిటీ

హైదరాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(రెరా) చట్టంపై ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. కర్ణాటక, మహారాష్ట్రల్లో రెరా చట్టం అమలవుతున్న తీరును అధ్యయనం చేసేందుకు ముగ్గురు అధికారులతో కమిటీని నియమించింది. జీహెచ్ఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ దేవేందర్‌రెడ్డి, మునిసిపల్ శాఖ డైరెక్టర్ బాలకృష్ణ, డీటీసీపీ కె.విద్యాధర్ కమిటీ సభ్యులుగా ఉన్నారు.

● అజయ్ మిశ్రాకు అదనంగా అటవీ బాధ్యతలు

హైదరాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్‌మిశ్రాకు పర్యావరణ, అటవీశాఖ ముఖ్య కార్యదర్శిగా ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత అటవీ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న రజత్ కుమార్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిగా నియమితులైనందున.. ఆయనను వెంటనే రిలీవ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

● కోదండ పార్టీకి సర్వం సిద్ధం

టీజేఏసీ చైర్మన్ కోదండరాం నేతృత్వంలో పార్టీ ఏర్పాటుకు సిద్ధమైందని టీజేఏసీ వర్గాలు తెలిపాయి. పార్టీ పేరు, గుర్తు, తదితర అంశాలపై ఏమైనా అభ్యంతరాలుంటే తెలపాలని కోరుతూ రెండు రోజుల్లో నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉందని కోదండరాం సన్నిహితుడొకరు తెలిపారు. 'తెలంగాణ జన సమితి' పేరు ఖరారు చేశామని పేర్కొన్నారు. 'బాణం' గుర్తుని కేటాయించాలని ఈసీని కోరామని చెప్పారు. ఈ నెల చివరి వారంలో లేదా ఏప్రిల్ మొదటి వారంలో పార్టీ ఆవిర్భావ సభ నిర్వహిస్తామని చెప్పారు.

● కేంద్రంపై నెపం నెట్టే ప్రయత్నం: రమణ

హైదరాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలను నియంత్రించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని, ఇప్పుడు కేంద్రంపై నెపం నెట్టేందుకు ప్రయత్నిస్తోందని టీడీపీటీఎస్ అధ్యక్షుడు రమణ విమర్శించారు. ఎన్టీఆర్‌భవన్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, టీఆర్ఎస్‌కు సమదూరం పాటిస్తామని, పొత్తులపై చర్చించి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు.

అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణకు

2017 డిసెంబరు 31 కటాఫ్

» కమిటీలతో సంబంధం లేకుండా రీ అసైన్

» ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

» తెలంగాణ అసైన్డ్ చట్టాన్ని సవరిస్తూ బిల్లు

హైదరాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పేద వర్గాలు కొనుగోలు చేసిన అసైన్డ్ భూములను వారికే కట్టబెట్టాలని నిర్ణయించిన ప్రభుత్వం.. ఇందుకు 2017 డిసెంబరు 31ని కటాఫ్ తేదీగా నిర్ణయించింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ తివారి సోమవారం మెమో జారీ చేశారు. అసెంబ్లీ స్థాయిలోని అసైన్‌మెంట్ కమిటీలతో సంబంధం లేకుండా.. జిల్లా కలెక్టర్లే రీ అసైన్ చేయాలని పేర్కొన్నారు. మరోవైపు.. తెలంగాణ అసైన్డ్ చట్టాన్ని సవరిస్తూ బిల్లు తీసుకురానున్నారు. బిల్లును రూపొందించే బాధ్యతను ఇప్పటికే న్యాయశాఖకు అప్పగించారు. దీని ప్రకారం తెలంగాణ అసైన్డ్ ల్యాండ్స్ (ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్) యాక్ట్-1977లోని సెక్షన్ 4(1)(బీ)(1)కు అనుగుణంగా '2007 జనవరి 29వ తేదీ నాటికి ఆక్రమణలో ఉన్నవారికి రీ అసైన్డ్' అనే నిబంధనను తొలగించి.. 2017 డిసెంబరు 31వ తేదీగా మార్పు చేయనున్నారు. తాజా నిర్ణయం ప్రకారం 84వేల మందికి ప్రయోజనం చేకూరుతుంది.

పెరిగిన మూడో వ్యక్తుల సంఖ్య..

రెవెన్యూ రికార్డుల నవీకరణ, శుద్ధీకరణలో రాష్ట్రంలో 22,55,617 ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నట్లు గుర్తించారు. ఇందులో 20,13,868 ఎకరాలు ఒరిజినల్ అసైనీల చేతుల్లో ఉండగా.. 2,41,749 ఎకరాలు మూడో వ్యక్తుల (అసైన్డ్ భూములను అక్రమంగా కొనుగోలు చేసినవారి) చేతుల్లో ఉందని గుర్తించారు. వీరి సంఖ్యను 84,706గా తేల్చారు. ఇదంతా 2017 డిసెంబరు 31వ తేదీ నాటి వరకు లెక్కలు మాత్రమే. డిసెంబరు 31ని కటాఫ్ డేట్‌గా క్రమబద్ధీకరించాలని, ఆక్రమణదారులందరికీ ఎలక్ట్రానిక్ టైటిల్ డీడ్ కమ్ పట్టాదారు పాస్‌పుస్తకం ఇవ్వాలని సీఎం కేసీఆర్ ఇప్పటికే ఆదేశాలు జారీచేశారు. ప్రతిపాదిత ఫైలుపై ఆయన సంతకం చేయడంతో.. సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. కాగా 1954 నుంచి 2014 వరకు ఏడు విడతల భూపంపిణీ అనంతరం తెలంగాణలోని పూర్వపు 9 జిల్లాల్లో 13,88,530 మందికి 21,35,664 ఎకరాల భూమిని ప్రభుత్వం అసైన్డ్ చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మూడున్నరేళ్లలో 10,740 ఎకరాల స్థలాన్ని 4,087 మందికి పంచారు. అసైన్డ్ ఆక్రమణలకు చట్టబద్ధత కల్పిస్తే.. రికార్డంతా క్లియర్‌గా ఉంటుందనే అభిప్రాయంలో రెవెన్యూ శాఖ ఉంది.

అసైన్డ్ క్రమబద్ధీకరణ ఇలా...

- భూమిలేని పేద వర్గాల చేతుల్లో అసైన్డ్ భూములుంటే జిల్లా కలెక్టర్ నిర్ణయం తీసుకొని.. రీ అసైన్ చేయాలి. దారిద్ర్యరేఖకు ఎగువన ఉంటే (సంవత్సరాదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షల పైన ఉంటే) స్వాధీనం చేసుకోవాలి.
- పేద వర్గాలకు మూడెకరాల దాకా అసైన్ చేస్తారు. అసైన్డ్ భూముల్లో ఇళ్లు కట్టుకొని ఉంటే ఆ భూములకు కూడా అసైన్డ్ పట్టా ఇస్తారు.
- ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల చేతుల్లో అసైన్డ్ భూములుంటే వారికే రీ అసైన్ చేయాలి. గిరిజనేతరుల చేతుల్లో ఉంటే భూబదలాయింపు నిషేధ చట్టం (ఎల్‌టీఆర్) వర్తింపజేయాలి.
- కమిటీలతో సంబంధం లేకుండా రీ-అసైన్‌మెంట్ చేయనున్నారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం అసైన్డ్ భూములను అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి కమిటీలే రీ అసైన్ చేయాల్సి ఉండేది.

15న రాష్ట్ర బడ్జెట్!

హైదరాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): శాసనసభ సమావేశాలు ఈ నెల 12 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు గవర్నర్ నరసింహన్ కార్యాలయం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. శాసనసభతో పాటు మండలి సమావేశాలు కూడా 12నుంచే ప్రారంభం కానున్నాయి. తొలి రోజు గవర్నర్ నరసింహన్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం సభలు మరుసటిరోజుకు వాయిదా పడతాయి. గవర్నర్ ప్రసంగం అనంతరం స్పీకర్ మధుసూదనాచారి ఆధ్వర్యంలో 'శాసన సభా వ్యవహారాల సలహా సంఘం(బీఏసీ)' భేటీ అవుతుంది. ఈ భేటీలోనే సమావేశాలు నిర్వహించే రోజులు, బడ్జెట్‌ను ప్రవేశపెట్టే తేదీని ఖరారు చేస్తారు. బీఏసీ భేటీ అనంతరం శాసన మండలి వ్యవహారాల సలహా సంఘం సమావేశం కూడా జరుగుతుంది. 2018-19 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను 15న ఉభయసభల్లో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. వాస్తవానికి ఈ నెలాఖరులోగా బడ్జెట్‌కు ఆమోదం పొందాల్సి ఉంది. ఈ నేపథ్యంలో బడ్జెట్ పద్దులపై చర్చకు చాలా తక్కువ సమయం కేటాయించాల్సి ఉంటుంది. అంతకుముందు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది.

సాగుకు ప్రత్యేక బడ్జెట్ లేదు

» ఆలోచన విరమించుకున్నట్లు సీఎం ప్రకటన

హైదరాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టాలన్న ఆలోచనను విరమించుకున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. రాజ్యాంగ నిబంధనలు, అసెంబ్లీ నియమావళి.. శాఖల వారీగా ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి అంగీకరించబోవని అధికారులు వివరణ ఇవ్వడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. సోమవారం ఆయన 2018-19 బడ్జెట్‌తో పాటే.. వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్‌పై ప్రగతి భవన్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం మొదటి నుంచి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, ఈ సారి బడ్జెట్లో రైతుల కోసం మరిన్ని కార్యక్రమాలు, పథకాలకు నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. సమీక్షలో మంత్రులు హరీశ్ రావు, పోచారం, ఈటల, తుమ్మల, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రగతిభవన్ ముట్టడి.. ఉద్రిక్తం

» మోదీని కించపరిచారంటూ బీజేపీ నిరసన

» నాయకులు, పోలీసుల మధ్య తోపులాట

» లక్ష్మణ్, కిషన్‌రెడ్డి హౌస్ అరెస్టు

హైదరాబాద్‌సిటీ/సోమాజిగూడ/పంజాగుట్ట , మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : ప్రధాని మోదీపై సీఎం చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ సోమవారం బీజేపీ చేపట్టిన ప్రగతిభవన్ ముట్టడి ఉద్రిక్తతకు దారి తీసింది. టీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మొదటి సారి ఆందోళన చేపట్టిన బీజేపీ నేతలు.. కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతకుముందు ప్రగతిభవన్ ముట్టడికి బయలుదేరిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, ఎమ్మెల్యే కిషన్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. మరో వైపు నియోజకవర్గాల నుంచి తరలివస్తున్న నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులో తీసుకున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పలు దఫాలుగా బీజేపీ నాయకులు క్యాంపు ఆఫీసుకు వచ్చేందుకు ప్రయత్నించగా పోలీసులు నిలువరించారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని అరెస్టు చేయడానికి ప్రయత్నించగా, ఆయన తన కారు దిగి ఆటోలో ప్రగతి భవన్‌కు చేరుకున్నారు. బద్దం బాల్‌రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి తమ అనుచరులతో సీఎం క్యాంపు ఆఫీసు సమీపంలోని రహదారిపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. దీంతో వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని వ్యానులో తరలించారు. ఈక్రమంలో పోలీసులు, బీజేపీ నాయకుల మధ్య తోపులాట జరిగింది. గృహ నిర్బంధంలో ఉన్న కిషన్‌రెడ్డికి ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ సంఘీభావం తెలిపారు.



బీజేపీ కార్యకర్తలను అరెస్టు చేసి వ్యానులో తరలిస్తున్న పోలీసులు

'తిరస్కరణ' విత్తనాలు మార్కెట్లోకి!

» రైతులకు తిరిగి ఇస్తున్న పత్తి విత్తన కంపెనీలు

» నకిలీ విత్తనాలుగా చలామణి

గద్వాల, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): విత్తన కంపెనీలు తిరస్కరించిన పత్తి విత్తనాలు తిరిగి మార్కెట్లోకి వస్తున్నాయి. నకిలీ విత్తనాలను విక్రేతలు వీటిని వినియోగించుకుంటున్నారు. నిబంధనల ప్రకారం.. నాణ్యత లేని విత్తనాలను కంపెనీలు నిర్వీర్యం చేసి రైతులకు తిరిగి ఇవ్వాలి. జీవోటీ పరీక్షల్లో పత్తి మొలకలు 90 శాతానికి తక్కువ ఉంటే.. వాటిని తిరస్కరిస్తారు. అలాంటి విత్తనాలను మొలకెత్తకుండా నిర్వీర్యం చేసి, రైతులకు ఇస్తారు. అవి పశువుల దాణాగా తప్ప.. వ్యవసాయానికి పనికిరావు. కానీ.. విత్తన కంపెనీలు తిరస్కరణకు గురైన విత్తనాలను నిర్వీర్యం చేయకుండానే రైతులకు తిరిగి ఇచ్చేస్తున్నాయి. వ్యవసాయ శాఖ లేఖతోనే అలా చేస్తున్నట్లు కంపెనీలు చెబుతున్నాయి. దీన్ని పత్తి విత్తన మాఫియా ఆసరాగా చేసుకుంటోంది. తిరస్కరణకు గురైన విత్తనాలను.. దొడ్డిదారిన పత్తి రైతులకు విక్రయిస్తున్నారు. విత్తనాలకు కోటింగ్ ఇచ్చి, నకిలీ లేబుళ్లతో విక్రయిస్తున్నారు. కొందరు పెద్దలు, సీడ్ ఆర్గనైజర్లు కలిసి.. వ్యవసాయ శాఖతో కంపెనీలకు ఆ ఆదేశాలు ఇప్పించాయనే ఆరోపణలున్నాయి. రాష్ట్రంలో జోగుళాంబ-గద్వాలలో రైతులు రూ.500 కోట్ల విలువైన పత్తి విత్తనాలను పండిస్తారు. ఏటా కోటి విత్తన పాకెట్లను కంపెనీలకు అందిస్తారు. వీటిని దేశంలో పత్తి సాగు చేసే రాష్ట్రాల్లో 25 శాతం భూములకు విక్రయిస్తారు. గుజరాత్, కర్ణాటక, తమిళనాడు, ఏపీ విత్తనాల కంటే గద్వాల రకానికి డిమాండ్ ఎక్కువ.



విత్తన కంపెనీలు తిరస్కరించిన పత్తి విత్తనాలు

ఈశాన్య విజయాలు

ఎన్నికల ఫలితాలను విశ్లేషించడం ఎంతో కష్టం. ఒక పార్టీ విజయానికి, అప్పటిదాకా అధికారంలో కొనసాగిన పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతే కారణమా లేక ఈ పార్టీపట్ల ప్రజల్లో కొత్తగా ఏర్పడిన నమ్మకం కారణమా?, దాని నాయకత్వమో, అభ్యర్థుల గుణగుణాలు కారణమా? అన్నింటికీ మించి ఎన్నికల ఎత్తులు, పొత్తులు, వ్యూహాలే ప్రధానంగా ఆ పార్టీ అధికారంలోకి రాగలిగిందా? అన్నవి ఎంతో క్లిష్టమైన ప్రశ్నలు. ఈశాన్య రాష్ట్రాలంటూ గంపగుత్తగా ఒక్కమాటలో తేల్చేస్తున్నా సాంస్కృతికంగా ఎంతో వైవిధ్యమైన రాష్ట్రాలవి. త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ రాష్ట్రాలు ఎన్నికల ఫలితాల్లోనూ ఈ వైవిధ్యాన్ని విస్పష్టంగా చూపించాయి. త్రిపురలో స్థానిక భాగస్వామితో కలసి ఎన్నికల్లోకి దిగిన బీజేపీ అక్కడ అనూహ్యంగా మూడింట రెండువంతుల స్థానాలు తానే గెలుచుకుంది. నాగాలాండ్‌లో బీజేపీ తనకంటే అధికస్థానాలు గెలుచుకున్న ఒక బలమైన స్థానిక పార్టీతో అధికారాన్ని పంచుకుంటున్నది. మేఘాలయలో కాంగ్రెస్‌కు అధికస్థానాలు వచ్చినా, రెండు స్థానాలు మాత్రమే గెలుచుకున్న బీజేపీ అక్కడ ఓ బలమైన స్థానిక పార్టీతో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నది. ఎన్నికల ఫలితాల తరువాత కాన్రాడ్ సంగ్మా బీజేపీతో చేతులు కలపడం ఖాయమని ఓటర్లకు ముందే అవగాహన ఉన్న సందర్భం ఇది.

ఎన్నికలు జరిగిన మూడు రాష్ట్రాల్లోనూ బీజేపీ అధికారంలోకి రాగలగడం విశేషమైన పరిణామం. బీజేపీ వ్యూహకర్తలు చాలా సందర్భాల్లో అన్నట్టుగా, రాజకీయ పార్టీలకు ఎన్నికల్లో విజయమే అత్యంత ప్రధానం. సిద్ధాంత రాద్ధాంతాలన్నీ ఆ తరువాతే. కేంద్రంలో అధికారంలో ఉండటం, స్థానిక అవసరాలకు అనుగుణంగా సిద్ధాంతాల్లో రాజీపడటం, అద్భుతమైన వ్యూహాలను రచించడం, పొత్తులు, ఎత్తుల విషయంలో ఎటువంటి మొహమాటాలకూ పోకపోవడం వంటివి ఈశాన్యంలో బీజేపీ విజయానికి కారణాలు. ఇతర పార్టీలనుంచి నాయకులను దిగుమతి చేసుకొని తన లోటుపాట్లను భర్తీ చేసుకోవడానికి కూడా బీజేపీ వెనుకంజ వేయలేదు. ఆయా వ్యక్తుల చిహ్నాలు, సిద్ధాంతాలకంటే, మంచి చెడులకంటే వారి ఆర్థికబలమూ, ఎన్నికల్లో నెగ్గుకొచ్చే శక్తే ప్రధానంగా అభ్యర్థుల జాబితాను సిద్ధం చేయడంలో బీజేపీ అనేక అడుగులు ముందున్నది. బీజేపీ ధనబలమూ, పరివార్ కూటమి క్షేత్రస్థాయి కృషీ ఈ విజయానికి కారణాలన్న వాదనలను అటుంచితే, కాంగ్రెస్, కమ్యూనిస్టులు దీని దూకుడునూ, ఎత్తుగడలనూ ఏమాత్రం తట్టుకోలేకపోయాయన్నది వాస్తవం. ఈశాన్యంలో బీజేపీకి చోటుండదన్న పాతకాలపు పడిగట్టు వాదనలన్నీ ఈ ఫలితాలతో వీగిపోయాయన్న మాట కూడా నిజమే. బీజేపీ విషయంలో తమకు ఎటువంటి వ్యతిరేకతా లేదని చెబుతూనే, నాగాలాండ్‌లోనూ, మేఘాలయలోనూ ఓటర్లు తమ అస్తిత్వ, రాజకీయ ఆకాంక్షలకు అనుగుణంగానే ఓటుచేస్తూ, వాటి విషయంలో ఏ మాత్రం రాజీపడటం లేదని తేల్చిన విషయాన్ని కూడా గుర్తించాలి. మిగతా దేశం వేరు, మీరు వేరు అంటూ ఈశాన్యంలో బీజేపీ చూపిన సైద్ధాంతిక రాజీ ఎన్నికల్లో బాగా పనిచేసినట్టు కనిపిస్తున్నది. గోవధ, గొడ్డుమాంసం ఇత్యాదివి మిగతా దేశానికే కానీ, ఈశాన్య రాష్ట్రాలపై తన సాంస్కృతిక ఎజెండాను రుద్దే ఆలోచన లేదని బీజేపీ విస్తృతంగా ప్రచారం చేసుకుంది. నాగాలాండ్, మేఘాలయల ప్రత్యేక సంస్కృతిని పరిరక్షించడం, వారసత్వాన్ని గౌరవించడం, ఆహారపుటలవాట్లలో ఏమాత్రం జోక్యం చేసుకోకపోవడం వంటి ప్రమాణాలు ఈ రెండు రాష్ట్రాల క్రైస్తవుల్లో బీజేపీపై నమ్మకాన్ని కలిగించాయి.

మోదీ అన్నట్టుగా త్రిపురలో బీజేపీ ఒకేమారు శూన్యంనుంచి శిఖరాన్ని చేరింది. సీపీఎం కంచుకోటను బద్దలుకొట్టడం మోదీ, అమిత్‌షాల కదనోత్సాహాన్ని మరింత పెంచింది. కర్ణాటక, కేరళ, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాలు ఇక మనవేనని కార్యకర్తలను కర్తవ్యోన్ముఖులను చేయడానికి అధినాయకులకు ఈ విజయం ఉపకరించింది. మాణిక్ సర్కార్ నిరాడంబర శైలి, మచ్చలేని వ్యక్తిత్వం, అవినీతి రహిత పాలన వంటివన్నీ వీగిపోయి ఏ అంశాలు బీజేపీకి దోహదం చేశాయో తెలియదు కానీ, త్రిపుర విజయం బీజేపీ కీర్తికిరీటంలో కలికితురాయి. 90శాతం అక్షరాస్యతను సాధించి, ఉన్నంతలో దేశంలోనే మంచి ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్న మాణిక్ సర్కార్ ప్రభుత్వం ఇంత ఘోరంగా ఓటమిపాలు కావడానికి కాలంతో పాటు సహజంగా పోగుబడే అధికారపక్ష వ్యతిరేకత కూడా ఓ కారణం కావచ్చును. ఈ అసంతృప్తిని అయిదేళ్ళక్రితం నాటి ఎన్నికల్లో కాంగ్రెస్ సద్వినియోగం చేసుకోలేకపోవడం కూడా ఇప్పుడు బీజేపీకి ఘనవిజయాన్ని చేకూర్చివుండవచ్చు. ప్రజలు కోరుతున్న సత్వరమార్పును అందించలేకపోవడం, ముఖ్యంగా యువతరం ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఆయన పాలనలేకపోవడం కారణాలుగా కనిపిస్తున్నాయి. ఈ మూడు రాష్ట్రాల ఫలితాలు చెబుతున్నది అదే. మిగతాదేశంతో సమానంగా తమ ప్రాంతం కూడా వేగంగా అభివృద్ధి చెందాలనీ, ఢిల్లీ, ముంబై, బెంగుళూరు తదితర నగరాల మాదిరిగానే తమ నగరాలూ అభివృద్ధి చెందాలని ఈశాన్య రాష్ట్రాల యువతరం కోరుకుంటోంది. అధికారంలోకి రావడంతోనే ఈశాన్యంపై మోదీ దృష్టిపెట్టడం ద్వారా, మిగతాదేశంతో తమ ప్రాంతాన్ని అనుసంధానించే పని జరుగుతున్నదనీ, ప్రధాన భూభాగంలోని అన్ని అవకాశాలూ ఇకపై తమకు దక్కుతాయన్న విశ్వాసాన్ని మోదీ అక్కడి యువతరంలో కలిగించగలిగారు. మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాలను కూడా మార్చివేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాత్కాలిక అవసరమే కావచ్చును కానీ, పరస్పరం కత్తులు నూరుకొనే అఖిలేష్, మాయావతి చేతులు కలపడం, ఫ్రంట్‌లు కట్టే ఆలోచనలు వేగవంతం కావడం, కాంగ్రెస్‌తో కమ్యూనిస్టులు చేతులు కలపాలన్న వాదన మరోమారు బలంగా తెర మీదకు రావడం ఈ ఫలితాల ప్రభావమే కావచ్చు.

థర్డ్ ఫ్రంట్ అవసరముంది!

జనగళం

స్వతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎక్కువ కాలం రెండే పార్టీలు దేశాన్ని పాలిస్తున్నాయి. అప్పట్లో కొందమంది నాయకులు థర్డ్ ఫ్రంట్ పై చర్చలు జరిపారు కానీ అవి కార్యరూపం దాల్చలేదు. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ థర్డ్ ఫ్రంట్ గురించి మాట్లాడటమే కాకుండా, దేశంలో గుణాత్మక మార్పు రావాలనీ, అవసరమైతే తాను నాయకత్వం వహిస్తాననీ ముందుకురావడం ఆహ్వానించతగ్గ పరిణామం. భౌగోళికంగా విడియినా తెలుగువారు అంతా ఒక టేనని నిరుపించాల్సిన అవసరంఉంది. తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా ఆనాడు ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించి అధికారంలోకి రావడమే కాకుండా థర్డ్ ఫ్రంట్‌కి నాయకత్వం వహించారు. అలాంటి సత్తా కేసీఆర్‌కి ఉందని చెప్పవచ్చు. ఆయన పూర్వం ఎంపీగా, కేంద్ర మంత్రిగా కూడా ఉన్నారు. ఆ పరిచయాలు కూడా ఉపయోగపడతాయి. ఆయన ప్రత్యేక హోదా గురించి మాట్లాడి ఆంధ్ర ప్రజల మనసులను కూడా గెలుచుకొన్నారు. దక్షిణాదిని చిన్నచూపు చూస్తున్నారు అనే భావన ఎప్పటి నుంచో ఉంది. బడ్జెట్ కేటాయింపులలో ఎప్పుడూ దక్షిణ రాష్ట్రాలకు అన్యాయమే. కారణం దక్షిణాదిన ప్రాంతీయ పార్టీలదే హవా కావడం. ఈ స్థితిలో దక్షిణాది పార్టీలన్నీ ఒక్కటిగా నిలవాల్సిన అవసరం ఉంది. కేసీఆర్ వ్యూహాలతో పాటుచంద్రబాబు చాకచక్యం కూడా అవసరమే. పవన్ కళ్యాణ్ మద్దతు ఎలాగూ ఉంది. మమత బెనర్జీ ఇప్పటికే కేసీఆర్‌కు మద్దతు తెలపారు. ఇలాగే అన్ని ప్రాంతీయ పార్టీల మద్దతు తీసుకుంటే తప్పకుండ బీజేపీకి ధీటుగా జవాబు చెప్పగలుగుతారు.

– విరాజిత (నిజాగ్ని), హైదరాబాద్

భాగ్యనగర్ రేడియో

కవి, విద్వత్పరుడు గడియారం రామకృష్ణ శర్మ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన ఆత్మకథ 'శతపత్రము' నుంచి కొన్ని భాగాలు ఇవి.

భారత రాజకీయాలలో బ్రహ్మాండమైన పరిణామాలు జరిగినాయి. గవర్నర్ జనరల్ లార్డు మౌంట్ బాటెన్ ఒక ప్రకటన చేసినాడు. ఇండియా మత ప్రాతిపదిక మీద రెండు ముక్కలై ఇండియా, పాకిస్తాన్ పేర్లతో 1947 ఆగస్టు 15తేదీన డొమినియన్ ప్రతిపత్తితో స్వతంత్ర్య రాజ్యాలవుతాయి. భారత దేశంలోని సంస్థానాలు ఏ డొమినియన్‌లో అయినా చేరడానికి గాని, స్వతంత్ర్యంగా ఉండడానికి గాని అధికారం కలిగిఉంటాయి. బ్రిటిష్ వాళ్ళు ఇండియాను 600 ముక్కలు చేయడానికి చేసిన కుతంత్రం ఇది. కాని ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ చాకచక్యం వల్ల అన్ని సంస్థానాలూ భారత్‌లో చేరిపోయినాయి. ఒక నిజాం నవాబు మాత్రం స్వతంత్రంగా ఉంటానని 1947జూన్ నెలలోనే ప్రకటించినాడు.

ఇత్తెహాదుల్ ముసల్మీన్ సంస్థ 'ఆజాద్ హైదరాబాద్' నినాదంతో దురాగతాలు భీషణంగా సాగించింది. ప్రధాని మిర్జా ఇస్మాయిల్ రాజీనామా ఇచ్చి వెళ్ళిపోయినాడు. 1వ నవంబరు 1947 తేదీన లాయఖలీ ప్రభుత్వం ప్రమాణం చేసింది. ఇదే నిజాం కడపటి ప్రభుత్వం.

• • •

స్టేట్ కాంగ్రెస్ సభల తర్వాత జూన్ నెల చివరలో కార్యవర్గ సమావేశం షోలాపూరులో జరిగింది. సంస్థానంలో స్వాతంత్ర్యోద్యమాన్ని తీవ్రస్థాయిలో నడపవలెనని తీర్మానించింది. స్వామీజీ కార్యవర్గాన్ని రద్దు చేసి ఒక కార్యాచరణ సమితిని (కౌన్సిల్ ఆఫ్ ఆక్షన్) నియమించారు. అందులో గోవిందదాస్ షరాఫ్, ప్రాణేశాచారి, జి.ఎస్. మేల్కోటి, మాడపాటి రామచంద్రరావు నలుగురు సభ్యులు. దిగంబరరావు బిందూ అధ్యక్షులుగా ఉన్నారు. మహాధ్యక్షునిగా తానే గోవిందదాస్ షరాఫ్ పూర్తి కార్యక్రమాలు నడిపించినాడు. తెలంగాణ, కర్నాటక, మరాట్వాడా ప్రాంతీయ సమితులు సంస్థానం బయట సరిహద్దులలో కార్యాలయాలు ఏర్పాటు చేసికొనెను. బెజవాడకు టి. హయగ్రీవాచారి, కర్నూలు పాగా పుల్లారెడ్డి గార్లను సర్వాధికారులుగా నియమించి కేశవరావుగారు జైలుకుపోయిరి. కర్నూలులో పాగా పుల్లారెడ్డిగారు ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభించిరి. కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రామిరెడ్డి గారు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు హుబ్జోజిరావుగారు మాకు తమ కార్యాలయమును సంస్థాన స్వాతంత్ర్య ఉద్యమానికి ఇచ్చి తోడ్పడిరి. స్టేట్ కాంగ్రెస్ ముఖ్య నాయకులందరూ జైలుకుపోయిరి. కార్యాచరణ సమితి ఉద్యమ నిర్వహణకు పూనుకున్నది. మొదటి కార్యక్రమం అన్ని తాలూకా, జిల్లా కేంద్రాలలో ముఖ్య గ్రామాలలో ఆగస్టు 15నాడు సత్యాగ్రహాలు జరిపించడం. నేను కార్యకర్తలతో సంప్రదించి చెన్నిపాడు, మానవపాడు, ఇటికాలపాడు, ఉండవెల్లి గ్రామాలలో ఎవరెవరు సత్యాగ్రహం చేయవలెనో నిర్ణయించి ఆ వివరాలను అలంపూరు పోలీస్ స్టేషన్‌కు తెలియజేసితిని. పుల్లారెడ్డిగారు నన్ను సత్యాగ్రహం చేయవద్దని కర్నూలు కార్యాలయంలో మీ అవసరం ఉందని గట్టిగా కోరి ఉండిరి. అందువల్ల నేను అలంపూరు పట్టణంలో సత్యాగ్రహాన్ని మానుకోవలసివచ్చెను. పోలీసు అమీన్ నేను తెలిపిన వారి పేరట అరెస్టు వారంట్లు తీసుకొని ఆగస్టు 15వ తేదీన పోలీసులకు ఇచ్చి ఆ కార్యాకర్తలను అరెస్టు చేయుటకు పంపిరి.



మా రేడియో ప్రతి దినం సాయంకాలం 7 గంటల నుండి 8 గంటల వరకు గంటసేపు వార్తలు, ప్రసంగాలు ప్రసారం చేసేది. మేము మా రేడియో ద్వారా నిత్యము రజాకార్లచే చంపిస్తుండిన హిందూ ప్రజలు భారతదేశంలోనే ఉండరేమో! మా వార్తలను 'ఆంధ్రప్రభ' యథాతథంగా ప్రకటించేది. వాటిని చూచిన మేం నవ్వుకొనేవాళ్ళం.

నేను కార్యకర్తలకు ఉత్సాహం కలిగించుటకై ఆ గ్రామాలకు పోతిని. 14వ తేదీన సాయంకాలం చెన్నిపాడుకు పోతిని. 15 వ తేదీన నిర్ణయించిన కార్యకర్తలను అతని తల్లిదండ్రులు బంధువులు సత్యాగ్రహం చేయనీయలేదు. గత్యంతరం లేక నేనే జండా ఎగిరించి సత్యాగ్రహం చేసితిని. అరెస్టు వారంటు నా పేర లేనందుకు పోలీసు నన్ను అరెస్టు చేయలేదు. అట్లే మానవ పాడు, ఇటికాలపాడు, ఉండవల్లి గ్రామాలలో కార్యకర్తలు భయపడినందువల్ల అన్ని చోట్లా నేనే చేయవలసివచ్చింది. కర్నూలు కార్యాలయంలో గద్వాల, అలంపూరు, ఆత్మకూరు, వనపర్తి, కొల్లాపురం, కొడంగల్, మక్తల్ కార్యకర్తలు ఎక్కువగా చేరిరి. మొదటి కార్యక్రమాల్లో భాగంగా సత్యాగ్రహులను క్రమ శిక్షణతో జరిపించి కొందరు కార్యకర్తలు జైళ్ళకు పోయిరి. ఆ తరువాత కార్యక్రమంగా మా కార్యలయం పక్షాన వాలంటీర్ శిక్షణ శిబిరాలు నిర్వహించ బడినాయి. తాలూకాలలో ఉద్యమాన్ని ప్రచారం చేయడం, మారువేషాలతో గ్రామాలకు పోయి ప్రజలను కలిసి ధైర్యం కలిగించడం, వార్తలు సేకరించడం, వార్త బులిటెన్లను ప్రచురించి గ్రామాలలో పంచడం జరిగింది.

కార్యాచరణ సమితి ఆదేశాల ప్రకారం సహాయనిరాకరణోద్యమం, పన్నుల నిరాకరణ, గ్రామాధికారుల రికార్డులు తగలబెట్టడం, ప్రభుత్వ భవనాలను ధ్వంసం చేయడం, గ్రామాధికారులతో రాజీనామాలు ఇప్పించడం, ప్రభుత్వానికి ఆదాయం ఇచ్చే ఈత చెట్లను కూల్చడం వంటి శాంతియుత కార్యక్రమాలు, విధ్వంస కార్యక్రమాలను చక్కగా చేసినారు.

ఇతర ప్రాంతీయ కార్యాలయాలు చేయని ప్రత్యేక కార్యక్రమం కర్నూలు కార్యాలయం చేసింది. అది ప్రసార కార్యక్రమాన్ని చేపట్టింది. వనపర్తి రాజారామేశ్వరరావుగారు, ప్రముఖ నాయకుడు జయప్రకాశ్ నారాయణ గారు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా నడిపి ఉండిన ట్రాన్స్ మిషన్ యంత్రాన్ని బొంబాయి నుండి తెప్పించి మా కార్యాలయానికి యిచ్చినారు. అది హైదరాబాద్ ప్రభుత్వంవారి దక్కన్ రేడియో కంటే శక్తివంతమైనది. కర్నూలులో మా కార్యాలయం ప్రక్కన ఉన్న పల్లెపాడు జాగీర్దారు చంద్రశేఖర్‌రెడ్డి గారి ఇంట్లో దాన్ని చాలా రహస్యంగా ఉంచినాము. జాగిర్దారు గారి కుమారులు జనార్ధన్‌రెడ్డి గారు, వారి అన్న గోవర్ధన్‌రెడ్డి గారు ఇద్దరూ ఆ యంత్రాన్ని తమ ఇంటిలో ఉంచడమే కాక దాన్ని సామర్థ్యంతో నడిపించి ఎంతో సహాయం చేసినారు. వారి సహాయం మరువరానిది.

నాకు వార్తా బులిటెన్ల ప్రచురణ, రేడియో ప్రసార బాధ్యతలు అప్పగించ బడినాయి. బులెటిన్లకు నానాతంటాలు పడి సేకరించిన వార్తలను ప్రచురించే కార్యములో నా మిత్రులు గొట్టు ముక్కల కృష్ణమూర్తిగారు సహాయకులుగా ఉన్నారు. పిఎస్ మూర్తి వార్తలను రోటరీ మిషన్ మీద ముద్రించడం వెంటనే అజ్ఞాత కార్యకర్తల ద్వారా జిల్లా గ్రామాలకు అందజేయడం బాధ్యత తీసుకున్నారు.

మా రేడియోకు 'భాగ్యనగర్ రేడియో' అని పేరు పెట్టినాము. మా రేడియో ప్రతి దినం సాయంకాలం 7 గంటల నుంచి 8 గంటల వరకు గంట సేపు వార్తలు, ప్రసంగాలు ప్రసారం చేసేది. వార్తలు తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు భాషలలో అరగంటసేపు, ప్రసంగాలు మూడు భాషలలో అరగంటసేపు ప్రసారమయ్యేవి.

ప్రభుత్వ దక్కన్ రేడియోను తెలుగులో ఆచార్య కురుగంటి సీతారామయ్య గారు నిర్వహించేవారు. స్టేట్ కాంగ్రెస్‌ను, స్వాతంత్ర్యోద్యమాన్ని అవహేళన చేస్తూ నాయకులను విమర్శిస్తూ ప్రసంగాలు చేస్తుండేవారు. నిజాం నవాబు ఘనకీర్తిని చాటించేవారు. మా రేడియో ద్వారా అదే స్థాయిలో ప్రసంగాలు చేసే వాళ్ళం. సీతారామయ్యను ఉర్దూలో వ్రాస్తే 'సత్తార్ మియ్యా' అవుతారు. దాన్నే మేము గ్రహించి సీతారామయ్య గారి ప్రసంగాలను ఘాటుగా తిట్టేవాళ్ళం. వార్తలలో నిజాం ప్రభుత్వం దురాగతాలను అతిశయోక్తులతో హాస్యధోరణిలో తెలిపే వాళ్ళం. మేము మా రేడియో ద్వారా నిత్యము రజాకార్లచే చంపిస్తుండిన హిందూ ప్రజలు భారతదేశంలోనే ఉండరేమో! మా వార్తలను 'ఆంధ్రప్రభ' యథాతథంగా ప్రకటించేది. వాటిని చూచిన మేం నవ్వుకొనేవాళ్ళం. మా భాగ్యనగర్ రేడియో కార్యక్రమాలు మొత్తం సంస్థానంలోనే కాకుండా విజయవాడ, మదరాసు వంటి దూరప్రాంతంలో గూడ వినబడేవి. మా ప్రచారం జయప్రదంగా సాగింది. 1948 జవరి 30వ తేదీన గాంధీజీ మరణించడంతో చివరి వాణి వినిపించి భాగ్యనగర్ రేడియో అంతరించింది.

(గడియారం రామకృష్ణ శర్మ శతజయంత్యుత్సవాల ప్రారంభ సభ నేటి సాయంత్రం 6గం.లకు డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరం, తెలంగాణ సారస్వత పరిషత్తు, తిలక్ రోడ్, హైదరాబాద్ నందు జరుగుతుంది.)

కమ్యూనిస్టులు ఎలా కూలిపోయారు?

ఐదు దశాబ్దాల క్రితం నాటి మాట. పశ్చిమ బెంగాల్‌లో లెఫ్ట్‌ఫ్రంట్ ప్రభుత్వాన్ని జ్యోతి బసు అప్పటికే సుస్థిరపరిచారు. ఆ రోజుల్లో భారతీయ కమ్యూనిస్టు పార్టీల సానుభూతిపరుల మధ్య ఒక జోక్ విన్పిస్తుండేది. ఇదీ ఆ హాస్యోక్తి: భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నాలుగు రాష్ట్రాలను పరిపాలిస్తున్నది. పశ్చిమ బెంగాల్, కేరళ, త్రిపుర... మరి నాలుగో రాష్ట్రం ఏదో తెలుసా? ఊపిరి బిగబట్టుకోండి మహాశయా– అది, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం!

ఆ తరువాత, మరీ ముఖ్యంగా సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైన తర్వాత వామపక్షాల అధికారంలో ఉన్న సంస్థలు, రాష్ట్రాలు నిర్దీత కాలంలో మళ్ళీ మళ్ళీ పెను దాడులకు గురవుతూనే ఉన్నాయి. కేరళలో ఎన్నికల పరాజయాలు సంభవించాయి. ప్రతిష్ఠాత్మక జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయ (జెఎన్‌యు) విద్యార్థి సంఘం ఎన్నికలలోనూ ఓటమి సంభవించింది. అయితే పశ్చిమ బెంగాల్, త్రిపురలు మాత్రం వామపక్షాలకు కంచుకోటలుగా ఉండిపోయాయి. ఈ రెండు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ గణనీయంగా ఓట్లను సాధించుకోలేక పోలేదు. అయినప్పటికీ అధికారానికి రాలేకపోవడం అటుంచితే, ప్రత్యామ్నాయ పార్టీ హోదాను సైతం కాంగ్రెస్ ఆశించలేక పోయింది.

ఒక్క 1984ను మాత్రమే ఇందుకు మినహాయింపుగా చెప్పవచ్చు. ఆ ఏడాది ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హత్యకు గురయ్యారు. దీంతో, ఆ సంవత్సరాంతంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలను ప్రజల భావోద్వేగాలు అమితంగా ప్రభావితం చేశాయి. రాజకీయాల్లోకి కొత్తగా ప్రవేశించిన మమతా బెనర్జీ లాంటి వారు కూడా సోమనాథ్ ఛటర్జీ లాంటి సీనియర్ మార్క్సిస్టు నాయకుడిని చాలా సునాయాసంగా ఓడించగలిగారు. సోమనాథ్ తండ్రి ఎన్.సి ఛటర్జీ పార్లమెంటులో శ్యామ ప్రసాద్ ముఖర్జీకి సమకాలికుడు. సీనియర్ ఛటర్జీ హిందూ మహాసభ నాయకుడు.

'భద్రలోక్' జ్యోతిబసు నాయత్వంలో సిపిఎమ్ అటు శ్రామిక వర్గాలకు, ఇటు కులీన వర్గాలకు; అలాగే మనసా వాచా కర్మణా కమ్యూనిస్టులైన వారికి, తాము కమ్యూనిస్టులమని చెప్పుకొంటున్నవారికి కూడా ఆమోద యోగ్యమైంది. సరే, కేరళలో అపార సామాజిక వైవిధ్యమూ, రాజ్య పాలనా విధానంలో ఒక సమ తౌల్య పరిస్థితి ఉన్న కారణంగా కమ్యూనిస్టులు ఆ రాష్ట్రంలో గుత్తాధినత్యాన్ని సాధించలేకపోయారు. ప్రతి అయిదేళ్ళకొకసారి అధికారం కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్), సిపిఎం సారథ్యంలోని లెఫ్ట్ డెమొక్రాటిక్ ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్) మధ్య పరస్పరం బదిలీ అవుతూ వస్తోంది.

వామపక్షాల విమర్శకులు భారతీయ కమ్యూనిస్టులను బూర్జువాలుగా అభివర్ణించడం కద్దు. రాజకీయ అధికారాన్ని తుపాకీ గొట్టం ద్వారా కాకుండా బ్యాలెట్ పోరు ద్వారా సాధించుకోవడానికి సంకల్పించినందువల్లే వారీ విమర్శకు గురయ్యారు. ఈ విమర్శ ఎంత తీవ్రంగా ఉన్నప్పటికీ ప్రజల దృష్టిలో ప్రధాన స్రవంతి కమ్యూనిస్టు పార్టీలు వామపక్షాలుగా మన్నన పొందుతున్నాయి.

పశ్చిమ బెంగాల్‌లో జ్యోతిబసు ప్రభుత్వం భూ సంస్కరణలను చరిత్రాత్మకంగా అమలు పరిచింది. అలాగే త్రిపురలో లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వాలు అనేక ప్రగతిశీల పథకాలు, కార్యక్రమాలు రూపొందించి అమలుపరిచాయి. పలు ప్రాంతాలు, రంగాలలో సిపిఎం ప్రభుత్వం సమర్థ పాలననందించి మంచి ఫలితాలు సాధించింది. అయితే పటిష్ఠ పాలననందించలేకపోయిన ప్రాంతాలూ, రంగాలూ ఉన్నాయి. ప్రజలు తమకు సమకూరుతున్న ప్రయోజనాలకు మాత్రమే ప్రాధాన్యమిచ్చినంతకాలం అంతా సజావుగా సాగిపోయింది. అయితే పరిస్థితులు మారిపోయిన తరువాత మాత్రమే లెఫ్ట్ ఫ్రంట్ పాలనతో జరుగుతున్న హాని గురించి పట్టించుకోవడం ప్రారంభించారు.

త్రిపురలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఓటమి, బహుశా భారతీయ జనతా పార్టీ విజయం కంటే విశాల చారిత్రక ప్రాధాన్యం ఉన్న సంఘటన. పార్లమెంటరీ రాజకీయ శక్తులుగా వామపక్షాలు ఉనికిని కోల్పోతున్న క్రమంలో అత్యంత ముఖ్యమైన దశకు ఆ ఓటమి గుర్తుగా నిలుస్తుంది. పశ్చిమ బెంగాల్‌లో నందిగ్రామ్, సింగూర్ భూముల స్వాధీనానికి వ్యతిరేకంగా సంవత్సరాల తరబడి అత్యంత తీవ్రస్థాయిలో జరిగిన ఆందోళన ఫలితంగా తొలుత 2009 సార్వత్రిక ఎన్నికలలోను, ఆ తరువాత 2011లో రాష్ట్ర శాసనసభా ఎన్నికలలోనూ సిపిఎం ఘోర పరాజయాల పాలయింది. అయితే త్రిపురలో, బెంగాల్‌లో వలే సంభావ్య పరాజయాలకు ఎటువంటి ముందస్తు సూచనలు లేవు. కాబట్టే త్రిపురలో సిపిఎం ఆకస్మిక పతనం, అందునా సైద్ధాంతిక శత్రువు చేతుల్లో ఓటమి ప్రజలను ముఖ్యంగా వామపక్షాల మద్దతుదారులను నిర్ఘాంత పరిచింది.



త్రిపురలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఓటమి, బహుశా భారతీయ జనతా పార్టీ విజయం కంటే విశాల చారిత్రక ప్రాధాన్యం ఉన్న సంఘటన. పార్లమెంటరీ రాజకీయ శక్తులుగా వామపక్షాలు ఉనికిని కోల్పోతున్న క్రమంలో అత్యంత ముఖ్యమైన దశకు ఆ ఓటమి గుర్తుగా నిలుస్తుంది.

ఏమైతేనేం భారతీయ జనతా పార్టీ శూన్యం నుంచి శిఖరానికి విజయ యాత్ర చేసింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ అధ్యక్షుడు అమిత్ షాల చిరకాల స్వప్నం ఎట్టకేలకు సాకారమయింది. బీజేపీ విజయం సహజంగానే సీతారాం ఏచూరి, ప్రకాశ్ కరత్‌లకు ఒక పీడకలగా పరిణమించింది. దురదృష్టకరమైన విషయమేమిటంటే నరేంద్ర మోదీ న్యూఢిల్లీలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ ఈ మార్క్సిస్టు నాయకుల మధ్య విభేదాలు మరింతగా తీవ్రమయ్యాయి. మోదీ సవాల్‌ను సమర్థంగా ఎదుర్కొనేందుకు అవసరమైన వ్యూహాలను సంయుక్తంగా రూపొందించడానికి మారుగా సీతారాం ఏచూరి, ప్రకాశ్ కరత్‌లు పరస్పర వ్యతిరేక ఎత్తులు–పై ఎత్తులలో మునిగిపోయారు.

త్రిపురలో సిపిఎం పరాజయం, ఒక రాజకీయ భావనగా వామపక్షాల మనుగడ అంశంపై ప్రశ్నలను లేవనెత్తింది. త్రిపుర విజయం ఒక ప్రారంభం మాత్రమేనని, పశ్చిమ బెంగాల్, కేరళలలో కూడా తమకు విజయం తప్పక సిద్ధిస్తుందని బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా ఆత్మవిశ్వాస పూరిత ప్రకటనను మమతా బెనర్జీ (బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి) మద్దతుదారులు కనీసం ప్రస్తుతానికి అపహసించడం ఖాయం. అయితే కేరళలో బీజేపీ రోజురోజుకూ బలం పుంజుకొంటోంది. ఇది కొట్టివేయలేని వాస్తవం. ఇటు సిపిఎం, అటు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఫ్రంట్‌లకు విశ్వసనీయ ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించే రోజు ఇంకా ఎంతో దూరంలో లేదని చెప్పక తప్పదు.

డైనింగ్ టేబుల్ పై ఉన్న ఒక కొత్త ఆహార పదార్థాన్ని, మరీ ముఖ్యంగా మిగతా పదార్థాలు అంత తాజాగా కనపడనప్పుడు, రుచి చూడడానికి ఎవరైనా ఆతురపడడం సహజం. గత శనివారం నాడు (ఈశాన్య రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజు) నన్ను ఒక టీవీ స్టూడియోకి, ఇంటికి తీసుకువెళ్ళి, తీసుకు వచ్చిన అంతగా చదువుకోని ట్యాక్సీ డ్రైవర్ ఒకరు నాకీ సత్యాన్ని ఎరుకపరిచాడు. ఆ ట్యాక్సీ వాలా నాతో ఇలా వ్యాఖ్యానించాడు: 'గరమ్ రసగుల్లా సబ్ ఖానా చాహ్తే హై' (ప్రతి ఒక్కరూ డైనింగ్ టేబుల్‌పై ఉన్న కొత్త ఆహార పదార్థం రుచిని ఆస్వాదించడానికి ఆతురపడుతున్నారు).

ప్రతి రాష్ట్రంలోనూ భారతీయ జనతా పార్టీ ఒక సరికొత్త వ్యూహంతో ఎన్నికలలో పాల్గొంటుండగా సిపిఎం కాలం చెల్లిన వ్యూహంతోనే ఎన్నికల సమరంలోకి దిగుతున్నది. ఒక కొత్త లక్ష్యంతో ముందుకొచ్చిన పార్టీగా కన్పించడం ద్వారా బీజేపీ ఓటర్లను విశేషంగా ఆకట్టుకోగలుగుతుంది. ఇది ఆ పార్టీ విజయానికి ఎంతైనా దోహదం చేస్తుందని చెప్పవచ్చు. మరి కమ్యూనిస్టులూ కాలంతో పాటు నడుస్తున్నారా? 1980వ దశకంలో కమ్యూనిస్టు పార్టీ పునరేకీకరణపై దృష్టిని కేంద్రీకరించవలసివున్న సమయంలో సిపిఎం, సిపిఐ నాయకులు పిసిజోషి నిర్దేశించిన మార్గం, బిటి రణదివె పంథాలలో ఏది ఉత్కృష్టమైనదో నిర్ణయించడానికి తమ శక్తి సామర్థ్యాలను పూర్తిగా వ్యయపరిచారు! సరే, 1996లో కేంద్రంలో ఒక సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహించేందుకు సిపిఎంకు ఒక చరిత్రాత్మక అవకాశం వచ్చింది. అయితే జరిగిందేమిటి? అధికారం చేపట్టే విషయమై ఏకాభిప్రాయం లేకపోవడంతో ఆ అవకాశాన్ని కాలదన్నారు. అధికార సాఫల్యత విషయమై సంశయాగ్రస్తులైన సిపిఎం యువ నాయకులు, జ్యోతిబసు ప్రధానమంత్రి అయ్యే అవకాశాలను ధ్వంసం చేశారు.

గత రెండు సంవత్సరాలుగా దేశరాజకీయాల తీరుతెన్నులు ఒక సత్యాన్ని స్పష్టం చేస్తున్నాయి. మోదీ మహాశక్తి అప్రతిహత పురోగమనాన్ని అడ్డుకోవాలంటే ప్రతి చోటా బీజేపీకి వ్యతిరేకంగా సమైక్య కూటమిని నిర్మించాలని వివిధ రాజకీయ పరిణామాలు స్పష్టం చేశాయి. రాజకీయాలలో అనుభవం లేని వారికి సైతం ఈ వాస్తవం అర్థమవుతుంది. అయినా సీతారామ్, కరత్ పంథాలలో దేనినను సరించాలనే విషయమై వాద ప్రతివాదాలలో సిపిఎం తల మునకలయింది!

సీతారాం ఏచూరి, ప్రకాశ్ కరత్ లిరువురూ జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయ పాత విద్యార్థులే. కీలక సమయాల్లో ఈ ఇరువురూ జెఎన్‌యు విద్యార్థి సంఘానికి అధ్యక్షులుగా ఉన్నారు. విచారకరమైన విషయమమేమిటంటే ఇప్పటికీ వారు ఓటర్లకు నివేదిస్తున్న విషయాలు అంశాలు, డిన్నర్ అనంతరం స్టూడెంట్ మెస్‌ల వద్ద గుమిగూడిన గుంపుల ఎదుట చేస్తున్న అభిభాషణలకు భిన్నంగా ఉండడం లేదు మరి. వామపక్షాల ప్రభావం, పాత్ర అత్యంత చిన్న 'రాష్ట్రానికి' మాత్రమే పరిమితమయ్యే ప్రమాదం ఇప్పుడు మరింతగా పెరిగింది. అయితే వామపక్షాలు ఎంతకాలం పాటు ఈ కోట బురుజును కూలిపోకుండా రక్షించుకోగలవు?

■ నీలాంజన్ ముఖోపాధ్యాయ్

(ది ఎకనామిక్ టైమ్స్ మ్యాగజైన్ సౌజన్యంతో)

మా అడుగు ముందుకే!

'మగవాళ్ళు హింసింప బడితే అది విషాదం ఆడవాళ్లు హింసించ బడితే అది ఆచారం'

– లెట్టీ కొటిన్ పోగ్రెబిన్, అమెరికన్ రచయిత

ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఐక్య రాజ్య సమితి ద్వారా ఒక అంశాన్ని తీసుకుంటుంది. ఈ సంవత్సరం జీవితాలని ప్రభావితం చేస్తున్న, మార్పుని తీసుకువస్తున్న పట్టణ, గ్రామీణ మహిళా కార్యకర్తల జీవితాల గురించిన అంశం తీసుకుంది. స్త్రీలకి న్యాయం, రక్షణ, అభివృద్ధి వంటి అనేక అంశాలపై పని చేసే చాలామంది మహిళలు రకరకాల స్థాయిల్లో పని చేస్తున్నారు. క్షేత్ర స్థాయిలో తప్పితే అణగారిన వర్గాలకి చెందిన మహిళలు ప్రభుత్వంలో, ఇతర సంస్థలలో కీలకమైన పదవులలో లేరు. ఇందుకు కులం, వర్గం, లింగం మతం, చదువుకు దూరంగా ఉంచబడడం, తల్లి తండ్రులు, కుటుంబ ప్రోత్సాహం, సమాజం నుండి మద్దతు లేకపోవడం వంటి అనేక కారణాలు ఉన్నాయి. మహిళలందరినీ ఒకే గాటన కట్టడం మాత్రం కుదరదు. అట్టడుగున ఉంచబడ్డ కులాల నుంచి మహిళలు బయటకు రావడమే ఒక ఉద్యమం. అక్కడ నుంచి తనకు తానుగా నిలబడి, ఇతరుల కోసం నిలబడడం ఎంతో పెద్ద సాహసంతో కూడుకున్న పని. ఈ మార్కెట్, మనువాదం, పితృస్వామ్య, కుల సమాజాలలో మరీ కష్టం. ఉన్నత కుటుంబంలో, భారతదేశంలో అయితే ఆధిపత్య కులంలో పుట్టిన మహిళలకు చాలా వెసులుబాటు ఉంటుంది. మంచి చదువు చదివేందుకు, తోచిన వృత్తి ఎంచుకుని తనకు తానుగా నిలబడేందుకూ పెద్ద అడ్డంకులు ఉండవు. ఒకవేళ పేదరికం నుంచి వచ్చినా ఇబ్బందులు ఉండొచ్చు, కొన్నిసార్లు సంప్రదాయ కుటుంబాల ఆంక్షలు ఉండవచ్చు, కానీ అవి అధిగమించదగ్గవే. రాజకీయ, కళాకారుల కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా రాజకీయ నేతలు, కళాకారులు కావడం; వాళ్ళ కోసం ముందే అన్నీ సిద్ధం చేసి పెట్టే తల్లి తండ్రులు, కుల వ్యవస్థ మనముందు కనపడుతూనే ఉన్నాయి. అక్కడ కష్టాలు లేవని అనడం కాదు కానీ దళిత, ఆదివాసీ, ముస్లిం, మైనారిటీ మహిళలతో పోల్చుకుంటే మాత్రం అవి అంత పెద్దవి కావు. అయినా పీత కష్టాలు పీతవి అంటే చెప్పేది ఏమీ లేదు.

ఈ దేశంలో ఇప్పటికీ 50శాతం మంది ఆడపిల్లలకి 18ఏండ్లు రాకుండానే పెళ్లిళ్ళు అవడం కూడా ఆచారమే, అది హింస కాదు, కాకూడదు! పేదరికానికి బలయ్యేది, ఇటువంటి ఆచారాలకు ఆడపిల్లలని బలిచ్చేది కూడా అణగారిన కులాలే. ఈ కుల అత్యాచారాల గణాంకాలు ఇవ్వడానికి ప్రభుత్వం ఇష్టపడదు. ఎక్కువగా గ్రామీణ స్త్రీలు రక్తహీనత, పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. చదువుకుంటే, తన కాళ్ళమీద తాను నిలబడితే, స్వయం నిర్ణయాధికారం వస్తుందని సిద్ధాంతం చెపుతుంది కానీ దళిత, ఆదివాసీ ఇతర అణగారిన స్త్రీలకి కుటుంబ భారంతో పాటు సమాజాన్ని మార్చే పని కూడా భుజాన పడుతోంది. ఎందుకంటే తన బతుకు తనదిగా లేదు, అది సమాజాభివృద్ధిలో భాగమై ఉంది. తన మార్పు కోసం పాటు పడడమంటే కేవలం తనకి సంబంధించినది మాత్రమే కాదు సమాజానికి, విలువలకి, స్వేచ్ఛకి, గౌరవానికి సంబందించినది. ఒక ఆదివాసీ మహిళ అడవిని కాపాడడానికి కొట్లాడుతున్నదంటే అది కేవలం ఆమె, కుటుంబం కోసం మాత్రమే కాదు మానవాళి మనుగడ కోసం అని అర్థం చేసుకోవాలి.

ప్రభుత్వం నుండి ఏ చిన్న అవకాశం వచ్చినా విడవకుండా తమ కాళ్ళ మీద తాము నిలబడడానికి ముందుకు వస్తున్నారు మహిళలు. మరో వైపు పితృస్వామ్యానికీ, బ్రాహ్మణ, హిందూవాదాలకూ వ్యతిరేకంగా గళం విప్పుతున్నారు. దళిత మహిళలందరూ ఏకమై తమ హక్కులకై పోరాడుతున్నారు. అయితే ఎవరి వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయి అన్నది కాలమే నిర్ణయిస్తుంది.

కానీ ఇప్పుడు.. తమ జీవితాలని ఫణంగా పెడుతూ, కుటుంబాలని వదిలేసి, సమాజాన్ని ఎదుర్కొంటున్న మహిళలకి ఈ దేశం ఇస్తున్నదేమిటి? మాదిగ రిజర్వేషన్ పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన భారతక్క చావు ఇంకా స్మృతి నుంచి చెరిగి పోలేదు. ఆదివాసీ కార్యకర్త సోని సోరిని ఎన్ని విధాలుగా హింసించారో అందరికీ తెలుసు. ఉన్నత చదువులు చదివి ఆదివాసీలకే జీవితాన్ని అంకితం చేసిన బేలా భాటియా.. అనేక మంది యువతులు అక్కడ పని చేయటానికి పోయి ప్రాణాలు ఎప్పుడు పోతాయో, జైలుకి ఎప్పుడు పోతామో కూడా తెలియని పరిస్థితిలో ఉన్నారు. యూనివర్సిటీలలో ఉండి మానవ హక్కుల కోసం మహిళా టీచర్లు గళం విప్పితే వాళ్ళ మీద కేసులు, ఆరోపణలు చూస్తూనే ఉన్నాం.

ఇక తెలంగాణా రాష్ట్రం విషయానికొస్తే, దశాబ్దాల త్యాగాల మీద వచ్చిన తెలంగాణ మహిళలకి ఇచ్చిన గౌరవం ఏమిటి? రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో మహిళలకి చోటేది? ఒక కుటుంబ పాలన, భూస్వామ్య పాలన నడుస్తోంది. మతతత్వ పార్టీ కాదంటూనే పూర్తిగా మతం ముసుగుకప్పుకొని సాగుతున్న పరిస్థితి. నక్సలైట్ ఎజెండా నాది అంటూనే శృతి దగ్గరనుంచి నిన్న జరిగిన అన్యాయపు బూటకపు ఎంకౌంటర్లలో లెఖ్ఖ లేనన్ని హత్యలు. దేశాన్ని మార్చే దిశలో పని చేయడానికి ప్రాణాలకి తెగించిన వీరవనితలు, అమాయకపు ఆదివాసీ బిడ్డలు పిట్టల్లా రాలిపోతున్నారు. వారికి మనం ఇచ్చిన గౌరవం బంధించి, హింసించి ప్రాణాలు తీయడం. ఈ హత్యలపై ఎవరూ మాట్లాడరు. అధికార పక్షం కానీ, ప్రతిపక్షం కానీ. ఈ ఒక్క విషయంలో అందరికీ ఒకే అవగాహన, సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయి. తుపాకీతో మార్పు సాధ్యమవుతుందా అనేది వేరే విషయం. డెబ్బై వసంతాల ప్రజాస్వామ్యంతో ఏమన్నా మార్పు వచ్చిందా అని మనం ఎన్నడూ ప్రశ్నించుకోం. కనీసం అక్కడ, వాళ్ళు నమ్మిన విప్లవ సిద్ధాంతంలో స్త్రీలకి సమాన గౌరవం, హక్కులు ఉంటాయనేది మనం వింటున్నాం.



కులం, మతం, అభివృద్ధి, రాజ్యం పేరుతో ఎన్ని రకాలుగా హింసించబడుతున్నా మహిళలు ఎక్కడా ఆగింది లేదు. 'మీ టూ' అంటూ తమకు జరిగిన అన్యాయాలపై ఒక ఉద్యమంలా బయటకొచ్చి బహిరంగంగా మాట్లాడుతున్నారు. సోషల్ మీడియా ద్వారా తమకు జరిగిన అన్యాయాలని చెప్పగలుగుతున్నారు. ప్రభుత్వం నుండి ఏ చిన్న అవకాశం వచ్చినా విడవకుండా తమ కాళ్ళ మీద తాము నిలబడడానికి ముందుకు వస్తున్నారు. పితృస్వామ్యానికి, బ్రాహ్మణ, హిందూవాదానికి వ్యతిరేకంగా గళం విప్పుతున్నారు. దళిత మహిళలందరూ ఏకమై తమ హక్కులకై పోరాడుతున్నారు. అయితే ఎవరి వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయి అన్నది కాలమే నిర్ణయిస్తుంది.

■ సూరేపల్లి సుజాత

(మార్చి 8న ప్రపంచ మహిళా దినోత్సవం)

ఫారం - సి
(ప్రకటన)

(చట్టంలోని సెక్షన్ 11 ప్రకారం 10 ఎ మినహాయింపు అనుసరించి)
(నిబంధన 6/12 చూడుము)
తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యూ శాఖ

జిల్లా కలెక్టర్ ఫైల్ నెం. జి/4428/17 తేది. 02.03.2018
ఫైలు నెం. సి/1866/2017 తేది. .02.2018
గెజిట్ నెం. 37/2018 తేది. 02.03.2018

తెలంగాణ ప్రభుత్వము / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలము, మల్కాపురం గ్రామములో విస్తీర్ణం ఎ.194.04 భూమిని ప్రజా ప్రయోజనార్థం తెలంగాణ ఇండస్ట్రీయల్ పార్కు (టి.యస్.ఐ.ఐ.సి) ఏర్పాటు కోసం ఈ దిగువ చూపిన భూమిని అవసరమైయున్నదని భావించినందున సదరు భూసేకరణ ప్రకటన జారీ చేయనైనది.

ప్రభుత్వ ఉత్తర్వుల G.O.Ms.No. 52 ఇండస్ట్రీస్ & కామ్మేర్సు (ఐ.పి.&ఐ.ఎన్.ఎఫ్) శాఖ తేది : 01.08.2017 ద్వారా తెలంగాణ ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటు కొరకు భూసేకరణ, నష్టపరిహారం, మరియు పునరావాస మరియు పునరుపాధి కల్పన, (పారదర్శకత మరియు న్యాయబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు) చట్టం-2013 లోని చాప్టర్-III (సామాజిక ప్రభావ అంచనా), చాప్టర్-III (ఆహారభద్రత పథకము) వర్తింపు నుండి మినహాయింపు ఇవ్వనైనది.

నిర్వాసితుల కుటుంబ పునరావాస, పునరుపాధి అంశాలకు సంబంధించిన శ్రీయుత సంయుక్త కలెక్టర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ యాదాద్రిభువనగిరి గారు ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్‌గా నియమింపబడినారు.

అందువలన తెలియజేయునది ఏమనగా పైన తెలిపిన ప్రాజెక్టు కొరకు యాదాద్రి భువనగి జిల్లా, చౌటుప్పల్ మండలంలోని మల్కాపురం గ్రామములో విస్తీర్ణం ఎ194.04 గుంటలు భూమి/ హెక్టార్ల నిర్థిష్ట కొలతలు దిగువ చూపిన వివరాలతో ఉన్న భూములు భూసేకరణ చేయుటకు ప్రతిపాదించనైనది.

షెడ్యూల్

గ్రామము : మల్కాపురం మండలం : చౌటుప్పల్ జిల్లా : యాదాద్రి భువనగిరి

క్ర. సం.	సర్వే నెం.	భూమి విధం (పట్టా/ ప్రభుత్వ/ ఇనాం	భూమి రకం (ఖుష్కి /తరి)	భూసేకరణ చేయు విస్తీర్ణం	పట్టాదారుని పేరు తండ్రి / భర్త పేరు	అనుభవదారుని పేరు తండ్రి / భర్త పేరు	చెట్లు రకం/ నిర్మాణం రకం	భూమి సరిహద్దులు ఉ	ద	ప	తూ
1	644/2	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	బద్రి యాదయ్య, తండ్రి నర్సింహ్మ	బద్రి యాదయ్య, తండ్రి నర్సింహ్మ	లేవు	-	-	-	-
2	644/3	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	శిలివేరు యాదయ్య, తండ్రి పాపయ్య	శిలివేరు యాదయ్య, తండ్రి పాపయ్య	లేవు	-	-	-	-
3	644/4	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	సోమ మల్లారెడ్డి, తండ్రి నారాయణరెడ్డి	సోమ మల్లారెడ్డి, తండ్రి నారాయణరెడ్డి	లేవు	-	-	-	-
4	644/5	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	పుట్నాల పాషా, తండ్రి దాదాసాహెబ్	పుట్నాల పాషా, తండ్రి దాదాసాహెబ్	లేవు	-	-	-	-
5	644/6	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	వెలువర్తి పోచయ్య, తండ్రి నర్సింహ్మ	వెలువర్తి పోచయ్య, తండ్రి నర్సింహ్మ	లేవు	-	-	-	-
6	644/7	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	శిలివేరు యాదమ్మ, భర్త ఎల్లయ్య	శిలివేరు యాదమ్మ, భర్త ఎల్లయ్య	లేవు	-	-	-	-
7	644/8	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	అత్తాపురం అశోక్, తండ్రి మల్లయ్య	అత్తాపురం అశోక్, తండ్రి మల్లయ్య	లేవు	-	-	-	-
8	644/9	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	మహ్మద్ యూసుఫ్, తండ్రి గౌస్	మహ్మద్ శమీమ్‌బేగం, భర్త యూసుఫ్	లేవు	-	-	-	-
9	644/10	సీలింగ్‌భూమి	మెట్ట	0.36	రామస్వామి సంజీవరెడ్డి, తండ్రి లక్ష్మారెడ్డి	రామస్వామి సంజీవరెడ్డి, తండ్రి లక్ష్మారెడ్డి	లేవు	-	-	-	-
10	644/11	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	గజ్జల కమలమ్మ, భర్త స్వామి	గజ్జల కమలమ్మ, భర్త స్వామి	లేవు	-	-	-	-
11	644/12	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	మేకల ప్రభాకర్‌రెడ్డి, తండ్రి శ్రీశైలం	మేకల ప్రభాకర్‌రెడ్డి, తండ్రి శ్రీశైలం	లేవు	-	-	-	-
12	644/13	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	ఎల్లంకి శ్రీనివాసచారి, తండ్రి వీరయ్య	ఎల్లంకి శ్రీనివాసచారి, తండ్రి వీరయ్య	లేవు	-	-	-	-
13	644/14	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	ఈద్దుల ఐలయ్య, తండ్రి మల్లేశం	ఈద్దుల ఐలయ్య, తండ్రి మల్లేశం	లేవు	-	-	-	-
14	644/15	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	ఈద్దుల సురేష్, తండ్రి బాలరాజ్	ఈద్దుల సురేష్, తండ్రి బాలరాజ్	లేవు	-	-	-	-
15	644/16	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	ఈద్దుల మిన్న, తండ్రి పర్వతాలు	ఈద్దుల మిన్న, తండ్రి పర్వతాలు	లేవు	-	-	-	-
16	644/17	సీలింగ్‌భూమి	మెట్ట	1.35	చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, తండ్రి పాపిరెడ్డి	చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, తండ్రి పాపిరెడ్డి	లేవు	-	-	-	-
17	644/18	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	నెల్లికంటి శ్రీహరి, తండ్రి గోపాల్	నెల్లికంటి శ్రీహరి, తండ్రి గోపాల్	లేవు	-	-	-	-
18	644/19	సీలింగ్‌భూమి	మెట్ట	1.00	కోయడ అంజమ్మ, భర్త సత్తయ్య	కోయడ అంజమ్మ, భర్త సత్తయ్య	లేవు	-	-	-	-
19	644/20	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	శిలివేరు మనెమ్మ, భర్త లాలయ్య	శిలివేరు మానెమ్మ, భర్త లాలయ్య	లేవు	-	-	-	-
20	644/21	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	కంచర్ల వెంకట్‌రెడ్డి, తండ్రి రామ్‌రెడ్డి	కంచర్ల వెంకట్‌రెడ్డి, తండ్రి రామ్‌రెడ్డి	లేవు	-	-	-	-
21	644/22	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	ఉప్పు రమేష్, తండ్రి సత్తయ్య	ఉప్పు రమేష్, తండ్రి సత్తయ్య	లేవు	-	-	-	-
22	644/23	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	షేక్ జెహబ్ ఉన్నిస, భర్త లతీఫ్	షేక్ జెహబ్ ఉన్నిస, భర్త లతీఫ్	లేవు	-	-	-	-
23	644/24	సీలింగ్‌భూమి	మెట్ట	1.24	పక్కిరు మంగమ్మ, భర్త దుర్గయ్య	పక్కిరు మంగమ్మ, భర్త దుర్గయ్య	లేవు	-	-	-	-
24	644/25	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	సందగల్ల సంజీవ, తండ్రి ఈశ్వరయ్య	సందగల్ల సంజీవ, తండ్రి ఈశ్వరయ్య	లేవు	-	-	-	-
25	644/26	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	అత్తాపురం యాదిరెడ్డి, తండ్రి శివారెడ్డి	అత్తాపురం యాదిరెడ్డి, తండ్రి శివారెడ్డి	లేవు	-	-	-	-
26	644/27	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	వెంకిర్యాల నాగభూష్ణం, తండ్రి వెంకటయ్య	వెంకిర్యాల నాగభూష్ణం, తండ్రి వెంకటయ్య	లేవు	-	-	-	-
27	644/28/ఎ	సీలింగ్‌భూమి	మెట్ట	1.22	సోమ మల్లారెడ్డి, తండ్రి రామ్ రెడ్డి	సోమ మల్లారెడ్డి, తండ్రి రామ్ రెడ్డి	లేవు	-	-	-	-
28	644/28/బి	సీలింగ్‌భూమి	మెట్ట	1.22	సోమ సత్తిరెడ్డి, తండ్రి కృష్ణా రెడ్డి	సోమ సత్తిరెడ్డి, తండ్రి కృష్ణా రెడ్డి	లేవు	-	-	-	-
29	644/29	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	రామస్వామి నరేందర్‌రెడ్డి, తండ్రి నర్సింహారెడ్డి	రామస్వామి నరేందర్‌రెడ్డి, తండ్రి నర్సింహారెడ్డి	లేవు	-	-	-	-
30	644/30	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	షేక్ మస్తాన్, తండ్రి అబ్బాస్ ఖాన్	షేక్ మస్తాన్, తండ్రి అబ్బాస్ ఖాన్	లేవు	-	-	-	-
31	644/31	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	ఎల్లంకి రామలింగం, తండ్రి శంకరయ్య	ఎల్లంకి రామలింగం, తండ్రి శంకరయ్య	లేవు	-	-	-	-
32	644/32	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	పగిల్ల కొండయ్య, తండ్రి వెంకటయ్య	పగిల్ల కొండయ్య, తండ్రి వెంకటయ్య	లేవు	-	-	-	-
33	644/33	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	దక్కిలి కృష్ణయ్య, తండ్రి నర్సింహ	దక్కిలి కృష్ణయ్య, తండ్రి నర్సింహ	లేవు	-	-	-	-
34	644/34	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	గోలి బుచ్చయ్య, తండ్రి చెన్నయ్య	గోలి బుచ్చయ్య, తండ్రి చెన్నయ్య	లేవు	-	-	-	-
35	644/35	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	అత్తాపురం మహేందర్‌రెడ్డి, తండ్రి ప్రభాకర్‌రెడ్డి	అత్తాపురం మహేందర్‌రెడ్డి, తండ్రి ప్రభాకర్‌రెడ్డి	లేవు	-	-	-	-
36	644/36	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	అత్తాపురం ఇంద్రసేనారెడ్డి, తండ్రి సంజీవరెడ్డి	అత్తాపురం ఇంద్రసేనారెడ్డి, తండ్రి సంజీవరెడ్డి	లేవు	-	-	-	-
37	644/37	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	జెల్ల చంద్రశేఖర్, తండ్రి దశరథ	జెల్ల చంద్రశేఖర్, తండ్రి దశరథ	లేవు	-	-	-	-
38	644/38	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	సిర్పిపేట వెంకటరెడ్డి, తండ్రి లింగారెడ్డి	సిర్పిపేట వెంకటరెడ్డి, తండ్రి లింగారెడ్డి	లేవు	-	-	-	-
39	644/39	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	మల్యాగిరి మల్లేశం, తండ్రి వెంకటయ్య	మల్యాగిరి మల్లేశం, తండ్రి వెంకటయ్య	లేవు	-	-	-	-
40	644/40	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	కందాటి విజయ, భర్త మల్లారెడ్డి	కందాటి విజయ, భర్త మల్లారెడ్డి	లేవు	-	-	-	-
41	644/42	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	సోమ రామచంద్రారెడ్డి, తండ్రి నారాయణరెడ్డి	సోమ రామచంద్రారెడ్డి, తండ్రి నారాయణరెడ్డి	లేవు	-	-	-	-
42	644/43	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	తుంగ భూపాల్‌రెడ్డి, తండ్రి రాజిరెడ్డి	తుంగ భూపాల్‌రెడ్డి, తండ్రి రాజిరెడ్డి	లేవు	-	-	-	-
43	644/44	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	బొంతల శ్రీకాంత్, తండ్రి యాదయ్య	బొంతల శ్రీకాంత్, తండ్రి యాదయ్య	లేవు	-	-	-	-
44	644/45	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	షేక్ చాంద్‌పాషా, తండ్రి షేక్‌హుస్సేన్	షేక్ చాంద్‌పాషా, తండ్రి షేక్‌హుస్సేన్	లేవు	-	-	-	-
45	644/46	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	పకీర్ నర్సిరెడ్డి, తండ్రి రాములు	పకీర్ నర్సిరెడ్డి, తండ్రి రాములు	లేవు	-	-	-	-
46	644/47	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	షేక్ యూసుఫ్, తండ్రి అన్వర్	షేక్ యూసుఫ్, తండ్రి అన్వర్	లేవు	-	-	-	-
47	644/48	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	చిలుకూరి అంజమ్మ, భర్త నారాయణరెడ్డి	చిలుకూరి నర్సింహ, భర్త నారాయణరెడ్డి చిలుకూరి నాగిరెడ్డి, తండ్రి నారాయణరెడ్డి	లేవు	-	-	-	-
48	644/49	సీలింగ్‌భూమి	మెట్ట	0.16	పకీరు జంగారెడ్డి, తండ్రి సత్తయ్య	పకీరు జంగారెడ్డి, తండ్రి సత్తయ్య	లేవు	-	-	-	-
49	644/50	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	కొన్నగంటి ముత్తయ్య, తండ్రి నర్సింహ	కొన్నగంటి కిష్టయ్య, తండ్రి నర్సింహ కొన్నగంటి నర్సింహ, తండ్రి ముత్తయ్య కొన్నగంటి శివ, తండ్రి ముత్తయ్య కొన్నగంటి విక్రమ్, తండ్రి ముత్తయ్య	లేవు	-	-	-	-
50	644/51	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	ముదిగొండ జంగయ్య, తండ్రి మల్లయ్య	ముదిగొండ జంగయ్య, తండ్రి మల్లయ్య	లేవు	-	-	-	-
51	644/52	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	సందగళ్ల శేఖర్, తండ్రి ఈశ్వరయ్య	సందగళ్ల శేఖర్, తండ్రి ఈశ్వరయ్య	లేవు	-	-	-	-
52	644/53	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	యం.డి.అబ్దుల్ ఖాదర్, తండ్రి సాయిద్	యం.డి.అబ్దుల్ ఖాదర్, తండ్రి సాయిద్	లేవు	-	-	-	-
53	644/54	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	శిలివేరు వరలక్ష్మి, భర్త రాములు	శిలివేరు వరలక్ష్మి, భర్త రాములు	లేవు	-	-	-	-
54	644/55	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	దేవరశ్రీ మల్లేశం, తండ్రి ముత్యాలు	దేవరశ్రీ మల్లేశం, తండ్రి ముత్యాలు	లేవు	-	-	-	-
55	644/56	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	కోడిమేల జంగయ్య, తండ్రి రామయ్య	కోడిమేల జంగయ్య, తండ్రి రామయ్య	లేవు	-	-	-	-
56	644/57	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	చిట్యాల శ్రీహరి, తండ్రి యాదగిరి	చిట్యాల శ్రీహరి, తండ్రి యాదగిరి	లేవు	-	-	-	-
57	644/58/1	సీలింగ్‌భూమి	మెట్ట	0.27	ఆర్జారి యాదమ్మ, భర్త స్వామి	ఆర్జారి యాదమ్మ, భర్త స్వామి	లేవు	-	-	-	-
58	644/58/2	సీలింగ్‌భూమి	మెట్ట	0.26	సదివిరి రామలక్ష్మి, భర్త బాలయ్య	సదివిరి రామలక్ష్మి, భర్త బాలయ్య	లేవు	-	-	-	-
59	644/58/3	సీలింగ్‌భూమి	మెట్ట	0.26	పూసూరి భాగ్యమ్మ, భర్త యాదయ్య	పూసూరి భాగ్యమ్మ, భర్త యాదయ్య	లేవు	-	-	-	-
60	644/59	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	ముదిగొండ చంద్రయ్య, తండ్రి బుచ్చయ్య	ముదిగొండ చంద్రయ్య, తండ్రి బుచ్చయ్య	లేవు	-	-	-	-
61	644/60	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	పిసాల శేఖర్, తండ్రి స్వామి	పిసాల శేఖర్, తండ్రి స్వామి	లేవు	-	-	-	-
62	644/61	సీలింగ్‌భూమి	మెట్ట	2.00	మందలేని బ్రహ్మచారి, తండ్రి శ్రీనివాసు	మందలేని బ్రహ్మచారి, తండ్రి శ్రీనివాసు	లేవు	-	-	-	-
63	644/63	సీలింగ్ భూమి	మెట్ట	2.00	పెద్ది నరహరిశర్మ, తండ్రి రఘుపతిశర్మ	పెద్ది నరహరిశర్మ, తండ్రి రఘుపతిశర్మ	లేవు	-	-	-	-
64	644/64	సీలింగ్ భూమి	మెట్ట	2.00	హైదరకోట వెంకట్‌రెడ్డి, తండ్రి స్వామి	హైదరకోట వెంకట్‌రెడ్డి, తండ్రి స్వామి	లేవు	-	-	-	-
65	644/65	సీలింగ్ భూమి	మెట్ట	2.00	ఉప్పల ప్రతాప్‌రెడ్డి, తండ్రి దశరథరెడ్డి	ఉప్పల ప్రతాప్‌రెడ్డి, తండ్రి దశరథరెడ్డి	లేవు	-	-	-	-
66	644/66	సీలింగ్ భూమి	మెట్ట	2.00	కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, తండ్రి భిక్షపతిరెడ్డి	కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, తండ్రి భిక్షపతిరెడ్డి	లేవు	-	-	-	-
67	644/67	సీలింగ్ భూమి	మెట్ట	2.00	సుంకరి ప్రవీణ్ కుమార్, తండ్రి సత్యనారాయణ	సుంకరి ప్రవీణ్ కుమార్, తండ్రి సత్యనారాయణ	లేవు	-	-	-	-
68	644/68	సీలింగ్ భూమి	మెట్ట	2.00	బుర్ర మహేష్, తండ్రి రాములు	బుర్ర మహేష్ తండ్రి రాములు	లేవు	-	-	-	-
69	644/69	సీలింగ్ భూమి	మెట్ట	2.00	చేపూరి చంద్రయ్య, తండ్రి అయ్యన్న		లేవు	-	-	-	-
70	644/70	సీలింగ్ భూమి	మెట్ట	2.00	కొండ కాటమయ్య, తండ్రి స్వామి	కొండ కాటమయ్య తండ్రి స్వామి	లేవు	-	-	-	-
71	644/71	సీలింగ్ భూమి	మెట్ట	2.00	యం.డి రఫీఖ్ పాషా, తండ్రి ఖాజా	యం.డి రఫీఖ్ పాషా తండ్రి ఖాజా	లేవు	-	-	-	-
72	644/72	సీలింగ్ భూమి	మెట్ట	2.00	సోమ పద్మ భర్త వెంకట్ రెడ్డి	సోమ పద్మ భర్త వెంకట్ రెడ్డి	లేవు	-	-	-	-
73	644/73	సీలింగ్ భూమి	మెట్ట	2.00	సామ దమోదర్ రెడ్డి తండ్రి చంద్రయ్య	సామ దమోదర్ రెడ్డి తండ్రి చంద్రయ్య	లేవు	-	-	-	-
74	644/74	సీలింగ్ భూమి	మెట్ట	2.00	అత్తాపురం లక్ష్మారెడ్డి తండ్రి లాలయ్య	అత్తాపురం శోభ, భర్త లక్ష్మారెడ్డి	లేవు	-	-	-	-
75	644/75	సీలింగ్ భూమి	మెట్ట	2.00	యం.డీ అజీమ్ ఖాన్ తండ్రి పక్కీర్	యం.డీ అజీమ్ ఖాన్ తండ్రి పక్కీర్	లేవు	-	-	-	-
76	644/76	సీలింగ్ భూమి	మెట్ట	2.00	వెలువర్తి రాజు తండ్రి చంద్రయ్య	వెలువర్తి రాధిక, భర్త రాజు	లేవు	-	-	-	-
77	644/77	సీలింగ్ భూమి	మెట్ట	2.00	ఊదరి జంగయ్య తండ్రి ఊషయ్య	ఊదరి జంగయ్య తండ్రి ఊషయ్య	లేవు	-	-	-	-
78	644/78	సీలింగ్ భూమి	మెట్ట	2.00	సంగెం నర్సింహా తండ్రి ముత్యాలు	సంగెం నర్సింహా తండ్రి ముత్యాలు	లేవు	-	-	-	-
79	644/79	సీలింగ్ భూమి	మెట్ట	2.00	సంగెం శంకరయ్య తండ్రి యల్లయ్య	సంగెం శంకరయ్య తండ్రి యల్లయ్య	లేవు	-	-	-	-
80	644/80	సీలింగ్ భూమి	మెట్ట	2.00	రంగాపురం గాలయ్య తండ్రి యల్లయ్య	రంగాపురం వీరమ్మ, భర్త గాలయ్య	లేవు	-	-	-	-
81	644/81	సీలింగ్ భూమి	మెట్ట	2.00	మహంకాళి సైదులు తండ్రి యల్లయ్య	మహంకాళి సైదులు తండ్రి యల్లయ్య	లేవు	-	-	-	-
82	644/82	సీలింగ్ భూమి	మెట్ట	2.00	తినక గాలయ్య తండ్రి బుచ్చయ్య	తినక కలమ్మ, భర్త గాలయ్య	లేవు	-	-	-	-
83	644/83	సీలింగ్ భూమి	మెట్ట	2.00	బద్రి భూపాల్‌రెడ్డి తండ్రి నర్సింహా	బద్రి భూపాల్‌రెడ్డి తండ్రి నర్సింహా	లేవు	-	-	-	-
84	644/84	సీలింగ్ భూమి	మెట్ట	2.00	జెక్కిడి నర్సింహారెడ్డి తండ్రి యాదిరెడ్డి	జెక్కిడి నర్సింహారెడ్డి తండ్రి యాదిరెడ్డి	లేవు	-	-	-	-
85	644/85/1	సీలింగ్ భూమి	మెట్ట	1.00	పర్వతం శ్రీనివాస్, తండ్రి వెంకటరాములు	పర్వతం శ్రీనివాస్, తండ్రి వెంకటరాములు	లేవు	-	-	-	-
86	644/85/2	సీలింగ్ భూమి	మెట్ట	1.00	పర్వతం నర్సింహచారి, తండ్రి వెంకటరాములు	పర్వతం నర్సింహచారి, తండ్రి వెంకటరాములు	లేవు	-	-	-	-
87	644/86	సీలింగ్ భూమి	మెట్ట	0.23	కోయడ శ్రీకాంత్, తండ్రి సుధాకర్	కోయడ శ్రీకాంత్, తండ్రి సుధాకర్	లేవు	-	-	-	-
88	644/87	సీలింగ్ భూమి	మెట్ట	0.20	గిరికటి రాజు, తండ్రి సత్తయ్య	గిరికటి రాజు, తండ్రి సత్తయ్య	లేవు	-	-	-	-
89	644/88	సీలింగ్ భూమి	మెట్ట	0.20	గిరికటి ప్రభాకర్, తండ్రి బాలయ్య	గిరికటి మంగమ్మ, భర్త ప్రభాకర్	లేవు	-	-	-	-
90	644/89	సీలింగ్ భూమి	మెట్ట	2.00	కంచెర్ల అరుణమ్మ, భర్త వెంకటేశ్వర్‌రెడ్డి	కంచెర్ల అరుణమ్మ, భర్త వెంకటేశ్వర్‌రెడ్డి	లేవు	-	-	-	-
91	644/90	సీలింగ్ భూమి	మెట్ట	2.00	సామ యశోద, భర్త నర్సిరెడ్డి	సామ యశోద, భర్త నర్సిరెడ్డి	లేవు	-	-	-	-
92	644/91	సీలింగ్ భూమి	మెట్ట	2.00	గుడ్ల బుచ్చయ్య, తండ్రి రామయ్య	గుడ్ల బుచ్చయ్య, తండ్రి రామయ్య	లేవు	-	-	-	-
93	644/92	సీలింగ్ భూమి	మెట్ట	2.00	ఆనగల్ల నర్సింహ, తండ్రి శివయ్య	ఆనగల్ల నర్సింహ, తండ్రి శివయ్య	లేవు	-	-	-	-
94	644/93	సీలింగ్ భూమి	మెట్ట	2.00	ఈదుదుల హరిప్రసాద్, తండ్రి వెంకటస్వామి	ఈదుదుల హరిప్రసాద్, తండ్రి వెంకటస్వామి	లేవు	-	-	-	-
95	644/94	సీలింగ్ భూమి	మెట్ట	2.00	పేరుమాండ్ల మహేష్, తండ్రి నారాయణ	పేరుమాండ్ల మహేష్, తండ్రి నారాయణ	లేవు	-	-	-	-
96	644/95	సీలింగ్ భూమి	మెట్ట	2.00	జింక ఈదయ్య, తండ్రి రాములు	జింక ఈదయ్య, తండ్రి రాములు	లేవు	-	-	-	-
				194.04							

భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్టపరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 21 చట్టం) 2016/ద్వారా సవరించబడిన భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో (2017/30 కేంద్ర చట్టం) 2013 పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్టపరిహారాన్ని పొందే హక్కు 2013. 11యొక్క సెక్షన్ (1) యొక్క నిబంధనలను అనుసరించి సంబంధిత వ్యక్తులు అందరికీ తెలియజేయుటకు గాను ఈ ప్రకటన జారీ చేయడమైనది.

ఏదైనా పని దినము మరియు పనివేళలలో భూమి యొక్క ప్లాను జిల్లా కలెక్టర్ యాదాద్రిభువనగిరి మరియు రాజస్వ మండలాధికారి, చౌటుప్పల, యాదాద్రి భువనగిరి జిల్లా వారి కార్యాలయములో తనిఖీ చేసుకొవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి గారు రాజస్వ మండలాధికారి, చౌటుప్పల, యాదాద్రి భువనగిరి జిల్లా గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇతర పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

11 సెక్షన్(4) ప్రకారం జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగి గారి అనుమతి లేకుండా ఇట్టి ప్రకటన జారీ చేసిన తేది నుండి నోటిఫికేషనులో ప్రకటించిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి లావాదేవీలు తాకట్లు మొదలగు చర్యలు చేపట్టరాదు./

సదరు చట్టంలోని సెక్షన్ 15 (అనుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏవైనా అభ్యంతరాలు గాని, ఆక్షేపణలు గాని ఉన్నట్లయితే సేకరణలో ఉన్న భూమితో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైనా పరిహారం నిర్ణయం కొరకు జరిపే సంప్రదింపుల వల్ల ప్రభావితమయ్యే వారెవరైనా ఇట్టి ప్రకటన జారీ చేసిన తేది నుండి ఆధీకృత/ దినములలలోపు జిల్లా కలెక్టరు (అరవై) 60 అధికారి గారికి వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలిజేయవచ్చును.

సం/- భూసేకరణ అధికారి మరియు రాజస్వ మండలాధికారి, చౌటుప్పల | **సం/- జాయింట్ కలెక్టర్, యాదాద్రి-భువనగిరి** | **సం/- జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి**

రాజన్న క్షేత్రంలో బలిహరణం



వేములవాడ శ్రీరాజరాజేశ్వర క్షేత్రంలో శివకల్యాణోత్సవాల సందర్భంగా సోమవారం జంగమ అర్చకులు బలిహరణం కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మూడోరోజు సోమవారం స్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు, అభిషేకములు, పారాయణములు నిర్వహించారు. అనంతరం అవాహిత దేవతాహోమము, ఔపాసనము, బలిహరణం గావించారు. - వేములవాడ

నీటి కోసం స్కోర్ వాల్వు తొలగింపు

ఎల్లంపల్లి పైప్‌లైన్ నుంచి వృథాగా నీరు



ఎగిసిపడుతున్న నీరు

పాలకుర్తి, మార్చి 5: ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నంది మేడారం రిజర్వాయర్‌కు నీటిని తరలిస్తుండడాన్ని నిరసిస్తూ.. రైతులు ఆదివారం అర్ధరాత్రి పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం మారేడుపల్లి వద్ద పైప్‌లైన్ స్కోర్ వాల్వు తొలగించారు. దీంతో నీరు ఒక్కసారిగా వంద మీటర్ల ఎత్తుకు ఎగిసిపడింది. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి వేంనూరు పంప్‌హౌస్ ద్వారా నందిమేడారం రిజర్వాయర్‌కు ఇటీవల అధికారులు నీటిని విడుదల చేశారు. అయితే ప్రాజెక్టు నీరు తమకు కాకుండా.. ఇతర ప్రాంతాలకు ఎలా తరలిస్తారంటూ మారేడుపల్లి, ముంజంపల్లి రైతుల ఆగ్రహంతో ఉన్నారు. ఆదివారం రాత్రి కొందరు వాల్వు విప్పారు. దీంతో సుమారు 15ఎంసీఎఫ్‌టీల నీరు మారేడుపల్లి చెరువుకు వెళ్లడంతో, అది నిండింది. అధికారులు సోమవారం ఉదయం ఘటనా స్థలానికి చేరుకుని వృథాగా పోతున్న నీటిని నిలిపేశారు. రెండు గ్రామాల చెరువులను నింపడమే కాకుండా తాగునీటి కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

పంట ఏదైనా.. మిగిలేది నష్టమే!

అన్నదాతలకు తప్పని ఇబ్బందులు

దళారులు, వ్యాపారులు, అధికారుల తీరుతో ఇక్కట్లు

పంట ఏదైనా రైతుల కష్టాలు మాత్రం ఒక్కటే! ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధరలు రావు! శనగ, కంది, మినుము, మిర్చి, పత్తి.. ఇలా ఏ పంట పండించినా అన్నదాతకు మిగిలేది కడగండ్లే! మార్కెట్ కమిటీల్లో అధికారుల నిర్లక్ష్యం, వ్యాపారుల మాయాజాలం, దళారుల దోపిడీతో రైతులు కుదేలవుతున్నారు.



షరతుల చట్రంలో శనగ రైతులు

ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్: కామారెడ్డి జిల్లాలో ఒక్కో రైతు 50 క్వింటాళ్ల శనగలు దిగుబడి సాధిస్తుండగా.. మార్క్‌ఫెడ్ అధికారులు మాత్రం 20 క్వింటాళ్లకు మించి కొనుగోళ్లు చేయబోమని షరతు విధించారు. దీనికి తోడు ఎనిమిది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వం రెండింటినే ప్రారంభించడంతో రైతులకు దూరాభారం తప్పడం లేదు.

కంది రైతులకు కడగండ్లు

జనగామ మార్కెట్ యార్డులో సోమవారం కంది రైతులు ధర్నా చేశారు. మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రంలో కందులు అమ్మిన రైతులకు రెండు నెలలు దాటినా డబ్బులు ఇవ్వకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగైదు రోజుల్లో డబ్బులు చెల్లిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. నల్లగొండ మార్కెట్‌లోకి ఇంకా కందులు వస్తున్నప్పటికీ హాకా అధికారులు అప్పుడే మార్కెట్లను బంద్ చేయాలని నిర్ణయించారు. రైతులు ఒత్తిడి చేయడంతో సోమవారం ఒక్కరోజు కొనుగోలు చేశారు.

మినుముల కొనుగోలు కేంద్రం కోసం నిరాహార దీక్ష



జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో మినుముల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ముగ్గురు రైతులు నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండలం బండలింగాపూర్‌కు చెందిన క్రాంతికుమార్, మురళి, సంగరాజులు మెట్‌పల్లిలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద నిరాహారదీక్ష చేపట్టారు. మెట్‌పల్లిలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం సరికాదన్నారు.

మానుకోట మార్కెట్‌లో మిర్చి అమ్ముకోవడానికి రైతుల ఎదురుచూపులు

జగిత్యాలలో కంది రైతుల ధర్నా

జగిత్యాలలో కంది పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు సోమవారం ధర్నా చేశారు. జిల్లాలో కంది పంట కొనుగోలు కోసం మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కోరుట్ల, మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, జగిత్యాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, మూడు రోజుల క్రితం ఎత్తివేశారు. పంట పెద్ద ఎత్తున అమ్మకానికి తెచ్చిన రైతులు కొనుగోలు కేంద్రం లేకపోవడంతో మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట ఉన్న జాతీయ రహదారిపై ధర్నా చేశారు.

మిర్చి, పత్తి కొను'గోల్‌మాల్'

మహబూబాబాద్ అగ్రికల్చర్/ఖమ్మం, మార్చి 5: మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో కమీషన్ పేర నగదు చెల్లింపుల్లో కోత విధిస్తూ రైతులకు కుచ్చుటోపీ పెడుతున్నారు. ఈ మార్కెట్‌లో అడ్తీ వ్యాపారం లేకున్నా కమీషన్ పేర రైతులకు ఇచ్చే నగదులో నూటికి 3 శాతం కోత విధిస్తూ, బస్తాకు అదనంగా రూ.13-15 వరకు వసూలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇలా రైతులు ఏటా లక్షలాది రూపాయలు నష్టపోతున్నారు. మరోవైపు ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి ధరలు క్రమేణా పెరుగుతూ వస్తున్నాయి. సోమవారం క్వింటాలు గరిష్ఠంగా రూ.9450కు కొనుగోలు చేశారు. మార్కెట్ సీజన్ ప్రారంభంలో గరిష్ఠంగా రూ.11,200 వరకు కొనుగోలు చేసినప్పటికీ, తర్వాత ధర తగ్గడంతో రైతులు ఆందోళన చెందారు.

కరెంటు కాటేసిన బతుకులో..

- విద్యుదాఘాతంతో చేతులు పోగొట్టుకున్న వెంకటేశ్
- కాళ్లే చేతులుగా వ్యవసాయ పనులు
- పింఛను, సాగు పనిముట్ల కోసం అభ్యర్థన



పంటలో కలుపు తీస్తున్న వెంకటేశ్

గద్వాల, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఉన్నంతలో హాయిగా బతుకుతున్న ఆ రైతు బతుకు రాత్రికి రాత్రి తలకిందులైంది. కరెంటు కాటు అతడి జీవితాన్నే కాదు.. అతడే ఆధారంగా బతుకుతున్న కుటుంబాన్ని ఛిద్రం చేసింది. విద్యుదాఘాతంతో అతడి ఎడమ చేయి భుజం వరకు పూర్తిగా పోయింది. కుడిచేయి ఉన్నా.. దాదాపుగా పనిచేయకుండా పోయింది. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన వెంకటేశ్ దీనగాథ ఇది. వెంకటేశ్‌కు భార్య, ఇద్దరు పిల్లలు. గద్వాల శివారులో అతడికి రెండెకరాల దాకా పొలం ఉంది. పక్కనే అతడి తోబుట్టువుకు సంబంధించిన భూమి కూడా ఉంది. రెండేళ్ల క్రితం పొలంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ చెడిపోవడంతో వెంకటేశ్‌ను సోదరి ట్రాన్స్‌ఫార్మర్‌ను బాగుచేయాలని కోరింది. కరెంటోళ్లకు చెబితే రాకపోవడంతో.. వెంకటేశ్ మరమ్మతు చేసేందుకు ట్రాన్స్‌ఫార్మర్ ఎక్కాడు. బాగు చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు తీవ్ర విద్యుదాఘాతానికి గురయ్యాడు. కర్నూలు ఆస్పత్రిలో మూడునెలలు చికిత్సపొందాడు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందలేదు. కరెంటోళ్లు వైద్యఖర్చులు భరించి చేతులు దులుపుకొన్నారు. ఆస్పత్రి నుంచి ఇంటికి వచ్చిన తర్వాత కూడా వెంకటేశ్ ఆర్నెళ్లు మంచం నుంచి కదల్లేదు. దీంతో ఏడాది పాటు పొలం బీడుగానే ఉంది. చివరికి పొట్టకూటి కోసం తప్పనిసరి పరిస్థితుల్లో చేతులు లేకున్నా వెంకటేశ్ సాగు పనులకు దిగాడు. తన కాళ్లనే చేతులుగా చేసుకుని కూరగాయల సాగు ప్రారంభించాడు. దున్నడం, కలుపు తీయడం, మట్టి తవ్వడం వంటి పనుల్లో రెండు కాళ్లనే చేతులుగానూ చేసుకొని కష్టపడుతున్నాడు. ప్రమాదం జరగకముందు తనకు పింఛను వచ్చేదని, ఇప్పుడది కూడా రావడం లేదని వెంకటేశ్ ఆవేదన వ్యక్తం చేశాడు. తన పట్ల సర్కారు మానవీయ కోణంలో స్పందించి సాయం చేయాలని అభ్యర్థిస్తున్నాడు. సాగు పనుల కోసం యంత్ర పరికరాలు ఇప్పించాలని కోరుతున్నాడు.

ఇద్దరు రైతుల ఆత్మహత్య

పెద్ద అడిశర్లపల్లి/దౌల్తాబాద్, మార్చి 5: అప్పుల బాధతో ఆదివారం రాత్రి ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. నల్లగొండ జిల్లా పీఏపల్లి మండలం అంగడిపేట తండాకు చెందిన కొర్ర హనుమంతు(30), వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలం చల్లాపూర్ గ్రామానికి చెందిన చింతకాయల చెన్నప్ప(35) సాగులో నష్టాలు రావడంతో బలవన్మరణం చెందారు.

31 లోగా రికార్డులు సమర్పించండి

వక్ఫ్ భూముల వివాదంపై సభాసంఘం

హైదరాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : వక్ఫ్ భూములపై ఉన్న వివాదాలు, కోర్టుల్లో నమోదైన కేసులకు సంబంధించిన వివరాలను ఈనెల 31 లోగా సమర్పించాలని అధికారులను సభాసంఘం ఆదేశించింది. సోమవారం అసెంబ్లీ కమిటీ హాలులో వక్ఫ్ భూముల అన్యాక్రాంతంపై ఏర్పాటు చేసిన సభాసంఘం చైర్మన్ బాజిరెడ్డి గోవర్దన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఇందులో సుల్తాన్‌షావలి దర్గా, హకీం బాబా దర్గా భూములకు సంబంధించిన వివాదాలు, కేసులపై సభాసంఘం చర్చించింది. ఈ భూములపై రెవెన్యూ, వక్ఫ్‌బోర్డు మధ్య ఉన్న వివాదాల రికార్డులను పరిశీలించింది. అన్యాక్రాంతమైన వక్ఫ్ భూములు, వివిధ అవసరాల నిమిత్తం కేటాయించిన స్థలాలు, వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడేందుకు అధికారులు తీసుకున్న వివరాలను రికార్డుల రూపంలో సిద్ధం చేయాలని ఆదేశించింది.



ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన హెల్మెట్ ప్రదర్శన ఆకట్టుకుంది. జిల్లా ఎస్పీ అనంత శర్మ ఆధ్వర్యంలో హెల్మెట్‌లు ధరించి ర్యాలీ నిర్వహించారు. కళాజాత బృందం ఆధ్వర్యంలో చేసిన ప్రదర్శన అందరినీ ఆలోచింపజేసింది. - జగిత్యాల

పన్ను చెల్లించలేదని గీత కార్మికుల నిర్బంధం

జనగామ, మార్చి 5(ఆంధ్రజ్యోతి): తాటిచెట్లకు సంబంధించి పన్ను చెల్లించడం లేదని ఎక్సైజ్ అధికారులు గీత కార్మికులను ఎక్సైజ్ స్టేషన్‌లో నిర్బంధించారు. జనగామ కల్లు గీత కార్మిక సొసైటీలో 120 మంది సభ్యులున్నారు. వారు కొన్ని నెలలుగా పన్ను చెల్లించడం లేదంటూ ఐదుగురు గీత కార్మికులను సోమవారం తెల్లవారు జామున ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు. తిండి లేకుండా వారిని మధ్యాహ్నం వరకు స్టేషన్‌లోనే ఉంచారు. బకాయి చెల్లింపుల విషయంలో వారితో బలవంతంగా అగ్రిమెంట్ రాయించి సంతకాలు తీసుకున్నారు. విషయం తెలుసుకున్న సంఘం నేతలు స్టేషన్‌కు చేరుకొని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్సైజ్ శాఖ మంత్రి ఓ వైపు పన్ను మాఫీ చేస్తామని చెబుతుంటే గీత కార్మికులను స్టేషన్‌లో నిర్బంధించడం సమంజసం కాదన్నారు. ఈ విషయాన్ని ఎంపీ బూర నర్సయ్యగౌడ్, జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎక్సైజ్ సీఐ, కార్మికులతో రాయించుకున్న అగ్రిమెంటును చించేసి వారిని పంపించారు.

కులం పేరుతో దూషించారని ఆత్మహత్య

మృతదేహంతో రాస్తారోకో



జాడి కవిరాజు (ఫైల్)

మహాముత్తారం/కాటారం, మార్చి5: జయశంకర్ జిల్లా మహాముత్తారంలో కులంపేరుతో దూషించారని మనస్తాపం చెంది జాడి కవిరాజు(28) ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ యువకుడు గత నెల 28న ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకోగా, తీవ్రగాయాలతో చికిత్స పొందుతూ సోమవారం మరణించాడు. దీంతో నేతకాని సంఘం నేతలు కాటారంలో మృతదేహంతో రాస్తారోకో నిర్వహించారు. ఎస్సై రాజును సస్పెండ్ చేయాలని, ఎంపీటీసీ రామును అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

సీఎం చిత్రానికి క్షీరాభిషేకం



సీఎం కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించి దేశాన్ని అభివృద్ధి చేయాలని ఆకాంక్షిస్తూ పెద్దపల్లి జిల్లా టీఆర్ఎస్ శ్రేణులు ఢిల్లీలోని తెలంగాణభవన్ ప్రాంగణంలో ఆయన చిత్రానికి పాలతో అభిషేకం చేశారు. కేసీఆర్ ప్రధాని కావాలంటూ ఆయన దత్తత గ్రామమైన సిద్ది పేటజిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలో గ్రామదేవతకు గ్రామస్థులు పూజలు నిర్వహించారు. సీఎం చిత్ర పటాన్ని గ్రామంలో ఊరేగించి నాలుగు కూడళ్లవద్ద ఆ ఫొటోకి పాలతో అభిషేకం చేశారు.

- ఆంధ్రజ్యోతి, న్యూఢిల్లీ/మర్కూక్

● మోదీజీ.. వాస్తవ సమస్యలపై స్పందించండి: కవిత



హైదరాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): వాస్తవ సమస్యలపై దృష్టి సారించాలని ప్రధాని మోదీని టీఆర్ఎస్ ఎంపీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలూ దేశాన్ని ఏవిధంగా తప్పుదోవ పట్టిస్తున్నాయో చెప్పేందుకు సోమవారం నాటి పార్లమెంటు సమావేశాలే నిదర్శనమని వ్యాఖ్యానించారు. రిజర్వేషన్ల పెంపు అంశంపై తెలంగాణ, విభజన హామీలపై ఏపీ, కావేరీ నదీ జలాల వివాదంపై తమిళనాడు ఎంపీలు పార్లమెంటులో నిరసన తెలిపారని ఆమె గుర్తు చేశారు. ఈ సమస్యలపై ప్రధాని మోదీ స్పందించాలని సోమవారం ట్విటర్‌లో ఆమె డిమాండ్ చేశారు.

● జాతీయ ఫ్రంట్‌పై దేశమంతా చర్చ: తలసాని



హైదరాబాద్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయిలో రాజకీయ ఫ్రంట్ ఏర్పాటుపై దేశమంతా చర్చ జరుగుతోందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రత్యేక హోదాపై కేసీఆర్ వ్యాఖ్యల పట్ల ఏపీ ప్రజలూ సానుకూలంగా ఉన్నారన్నారు. సచివాలయంలో సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్లు నిర్ణయించుకునే అధికారం రాష్ట్రాలకే ఉండాలన్నారు.

● కేసీఆర్.. పగటి కలలు మానుకో!: పొన్నం



మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

ఇల్లంతకుంట/హైదరాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): తృతీయ కూటమికి నాయకత్వం వహిస్తానంటూ పగటి కలలు కనడం మానుకోవాలని సీఎం కేసీఆర్‌కు టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం దాచారంలో సోమవారం నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగేళ్లపాటు ప్రధాని నరేంద్ర మోదీని పొగిడిన కేసీఆర్.. ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రజలను మోసం చేయడానికి కొత్త నాటకానికి తెరలేపారని ధ్వజమెత్తారు. కేసీఆర్‌పై మూడు సీబీఐ కేసులు ఉన్నాయని, వాటిపై విచారణ జరుగుతుందో లేదో కేంద్రం స్పష్టం చేయాలని కాంగ్రెస్ సీనియర్ నేత మర్రి శశిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీబీఐ కేసుల నుంచి బయటపడేందుకే సీఎం కేసీఆర్ మూడో కూటమి ఏర్పాటు చేస్తానని ప్రకటించారని ఆరోపించారు. రాష్ట్రానికి ఆయన ఏం చేశారని జాతీయ రాజకీయాల్లోకి వెళ్తారంటున్నారో అర్థం కాకుండా ఉందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచిన అసమర్థుడు కేసీఆర్ అని దుయ్యబట్టారు. మోదీకి మేలు చేసేందుకే మూడో కూటమికి తెర లేపారని విమర్శించారు.

● బెదిరించింది ఎవరో చెప్పండి : ఇంద్రసేనారెడ్డి



హైదరాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : బెదిరింపులకు భయపడబోనని పదేపదే చెబుతున్న సీఎం కేసీఆర్.. అసలు బెదిరించింది ఎవరో ప్రజలకు చెప్పాలని బీజేపీ నేత ఎన్.ఇంద్రసేనారెడ్డి డిమాండ్‌చేశారు. పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ ఇటీవల నిర్వహించిన సర్వేల్లో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత బట్టబయలైందని, తన పథకాలు ఎన్నికల్లో పనిచేయబోవని తేలిందని, అందుకే మూడోఫ్రంటు అంటూ మాట్లాడుతున్నారని ఇంద్రసేనా విమర్శించారు. బీజేపీ, టీఆర్ఎస్‌లు మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నాయంటూ కాంగ్రెస్ నేతలు చేసిన ఆరోపణపై ఆయన స్పందిస్తూ, ఈశాన్య భారతాన ఓటమితో ఆపార్టీ ఇలాంటి ప్రకటనలు చేస్తోందన్నారు. కేటీఆర్‌ను ప్రమోట్ చేసేందుకే థర్డ్ ఫ్రంట్ అంటూ కేసీఆర్ కొత్త నాటకానికి తెరలేపారని బీజేపీ ఆరోపించింది. ప్రధాని మోదీపై ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని కేసీఆర్ పదేపదే చెబుతుండడంతో... ఇక ఆ విషయాన్ని ఆయన విజ్ఞతకే వదలేయాలని నిర్ణయించింది. పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన కోర్ కమిటీ సమావేశంలో ప్రధానిపై కేసీఆర్ వ్యాఖ్యలు, మూడో ఫ్రంట్ ఏర్పాటుపై ప్రధానంగా చర్చించారు. ప్రజల దృష్టి మరల్చి, వారిని గందరగోళంలోకి నెట్టేందుకు సీఎం విశ్వప్రయత్నం చేస్తున్నారని సమావేశం అభిప్రాయపడింది.

● కేసీఆర్ వాదనను స్వాగతిస్తున్నాం: తమ్మినేని



ఖమ్మంఅర్బన్/ తల్లాడ, మార్చి 5 : రాష్ట్రాలకు అధికారాలు అప్పజెప్పాలని, దేశానికి నిజమైన సమాఖ్య వ్యవస్థ రావాలన్న కేసీఆర్ వాదనను స్వాగతిస్తున్నామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. ఖమ్మం జిల్లా తల్లాడలో కోటగిరి రంగారావు మీటింగ్‌హాల్‌ను సోమవారం రాత్రి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ రాష్ట్రాలకు అధికారాలు బదలాయించాలని ఎప్పటి నుంచో సీపీఎం డిమాండ్ చేస్తోందన్నారు. మోదీ ప్రభుత్వాన్ని సమర్థించిన కేసీఆర్ లాంటి వాళ్లు ఇప్పటికైనా కళ్లుతెరిచినందుకు సంతోషిస్తున్నామన్నారు. మోదీ ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిన ఏ హామీని అమలు చేయలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వకపోవడం, గిరిజన యూనివర్సిటీ మంజూరు చేయకపోవడం కేంద్రం వైఖరిని స్పష్టం చేస్తోందన్నారు. అంతకుముందు జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటి వరకు బీజేపీకి అనుకూలంగా ఉన్న టీఆర్ఎస్ ఇప్పుడు ప్రత్యామ్నాయంగా మారబోదన్నారు. కేంద్రంలో సైతం వామపక్ష కూటమికి చెందిన ఎన్డీఎల్ఎఫ్ మాత్రమే ప్రత్యామ్నాయంగా మారే అవకాశం ఉందన్నారు.

● కేసీఆర్‌ది పర్మినెంట్ ఫ్రంట్: శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): దేశం రాజకీయాల్లో గుణాత్మక మార్పు కోసం సీఎం కేసీఆర్ ఏర్పాటు చేయబోతున్నది పర్మినెంట్ ఫ్రంట్ అని టీఆర్ఎస్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ తేల్చిచెప్పారు. టెంట్‌లు లేని ఫ్రంట్‌లు అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని జాతీయ స్థాయిలో మమతా బెనర్జీ వంటి వాళ్లు స్వాగతిస్తుంటే కాంగ్రెస్, బీజేపీ నేతలు గగ్గోలు పెడుతున్నారని టీఆర్ఎస్ఎల్పీలో వ్యాఖ్యానించారు.

● లౌకిక పార్టీలు ఏకం కావాలి: సిద్దరామయ్య

బెంగళూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): బీజేపీని ఓడించేందుకు జాతీయస్థాయిలో లౌకిక పార్టీలు ఏకం కావాలని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య అభిప్రాయపడ్డారు. మైసూరులో సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ అంశాన్ని అన్ని వేదికలమీద ప్రతిపాదిస్తానన్నారు. సెక్యులర్ ఓట్లు చీలిపోకుండా ఉండాలంటే జాతీయ స్థాయిలో కూటమి అవసరమన్నారు. ప్రధాని మోదీ ఎన్నిసార్లు బెంగళూరు పర్యటన జరిపినా, బీజేపీ ఎటువంటి ర్యాలీలు చేసినా 28 స్థానాలకు తాము 25 సీట్లలో గెలుస్తామన్నారు. త్రిపుర ఫలితాల ప్రభావం ఇక్కడ ఉండదని, ఒకవేళ బీజేపీ గెలుపే సాధిస్తే డీ నోటిఫికేషన్ అక్రమంలో జైలుకెళ్లిన యడ్యూరప్ప అవినీతి రహిత పాలన అందిస్తారని ట్వీట్‌లో వ్యంగ్యంగా పేర్కొన్నారు.

'విశిష్ట పథకాల కరదీపిక'ను ఆవిష్కరించిన సీఎం

» రూపకర్త శ్రీనివాస్‌కు కేసీఆర్ అభినందనలు

రాంనగర్/హైదరాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : టీఆర్ఎస్ విశిష్ట పథకాల కరదీపికను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సోమవారం ప్రగతిభవన్‌లో ఆవిష్కరించారు. టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పీఎల్ శ్రీనివాస్ ఈ కరదీపికను రూపొందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నాలుగేళ్లలో వివిధ రంగాల్లో సాధించిన ఘన విజయాలను కరదీపికగా రూపొందించడం జరిగిందన్నారు. ఆర్థిక, సాగునీటి రంగం, వ్యవసాయం, సంక్షేమం వంటి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్న సంకల్పంతో దీనిని రూపొందించినట్లు ఆయన తెలిపారు. కరదీపికను రూపొందించడంపై సీఎం కేసీఆర్ అభినందించినట్లు ఆయన వివరించారు.



కరదీపికను ఆవిష్కరిస్తున్న సీఎం కేసీఆర్

థర్డ్ ఫ్రంట్‌పై వేచి చూద్దాం

వామపక్షాల్లో అంతర్గత చర్చ

హైదరాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయిలో కాంగ్రెస్, బీజేపీలకు ప్రత్యామ్నాయంగా తృతీయ కూటమి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్న సీఎం కేసీఆర్ వ్యాఖ్యలను ప్రాథమికంగా వామపక్షాలు స్వాగతిస్తున్నాయి. అయితే, కూటమి ఏర్పాటు విషయంలో కేసీఆర్ ఏ మేరకు చిత్తశుద్ధితో వ్యవహరిస్తారోనన్న అనుమానం ఆయా పార్టీలను వెంటాడుతోంది. సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని స్పందిస్తూ ప్రధాని మోదీ తెలంగాణకు అన్యాయం చేశారన్న కేసీఆర్ వ్యాఖ్యలను స్వాగతించారు. జాతీయ స్థాయిలో తృతీయ కూటమి ఏర్పాటుకు సీపీఎం గతంలోనే ప్రయత్నాలు చేసిందని, ప్రాంతీయ పార్టీలు యూటర్న్ తీసుకోవటంతో సాధ్యం కాలేదన్నారు. ఈ నేపథ్యంలో మరోసారి తృతీయ కూటమి ఏర్పాటు అంశంపై వేచి చూసే ధోరణి అవలంబిస్తామని తెలిపారు. అంతర్గతంగా చర్చించాకే స్పష్టమైన వైఖరి ప్రకటిస్తామని సీపీఎం, సీపీఐ నేతలు చెబుతున్నారు.

దేశవ్యాప్త చర్చ

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్, బీజేపీయేతర ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసే పనిలో పడ్డారు. జాతీయ అజెండా తయారీకి సోమవారం కార్యాచరణను ప్రకటించారు. దేశవ్యాప్తంగా వివిధ వర్గాలకు చెందిన సంఘాలు, సంస్థలు, ప్రముఖులతో వరుస సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. తొలుత రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ అధికారులతో సమావేశం కాబోతున్నారు. వివిధ రాష్ట్రాల్లో, జాతీయ స్థాయిలో ఏళ్ల తరబడి ప్రభుత్వ సర్వీసు, అనేక రాజకీయ పరిణామాలను చూసిన అనుభవం ఉన్న అఖిల భారత సర్వీసు అధికారులతో సమావేశం జాతీయ అజెండా రూపకల్పనకు దోహదపడుతుందని ఆయన భావిస్తున్నారు. అనంతరం, రిటైర్డ్ రక్షణ శాఖ (ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్) అధికారులు, ఇతర ఉద్యోగులతో సమావేశం కావాలని నిర్ణయించారు. ఆ తర్వాత దేశవ్యాప్తంగా ఉన్న న్యాయ నిపుణులు, ప్రముఖ న్యాయవాదులు, అఖిల భారత, వివిధ రాష్ట్రాల్లోని రైతు సంఘాల ప్రతినిధులతో సమావేశం కానున్నారు. ఆయా వర్గాలను సంప్రదించడానికి, సమన్వయం చేయడానికి కేసీఆర్ ప్రత్యేకంగా సమన్వయకర్తలను కూడా నియమించారు.

చర్చలు ముమ్మరం చేసిన మమత

బీజేపీ వ్యతిరేక కూటమి దిశగా బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. కేసీఆర్‌తో మాట్లాడిన తర్వాత ఆమె.. తన పార్టీ ప్రతినిధులు, వివిధ పార్టీల నేతలతో చర్చలు జరిపారు. తమిళనాడులో డీఎంకే, బిహార్‌లో ఆర్జేడీ, ఒడిసాలో బీజేడీ తదితర పార్టీల నేతలతో కూడా మమత మాట్లాడారు. కేసీఆర్‌తో చర్చల తర్వాత, డీఎంకే నేత స్టాలిన్‌తో ఆమె 12 నిమిషాల పాటు మాట్లాడారని, మనిద్దరం చేతులు కలిపితే, వచ్చే ఎన్నికల్లో గట్టిగా కృషి చేస్తే లోక్‌సభలో 75 మంది ఎంపీలు మన గుప్పిట్లోనే ఉంటారని వివరించారని తృణమూల్ నేత డెరిక్ ఒబ్రెయిన్ పార్లమెంటు లాబీల్లో చెప్పారు. శివసేన అధినేత ఉద్ధవ్ ఠాక్రేతో కూడా మమత చర్చలు జరిపారని, ఇద్దరూ పరస్పరం సంప్రదింపులు జరుపుకొంటున్నారని తెలిపారు. అలాగే, సమాజ్‌వాదీ వృద్ధ నేత ములాయం సింగ్ యాదవ్‌తో కూడా మమత చర్చించారు. "మీరు, కేసీఆర్ చేసిన ఆలోచన అద్భుతం. అది ప్రస్తుత కాలానికి తగిన నిర్ణయం" అని మమతతో ములాయం అన్నట్లు తృణమూల్ నేత ఒకరు చెప్పారు. జాతీయ స్థాయిలో బీజేపీని దెబ్బతీసేందుకు బీఎస్పీ కూడా చేతులు కలిపే అవకాశాలు ఉన్నాయని వారు అభిప్రాయపడినట్లు తెలిపారు. "దేశంలోని ప్రతి బీజేపీ అభ్యర్థికి పోటీగా ప్రతిపక్షాలు కలిసికట్టుగా ఒకే ఒక బలమైన అభ్యర్థిని నిలబెట్టాలి. అతని తరఫున అన్ని పార్టీల నేతలూ ప్రచారం చేయాలి" అని మమత, కేసీఆర్ ఇద్దరూ నిర్ణయించినట్లు తెలుస్తోంది. జాతీయ స్థాయిలో తమ కూటమిలో వామపక్షాలను చేర్చుకోవడంపై తనకెలాంటి అభ్యంతరం లేదని, జాతి ప్రయోజనాల కోసం ఏ పార్టీ మరో పార్టీని దూరం పెట్టరాదని మమత స్పష్టం చేసినట్లు సమాచారం.

ఢిల్లీ వెళ్లినప్పుడే మంతనాలు

కంటి చికిత్స పేరిట కొద్ది రోజుల కిందట సీఎం కేసీఆర్ ఢిల్లీ వచ్చిన విషయం తెలిసిందే. కొన్ని రోజుల పాటు ఇక్కడే మకాం వేశారు. అప్పుడే గతంలో తెలంగాణకు మద్దతు ఇచ్చిన పలు పార్టీల నేతలతో మాట్లాడారు. డీఎంకే నేత స్టాలిన్, జేఎంఎం నేత హేమంత్ సోరెన్ ఇప్పటికే కేసీఆర్‌తో మాట్లాడినట్లు తెలిసింది. కాగా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఫెడరల్ స్ఫూర్తితో సమాఖ్యను ఏర్పాటు చేయాలని ఆశిస్తున్నామని టీఆర్ఎస్ ఎంపీ వినోద్ కుమార్ చెప్పారు.



జాతీయ రాజకీయాల్లోకి వస్తానన్న కేసీఆర్ ప్రకటనను స్వాగతిస్తూ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఓ ఫ్లెక్సీ

కేసీఆర్‌కు జోగి సంఘీభావం

కేసీఆర్ ప్రకటనపై ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి అజిత్ జోగి సానుకూలంగా స్పందించారు. కేసీఆర్‌కు ఫోన్ చేసిన ఆయన ఫ్రంట్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. కేసీఆర్ సంకల్పానికి సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటిస్తున్నట్లు తెలిపారు. "మీరు గొప్ప నాయకునిగా ఇప్పటికే నిరూపించుకున్నారు. అంతేకాదు, భవిష్యత్తులో కూడా మీరు గొప్ప నేతగానే ఉంటారు" అని కేసీఆర్‌కు కితాబునిచ్చారు.



కేసీఆర్ కూటమి కథేంటి!?

న్యూఢిల్లీ, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయ కూటమి ఏర్పడబోతోందన్న అంశంపై జాతీయ స్థాయిలో ఆసక్తి వ్యక్తమవుతోంది. పార్లమెంట్ సెంట్రల్ హాల్లో, పార్లమెంట్ లాబీల్లోనూ వివిధ పార్టీల నేతలు, జాతీయస్థాయి మీడియా ప్రతినిధుల మధ్య సోమవారం ఇదే అంశం చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ మాజీ ఎంపీ జేడీ శీలం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను కలుసుకోవడానికి వెళ్లినప్పుడు, ఆయన కూడా కేసీఆర్ కూటమి ప్రతిపాదన గురించే ఆసక్తిగా ప్రశ్నలు వేసినట్లు తెలిసింది. 'కేసీఆర్‌తో మమతా బెనర్జీ మాట్లాడారట కదా! ఎవరెవరు చేతులు కలుపుతున్నారు?' అని మన్మోహన్ ఆరా తీశారని శీలం చెప్పారు. ఇక, లోక్‌సభలో టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత జితేందర్ రెడ్డి కంటపడగానే ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ, రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అనంత్‌కుమార్, బీజేపీ ఎంపీ రాకేశ్ సింగ్ ఆయనను పక్కకు తీసుకెళ్లి మాట్లాడారు. ప్రత్యామ్నాయ కూటమి ఎప్పుడు పెడుతున్నారంటూ ఆరా తీశారు. "కేసీఆర్ రాష్ట్రంలో విజయవంతమయ్యారు. జాతీయ స్థాయిలో ప్రజలకు న్యాయం చేయాలంటే కాంగ్రెస్, బీజేపీయేతర పార్టీలన్నీ ఏకం కావాలని భావిస్తున్నారు. కేసీఆర్ ఏ ఆలోచన చేసినా అది విజయవంతమవుతుంది" అని జితేందర్‌రెడ్డి వివరించారు. కాగా, తృణమూల్‌కాంగ్రెస్ నేత సుదీప్ బందోపాధ్యాయ, ములాయంసింగ్‌యాదవ్, ఆయన తమ్ముని కుమారుడు, ఎంపీ ధర్మేంద్ర యాదవ్, బీజేడీ నేత భర్తృహరి మహతాబ్ తదితరులు జితేందర్ రెడ్డి ఎదురుపడగానే అభినందనలు తెలిపారు. ఇక, తాను కూడా అన్ని పార్టీల నేతలతో మాట్లాడుతున్నానని టీఆర్ఎస్ సీనియర్ ఎంపీ కేశవరావు చెప్పారు. కాగా, కేసీఆర్, మమత చేస్తున్న ప్రయత్నాలపై సోనియా గాంధీ రాజకీయ సలహాదారు అహ్మద్ పటేల్ కూడా 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధిని ఆరా తీశారు. జేడీఎస్ కూడా వారితో చేతులు కలిపే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు.

మూడో ఫ్రంట్ మిథ్య!: రవిశంకర్ ప్రసాద్



న్యూఢిల్లీ, మార్చి 5: బీజేపీకి వ్యతిరేకంగా ప్రాంతీయ పార్టీలు జట్టు కడుతున్నాయన్న కథనాలను ఆ పార్టీ తేలిగ్గా తీసుకుంది. తృతీయ ప్రత్యామ్నాయాన్ని అదొక భ్రాంతి, మిథ్య అని కొట్టిపారేసింది. తృతీయ ప్రత్యామ్నాయం దిశగా పశ్చిమ బెంగాల్, తెలంగాణ సీఎంలు మమతా బెనర్జీ, కేసీఆర్ మధ్య మంతనాలు జరుగుతున్నాయని విలేకరులు ప్రస్తావించినప్పుడు, "అదొక భ్రాంతి, మిథ్య" అని కేంద్ర న్యాయ శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ వ్యాఖ్యానించారు. నవ భారత దేశంలో అది ఏమాత్రం పనికిరాదన్నారు. జాతీయ రాజకీయాలు అటువంటి ప్రయత్నాలను ఎప్పుడో దాటేశాయని చెప్పారు. బీజేపీకి కూడా 23-24 మిత్రపక్షాలు ఉన్నాయని, మరిన్ని చిన్న చిన్న పార్టీలు కూడా తమతో చేతులు కలపడానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. తమ తమ ప్రయత్నాలు చేసుకోవడానికి ఎవరికైనా హక్కు ఉందన్నారు.

డ్రెస్సులు మార్చడమే మోదీ పని

టీఆర్ఎస్‌లో నంబర్ 2 ఎవరూ లేరు: కడియం

వరంగల్ అర్బన్/కామారెడ్డి, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): రోజుకు నాలుగు సార్లు డ్రెస్సులు మార్చడమే ప్రధాని మోదీ పని అని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. వేదికలెక్కి ఉపన్యాసాలు ఇవ్వడం, ప్రత్యేక విమానాల్లో విదేశాలకు ప్రయాణించడం తప్ప.. దేశానికి ఆయన చేసిన మేలు ఏమీ లేదని ఆరోపించారు. ఆర్థిక సంస్కరణల పేరుతో దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారన్నారు. సోమవారం హన్మకొండలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో కేవలం కొంత మంది వ్యక్తులు ఆర్థిక నేరాలకు పాల్పడేవారని, బీజేపీ పాలనలో మాత్రం ఏకంగా బ్యాంకులనే లూటీ చేస్తున్నారని అన్నారు. పేద ప్రజలకు రూ. లక్ష కూడా రుణం ఇవ్వడానికి ముందుకురాని బ్యాంకింగ్ వ్యవస్థలో రూ.వేల కోట్లు దొంగలు దోచుకుపోతున్నా ఎన్డీఏ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. ఈ దోపిడీ వెనుక ఎన్డీఏ ప్రభుత్వ పాత్ర కూడా ఉందేమోనన్న అనుమానాలు కలుగుతున్నాయన్నారు. వ్యవసాయ రంగంలో తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులు తెస్తుంటే కేంద్రం ఎందుకు చేయడంలేదని కడియం ప్రశ్నించారు. బీజేపీ అవినీతి పాలనతోనూ విసిగిపోయిన ప్రజలు.. మరో రాజకీయ ప్రత్యామ్నాయం కోసం వేచిచూస్తున్నారని, ప్రస్తుతం దేశానికి కేసీఆర్ లాంటి సమర్థుడైన నాయకుడి అవసరం ఉందన్నారు. థర్డ్ ఫ్రంట్‌కు వామపక్షాలు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రస్తుత తరుణంలో రెండు తెలుగు రాష్ట్రాలూ ఒక్కటిగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఫ్రంట్‌లోకి చంద్రబాబు సైతం ఆహ్వానితుడేనని, ప్రత్యేక హోదా కేవలం థర్డ్ ఫ్రంట్‌తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఇక టీఆర్ఎస్‌లో నంబర్ 2 అనేదే లేదన్నారు. జాతీయ రాజకీయాల్లోకి వస్తానని సీఎం కేసీఆర్ చేసిన ప్రకటనను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం నిజామాబాద్ సమీపంలోని మాధవనగర్‌లో నిర్వహించిన 13 జిల్లాల సర్పంచ్‌ల ప్రాంతీయ సమ్మేళనానికి మంత్రులు జూపల్లి, ఇంద్రకరణ్‌రెడ్డి, జోగు రామన్న హాజరయ్యారు.



హన్మకొండలో విలేకరులతో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

'పాము-ముంగిస' స్నేహం లాంటిదే!

ఎస్పీకి బీఎస్పీ మద్దతుపై యూపీ సీఎం యోగి వ్యాఖ్య



న్యూఢిల్లీ, మార్చి 5: మాయావతి నేతృత్వంలోని బీఎస్పీ, అఖిలేశ్ నేతృత్వంలోని ఎస్పీలు జత కట్టడమంటే పాము, ముంగిస స్నేహం చేసినట్లేనని ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఎద్దేవా చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్, ఫూల్పూర్ లోక్‌సభ స్థానాలకు జరగనున్న ఉప ఎన్నికల్లో ఎస్పీకి బీఎస్పీ మద్దతు ఇవ్వాలని నిర్ణయించడంపై యోగి స్పందించారు. సోమవారం గోరఖ్‌పూర్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ పెను తుఫాను లాంటిదన్నారు. ఆ తుఫాను ధాటికి ఎస్పీ, బీఎస్పీ లాంటి పార్టీలన్నీ నామరూపాల్లేకుండా పోతాయని చెప్పారు. కాగా, ఎస్పీ అగ్రనేత ములాయం కలియుగ రావణుడు అని, బీఎస్పీ అధ్యక్షురాలు మాయావతి శూర్పణఖ అని యూపీ మంత్రి నందగోపాల్ గుప్తా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 'రావణా నువ్వు కలియుగంలో ములాయం పేరుతో పుడతావు, ఓ రాష్ట్రానికి సీఎంవి అవుతావు అని శ్రీరాముడు అప్పట్లోనే చెప్పాడు' అని గుప్తా పేర్కొన్నారు. ఎస్పీ నేత శివపాల్‌ను కుంభకర్ణుడితో పోల్చారు. అఖిలేశ్ యాదవ్‌ను మేఘనాథుడిగా, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను మారీచుడిగా అభివర్ణించారు. ఇక ప్రధాని మోదీని రాముడితో, యూపీ సీఎంను హనుమంతుడితో పోల్చారు. ఈ వ్యాఖ్యలపై ఎస్పీ అధికార ప్రతినిధి స్పందించారు. ఇవి బీజేపీ మంత్రుల మానసిక స్థితిని తెలియజేస్తున్నాయని, వారంతా నాథూరాం గాడ్సే సిద్ధాంతాలను అనుసరిస్తున్నారని విమర్శించారు.

కేసీఆర్.. ఆరెస్సెస్ బాణమే!

'థర్డ్ ఫ్రంట్' బీజేపీ రహస్య అజెండా మోదీకి మేలు చేసేందుకే..

» ప్రగతిభవన్‌లో నాగపూర్ స్లీపర్ సెల్స్

» చంద్రబాబు కాంగ్రెస్‌తో పొత్తుకు సిద్ధమయ్యారు: రేవంత్



హైదరాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): మూడో కూటమి పేరిట కేసీఆర్‌ను తెరమీదకు తెస్తున్నది బీజేపీయేనని కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి అన్నారు. నాగపూర్‌లోని ఆరెస్సెస్ పెద్దలు వదలిన బాణమే కేసీఆర్ అని చెప్పారు. బీజేపీ రహస్య అజెండాలో భాగంగానే కేసీఆర్ జాతీయ రాజకీయాల గురించి మాట్లాడుతున్నారని ఆరోపించారు. గాంధీభవన్‌లో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌ను దెబ్బ తీసేందుకే కేసీఆర్ మూడో ప్రత్యామ్నాయం అంటూ హడావుడి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చి, మోదీకి మేలు చేసేందుకే ఈ ఎత్తుగడలని విమర్శించారు. నాగపూర్‌లోని ఆరెస్సెస్ చేతిలో కేసీఆర్ కీలుబొమ్మగా మారారన్నారు. నాగపూర్‌లోని స్లీపర్ సెల్స్‌ను ప్రగతి భవన్‌లో మోహరించారని రేవంత్ చెప్పారు. తనపై ఉన్న సీబీఐ కేసును తప్పించాలని అరుణ్ జైట్లీని కేసీఆర్ కోరారన్నారు. ఆయన ఢిల్లీకి వెళ్లడంలోని ఉద్దేశం అదేనని.. లేకపోతే రాష్ట్ర గవర్నర్ గాంధీ ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకుంటుంటే, కేసీఆర్ ఢిల్లీ వెళ్లి చేయించుకోవడమేంటని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఈఎస్ఐ ఆస్పత్రుల కుంభకోణం, సహారా ఇండియా కుంభకోణంలో సీబీఐ విచారణ జరుగుతోందని గుర్తు చేశారు. వాటి నుంచి తప్పించుకోవడమే ఆయన ఉద్దేశమన్నారు. బీజేపీ తమతో పొత్తు వద్దనుకుంటోందని ఇటీవల చంద్రబాబు వ్యాఖ్యానించడంతో రాజకీయ సమీకరణాలు వేగంగా మారిపోయాయన్నారు. టీడీపీ, కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంటుందని నిఘా వర్గాల నుంచి కేంద్రానికి సమాచారం అందిందని రేవంత్ చెప్పారు. అంతేగాక కాంగ్రెస్‌కు దక్షిణాదిలో వందకు పైగా సీట్లు వచ్చే అవకాశముందని, బీజేపీకి 30-40 సీట్లు వస్తాయనే అంచనా ఉందని తెలిపారు. ఇలాంటి సమయంలో చంద్రబాబు కూటమి కడితే తమకు కష్టమని బీజేపీ అధిష్ఠానం భావించిందన్నారు. అందుకే కేసీఆర్‌ను ఫ్రంట్ పేరుతో తెర మీదకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. కుంభకోణాల నుంచి బయట పడాలంటే చంద్రబాబు ముందరి కాళ్లకు బంధం వేయాలని వారు కేసీఆర్‌కు సూచించారన్నారు. అందుకే కేసీఆర్ మోదీకి పరోక్షంగా సహకరిస్తున్నారని తెలిపారు. మూడో ప్రత్యామ్నాయం విషయంలో కేసుల కోణం, కుటుంబ కోణం రెండూ ఉన్నాయన్నారు. దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో నాలుగు వేల మంది రైతులు చనిపోయారని, గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా వారి మధ్య చిచ్చు పెట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో పరిష్కరించాల్సిన సమస్యలు ఎన్నో ఉండగా కేసీఆర్ జాతీయ రాజకీయాల గురించి మాట్లాడడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. కేసీఆర్ చైనా చట్టాల గురించి మాట్లాడుతున్నారని, అలాంటి చట్టాలు తెస్తే ఆయన చేసిన అవినీతికి ఉరి శిక్ష పడుతుందని తెలియదా అని వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలో రైతులనే పట్టించుకోనోడు

ఢిల్లీలో ఏం చేస్తడు?

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ పేరుతో రాష్ట్రాన్ని కేసీఆర్ సర్వనాశనం చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ తుడిచిపెట్టుకుపోతుందని, ఒక్క ఎంపీ సీటు కూడా రాదని అన్నారు. తెలంగాణలో బలంలేని పవన్ కల్యాణ్ మద్దతు ఇవ్వడం వల్ల లాభమేంటని ప్రశ్నించారు. ఎంఐఎం నేత ఒవైసీ ఏ పార్టీ అధికారంలో ఉంటే వారికి మద్దతు ఇస్తారని అన్నారు. కేసీఆర్ మైండ్ గేమ్ ఆడుతూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని, తాము బస్సు యాత్ర చేపట్టగానే ఫెడరల్ ఫ్రంట్ పేరుతో ప్రకటన చేశారని ఉత్తమ్ పేర్కొన్నారు. నాలుగేళ్లలో ప్రజలకు ఏమీ చేయకపోవడంతో వారు నిలదీస్తారనే ఉద్దేశంతోనే జాతీయ రాజకీయాల ప్రస్తావని తెచ్చారని అన్నారు.



నిజామాబాద్ జిల్లా నందిపేటలో బస్సు యాత్రలో భాగంగా నిర్వహించిన సభలో మాట్లాడుతున్న ఉత్తమ్

డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఏవీ?

ఎకరాకు రూ.4వేల పెట్టుబడిని ఎన్నికల స్టంట్‌లో భాగంగానే ప్రకటించారని ఉత్తమ్ ఆరోపించారు. రాష్ట్రంలో పరిస్థితులు తమకే అనుకూలంగా ఉన్నాయని, తమ పార్టీ ఆధ్వర్యంలో చేసిన సర్వేలో 70 సీట్లకు పైగా వస్తాయని వెల్లడయిందని తెలిపారు. ఎన్నికల నాటికి మరింత పుంజుకుని 100 సీట్ల వరకు గెలుచుకుంటామన్నారు. టీఆర్ఎస్ చేయించేవన్నీ పోలీసు సర్వేలని, ఆ పార్టీకి పది సీట్లకు మించి రావని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీలను సీఎం కేసీఆర్ మోసం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో ముందున్న యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదని, కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం వచ్చాయని అన్నారు. మరొకరికి త్వరలో రాజ్యసభ సీటు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నారని తెలిపారు. టీఆర్ఎస్ కట్టించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఎక్కడ ఉన్నాయని ఉత్తమ్ ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇళ్లలో అవినీతి ఉంటే తనపై కేసులు పెట్టుకోవచ్చని సవాలు చేశారు. శాసన మండలి ప్రతిపక్షనేత షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. నాలుగేళ్లుగా ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్ కుటుంబాన్ని గోదావరిలో తొక్కే రోజులు వస్తాయని అన్నారు. కువైత్ బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కేసీఆర్ పూటకో మాట చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నాడని మాజీ ఎంపీ వి.హనుమంతరావు ఆరోపించారు. కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి వెళితే.. గతంలో ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణకు దళితుడిని ముఖ్యమంత్రిని చేయాలని డిమాండ్ చేశారు.

వ్యర్థానికి అర్థం చెబుతున్నారు!

చూసే మనసుండాలే గానీ వ్యర్థంలోనూ 'అర్థం' ఉంటుందని భావించారు వారు.
చేతిలో కళ ఉండాలే గానీ చెత్తనుంచి సంపదను సృష్టిస్తున్నారు.
పనికిరాని వస్తువులతో రకరకాల నగలు తయారు చేస్తున్నారు. కళను వ్యాపారాన్ని కలగలిపి పర్యావరణానికి ఎంతో మేలు చేస్తున్నారు బెంగళూరుకు చెందిన రితూ పర్ణాదాస్, ఏంజెలీనా బాబు అనే ఇద్దరు మహిళా వ్యాపారవేత్తలు. వారి విజయ సూత్రం... మీకోసం...





కొంతమంది వ్యాపారాన్ని కేవలం ఆదాయం పొందే మార్గంగానే చూస్తారు. చాలా మంది ప్రతిభావంతులైన కళాకారులు తమ సృజనాత్మకతను ఉపయోగించి ఆదాయాన్ని పొందే మార్గాలు తెలియక సామాన్యులుగా మిగిలిపోతారు. కానీ తమ ఆసక్తినే వ్యాపారంగా మార్చి కళను కొత్తపుంతలు తొక్కించగల కళాకారులు అరుదుగా ఉంటారు. ఆ కోవలోకే వస్తారు బెంగళూరుకు చెందిన రీతూ, ఏంజెలీనాలు.

❖ పిల్లల పాఠాలతో మొదలు...

కాకతాళీయకంగా జరిగిన సంఘటన వల్ల వారు పనికిరాని వస్తువులతో నగలు తయారు చేయటం ప్రారంభించారు. 2011 లో రీతూపర్ణా ఫ్రీలాన్స్ గ్రాఫిక్ డిజైనర్‌గా, ఏంజెలీనా బ్యాంకు ఉద్యోగిగా పనిచేసేవారు. వారికి ఆరేళ్లవయసున్న పిల్లలు ఉన్నారు. పర్యావరణ పరిరక్షణ గురించి స్కూల్లో చెప్పిన పాఠం విని ఇంటికొచ్చి రితూ, ఏంజెలీనాలను రకరకాల ప్రశ్నలు అడిగారు. వారు వివరించి చెప్పారు కానీ పిల్లలకు అర్థం కాలేదు. దీంతో ప్లాస్టిక్ మూతలతో అందమైన చెవిరింగులు తయారు చేసి పిల్లలకు చూపించారు. అలా పాత వస్తువులతో నగలు, అలంకరణ వస్తువులు తయారు చేసి అమ్మాలనే ఆలోచన వచ్చింది. అప్పటికే వారు రొటీన్ జాబ్‌లతో విసిగి ఉన్నారు. కొత్తగా ఏదైనా చేయాలనుకుంటున్నారు. దాంతో వెంటనే పనిలోకి దిగారు. పనికిరాని వస్తువుల పునర్వినియోగం పై 'సెకండ్ టూ రన్' అనే ఫేస్‌బుక్ కమ్యూనిటీ నిర్వహించిన శిక్షణకు హాజరయ్యారు.

❖ పనికిరాని వస్తువులకు పునర్జన్మ!

2011 నుంచి వారిద్దరూ పనికిరాని వస్తువులతో నగలు, గృహాలంకరణ వస్తువులు తయారు చేస్తున్నారు. పాత సామాన్ల షాపుల నుంచి, మార్కెట్ల నుంచి పనికిరాని వస్తువులను సేకరించేవారు.

మొదట్లో ప్లాస్టిక్ బాటిళ్లపైన పెయింటింగ్‌లు వేసి వాటికి కొత్త లుక్ ఇచ్చేవారు. ఆర్నెల్లు గడిచాక పాత పెప్సీ మూతలతో అందమైన చెవిరింగులు తయారుచేశారు. దాన్ని ఫోటో తీసి ఫేస్‌బుక్‌లో పెడితే మంచి స్పందన వచ్చింది. ఇక వెనుతిరిగి చూసుకోలేదు. గాజుబాటిళ్లు, రేకుమూతలు, టైర్లు, ట్యూబ్‌లు, వాషర్లు, బోల్టులు, ప్లాస్టిక్.. గాజు బాటిళ్లు, మూతలు, టైర్లు, సీడీలు లాంటి రకరకాల పాత వస్తువులతో నెక్లెస్‌లు, లాకెట్‌లు, చెవిరింగులు, మురుగులు, ఉంగరాల లాంటి ఆభరణాలు, రకరకాల గృహాలంకరణ వస్తువులను అందంగా తయారు చేసేవారు. వాటికి ఆదరణ దక్కటంతో 2012లో 'సిల్వర్ నట్ ట్రీ' అనే స్వంత బ్రాండ్‌తో అమ్మటం ప్రారంభించారు.

❖ సృజనాత్మకతకు పెద్దపీట!

మొదట్లో పాత వస్తువులను సేకరించటానికి రకరకాల పాట్లు పడాల్సి వచ్చింది. "బెంగళూరులో రోడ్డు మీద పడి ఉన్న ప్లాస్టిక్ బాటిళ్ల మూతలను ఏరుకుంటుంటే జనం మా వైపు తమాషాగా చూసేవారు. మరోసారి షాపులో చెల్లాచెదురుగా పడి ఉన్న కూల్‌డ్రింకు మూతలను ఏరుకుంటుంటే షాపు యజమాని నా దగ్గరికి వచ్చి నోరెళ్లబెట్టి చూశాడు. విషయం తెలుసుకుని నేను ఏరి ఉంచుతాను, రేపు వచ్చి తీసుకెళ్లు అని చెప్పాడు" అని ఏంజెలీనా నవ్వుతూ చెపుతారు. ఆ తరువాత కొందరు ఫుడ్ స్టాల్ యజమానులను కలిసి ప్లాస్టిక్ బాటిళ్లు, మూతలను సేకరించి ఉంచమని చెప్పేవారు. అలాగే ఫంక్షన్లలో కేటరింగ్ వాళ్లకు చెప్పేవారు. అప్పుడు రెండు మూడు పెట్టెల ప్లాస్టిక్ మూతలు దొరికినట్టే. అలా కొన్నాళ్లకు పనికిరాని పాత వస్తువులను సేకరించటం సులభమైంది. కానీ ఇబ్బందులు అంతటితో సమసిపోలేదు.

ప్లాస్టిక్ బాటిళ్లు లాంటి పనికిరాని వస్తువులు చాలా కాలంగా చెత్తకుప్పల్లో ఉండటం వల్ల మురికిగా ఉండటమే కాదు భరించలేనంత చెడు వాసనా వస్తుంది. కొన్నిసార్లు సగం తాగి పడేసిన కూల్ డ్రింక్ బాటిల్స్ ఉంటాయి. వాటిని ముట్టుకోవాలంటేనే కంపరంగా అనిపిస్తుంది. వాటిని శుభ్రం చేసేటప్పుడు చేతులు తెగి గాయాలవుతాయి. అయినా ఇబ్బంది పడకుండా వాటిని శుభ్రం చేస్తారు. కావలసిన విధంగా వాటిని కత్తిరించి అందమైన ఆకృతిని ఇస్తారు. దేన్నీ వృథాగా పోనివ్వరు.

ఒకవైపు ఇంటిని చక్కబెట్టుకుంటూనే ఈపని కోసం సమయం కేటాయించటం కష్టంగా ఉండేది. పొద్దున్నే ఐదు గంటలకు లేచి పిల్లలను స్కూలుకు రెడీ చేసి తరువాత చకచకా ఇంటిపనులు పూర్తి చేసుకొనేవారు. తరువాత పాత వస్తువులకు కొత్త రూపునివ్వటంలో మునిగిపోయేవారు. 'ఈ పని ప్రారంభించిన కొత్తలో ఇల్లంతా చెత్తతో నిండి రోతగా ఉండేది. కుటుంబ సభ్యులు విసుక్కునేవారు. కానీ వాటితో తయారు చేసిన అందమైన వస్తువులు చూశాక వారు మెచ్చుకున్నారు' అని తమ వ్యాపారంలో తొలి అనుభవాలను వివరిస్తారు రితూ.





❖ కళ్లు చెదిరే నగలు

పనికిరాని వస్తువులతో అందంగా నగలను తయారు చేసే పనివారు చాలా అరుదు. దానికి చాలా నైపుణ్యం ఉండాలి. అది రీతూ, ఏంజెలీనాల్లో పుష్కలంగా ఉంది. ఆర్డర్ తీసుకునే ముందే కస్టమర్ల అభిరుచులు, అవసరాలను తెలుసుకుంటారు. దానిప్రకారం డిజైన్ తయారుచేసి పనిలోకి దిగుతారు. రీతూ, ఏంజెలీనా ఇద్దరికి చిత్రకళలో ప్రవేశం ఉండటం వల్ల ప్లాస్టిక్ బాటిళ్లపైన దేవతలు, జంతువులు, పక్షులు లాంటి రకరకాల చిత్రాలను అందంగా చిత్రించేవారు. వాటిని ప్రదర్శనకు పెడితే చూసిన వారు అబ్బురపడేవారు. ప్లాస్టిక్, లిక్కర్ సీసా మూతలతో రకరకాల డిజైన్లలో నెక్లెస్‌లు, చెవిరింగులను తయారు చేస్తున్నారు. నగల్లో జాతిరాళ్లు, పూసలు, రుద్రాక్షలు పొదిగి వాటికి కొత్త అందాలు అద్దుతారు. రాగి తీగను వాడతారు. సంగీతం, పురాణాలు ఇతివృత్తాలుగా పెయింటింగ్‌లు వేస్తారు. ఎంతో శ్రమ పడితే కానీ ఇంత అందమైన నగలను తయారు చేయలేరు. వాటికి మెరుగులద్దేందుకు పట్టే సమయమూ ఎక్కువే. అందువల్లే వాటి ధరలు కొంచెం ఎక్కువే.





❖ హాట్‌కేకులు ప్లాస్టిక్ నగలు!

పనికిరాని వస్తువులతో చేసే నగలు, గృహాలంకరణ ఉత్పత్తులు అందం, నాణ్యత ఉండటంతో వాటిని కొనేందుకు చాలా మంది ఆసక్తి చూపుతున్నారు. చాలా మంది ఆర్డర్లు ఇచ్చి తయారు చేయించుకుంటున్నారు. సొంత ఫేస్‌బుక్ పేజీలో ఆర్డర్లు తీసుకుంటున్నారు. ప్లాస్టిక్ నగలకు ఆదరణ బాగుండటంతో దేశవ్యాప్తంగా ఉన్న బోటిక్ స్టోర్లతో 'సిల్వర్ నట్ ట్రీ' టై అప్ అయింది. అలాగే ఆన్‌లైన్ రీటైల్ స్టోర్స్‌లో తమ ఉత్పత్తులు విక్రయిస్తున్నారు. రీతూ, ఏంజెలీనాలు త్వరలోనే తమ సొంత స్టూడియో, బోటిక్ స్టోర్‌ను పెట్టాలనుకుంటున్నారు.

❖ నగల తయారీ గురించి

"ఎన్ని ఇబ్బందులున్నా ఈ పనిలోనే కొనసాగటానికి కారణం ఇందులో మాకు దొరికే ఆనందమే. పనికిరానివని పారేసిన వస్తువులతో కొత్త డిజైన్ సృష్టించిన ప్రతిసారీ మాకు ఉత్సాహంగా ఉంటుంది. ఆ ప్రేరణతోనే ఇంతకాలం ఈ పనిలో కొనసాగగలుగుతున్నాం" అని తమ విజయగాథను వివరించారు.

"కేవలం రీసైకిల్ చేయటం మా ఉద్దేశం కాదు. చెత్తనుంచి నాణ్యమైన అలంకరణ వస్తువులు తయారుచేయటంతో పాటు పర్యావరణానికి మేలు కలగాలి. మేం మా కళద్వారా తోటివారికి ఇచ్చే సందేశం కూడా అదే. మూడేళ్లలో సుమారు 12 వేల బాటిళ్లను ఉపయోగించి వస్తువులు తయారు చేశాం. అంటే అన్ని బాటిళ్లను భూమిలో కలవకుండా చేయగలిగాం. మేం చేసింది సముద్రంలో నీటి చుక్కంత అని మాకు తెలుసు. కానీ ఎంతో కొంత చేయగలిగామనే సంతృప్తి ఉంది." అని అంటున్నారీ పర్యావరణ ప్రియులు.

నీర్ మోర్

కావలసినవి:

పెరుగు - ఒక కప్పు (తాజా లేదా పుల్లగా ఉన్నా పర్వాలేదు.), మంచి నీళ్లు - ఒక కప్పు లేదా సరిపడా, అల్లం తరుగు - ఒక టీస్పూన్, పచ్చిమిర్చి - ఒకటి, కరివేపాకులు - కొన్ని, కొత్తిమీర తరుగు - రెండు టేబుల్ స్పూన్లు.

తాలింపు కోసం:

నూనె - ఒక టీస్పూన్, ఆవాలు - పావు టీస్పూన్, ఇంగువ - చిటికెడు.

తయారీ:

- బ్లెండర్ జార్‌లో పెరుగు, అల్లం తరుగు, పచ్చిమిర్చి ముక్కలు, కరివేపాకులు, ఉప్పు సరిపడా వేయాలి.
- తరువాత మంచి నీళ్లు పోసి బ్లెండ్ చేయాలి. పైన నురగ వచ్చినా పర్వాలేదు. రుచిగా ఉంటుంది.



- మసాలా మజ్జిగను ఒక గిన్నెలో లేదా పాన్‌లో పోయాలి. కొత్తిమీర తరుగు కలపాలి.
- నూనె వేడిచేసి ఆవాలు వేయాలి. అవి చిటపటమంటున్నప్పుడు ఇంగువ వేసి స్టవ్ ఆపేయాలి. ఈ తాలింపును మసాలా మజ్జిగలో వేయాలి.
- మసాలా మజ్జిగను అలానే వెంటనే తాగేయొచ్చు. చల్లగా తాగాలనిపిస్తే ఐస్‌క్యూబ్‌లు కలుపుకోవాలి. తాగేందుకు టైం ఉందనుకుంటే ఫ్రిజ్‌లో ఉంచి తరువాతైనా తాగొచ్చు.

దీని తయారీకి సంబంధించి కొన్ని టిప్స్ ఉన్నాయి. అవేంటంటే...

- మసాలా మజ్జిగను ఎంత పలచగా అయినా తయారుచేసుకోవచ్చు.
- మసాలాలు మీకు నచ్చిన మోతాదులో వాడుకోవచ్చు.
- అన్నీ కలిపి బ్లెండ్ చేసే బదులుగా పెరుగు మాత్రమే బ్లెండ్ చేసి అల్లం, పచ్చిమిర్చి, కరివేపాకులను సన్నగా తరిగి కలుపుకోవచ్చు.
- మజ్జిగను కవ్వంతో కూడా చిలకొచ్చు బ్లెండర్ వాడాల్సిన అవసరంలేదు.
- గ్లూటెన్ ఫ్రీ కావాలంటే ఇంగువ వాడొద్దు.

వాట్సాప్ సందేశంతో
రోడ్డుకు కొత్త రూపు..!

రోడ్డు మీద గుంతలు, మ్యాన్‌హోల్స్‌ను చూసిన వెంటనే మనకు బోలెడంత కోపం వస్తుంది. 'రోడ్డును పట్టించుకునే నాథుడే కరువయ్యాడ'ంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తాం. హైదరాబాద్‌లోని సైనిక్‌పురికి చెందిన 64 ఏళ్ల గుల్షన్ గెవ్ బంబోట్ తమ ప్రాంతంలోని ఒక రోడ్డు గుంతలతో నిండి, తరచూ యాక్సిడెంట్లు జరుగుతుండడం గమనించింది. శ్రమదానంతో ఆ రోడ్డు బాగుచేయాలని నిశ్చయించుకున్నారామె. అదే విషయాన్ని వాట్సాప్‌లో పెట్టారు. దానికి అనూహ్య స్పందన వచ్చింది. సీనియర్ సిటిజన్స్‌తోపాటు ఎందరో మహిళలు, పిల్లలు పలుగుపారా పట్టి ఆ రోడ్డు బాగు చేశారు. ఆసక్తిని కలిగించే ఆమె శ్రమదానం విశేషాలివి...

మాది హైదరాబాద్. నాలుగు తరాలుగా ఇక్కడే ఉంటున్నాం. సెయింట్ ఆన్స్ హైస్కూల్, సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్‌లో చదివిన తర్వాత ముంబయిలో పర్సనల్ సెక్రటరీ కోర్సు చేశాను. కొంతకాలం ఇండియన్ డిటోనేటర్స్ కంపెనీ లిమిటెడ్‌లో జిఎం(ఫైనాన్స్)కు పిఏగా పనిచేశాను. నా భర్త బంబోట్ భారత వైమానిక దళంలో ఫైటర్ పైలెట్‌గా పనిచేసి రిటైరయ్యారు. మొదట్నుంచీ నాకు సమాజసేవ అంటే ఆసక్తి. మహాత్మాగాంధీ పేర్కొన్న విలువలు, వినోబాభావే భూదాన్ ఉద్యమం నాపై ప్రభావం చూపాయి.

నిత్యం యాక్సిడెంట్లు...

గత ఐదేళ్ల నుంచి సైనిక్‌పురిలోని గఫ్ రోడ్డు తరచూ వార్తల్లో ఉంటోంది. ఇక్కడి అనేక దారులను గఫ్ రోడ్డు ఒక్కటే కలుపుతుంది. దాంతో తరచూ ట్రాఫిక్ సమస్య తలెత్తడంతోపాటు యాక్సిడెంట్లు కూడా అవుతుండేవి. చాలామంది గాయపడడం, చనిపోవడం జరిగాయి. ఈ సంఘటనలు నన్ను బాధించాయి. ఎన్నో కాలనీలను కలిపే ఈ రహదారిని ప్రభుత్వాధికారులు పట్టించుకుని బాగుచేస్తే బాగుండు. కానీ అది జరగలేదు. అలా అని ఊరుకోవడం మంచిది కాదనిపించింది.

ఒక్క వాట్సాప్‌తో...

గఫ్ రోడ్డు దుస్థితిపై వాట్సాప్ గ్రూపులో చర్చ పెట్టాను. శ్రమదానం ద్వారా ఈ సమస్య పరిష్కరించుకోవడానికి అంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమాన్ని 2017 జులైలో ప్రారంభించాం. ప్రతి ఆదివారం ఒక్కొక్క ప్రాంతంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించాం. ఇందులో పాల్గొన్న వారిలో పదేళ్ల వయసున్న చిన్నారుల నుంచి 79 ఏళ్ల సీనియర్ సిటిజన్ల వరకూ ఉన్నారు. గుంతలతో భయంకరంగా ఉన్న గఫ్ రోడ్డు గురించి జిహెచ్ఎంసి అధికారులకు విన్నవించాం. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అడ్మినిస్ట్రేషన్‌నీ కోరాం. ఎవరూ స్పందించకపోవడంతో చివరకు మేమే ఈ పని చేపట్టాలనిపించింది. అలా గఫ్ రోడ్డు బాగుచేయడానికి స్వచ్ఛంద శ్రమదానానికి పూనుకున్నాం. ఈ రోడ్డును బాగు చేసేందుకు వివిధ కాలనీలకు చెందిన 70 మంది సీనియర్ సిటిజన్లు శ్రమదానంలో పాల్గొన్నారు. దాంతో గఫ్ రోడ్డు రూపురేఖలు ఒక్కసారిగా మారిపోయాయి. గఫ్ రోడ్డుపై జరిగిన ఒక ప్రమాదాన్ని చూసి పన్నెండేళ్ల కుర్రాడు ఆ రోడ్డును బాగుచేయడానికి పూనుకున్న ఘటన నన్నెంతగానో కదిలించింది. నేనీ పని చేపట్టడానికి ఆ చిన్నారి ఒక కారణమైతే, ఈ పని చేపట్టాలనే చైతన్యాన్ని నాలో రగిలించిన మరో వ్యక్తి సిఎస్. చంద్రశేఖర్‌గారు. ఆయన సెంట్రల్ యూనివర్సిటీలో పనిచేస్తారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో చట్టవిరుద్ధంగా మూసేసిన రోడ్లను తెరవాలంటూ ఆయన 'ఆస్కార్ కమ్యూనిటీ' ద్వారా పోరాటం చేస్తున్నారు. గాంధేయమార్గంలో మా పని మేం చేసుకుపోతున్నాం. ప్రజల్లోని పాజిటివ్ ధోరణి కూడా మా కృషికి ఎంతగానో తోడ్పాటునిస్తున్నాయి. ముందు ముందు కూడా శ్రమదానంతో ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతూనే, ఇతర సమస్యలపై పోరాటం చేయాలనుకుంటున్నాం. మాకు వాట్సాప్ వారధిగా ఉంది. అందులోనే చర్చలు జరుగుతాయి. అందులోనే కార్యాచరణకు సంబంధించిన విషయాలను షేర్ చేసుకుని పక్కా ప్రణాళికతో కార్యక్రమాల రూపకల్పన చేస్తున్నాం.





సేవా కార్యక్రమాల్లోనూ...

వాడని, మంచి కండిషన్‌లో ఉన్న బ్యాగులు, పుస్తకాలు, బొమ్మలు, బట్టలు, చెప్పులు, ఎలక్ట్రానిక్ పరికరాలను సేకరిస్తాం. వాటి క్వాలిటీని బట్టి తక్కువ ధరలకు అంటే 10 రూపాయల నుంచి 100 రూపాయల ఖరీదుకు అమ్మి అలా వచ్చిన సొమ్మును మంచి పని చేస్తున్న సంస్థలకు డొనేట్ చేస్తాం. అలాగే మూసేసిన కంటోన్మెంట్ రోడ్లను తెరిచే పోరాటంలో కూడా పనిచేస్తున్నా.

-నవ్య డెస్క్

నల్లమచ్చలకు నిమ్మరసం!

ఎండ, హార్మోన్ల అసమతుల్యత, వయసు మీద పడడం వల్ల చర్మంపై నల్ల మచ్చలు ఏర్పడుతుంటాయి. మరీ ముఖ్యంగా ముఖం, మెడల మీద ఏర్పడే వీటిని పోగొట్టేందుకు ఇంట్లో పాటించే కొన్ని చిట్కాలు ఉన్నాయి. ఈ చిట్కాలను ఏదో ఒకరోజు పాటించి... మచ్చలు మాయమవ్వాలంటే కుదరదు. కనీసం నెలరోజుల పాటు చేస్తేనే ఫలితం ఉంటుంది.

నిమ్మలో ఉండే సిట్రిక్ ఆమ్లం, విటమిన్-సి బ్లీచింగ్ ఏజెంట్‌గా పనిచేస్తాయి. నిమ్మరసం గాఢతతో ఉంటుంది. కాబట్టి అందులో కొన్ని నీళ్లు కలిపి వాడాలి. సున్నిత చర్మతత్వం కలిగిన వాళ్లయితే నీళ్లు కలపకుండా నిమ్మరసాన్ని వాడటం నిషిద్ధం.

కావలసినవి:

నిమ్మకాయ- ఒకటి, మంచి నీళ్లు - కొన్ని, దూది.

తయారీ:

- శుభ్రమైన గిన్నెలో నిమ్మరసం పిండాలి. నిమ్మరసం మోతాదు ఎంత ఉందో అంత మేరకు మంచి నీళ్లు కలపాలి.
- నీళ్లు కలిసిన నిమ్మరసంలో దూదిని ముంచి ముఖం, మెడ మీద రాయాలి.
- ఇరవై నిమిషాల తరువాత నీళ్లతో కడిగేయాలి. ఈ చిట్కా పాటించాక సబ్బు వాడొద్దు.
- కనీసం రోజు విడిచి రోజయినా ఇలా చేస్తే నల్ల మచ్చలు తగ్గ ముఖం పడతాయి.
- నిమ్మ రసం చిట్కా పాటించడంతో పాటు ఎండకు బయటకు వెళ్లకుండా జాగ్రత్తపడాలి.
- ఒకవేళ వెళ్లాల్సి వస్తే సన్‌స్క్రీం లోషన్ లేదా క్రీం ఎస్‌పిఎఫ్ 15 ఉన్నవి వాడాలి.
- నిమ్మరసంలో నీళ్లు కలపడం కాకుండా పెరుగులో నిమ్మరసం కలిపి కూడా వాడొచ్చు.



హెల్దీ విమెన్

మీ ఆరోగ్యమే మహా భాగ్యం!



'మమ్మీ ఈజ్ ది బెస్ట్!' అనిపించాలన్నా, కనిపించాలన్నా జీవనశైలి, ఆహారపుటలవాట్లు మెరుగ్గా ఉండేలా చూసుకోవాలి. ఇందుకోసం ఎన్ని పనులున్నా, ఎంత హడావిడిలో ఉన్నా కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లకు దైనందిన జీవితంలో చోటు కల్పించాలి. అప్పుడే మీతోపాటు మీ కుటుంబం ఆరోగ్యం భేషుగ్గా ఉంటుంది.

ఆరోగ్యకరమైన ఆహారం: ప్రకృతికి దగ్గరగా ఉండే పదార్థాలనే ఎంచుకోవాలి. అంటే... తాజా కూరగాయలు, పళ్లు ఎక్కువగా, ప్రాసెస్డ్ ఫుడ్ తక్కువగా తీసుకోవాలి. పొట్టు తీయని ధాన్యాలు, పీచు ఎక్కువగా ఉండే పదార్థాలు, కొవ్వు లేని లేత మాంసం తినాలి. తక్కువ కొవ్వుతో కూడిన పాల ఉత్పత్తులు, 800 నుంచి 1000 మిల్లీగ్రాములు తక్కువ కాకుండా క్యాల్షియం సప్లిమెంట్లు తీసుకుంటే భవిష్యత్తులో ఆస్టియోపొరోసిస్ (ఎముకలు గుల్లబారటం) రాకుండా నియంత్రించవచ్చు. అలాగే ఎక్కువ క్యాలరీలు, చక్కెర, కొవ్వు, ఉప్పు ఉండే పదార్థాలను మానేయాలి. బిస్కెట్లకు బదులు కీర, క్యారెట్, తక్కువ నూనెలో వేయించిన కూరగాయలు ఈవినింగ్ స్నాక్స్‌గా తినొచ్చు.


వ్యాయామంతో వ్యాధులు దూరం: చలాకీగా ఉండాలంటే శరీరానికి వ్యాయామం అందించాలి. వారంలో కనీసం ఐదు రోజులు, 30 నిమిషాలకు తగ్గకుండా వ్యాయామం చేయాలి. వ్యాయామం కోసం జిమ్‌కే వెళ్లాల్సిన అవసరం లేదు. జాగింగ్, డాన్స్, ఈత, స్కిప్పింగ్, సైక్లింగ్, వాకింగ్...వీటిలో దేన్నైనా ఎంచుకోవచ్చు. గుండె వేగంగా కొట్టుకుని, చమటలు పడితే చాలు. మీ శరీరానికి సరిపడా వ్యాయామం అందినట్టే!

ఒత్తిడి దూరం: కూతురిగా, తల్లిగా, అమ్మమ్మగా మహిళ తన జీవితంలో ఎన్నో బాధ్యతలను మోస్తుంది. ఆ క్రమంలో దశలవారీగా ఒత్తిడులు ఎదుర్కోవటం సహజం. వీటి ప్రభావం ఆరోగ్యం మీద పడకుండా ఉండాలంటే రోజులో కొన్ని నిమిషాలపాటైనా స్వాంతన పొంది, తిరిగి పుంజుకోవాలి. శారీరక ఆరోగ్యంతో సమానంగా మానసిక ఆరోగ్యాన్నీ కాపాడుకోవాలి. కాబట్టి ఒత్తిడి తొలగించే ధ్యానం, ప్రకృతిలో విహారం, నచ్చిన పాటలు వినడం లాంటివి, మీకు స్వాంతనను అందించే అలవాట్లను అలవరుచుకోవాలి.

ఆరోగ్య పరీక్షలు: ప్రతి ఏటా హెల్త్ చెకప్ తప్పనిసరిగా చేయించుకోవాలి. రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్ పరీక్షలు ప్రతి మూడు నెలలకోసారి చేయించుకోవాలి. అలాగే ప్రతి ఏటా రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లకు సంబంధించిన ముందస్తు పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. 40 ఏళ్లు దాటిన ప్రతి మహిళా ఈ పరీక్షలు చేయించుకోగలిగితే క్యాన్సర్లను ప్రారంభంలోనే గుర్తించే వీలుంటుంది.

అపోహ - వాస్తవం

వెయిట్ లిఫ్టింగ్‌తో కండలొస్తాయా?



అపోహ: వెయిట్ లిఫ్టింగ్‌తో కండలు పెరిగిపోతాయి. కాబట్టి ఆ వ్యాయామాలకు దూరంగా ఉండాలి.

వాస్తవం: కండలు పెరిగిపోతాయనే అపోహతో వెయిట్ లిఫ్టింగ్‌కు కొందరు దూరంగా ఉంటూ ఉంటారు. కానీ సన్నబడటానికి ఉత్తమమైన మార్గం బరువులెత్తటం. వెయిట్ లిఫ్టింగ్ వల్ల కండరాలు బలపడతాయి. ఆ క్రమంలో ఒంట్లోని కొవ్వు కరుగుతుంది. ఫలితంగా సన్నబడతాం!

చైల్డ్ హెల్త్

పుట్టిన వెంటనే పిల్లలు ఏడ్వకపోతే?



కొందరు పసికందులు పుట్టిన వెంటనే ఏడవరెందుకు? ఇది వారి అనారోగ్యానికి సంకేతమా?

గర్భంలో ఉన్నంతకాలం బిడ్డకు ఆహారంతోపాటు ప్రాణ వాయువు బొడ్డు తాడు ద్వారా సరఫరా అవుతూ ఉంటుంది. అయితే ప్రసవం జరిగిన వెంటనే బిడ్డ మొదటిసారి ఊపిరితిత్తుల ద్వారా గాలి పీల్చుకోవటానికి ప్రయత్నిస్తాడు. ఈ క్రమంలో పసికందులు ఏడ్వటం సహజం. అయితే పుట్టిన వెంటనే ప్రతి పసికందూ తప్పనిసరిగా ఏడ్వాలనే నియమమేం లేదు. కొంతమంది పిల్లలు ఏడ్వకుండానూ ఊపిరి తీసుకుంటారు. అయితే ఇక్కడ పిల్లలు ఏడ్వటం కంటే ఊపిరి తీసుకోవటం ముఖ్యం. లేదంటే మెదడుకు జరగాల్సిన ఆక్సిజన్ సరఫరా తగ్గి మెదడు దెబ్బతినే ప్రమాదం ఉంది. కాబట్టి పుట్టిన వెంటనే పసికందులు ఏడ్చేలా చూడాలి. ఒకవేళ ఏడ్వకపోతే వీపు మీద సున్నితంగా తడితే సరిపోతుంది. ఈ దెబ్బకే వాళ్లు ఏడ్వటం, దాంతో ఊపిరి పీల్చుకోవటం జరుగుతుంది. ఒకవేళ ఇలా జరగలేదంటే పిల్లల్లో ఏదో లోపం ఉందని అర్థం. అలాంటి పిల్లలకు వెంటిలేటర్ ద్వారా ఆక్సిజన్ అందించాల్సి ఉంటుంది.



● డాక్టర్ దినేశ్ కుమార్ చిర్ల,
పీడియాట్రిషియన్ అండ్ నియో నాటాలజిస్ట్,
రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్,
బంజారా హిల్స్, హైదరాబాద్.

సైకాలజీ

మీకు మీరు తెలుసా?

మనల్ని మనం తెలుసుకోగలిగితే, మన బలహీనతల్ని, అసహాయతల్ని తేలికగా జయించగలం. అర్థం లేని భయాలు, అపోహలు, ఆపేక్షలు, న్యూనతలు...ఇలా ఎన్నో భావోద్వేగాలు నిత్యం మనల్ని వెంటాడుతూ ఉనికిని ప్రశ్నిస్తూ ఉంటాయి. కొన్ని సందర్భాల్లో భవిష్యత్తు పట్ల భయాన్నీ రేకెత్తిస్తూ ఉంటాయి. వీటన్నిటినీ వదిలించుకోవాలంటే మనలోకి మనం తొంగి చూసుకుని, మనల్ని మనం అర్థం చేసుకునేందుకు ప్రయత్నించాలి. ఇందుకోసం ఈ క్రింది విధంగా మీకు మీరే ప్రశ్నించుకుని సమాధానాలు రాబట్టి, వాటిని లోతుగా విశ్లేషించండి.




- నా బలాలేంటి?
- నా స్వల్పకాల లక్ష్యాలేంటి? దీర్ఘకాల లక్ష్యాలేంటి?
- నాకు ముఖ్యమైన వ్యక్తులెవరు? నాకు ఆసరాగా ఉండే వ్యక్తులెవరు?
- నేను సిగ్గు పడాల్సిన అంశం నాలో ఏముంది?
- నా సంతోషం కోసం నేనేం చేయాలి?
- ఎలాంటి పనులంటే నాకు ఆసక్తి? ఎలాంటి పనులు చేయాలని నేను అనుకుంటున్నాను?
- దేని గురించి నా ఆందోళన?
- ఎవరి దగ్గర సౌకర్యవంతంగా ఉండగలుగుతాను?
- ఉద్యోగంలో నాకు నచ్చే అంశాలేంటి? నచ్చనివేంటి?
- నేను దేనికి కృతజ్ఞతగా ఉండాలి? ఎందుకోసం?
- నేనెందుకు నిరాశగా ఉన్నాను?
- నేనెందుకు ఒత్తిడిలో ఉన్నాను?

పై వాటిలో రోజుకో రెండు ప్రశ్నలకు సమాధానాలను లోతుగా విశ్లేషించుకుంటే జీవితంలో మీ ప్రాధాన్యాలు, వాటికి మీరివ్వవలసిన ప్రాముఖ్యం అర్థమవుతాయి. వాటి ఆధారంగా భవిష్యత్తును మలుచుకుంటే జీవితం ఎలాంటి ఒత్తిడిలూ లేకుండా ఆనందమయమవుతుంది.

సెక్సువల్ హెల్త్

లైంగికంగా కలవకపోయినా...



లైంగికంగా కలవకపోయినా హెచ్ఐవి వస్తుందని అంటూ ఉంటారు. అలా ఎలా సాధ్యం? హెచ్ఐవి సోకే నాన్ సెక్సువల్ మార్గాలేవి?

హెచ్ఐవి సోకడానికి లైంగికంగా కలవాల్సిన అవసరం లేదు. వీర్యం, లాలాజలం, జననేంద్రియ స్రావాల ద్వారా హెచ్ఐవి ఒకరి నుంచి మరొకరికి సోకే అవకాశం ఉన్నా, లైంగికపరమైన అంశాలతో సంబంధం లేని వాటి ద్వారా కూడా హెచ్ఐవి సంక్రమించవచ్చు. అవేంటంటే...

- ఉమ్మిన లాలాజలం
- రక్త మార్పిడి
- డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు తీసుకునేటప్పుడు నీడిల్స్ పంచుకోవటం
- కొరకటం
- కొట్లాటల్లో తగిలే గాయాలు
- హెచ్ఐవి ఉన్న వ్యక్తి దాడితో గాయాలపాలవడం

ఈ పరిస్థితుల్లో హెచ్ఐవి సంక్రమించటానికి సరిపడా వైరస్ ఉంటే, కచ్చితంగా వ్యాధి సంక్రమిస్తుంది. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నట్టు మీకు అనుమానంగా ఉంటే సాధ్యమైనంత త్వరగా సెక్సాలజిస్ట్ లేదా సెక్సువల్ మెడిసిన్ స్పెషలిస్ట్‌ని సంప్రదించండి.



డాక్టర్ షర్మిలా మజుందార్, సెక్సాలజిస్ట్ అండ్ సైకో అనలిస్ట్,
email: mili77@gmail.com (కన్సల్టేషన్ కోసం)

ఉమెన్స్ హెల్త్

నెలసరి ఆలస్యమైతే?



నెలసరి ఆలస్యమవటానికి గర్భమే కారణం కానక్కర్లేదు. ఇందుకు ఎన్నో శారీరక, మానసిక కారణాలుంటాయి. సాధారణంగా స్త్రీ జీవితంలో రెండు సందర్భాల్లో మాత్రమే నెలసరి సమస్యలొస్తాయి. అవి... 1. నెలసరి ప్రారంభంలో 2. మెనోపాజ్ దశలో. ఈ రెండు సందర్భాలు మినహా నెలసరి తేదీల్లో ఎప్పుడు హెచ్చుతగ్గులు చోటు చేసుకున్నా ఈ క్రింది కారణాల మీద దృష్టి పెట్టాలి.

ఒత్తిడి: ఒత్తిడి వల్ల తలనొప్పి, చర్మ సమస్యలు, బరువు పెరగటంతో పాటు నెలసరి కూడా ఆలస్యమవుతుంది. ఒత్తిడికి లోనయినప్పుడు శరీరం అడ్రినలిన్, కార్టిసాల్ అనే స్ట్రెస్ హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. ఈ హార్మోన్ల ప్రభావం వల్ల పునరుత్పత్తి వ్యవస్థ గతితప్పి, నెలసరి ఆలస్యమవుతుంది.

రుగ్మతలు: అండం విడుదలయ్యే సమయంలో జబ్బు పడితే ఆ ప్రక్రియ ఆగిపోతుంది. దాంతో నెలసరి వాయిదా పడుతుంది. కాబట్టి నెలసరి ఆలస్యమైతే అంతకు కొన్ని వారాల ముందు రుగ్మత బారిన పడ్డారేమో గుర్తు తెచ్చుకోండి.

విపరీతంగా బరువు తగ్గితే: మీ బిఎమ్ఐ (బాడీ మాస్ ఇండెక్స్) 18 కంటే తగ్గితే మీ నెలసరి ఆలస్యమవ్వొచ్చు.

గర్భనిరోధక సాధనాలు: గర్భనిరోధక ఇంజెక్షన్లు, మాత్రల వాడకం వల్ల కొందర్లో నెలసరి క్రమం తప్పవచ్చు.

థైరాయిడ్: అవసరానికి మించి థైరాయిడ్ హార్మోన్ స్రవించే 'హైపర్ థైరాయిడ్', సరిపడా థైరాయిడ్ తయారుకాని 'హైపో థైరాయిడ్'...ఈ రెండు పరిస్థితుల్లో నెలసరి ఆలస్యమవ్వొచ్చు.

ఫిట్‌నెస్

శరీరాన్ని వదులు చేసే స్ట్రెచెస్



ఆఫీసుల్లో కదలకుండా గంటల తరబడి కూర్చుంటే, ఆ ప్రభావం శరీరం మీద కచ్చితంగా పడుతుంది. దాంతో పిరుదులు బిగుసుకుపోవటం, నడుము పట్టేయటం, వెన్ను నొప్పి లాంటి సమస్యలు వేధిస్తాయి. వీటి నుంచి ఉపశమనం పొంది, బిగుసుకుపోయిన శరీరం అదుపులోకి రావాలంటే ఇదిగో ఈ స్ట్రెచింగ్ వ్యాయామం చేయాలి. ఇందు కోసం...

- కుడి కాలు ముందుకు మడిచి, ఎడమ కాలు వెనక్కి చాపి నేల మీద కూర్చోవాలి.
- ఈ భంగిమలో కూర్చున్నప్పుడు నడుము బరువంతా మీ కుడి కాలు మీద పడేలా చూసుకోవాలి.
- అలాగే ఎడమ పిరుదు నేల వైపు ఉండేలా చూసుకోవాలి.
- అలాకాకుండా పై వైపుకు ఉంటే ఎడమ కాలును మరింత ముందుకు జరపాలి.
- ఇలా సౌకర్యవంతంగా కూర్చున్న తర్వాత శరీరాన్ని విల్లులా వెనక్కి వంచి, రెండు చేతులను గాల్లోకి లేపి కలపాలి.
- ఈ భంగిమలో ఉండి, 10 అంకెలు లెక్కపెట్టి తిరిగి మామూలు స్థితికి రావాలి.
- ఇలాగే కుడి కాలిని ముందుకు, ఎడమ కాలిని వెనక్కి మడిచి చేయాలి.

హెల్దీ డ్రింక్

కొవ్వు కరిగించే డ్రింక్



వేసవిలో డీహైడ్రేషన్‌కు గురి కాకుండా నిమ్మరసం కాపాడుతుంది. దీన్లోని పీచు ఒంట్లోని కలుషితాలను బయటకు నెట్టేస్తుంది. సబ్జా విత్తనాల్లో పీచుతోపాటు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ రెండిటినీ కలిపి తీసుకుంటే శరీరంలో పేరుకున్న కొవ్వు ఇట్టే కరిగిపోతుంది. ఇప్పుడు తయారీ ఎలాగో తెలుసుకుందాం!

కావలసిన పదార్థాలు

నీళ్లు - ఒకటిన్నర గ్లాసు
తేనె - ఒకటిన్నర టీస్పూను
నిమ్మరసం - 2 స్పూన్లు
సబ్జా విత్తనాలు - 1 టేబుల్ స్పూను

తయారీ విధానం

- ఒక టీస్పూను సబ్జా విత్తనాలను నీళ్లలో కలిపి గంటపాటు కదల్చకుండా ఉంచాలి.
- దీన్లో మిగతా నీళ్లు, సబ్జా విత్తనాలు, నిమ్మరసం కలిపి బ్లెండర్‌లో తిప్పాలి.
- ఈ డ్రింక్‌ను ప్రతిరోజూ పరగడుపునే తీసుకోవాలి.
- ఇలా క్రమం తప్పక చేస్తే తప్పకుండా బరువు తగ్గుతారు.

రెమెడీ

వెల్లుల్లితో విరుగుడు

వెల్లుల్లి మంచి డయూరెటిక్. శరీరంలో అదనంగా నిలిచిపోయే నీటిని బయటకు పంపించటంలో వెల్లుల్లి సమర్థమైనది. ఇది నీటిని బయటకు పంపటంతోపాటు, ఆ నీటితోపాటు శరీరంలో పేరుకుపోయిన విషాలను కూడా విసర్జించేలా చేస్తుంది. అలాగే ఒంట్లో నిల్వ ఉన్న కొవ్వును కరిగించి, శరీర బరువు కూడా తగ్గేలా చేస్తుంది. కాబట్టి పరగడుపునే లేదా భోజనానికి ముందు రెండు వెల్లుల్లి రెబ్బలు తినటం అలవాటు చేసుకోండి.





సామ్ రాక్‌వెల్, ఫ్రానిక్స్, అల్లీసన్, గ్యారీ ఓల్డ్‌మన్

ఓల్డ్ ఈజ్ గోల్డ్



ఈ ఏడాది ఆస్కార్ అవార్డు విజేతలను చూస్తే ఎవరైనా ఓల్డ్ ఈజ్ గోల్డ్ అని ఒప్పుకోవలసిందే!

వీళ్ళు ఓల్డ్ ఎహే... చూడగానే ఎవరైనా ఈజీగా చెప్పేయొచ్చు! వయసుతో పాటు వచ్చిన బిరుదు అలాంటిది. వీళ్ళు గోల్డ్ ఎహే... అంటోంది 90వ ఆస్కార్ అవార్డుల కమిటీ! వయసుతో పాటు సినిమాల్లో సంపాదించిన అనుభవం అవార్డు తెచ్చింది మరి!!



మన అమ్మమ్మల వయసెంత ఉంటుంది? ఇంచుమించు అరవైయేళ్ళు! ఆ వయసులో వాళ్ళు ఏం చేస్తారులెండి? అంటుంటారు కొందరు! ఏమో ఆస్కార్ అవార్డు సాధించొచ్చు. ఎందుకంటే... ఈ ఏడాది ఆస్కార్ ఉత్తమ నటి ఫ్రానిక్స్ మెక్ డోర్మండ్ వయసు అరవైయేళ్ళు. ఇదామెకు రెండో ఆస్కార్. అప్పుడెప్పుడో ఇరవైయేళ్ళ క్రితం అందుకున్నారు. అలాగని, తాతయ్యలనూ తక్కువ చేయొద్దు. ఉత్తమ నటుడు గ్యారీ ఓల్డ్‌మ్యాన్ వయసు 59 ఏళ్ళు అంటే... తాతయ్యల వయసే. ఆయన పేరులో కూడా ఓల్డ్ ఉంది. అతనికి తొలి ఆస్కార్ ఇది. సహాయ నటి అల్లీసన్ జెన్నీ (58), సహాయ నటుడు సామ్ రాక్‌వెల్ (49)లకూ ఇదే తొలి ఆస్కార్. నటీనటులు మాత్రమే కాదు... రచన, దర్శకత్వం, ఇతర సాంకేతిక విభాగాలు చూసినా 'ఓల్డ్ ఈజ్ గోల్డ్' అనాల్సిందే. విచిత్రం ఏంటంటే... వారిలో చాలా మంది తొలిసారి ఆస్కార్ ముద్దాడారు. ఛాయాగ్రాహకుడు రోజర్ అలెగ్జాండర్‌ను హాలీవుడ్‌లో లెజెండ్‌గా చూస్తారు. ఆయన ఛాయాగ్రహణం అందించిన పలు చిత్రాలకు, ఆయా చిత్రాల్లో నటీనటులకు ఆస్కార్స్ వచ్చాయి. కానీ, ఆయనకు మాత్రం ఇప్పటివరకూ రాలేదు. 13సార్లు మొండిచేయి మిగిలిన తర్వాత 14వ సారి ఆయన 'బ్లేడ్ రన్నర్ 2049' చిత్రానికి తొలిసారి ఆస్కార్ అందుకున్నారు. ఇక, 'కాల్ మి బై యువర్ నేమ్' చిత్రానికి గాను అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే అవార్డు అందుకున్న జేమ్స్ ఐవరీ వయసు 89 ఏళ్ళు. ఆయనకూ ఇదే తొలి ఆస్కార్. 53 ఏళ్ళ దర్శకుడు గుల్లెర్మో డెల్ టోరో కూడా 'ది షేప్ ఆఫ్ వాటర్' చిత్రానికి తొలిసారి ఆస్కార్ అందుకున్నారు. 'డంకర్క్' చిత్రానికి సౌండ్ మిక్సింగ్ విభాగంలో మరో ఇద్దరితో అవార్డు పంచుకున్న గ్రెగ్ ల్యాన్‌డార్కర్ వయసు 66 ఏళ్ళు. ఇలా ఈ ఏడాది ఆస్కార్స్ అందుకున్న వాళ్ళలో 50 ఏళ్ళ కంటే ఎక్కువ వయసున్నవారు చాలామంది ఉన్నారు. ఇక, సినిమాల పరంగా చూసుకుంటే 'ది షేప్ ఆఫ్ వాటర్'కి నాలుగు, 'డంకర్క్'కి మూడు, 'బ్లేడ్ రన్నర్ 2049', 'కోకో', 'డార్కెస్ట్ అవర్', 'త్రీ బిల్ బోర్డ్స్ అవుట్ సైట్ ఎబ్బింగ్, మిస్సోరీ' చిత్రానికి రెండు అవార్డులు వచ్చాయి.

గ్యారీకి ఆస్కారా?

ఉత్తమ నటుడిగా గ్యారీ ఓల్డ్‌మ్యాన్‌కి అవార్డు ఇవ్వడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. "హాలీవుడ్... హింసించేవాళ్ళను రక్షించడం ఆపండి. మీరు సాయంత్రం వేసుకున్న బట్టలు సరిపోవు. ఇంకా మంచివి కావాలి. (దీనర్థం... అవార్డులు అందుకోవడానికి వారు అర్హులు కారు. ఇంకా మంచివాళ్ళు కావాలి). మీరు మాకు రుణపడి ఉన్నారు" అని నటి రోజ్ మెక్‌గొవెన్ ట్వీట్ చేశారు. ఆవిడ గ్యారీని ఉద్దేశించే ఆ ట్వీట్ చేశారని కొందరు హాలీవుడ్ జనాలు, ప్రేక్షకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఎందుకంటే... 2001లో ఆయనపై అప్పటి భార్య నన్ను వేధిస్తున్నారని, నాపై దాడి చేశారని గృహహింస కేసు పెట్టారు. ఓ పక్క చిత్రపరిశ్రమలో లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా 'మీటూ', 'టైమ్స్ అప్' వంటి ఉద్యమాలు జరుగుతుంటే... మరో పక్క గ్యారీ ఓల్డ్‌మ్యాన్‌కి అవార్డు ఇవ్వడం ద్వారా ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని ప్రేక్షకులు ప్రశ్నిస్తున్నారు. గతేడాది కేసే అఫ్లెక్ అవార్డు కూడా వివాదాస్పదం అవుతోంది. ఆయనపై కూడా ఇటువంటి కేసులున్నాయి.

ఇదీ శ్రీదేవి ఘనత..

ప్రతి ఆస్కార్ వేడుకలోనూ గడిచిన పన్నెండు నెలల్లో స్వర్గస్థులైన సినీ ప్రముఖులకు నివాళులు అర్పించడం ఆనవాయితీ. అందులో భాగంగా భారతీయ నటీనటులు శ్రీదేవి, శశి కపూర్‌లకు నివాళులర్పించారు. హాలీవుడ్‌లో 'ద హౌస్‌హోల్డర్', 'షేక్స్పియర్ వాలా', 'ద గురు', 'బాంబే టాకీ', 'ఇన్ కస్టడీ' చిత్రాలు చేసిన శశి కపూర్, గతేడాది డిసెంబర్‌లో అనారోగ్యంతో మరణించారు. గత నెల 25న శ్రీదేవి తుది శ్వాస విడిచిన సంగతి తెలిసిందే. సాధారణంగా హాలీవుడ్ చిత్రాల్లో నటించినవారికి నివాళులర్పిస్తారు. భారతీయ ప్రేక్షకుల్లో శ్రీదేవికున్న ప్రేక్షకాదరణ దృష్ట్యా ఆస్కార్ ఆమెకు నివాళులర్పించింది. ఓ విధంగా ఇది శ్రీదేవి సాధించిన ఘనత అని చెప్పవచ్చు.

తాగితే... రచ్చ రచ్చే!



ఇరవై ఏడేళ్ళ జెన్నీఫర్ లారెన్స్ చేతిలో మందు (వైన్) గ్లాసుతో ఆస్కార్ వేడుకల్లో చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. కానీ, ఎవరికీ ఆమె ప్రవర్తన వింతగా అనిపించలేదు. ఆశ్చర్యపోనూ లేదు. ఎందుకంటే... ఇటీవలే 'రెడ్ స్పారో' సినిమా ప్రీమియర్ వేడుకలకు బాగా తాగి వచ్చానని, అందుకనే అప్పుడలా వింత వింతగా ప్రవర్తించానని జెన్నీఫర్ చెప్పారు. ఇదిగో మళ్ళీ ఆస్కార్ వేడుకల్లో రచ్చ చేయడంతో పాత సంగతులు గుర్తు చేసుకున్నారు.

అచ్చచ్చో... స్పెల్లింగ్ తప్పు!



మహిళలపై హాలీవుడ్‌లో జరుగుతున్న లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమానికి మద్దతుగా 'హ్యారీ పోటర్' ఫేమ్ ఎమ్మా వాట్సన్ తన చేతిపై 'టైమ్స్ అప్' టాటూ(టెంపరరీ)తో వేడుకలకు హాజరయ్యారు. అయితే... 'టైమ్స్ అప్' స్పెల్లింగ్ తప్పుందని, 'టైమ్'కి, 'ఎస్' అక్షరానికి మధ్య అపాస్ట్రఫి(') లేదని కొందరు నెటిజన్లు విమర్శిస్తున్నారు కానీ, ఆమెలో మంచితనాన్ని తక్కువమంది గుర్తిస్తున్నారు. గత నెలలో లైంగిక బాధితులకు అండగా వన్ మిలియన్ డాలర్లను ఎమ్మా విరాళంగా ఇచ్చిన సంగతిని చాలామంది మరిచిపోతున్నారు.

ప్చ్... ప్రియాంక!



రెండేళ్ళుగా ప్రియాంకా చోప్రా అకాడమీ అవార్డుల వేడుకలో సందడి చేస్తున్నారు. ఈ ఏడాదీ ఆమె వెళతారని చాలామంది ఊహించారు. కానీ, ప్రియాంక వెళ్ళలేదు. ఒంట్లో నలతగా ఉండడం వల్ల వెళ్ళలేక పోతున్నానని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పేర్కొన్నారామె. మంచం మీద నుంచే విజేతల వివరాలు తెలుసుకోవడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నాని తెలిపారు. అకాడమీలో ప్రియాంక సభ్యురాలు.

విజేతల వివరాలు

చిత్రం : 'ది షేప్ ఆఫ్ వాటర్'
నటుడు : గ్యారీ ఓల్డ్‌మ్యాన్ ('డార్కెస్ట్ అవర్')
నటి : ఫ్రానిక్స్ మెక్ డోర్మండ్ ('త్రీ బిల్ బోర్డ్స్ అవుట్ సైట్ ఎబ్బింగ్, మిస్సోరీ')
దర్శకుడు : గుల్లెర్మో డెల్ టోరో ('ది షేప్ ఆఫ్ వాటర్')
సహాయ నటి : అల్లీసన్ జెన్నీ ('ఐ, టోన్యా')
సహాయ నటుడు : సామ్ రాక్‌వెల్ ('త్రీ బిల్ బోర్డ్స్ అవుట్ సైడ్ ఎబ్బింగ్, మిస్సోరీ')
యానిమేషన్ చిత్రం : 'కోకో'
ఛాయాగ్రహణం : 'బ్లేడ్ రన్నర్ 2049'
కాస్ట్యూమ్ డిజైనర్ : మార్క్ బ్రిడ్జెస్ ('ఫాంటమ్ థ్రెడ్')
డాక్యుమెంటరీ చిత్రం : 'ఇకారస్'
డాక్యుమెంటరీ లఘు చిత్రం : హెవెన్ ఈజ్ ఎ ట్రాఫిక్ జామ్ ఆన్ ది 405
ఎడిటర్ : లీ స్మిత్ ('డంకర్క్')
విదేశీ చిత్రం : ఎ ఫెంటాస్టిక్ ఉమెన్ (చిలీ)
అలంకరణ, కేశాలంకరణ : కజుహిరో సుజి, డేవిడ్ మాలినోవ్‌స్కీ, లూసీ సిబ్బిక్ (డార్కెస్ట్ అవర్)
సంగీతం (ఒరిజినల్ స్కోర్) : డంకర్క్
సంగీతం (ఒరిజినల్ సాంగ్) : రిమెంబర్ మీ(కోకో)
ప్రొడక్షన్ డిజైన్ : పాల్ డెన్‌హామ్, ఆస్టర్‌బెర్రీ (ది షేప్ ఆఫ్ వాటర్)
యానిమేషన్ లఘు చిత్రం : 'డియర్ బాస్కెట్‌బాల్'
లైవ్ యాక్షన్ లఘు చిత్రం : ది సైలెంట్ చైల్డ్
సౌండ్ ఎడిటింగ్, మిక్సింగ్ : మార్క్ వీన్‌గార్టెన్, గ్రెగ్ ల్యాన్‌డార్కర్, గ్యారీ ఎ.రిజ్జో (డంకర్క్)
విజువల్ ఎఫెక్ట్స్ : జాన్ నీల్సన్, గెర్డ్ నెఫ్జర్, పాల్ లాంబర్ట్, రిచర్డ్ ఆర్. హూవర్(బ్లేడ్ రన్నర్ 2049)
అడాప్టెడ్ స్క్రీన్ ప్లే : జేమ్స్ ఐవరీ (కాల్ మి బై యువర్ నేమ్)
ఒరిజినల్ స్క్రీన్‌ప్లే : జోర్డన్ పీలే (గెట్ అవుట్)

డైలీ సుడోకు - 123

	6							2
				2	1			7
	4		6		8	9		
8						5		
	9	5				2	3	
		3						4
		2	1		5		4	
6			7	4				
3							6	

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి.

ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు-122 సమాధానం

4	1	8	2	6	7	9	3	5
5	6	3	4	1	9	2	7	8
9	2	7	5	3	8	1	6	4
3	4	5	1	8	2	6	9	7
2	9	6	7	4	5	8	1	3
8	7	1	6	9	3	5	4	2
7	3	9	8	2	6	4	5	1
1	5	2	9	7	4	3	8	6
6	8	4	3	5	1	7	2	9



ఎన్టీఆర్ సరసన పూజా హెగ్డే

సంభాషణలు స్పష్టంగా పలకడంలో దిట్ట ఎన్టీఆర్. మాటలను అందంగా రాయడంలో ఘనుడు త్రివిక్రమ్. వీరిద్దరూ కలిసి ఓ సినిమాకు పనిచేస్తే చూడాలన్నది తెలుగువారి కోరిక. ఎట్టకేలకు ఆ కోరిక నెరవేరబోతోంది. వీరి కాంబినేషన్‌లో ఆ మధ్య ఓ చిత్రానికి కొబ్బరికాయ కొట్టేశారు. ఎన్టీఆర్ నటిస్తోన్న 28వ చిత్రమిది. ఇందులో ఆయన సరసన పూజా హెగ్డే నాయికగా నటించనున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. నిర్మాత సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు) మాట్లాడుతూ "ఎన్టీఆర్ - త్రివిక్రమ్ కాంబినేషన్‌లో మా సంస్థలో సినిమాను రూపొందించడం ఆనందంగా ఉంది. ఏప్రిల్‌లో షూటింగ్ ప్రారంభిస్తాం. ఈ ఏడాది ద్వితీయ భాగంలో చిత్రాన్ని విడుదల చేస్తాం" అని అన్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్‌లో త్రివిక్రమ్ దర్శకత్వంలో 'జులాయి', 'సన్ ఆఫ్ సత్యమూర్తి', 'అ..ఆ' వంటి సినిమాలు తెరకెక్కిన సంగతి తెలిసిందే.

భగవంతుడి ప్రత్యేక కానుక!



సన్నిలియోన్ దంపతుల ఆనందం ఇప్పుడు రెట్టింపయింది. సరోగసీ విధానం ద్వారా ఇటీవల వీరు కవల మగ పిల్లలకు జన్మనిచ్చారు. ఈ విషయాన్ని సన్ని లియోన్ ట్విట్టర్ వేదికగా అభిమానులతో పంచుకున్నారు. "భగవంతుడు చేసిన ప్లాన్ ఇది. గత ఏడాది జూన్ 21న నేను, మా వారు డేనియల్ వెబర్ కలిసి ఓ నిర్ణయం తీసుకున్నాం. వీలైనంత త్వరలో ముగ్గురు పిల్లలకు తల్లిదండ్రులు కావాలన్నదే ఆ నిర్ణయం. దేవుడు మా మాటలు ఆలకించాడు. అందమైన కుటుంబాన్ని ప్రసాదించాడు. సరోగసీ ద్వారా మాకు ఇద్దరు కవల మగపిల్లలు కొన్ని వారాల క్రితమే పుట్టారు. వాళ్లు పుట్టడం ఇప్పుడే అయినా, మా కలల్లో ఎప్పటి నుంచో ఉన్నారు. వారికి ఆషేర్ సింగ్ వెబర్, నోవా సింగ్ వెబర్ అని పేర్లు పెట్టాం. మాకు ఇంతకు పూర్వమే నిషా కౌర్ వెబర్ (సన్నిలియన్ దంపతులు దత్తత తీసుకున్న పాప) అనే పాప ఉంది. ఇప్పుడు మేం ముగ్గురు పిల్లలకు తల్లిదండ్రులజ మాది పెద్ద ఫ్యామిలీ. భగవంతుడు మాకోసం చాలా స్పెషల్‌గా ప్లాన్ చేశారు" అని అన్నారు.



సన్నీ లియోన్

విజయ్ దేవరకొండ ద్విభాషా చిత్రం షురూ!



మెహరీన్, విజయ్ దేవరకొండ

ఇప్పుడు యూత్‌కి ఫేవరెట్‌గా మారిన విజయ్ దేవరకొండ కొత్త సినిమా సోమవారం ఉదయం హైదరాబాద్‌లో మొదలైంది. స్టూడియో గ్రీన్ పతాకంపై కె.ఇ. జ్ఞానవేల్ రాజా తెలుగు, తమిళ భాషల్లో నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆనంద్ శంకర్ ('ఇంకొక్కడు' ఫేమ్) దర్శకుడు. పూజా కార్యక్రమాల అనంతరం విజయ్ దేవరకొండ, హీరోయిన్ మెహరీన్‌పై చిత్రీకరించిన ముహూర్తపు షాట్‌కు దర్శకుడు సందీప్ రెడ్డి వంగ కెమెరా స్విచాన్ చేయగా అల్లు అరవింద్ క్లాప్ ఇచ్చారు. అనంతరం జరిగిన పాత్రికేయుల సమావేశంలో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ 'ఇప్పుడిప్పుడే యాక్టింగ్ నేర్చుకొంటున్నాను. ఈ దశలో జ్ఞానవేల్ రాజాగారి బేనర్‌లో సినిమా చేయడం చాలా గర్వంగా ఫీలవుతున్నాను. స్క్రిప్ట్ విని చాలా ఎగ్జయిట్ అయ్యాను. బోర్డ్ ఎగ్జామ్స్ రాస్తున్నప్పుడు ఎంత టెన్షన్ పడ్డానో ఇప్పుడూ అలాగే ఉంది. యంగ్ టాలెంటెడ్ టీమ్‌తో వర్క్ చేస్తున్నందుకు చాలా హ్యాపీగా ఉంది' అన్నారు. నిర్మాత జ్ఞానవేల్ రాజా మాట్లాడుతూ 'విజయ్ అద్భుతమైన నటుడు. 'అర్జునరెడ్డి' సినిమాను ఐదు సార్లు చూశాను. మా తొలి తెలుగు డైరెక్ట్ పిక్చర్‌ను ఆయనతో చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఈ నెల 8 నుంచి రెగ్యులర్ షూటింగ్ ఉంటుంది. తొలి షెడ్యూల్ హైదరాబాద్‌లో, రెండో షెడ్యూల్ చెన్నైలో ఉంటాయి' అని తెలిపారు. 'విక్రమ్ 'ఇంకొక్కడు' సినిమా తర్వాత తెలుగు ప్రేక్షకుల్ని మరోసారి పలకరించోతున్నాను. ఈ సినిమా కోసం విజయ్ తమిళ్ నేర్చుకొని డైలాగులు చెబుతానన్నాడు. అది తన కమిట్‌మెంట్‌ను చెబుతుంది. తెలుగు, తమిళ ప్రేక్షకులకు నచ్చే విధంగా ఈ సినిమా ఉంటుంది' అని చెప్పారు దర్శకుడు ఆనంద్ శంకర్. సత్యరాజ్, నాజర్ కీలక పాత్రలు పోషించే ఈ చిత్రానికి సంగీతం: సి.ఎస్.శ్యామ్, ఫొటోగ్రఫీ: శాంత.

మా చెల్లెళ్లని అంటే నేనొప్పుకోను!

\- అన్షులా



అన్షులా, జాన్వీ, ఖుషి

"మా చెల్లెళ్ల గురించి ఎవరైనా అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడితే నేను ఒప్పుకోను. నా పట్ల, నా సోదరుడి పట్ల మీకున్న అభిమానానికి, ప్రేమకి ధన్యవాదాలు" అని బోనీకపూర్ కూమార్తె అన్షులా కపూర్ (మొదటి భార్య కుమార్తె) అన్నారు. నటి శ్రీదేవి కన్నుమూసినప్పటి నుంచి జాహ్నవి, ఖుషీకి అన్షులా తోడుగా ఉన్నారు. శ్రీదేవి తమతో లేని ఈ దుఃఖపూరిత సమయంలో తన పిల్లలు అర్జున్ కపూర్, అన్షులా తమకు ఎంతో సపోర్ట్ ఇస్తున్నారని బోనీకపూర్ లేఖలో కూడా ప్రస్తావించారు. తాజాగా అన్షులా తన చెల్లెళ్లను ఓదార్చే విధంగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ చేశారు. "ఎలాంటి అస్తవ్యస్తమైన పరిస్థితులున్నా అడవిపువ్వులు వసంతాన్ని తలపిస్తాయి. మనోధైర్యంతో, ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా పుష్పిస్తాయి. ఏ గాలి ఎటు తీసుకెళ్లినా తమ అందాలను విరజల్లుతుంటాయి. అడవిపువ్వుల ధైర్యం చాలా గొప్పది" అని అందులో రాశారు. ఆ పోస్ట్‌ను ఉద్దేశిస్తూ పలువురు కామెంట్లు చేశారు. అందులో ఒకరు అర్జున్‌కపూర్ వైపు మాట్లాడుతూ శ్రీదేవి పిల్లలను కించపరిచేలా రాశారు. ఆ పోస్ట్‌ను అన్షులా తీసేశారు. తన సోదరుడి పట్ల ఆప్యాయత వ్యక్తం చేసినందుకు ఆనందంగా ఉందని, అయితే తన సోదరీమణులను అసభ్యపదజాలంతో దూషిస్తే తాను ఒప్పుకోనని స్పష్టంగా తెలిపారు. తాను విదేశాల్లో ఉద్యోగం చేయడం లేదని అన్నారు. అందరూ సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని ఆమె కోరారు.

అమెరికాలో, ఇండియాలో 'నువ్వు తోపురా'



నిత్యాశెట్టి, నిరోషా, సుధాకర్

'లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్' చిత్రం తర్వాత హీరో సుధాకర్ కొమాకుల కొంత గ్యాప్ తీసుకొని నటించిన చిత్రం 'నువ్వు తోపురా'. హరనాథబాబు బి. దర్శకత్వంలో యునైటెడ్ ఫిల్మ్స్ పతాకంపై డి. శ్రీకాంత్ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకొని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటోంది. హీరో సుధాకర్ మాట్లాడుతూ 'ఈ సినిమాలో నా పాత్ర అన్ని భావోద్వేగాలను కలగలిపి వినూత్నంగా ఉంటుంది. యువతరం తమని తాము ఆ పాత్రలో చూసుకొంటారు. నటుడిగా నన్ను మరో మెట్టు ఎక్కించే సినిమా అవుతుంది' అన్నారు. నిర్మాత డి.శ్రీకాంత్ మాట్లాడుతూ 'ఈ సినిమా 70 శాతం అమెరికాలో, 30 శాతం ఇండియాలో షూట్ చేశాం. హాలీవుడ్ కాన్సెప్ట్‌తో రూపుదిద్దుకొంటున్న ఈ చిత్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. త్వరలో సినిమాను విడుదల చేస్తాం' అని తెలిపారు. నిత్యా శెట్టి కథానాయికగా నటించిన ఈ చిత్రంలో నిరోషా, రవి వర్మ, శ్రీధరన్, దివ్యారెడ్డి ఇతర ముఖ్య తారాగణం. ఈ చిత్రానికి సహ నిర్మాత: రితేశ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: దంతులూరి రవి వర్మ, అమెరికా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: జేమ్స్ కొమ్ము.

నాకు సంతృప్తినిచ్చిన సినిమా ఇది

\-మోహన్‌లాల్



మేజర్ రవి, మోహన్‌లాల్, బాలాజీ

ఇండో-పాక్ బోర్డర్‌లో 1971లో జరిగిన కొన్ని యథార్థ సంఘటనల ఆధారంగా రూపుదిద్దుకొన్న మలయాళ చిత్రం '1971 బియాండ్ బోర్డర్స్'. మోహన్‌లాల్, అల్లు శిరీష్ హీరోలుగా నటించిన ఈ చిత్రాన్ని 'యుద్ధభూమి' పేరుతో ఎ.ఎస్.బాలాజీ తెలుగులోకి అనువదిస్తున్నారు. ఈ చిత్రం ట్రైలర్‌ను కేరళలో మోహన్‌లాల్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మోహన్‌లాల్ మాట్లాడుతూ 'మేజర్ రవి అద్భుతమైన దర్శకుడు. ఆయన ఆర్మీలో పనిచేయడంతో ఆ బ్యాక్‌డ్రాప్ పది సినిమాలు తీశారు. అందులో ఐదు చిత్రాలు నాతోనే తీశారు. 'యుద్ధభూమి' కూడా ఆర్మీ బ్యాక్‌డ్రాప్‌లోనే రూపొందింది. నాకు బాగా సంతృప్తినిచ్చిన సినిమా ఇది. అల్లు శిరీష్ చక్కగా నటించాడు. తెలుగులో కూడా ఈ చిత్రం విజయం సాధించాలని కోరుకొంటున్నాను.' అన్నారు. చిత్ర నిర్మాత బాలాజీ మాట్లాడుతూ 'ప్రస్తుతం అనువాద కార్యక్రమాలు తుది దశకు చేరుకొన్నాయి. మోహన్‌లాల్‌గారు తెలుగు అనువాద చిత్రం పట్ల కూడా ఎంతో కేర్ తీసుకొంటున్నారు. త్వరలో హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించే ప్రీ రిలీజ్ ఫంక్షన్‌కు మోహన్‌లాల్, అల్లు శిరీస్ , దర్శకుడు మేజర్ రవి హాజరవుతారు' అని తెలిపారు.

'పరిచయం' చూస్తే 'గీతాంజలి' గుర్తుకొస్తోంది

\- నాని



నాని, విరాట్ కొండూరి

"'పరిచయం' చిత్రం ట్రైలర్ చూస్తే నాకు 'గీతాంజలి' గుర్తుకొస్తోంది. మళ్ళీ మళ్ళీ చూడాలనిపిస్తోంది. నటీనటులు కథకి బాగా సూట్ అయ్యారనిపిస్తోంది" అని హీరో నాని అన్నారు. నాని చేతుల మీదుగా ఇటీవల 'పరిచయం' టీజర్ ఫస్ట్‌లుక్ విడుదలైంది. రియాజ్ నిర్మిస్తోన్న చిత్రమిది. లక్ష్మీకాంత్ చెన్నా దర్శకుడు. విరాట్ కొండూరి హీరో. సిమ్రత్ కౌర్ నాయిక. రియాజ్ మాట్లాడుతూ "మా సినిమా షూటింగ్ పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఏప్రిల్ మొదటి వారంలో చిత్రాన్ని విడుదల చేస్తాం" అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "నాని గారు మా టీజర్ ని 'గీతాంజలి' లాంటి మంచి చిత్రంతో పోల్చటం ఆనందంగా ఉంది. ఇందులో ప్రేమ, ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఒక మంచి స్ట్రాంగ్ ఎమోషన్ ఉంటుంది" అన్నారు.

ఆర్సెలార్ మిట్టల్ కొత్త ప్రెసిడెంట్‌గా ఆదిత్య మిట్టల్



న్యూఢిల్లీ: ప్రపంచ స్టీల్ దిగ్గజం ఆర్సెలార్ మిట్టల్ కొత్త ప్రెసిడెంట్‌గా ఆదిత్య మిట్టల్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆదిత్య మిట్టల్ గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సిఎఫ్ఒ), యూరప్ విభాగ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ)గా వ్యవహరిస్తున్నారు. తాజాగా ప్రెసిడెంట్‌గా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు ఆర్సెలార్ మిట్టల్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. "కంపెనీ సిఎఫ్ఒ, యూరప్ విభాగ సిఇఒగా వ్యాపారంలో ఆశించిన ఫలితాలందించడంతో పాటు కంపెనీ విలువను మరింత పెంచే విషయంలో ఆదిత్య తన సామర్థ్యాన్ని రుజువు చేసుకున్నాడు. గ్రూప్ భవిష్యత్ వ్యూహాల రూపకల్పనలో మరింత చురుకైన పాత్ర పోషించనున్నాడు" అని ఆర్సెలార్ మిట్టల్ చైర్మన్, సిఇఒ లక్ష్మీ మిట్టల్ పేర్కొన్నారు.

పన్ను సొమ్ము నొక్కేశారు

రూ. 3,200 కోట్ల టిడిఎస్ స్కామ్, 447 కంపెనీలపై చర్యలు, ఐటి శాఖ సన్నాహాలు

ఆదాయ పన్ను శాఖ దర్యాప్తులో 3,200 కోట్ల రూపాయల భారీ టిడిఎస్ స్కామ్ బయటపడింది. ఉద్యోగుల వేతనాల్లోంచి పన్ను కింద మినహాయించిన మొత్తాలను ఐటి శాఖకు చెల్లించకుండా కొన్ని కంపెనీలు సొంతానికి వాడుకున్నాయి. ఈ కంపెనీల్లో నిర్మాణ రంగానికి చెందినవి ఎక్కువగా ఉన్నట్టు తెలిసింది. దేశాన్ని కుదిపేసిన పిఎన్‌బి స్కామ్ బట్టబయలైన కొద్ది వారాల్లోనే ఇప్పుడు టిడిఎస్ స్కామ్ బయటపడింది. పిఎన్‌బి స్కామ్, టిడిఎస్ స్కామ్ దేశీయ బ్యాంకింగ్ రంగంపైనా, కార్పొరేట్ గవర్నెన్స్‌పైనా అనేక సందేహాలకు అవకాశం ఇస్తున్నాయి. వేతనాలే కాకుండా ఇతరులకు ఇచ్చే సొమ్ములోంచి మినహాయించాల్సిన టిడిఎస్ సొమ్ము కూడా కంపెనీలు స్వాహా చేసినట్టుగా భావిస్తున్నారు.



ఇదీ స్కామ్..

ఐటి దర్యాప్తులో వెల్లడైన ప్రకారం, దేశవ్యాప్తంగా దాదాపు 447 కంపెనీలు తమ ఉద్యోగుల వేతనాల్లోంచి పన్ను కింద మినహాయించిన సుమారు 3,200 కోట్ల రూపాయలను ప్రభుత్వ ఖాతాలో డిపాజిట్ చేయకుండా తమ సొంత వ్యాపార అవసరాల కోసం మళ్లించుకున్నాయి.

బిల్డర్లే ఎక్కువ...

ఈ స్కామ్‌కు పాల్పడిన సంస్థల్లో రియల్టీ రంగ సంస్థలు ఎక్కువగా ఉన్నాయి. ఇన్‌ఫ్రా, సినిమా నిర్మాణంలోని సంస్థలు, కొన్ని స్టార్టప్స్ కూడా ఈ జాబితాలో ఉన్నాయి. ఒక సంస్థ ఏకంగా 100 కోట్ల రూపాయల టిడిఎస్ నిధులను స్వాహా చేసినట్టు చెబుతున్నారు. ఈ సంస్థ ప్రమోటర్‌కు రాజకీయంగా బలమైన సంబంధాలు ఉన్నట్టు అధికారులు తెలిపారు.

ఇలా బయటపడింది...

టిడిఎస్‌కు సంబంధించిన ఐటి శాఖ అధికారులు 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి టిడిఎస్ వసూళ్లు, జమలపై ఆరాతీసేందుకు ఎంపిక చేసిన కంపెనీల్లో వెరిఫికేషన్ సర్వేలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కొన్ని కంపెనీల్లో ఉద్యోగుల నుంచి టిడిఎస్ కట్ చేసినప్పటికీ ప్రభుత్వానికి చెల్లించలేదన్న విషయం గుర్తించారు. పరిశోధనను మరింత విస్తృతం చేయగా 447 కంపెనీలు దాదాపు 3,200 కోట్ల రూపాయల టిడిఎస్ నిధులను సొంతానికి మళ్లించినట్టుగా వెల్లడైంది.

ఎస్ఎంఎస్‌లు చూసుకోవాలి..

టిడిఎస్ వసూళ్లకు సంబంధించి ప్రభుత్వం 2016లో ఎస్ఎంఎస్ సర్వీసు ప్రారంభించింది. సాలరీ స్లిప్పుతో ఎస్ఎంఎస్ వివరాలను పోల్చుకొని చూస్తే ఉద్యోగులకు స్టేటస్ ఏమిటో తెలిసిపోతుంది.

ప్రాసిక్యూషన్‌కు చర్యలు..

టిడిఎస్ స్కామ్‌కు పాల్పడిన కంపెనీలను ఐటి చట్టం సెక్షన్ 276 బి కింద ప్రాసిక్యూట్ చేసేందుకు ఐటి శాఖ చర్యలు ప్రారంభించింది. కొన్ని సంస్థలకు ఇప్పటికే వారెంట్లు జారీ అయ్యాయి.

ఆదాయం పన్ను చట్టం కింద ఈ నేరానికి మూడు నెలల నుంచి ఏడేళ్ల వరకు కఠిన కారాగార శిక్ష, జరిమానాలు ఉంటాయి. మోసం, విశ్వాసద్రోహం ఆరోపణలతో భారతీయ నేర శిక్షాస్మృతిలోని పలు సెక్షన్ల కింద కూడా స్కామ్‌లోని సంస్థలపై అభియోగాలుమోపే అవకాశం ఉంది.

ఉద్యోగుల్లో ఆందోళన...

టిడిఎస్ కట్ చేసిన తర్వాత సంస్థ ఐటి శాఖకు జమ చేస్తే రిటర్న్ దాఖలు చేసేప్పుడు ఉద్యోగులకు ఇబ్బంది ఉండదు. టిడిఎస్ జమ చేయని పక్షంలో రిటర్న్‌లోని లెక్కలకు వాస్తవిక లెక్కలకు మధ్య పొంతన కుదరదు. ఉదాహరణకు ఒక ఉద్యోగి 20 వేల రూపాయలు పన్ను కింద చెల్లించాల్సి ఉంది. నెలవారి జీతంలో సంస్థ ఆ మొత్తాన్ని మినహాయించి (టిడిఎస్) ఐటి శాఖకు చెల్లించిన పక్షంలో ఉద్యోగి రిటర్న్ దాఖలు చేసేప్పుడు పైసా కూడా చెల్లించనక్కరలేదు. చెల్లించకుండా ఇతర అవసరాలకు మళ్లించడం వల్ల ఉద్యోగి ఖాతాలో పన్ను బకాయిలున్నట్టుగా ఐటి శాఖ వెబ్‌సైట్‌లో కనిపిస్తుంటుంది. పన్ను మొత్తాన్ని ఉద్యోగి కట్టితీరాల్సిందే. లేదంటే ఐటి శాఖతో వివాదాన్ని కొని తెచ్చుకోవడమే అవుతుంది.

రూ.515 కోట్ల మోసం కేసులో ఆర్‌పి ఇన్ఫో డైరెక్టర్ విచారణ

కోల్‌కతా : బ్యాంకుల కన్సార్షియాన్ని 515.15 కోట్ల రూపాయల మేర మోసం చేసిన కేసులో ఆర్‌పి ఇన్ఫో సిస్టమ్స్ డైరెక్టర్ శివాజీ పంజాను కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) విచారించింది. బ్యాంకులను అక్రమంగా మోసం చేసినట్లు ఆరోపణలు రావటంతో ఆర్‌పి ఇన్ఫోసిస్టమ్స్‌తో పాటు ఆ సంస్థ అధికారులపై సిబిఐ గత వారం కేసు నమోదు చేసింది. అంతే కాకుండా గత వారం కోల్‌కతాలో కంపెనీ కార్పొరేట్ కార్యాలయం సహా కేసుతో సంబంధమున్న వ్యక్తుల గృహాలలో సోదాలు నిర్వహించారు. ఆర్‌పి ఇన్ఫో సిస్టమ్స్ డైరెక్టర్లయిన శివాజీ పంజా, కౌస్తువ్ రాయ్, వినయ్ బఫ్నా.. కెనరా బ్యాంక్ నేతృత్వంలోని తొమ్మిది బ్యాంకుల కన్సార్షియాన్ని తప్పుడు ధ్రువపత్రాలు, తప్పుడు సమాచారాన్ని అందజేసి 515.15 కోట్ల రూపాయల మోసం చేశారు. బ్యాంకుల కన్సార్షియాన్ని ఆర్‌పి ఇన్ఫో సిస్టమ్స్, సంస్థ డైరెక్టర్లు అక్రమంగా మోసం చేసినట్లు కెనరా బ్యాంక్ వెల్లడించటమే కాకుండా కేసు నమోదు చేసింది. అయితే ఈ కేసుతో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి సంబంధం ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఆర్‌పి ఇన్ఫో మూలధన అవసరాల నిమిత్తం 40 కోట్ల రూపాయల వరకు ఫైనాన్స్ చేసినట్లు కెనరా బ్యాంక్ గతంలో వెల్లడించింది.

అయితే ఈ బ్యాంకుల కన్సార్షియానికి తాను నేతృత్వం వహించటం లేదని, గతంలో దీనికి సారథ్యం వహించిన మరో బ్యాంకు 2015 మే నెలలోనే సిబిఐ వద్ద కేసు దాఖలు చేసిందని తెలిపింది. 2015 అక్టోబరు నుంచే ఈ ఖాతాను మోసపూరిత ఖాతా గుర్తించటమే కాకుండా ఆర్‌బిఐకి కూడా నివేదించినట్లు కెనరా బ్యాంక్ పేర్కొంది. తాజాగా కన్సార్షియానికి నేతృత్వం వహిస్తున్న బ్యాంక్ తప్పుకోవటంతో సిబిఐ (బిఎస్ అండ్ ఎఫ్‌సి) మార్గదర్శకాలకు అనుగుణంగా మిగిలిన బ్యాంకులన్నీ పలు సవరణలతో మరోసారి ఫిబ్రవరి 26న కేసు దాఖలు చేశాయని తెలిపింది. బ్యాంకుల కన్సార్షియానికి ఐడిబిఐ కూడా సారథ్యం వహించిందని 2013లో సదరు కంపెనీపై 180 కోట్ల రూపాయల మేర మోసం చేసిందని కేసు నమోదు చేసిందని పేర్కొంది. ఈ కన్సార్షియంలో ఎస్‌బిఐ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీర్ అండ్ జైపూర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాల (ఎస్‌బిఐలో విలీనమయ్యాయి), యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అలహాబాద్ బ్యాంక్, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్ ఉన్నాయి.



స్నికర్స్‌కు ప్రచారకర్తగా ధోనీ

న్యూఢిల్లీ: ప్రముఖ క్రికెటర్ ఎంఎస్ ధోనీ స్నికర్స్ చాక్లెట్స్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నారు. స్నికర్స్ తయారీదారు మార్స్ వ్రిగ్లే కాన్‌ఫెక్షనరీ సంస్థ ఈ విషయాన్ని వెల్లడించింది. తొలుత 30 సెకన్ల నిడివి గల టీవీ కమర్షియల్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఈ చాక్లెట్లకు బాలీవుడ్ నటీమణులు సోనమ్ కపూర్, రేఖ ప్రచారకర్తలుగా వ్యవహరిస్తున్నారు.

మిర్క్ ఎలక్ట్రానిక్స్ నుంచి స్మార్ట్ ఇన్వర్టర్ ఏసీలు

- రూ.700 కోట్ల ఆదాయ లక్ష్యం

న్యూఢిల్లీ: ఒనిడా బ్రాండ్‌నేమ్‌తో టీవీలను విక్రయిస్తున్న మిర్క్ ఎలక్ట్రానిక్స్ సంస్థ ఎయిర్ కండీషనర్ల (ఏసీ) విభాగ ఆదాయాన్ని రెట్టింపు స్థాయికి పెంచుకోవాలని యోచిస్తోంది. ఇందులో భాగంగా ఈ విభాగంలో విక్రయాలు పెంచుకునేందుకు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి) టెక్నాలజీతో కూడిన స్మార్ట్ ఇన్వర్టర్ ఏసీలను సోమవారం నాడు మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ ఏసీలను మొబైల్ ఫోన్ ద్వారా ప్రపంచంలో ఎక్కడి నుంచైనా ఆపరేట్ చేయవచ్చని వెల్లడించింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో ఏసీల విక్రయం ద్వారా రూ.346 కోట్ల ఆదాయం ఆర్జించింది. ఈసారి సేల్స్‌ను రూ.720 కోట్ల స్థాయికి పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. కొత్త ఇన్వర్టర్ ఏసీలు 170 శాతం వేగంగా గదిని చల్లబరచడంతోపాటు విద్యుత్ చార్జీల్లో 65 శాతం ఆదా అవుతుందని మిర్క్ ఎలక్ట్రానిక్స్ పేర్కొంది.

2022 నాటికి 2 కోట్ల యూనిట్లకు ఏసీ మార్కెట్

ప్రస్తుతం 56 లక్షల యూనిట్ల స్థాయిలో ఉన్న దేశీయ ఏసీ మార్కెట్ 2022కల్లా 2 కోట్ల యూనిట్లకు చేరుకోవచ్చని కంపెనీ అంచనా. వచ్చే ఐదేళ్లలో సంస్థ ఏసీల విక్రయ వ్యాపారం రూ.1,500-1,600 కోట్లకు చేరుకోవచ్చని ఆశాభావం వ్యక్తం చేసింది. ప్రస్తుతం స్ప్లిట్ ఏసీల విభాగంలో సంస్థ 8 శాతం మార్కెట్ వాటా కలిగి ఉందని మిర్క్ ఎలక్ట్రానిక్స్ సిఇఒ జి సుందర్ తెలిపారు.

పిపవావ్‌కు ఆర్ ఇన్‌ఫ్రా ఆర్బిట్రేషన్ నోటీసు

- రూ.5,440 కోట్లు క్లెయిమ్ చేసిన సంస్థ

న్యూఢిల్లీ: రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఆర్ ఇన్‌ఫ్రా), దాని అనుబంధ విభాగం కలిసి పిపవావ్ డిఫెన్స్ అండ్ ఇంజినీరింగ్ ప్రమోటర్లకు వ్యతిరేకంగా ఆర్బిట్రేషన్ నోటీసు జారీ చేసింది. కొనుగోలు ఒప్పంద వారంటీలను ఉల్లంఘించినందుకుగాను రూ.5,440.38 కోట్లు చెల్లించాలని ఈ నోటీసు ద్వారా క్లెయిమ్ చేసింది. వివాదం పూర్వాపరాల్లోకి వెళ్తే పిపవావ్ డిఫెన్స్‌లో మెజారిటీ వాటాను రూ.2,802.3 కోట్లకు కొనుగోలు చేసేందుకు ఆర్ ఇన్‌ఫ్రా, దాని అనుబంధ సంస్థ రిలయన్స్ డిఫెన్స్ సిస్టమ్స్ సంయుక్తంగా పిపవావ్ డిఫెన్స్ ప్రమోటర్లతో 2015 మార్చి4న ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఆ తర్వాత సంస్థ పేరును రిలయన్స్ నావల్ అండ్ ఇంజినీరింగ్ లిమిటెడ్‌గా మార్చారు. ఈ సంస్థ షేర్ల కొనుగోలు ఒప్పంద పూచీలను పిపవావ్ డిఫెన్స్ ప్రమోటర్లు ఉల్లంఘించారంటూ అనిల్ అంబానీకి చెందిన ఆర్‌ఇన్‌ఫ్రా ఈ నోటీసు జారీ చేసింది.

మొజాంబిక్‌లో ఒవిఎల్ గ్యాస్ ఉత్పత్తి

- క్షేత్ర అభివృద్ధికి ప్రభుత్వ ఆమోదం

న్యూఢిల్లీ: గ్యాస్ కొరత ఎదుర్కొంటున్న భారత్‌కు ఆఫ్రికా దేశమైన మొజాంబిక్‌లో జాక్‌పాట్ లభించింది. ప్రభుత్వ రంగంలోని ఓఎన్‌జిసి విదేశీ లిమిటెడ్ (ఒవిఎల్), ఆయిల్ ఇండియా లిమిటెడ్ (ఒఐఎల్) కంపెనీలు అక్కడ భారీ గ్యాస్ నిక్షేపాలున్న రొవుమ ఏరియా-1 గ్యాస్ క్షేత్రాన్ని ఉత్పత్తికి సిద్ధ చేయనున్నాయి. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనకు మొజాంబిక్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తీర ప్రాంతంలోని ఈ గ్యాస్ క్షేత్రంలో దాదాపు 75 లక్షల కోట్ల ఘనపుటడుగుల గ్యాస్ నిక్షేపాలున్నట్టు అంచనా.

మన దేశంలో ఇప్పటి వరకు కనుగొన్న గ్యాస్ నిక్షేపాలన్నిటికంటే ఇది ఎక్కువ. ఈ గ్యాస్ క్షేత్రంలో ఒవిఎల్‌కు 16 శాతం, ఒఐఎల్‌కు ఆరు శాతం, బిపిసిఎల్ అనుబంధ సంస్థ అయిన భారత్ పెట్రో రిసోర్సెస్ లిమిటెడ్ కంపెనీకి 10 శాతం వాటా ఉంది. ఈ క్షేత్ర నిర్వహణ చేపట్టే అమెరికా ఇంధన సంస్థ అనడార్కో పెట్రోలియం కార్పొరేషన్‌కు అత్యధికంగా 26.5 శాతం వాటా ఉంది. ఈ క్షేత్రం ద్వారా తొలి దశలో ఏటా 1.28 కోట్ల టన్నుల ఎల్ఎన్‌జి, తర్వాతి దశలో ఏటా ఐదు కోట్ల టన్నుల ఎల్ఎన్‌జి ఉత్పత్తి అవుతుందని అంచనా. ఈ గ్యాస్ ఫీల్డ్ ఈక్విటీలో 15 శాతం వాటా ఉన్న ఇడిఎఫ్ కంపెనీ ఈ ఫీల్డ్ నుంచి 15 సంవత్సరాల పాటు ఏటా 12 లక్షల టన్నుల ఎల్ఎన్‌జి దిగుమతి చేసుకునేందుకు ఇప్పటికే ఒప్పందం కుదుర్చుకుంది.

జియోనే బహిరంగ క్షమాపణ చెప్పాలి

- కాయ్ డిమాండ్

న్యూఢిల్లీ : రిలయన్స్ జియో, సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (కాయ్) మధ్య మాటల యుద్ధం మరింత ముదిరింది. కాయ్ డైరెక్టర్ జనరల్ రాజన్ మాథ్యూస్ ట్రాయ్‌పై చేసిన ఆరోపణలపై జియో పరువు నష్టం కేసు వేయడాన్ని కాయ్ తప్పు పట్టింది. టారిఫ్‌లపై ట్రాయ్ నిర్ణయాలు పుష్కలంగా నిధులున్న ఒక ఆపరేటర్‌ను ప్రోత్సహించేలా ఉన్నట్టు మాథ్యూస్ ఇటీవల ప్రకటించారు. దీనిపై మండిపడిన జియో మాథ్యూస్‌పైనా, కాయ్‌పైనా పరువు నష్టం వేసింది. దాంతో పాటు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. కాయ్ సోమవారం దీనిపై స్పందించింది. జియో భావిస్తున్నట్టు మాథ్యూస్ వ్యాఖ్యలు పరువు నష్టం కిందికి రావని పేర్కొంది. రియలన్స్ జియోనే ఈ విషయంలో బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. పరిశ్రమ అభివృద్ధి, సమస్యలపై ఎప్పటికపుడు కామెంట్ చేయడం కాయ్ బాధ్యతని పేర్కొంది.

ఆధార్-సిమ్ వివరాలు తెలుసుకునే సదుపాయం కల్పించండి

- టెల్కోలకు యుఐడిఎఐ ఆదేశం

న్యూఢిల్లీ : తమ ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన మొబైల్ సిమ్‌ల వివరాలను తెలుసుకునే సదుపాయాన్ని మొబైల్ వినియోగదారులకు కల్పించాలని టెలికాం కంపెనీలను భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యుఐడిఎఐ) ఆదేశించింది. మార్చి 15నాటికల్లా ఈ సౌకర్యాన్ని కస్టమర్లకు అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొంది. మొబైల్ వినియోగదారుల ప్రయోజనాలను, భద్రతను దృష్టిలో ఉంచుకుని యుఐడిఎఐ ఈ ఆదేశమిచ్చింది. ఎస్ఎంఎస్ ఆధారితంగా తమ మొబైల్ నెంబర్ ఆధార్‌తో అనుసంధానమైనదీ లేనిదీ తెలుసుకునే సదుపాయంతోపాటు తమ ఆధార్‌తో అనుసంధానమైన ఇతర మొబైల్ నెంబర్ల వివరాలను కూడా తెలుసుకునే అవకాశం కల్పించాలని టెలికాం కంపెనీలను యుఐడిఎఐ కోరింది. ఈ కంపెనీలకు చెందిన కొంత మంది రిటైలర్లు, ఏజెంట్లు కొత్త సిమ్‌లు జారీ చేసేందుకుగాను ఆధార్ అథెంటికేషన్ సదుపాయాన్ని దుర్వినియోగపరుస్తున్నట్టు యుఐడిఎఐ దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో రిటైలర్లు/ఏజెంట్లు మోసపూరితంగా వ్యవహరించకుండా చర్యలు తీసుకోవాలని టెల్కోలను యుఐడిఎఐ ఆదేశించింది. అంతేకాకుండా ఇలాంటి అనధికారిక లావాదేవీలు జరగకుండా తగిన స్థాయిలో పర్యవేక్షణ ఉండాలని ఆపరేటర్లకు తెలియజేసినట్టు యుఐడిఎఐ సిఇఒ అజయ్ భూషణ్ పాండే తెలిపారు. కాగా తమ ఆధార్ నెంబర్‌కు అనధికారిక మొబైల్ నెంబర్లు జతచేసినట్టయితే అందుకు సంబంధించిన వివరాలను తెలియజేసేందుకు కస్టమర్ కేర్ నెంబర్, ఇ-మెయిల్, వెబ్ పోర్టల్, ఎస్ఎంఎస్ లేదా యాప్ సదుపాయాలను టెలికాం కంపెనీలు అందుబాటులోకి తీసుకురానున్నాయి. ఈ వివరాల ఆధారంగా అనధికారిక అనుసంధానాలను రద్దు చేయడంతోపాటు తగిన చర్యలు కూడా టెలికాం కంపెనీలు తీసుకోవాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా యాక్టివ్ మొబైల్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 142.6 కోట్ల వరకు ఉంది. ఇందులో 85.7 కోట్ల మొబైల్ కనెక్షన్లు ఆధార్‌తో అనుసంధానమయ్యాయి.

టాటా 'జెస్ట్' స్పెషల్ ఎడిషన్

- ధర రూ.7.53 లక్షలు



ముంబై : కాంపాక్ట్ సెడాన్ జెస్ట్ మోడల్‌లో స్పెషల్ ఎడిషన్‌ను టాటా మోటార్స్ విడుదల చేసింది. 1.3 లీటర్ ఇంజన్ కలిగిన ఈ కారు ధర 7.53 లక్షల రూపాయలు (ఎక్స్‌షోరూమ్, ఢిల్లీ). జెస్ట్ ప్రీమియో పేరుతో తెచ్చిన ఈ కారులో అదనంగా 13 ఫీచర్లను జోడించినట్టు కంపెనీ తెలిపింది. 2014 ఆగస్టులో జెస్ట్‌ను టాటా మోటార్స్ విడుదల చేసింది. ఇప్పటి వరకు 85 వేలకు పైగా అమ్మకాలు నమోదయ్యాయి. ఈ స్పెషల్ ఎడిషన్ మరింత ఎక్కువ మంది కస్టమర్లను ఆకట్టుకుంటుందన్న విశ్వాసం ఉందని టాటా మోటార్స్ ప్రెసిడెంట్ (ప్యాసెంజర్ వెహికిల్ బిజినెస్ యూనిట్) మయాంక్ పరీక్ తెలిపారు. కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా లోపల, బయట కొత్త ఫీచర్లను అందుబాటులోకి తెచ్చామని ఆయన చెప్పారు. గ్లాసీ బ్లాక్‌లో డ్యూయల్ టోన్ రూఫ్, పియానో బ్లాక్ మిర్రర్స్‌వంటివి కొత్త ఫీచర్లలో ఉన్నాయన్నారు.

ఇన్ఫీ ఎగ్జిక్యూటివ్‌లకు స్టాక్ బొనాంజా

- సిఇఒ పరేఖ్‌కు 1.13 లక్షల షేర్ల కేటాయింపు
- అర్హులైన మిగతా ఉద్యోగులందరికీ కలిపి

19.3 లక్షల స్టాక్ యూనిట్ల మంజూరు



న్యూఢిల్లీ: సంస్థ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, కీలక ఉద్యోగులకు 19.3 లక్షల షేర్లు కేటాయించనున్నట్లు ఇన్ఫోసిస్ ప్రకటించింది. అందులో సంస్థ సిఇఒ సలీల్ పరేఖ్‌కు 1.13 లక్షల రెస్ట్రిక్టెడ్ స్టాక్ యూనిట్ల (ఆర్ఎస్‌యు)ను మంజూరు చేయనుంది. ఇన్ఫీ లీడర్‌షిప్ టీమ్‌లోని ఇతర సభ్యులైన సిఎఫ్ఒ రంగనాథ్, ప్రెసిడెంట్లు ఎస్ రవికుమార్, మోహిత్ జోషిలకు సైతం ఆర్ఎస్‌యులు లభించనున్నాయి. సలీల్ పరేఖ్‌కు మొత్తం షేర్లలో 84,768 యూనిట్లను రెండేళ్లలో ఏడాదికిన్ని చొప్పున కేటాయించనుంది. మిగతా 28,256 యూనిట్లను మూడేళ్లపాటు కేటాయించనున్నట్లు బిఎస్ఇ ఫైలింగ్‌లో ఇన్ఫోసిస్ వెల్లడించింది. 2015లో బోర్డు నామినేషన్ అండ్ రెమ్యునరేషన్ కమిటీ ఆమోదించిన స్టాక్ ఇన్సెంటివ్ కంపెన్సేషన్ ప్లాన్ ప్రకారంగా ఈ ప్రోత్సాహకాలను ప్రకటించినట్లు సంస్థ పేర్కొంది. ఈ ఏడాదికి గాను షేర్ల కేటాయింపు తేదీని గత నెల 27గా నిర్ణయించింది. ఇక రంగనాథ్, రవి కుమార్, మోహిత్ జోషీలకు 66,850 చొప్పున స్టాక్ యూనిట్లను నాలుగేళ్లపాటు మంజూరు చేయనుంది. అలాగే హెచ్ హెడ్ కృష్ణమూర్తి శంకర్‌కు నాలుగేళ్లలో 12,400 స్టాక్ యూనిట్లు లభించనున్నాయి. సంస్థ కంపెనీ సెక్రటరీ ఎజిఎస్ మణికంఠకు 2,000, అర్హులైన మిగతా ఉద్యోగులకు 16.02 షేర్లు లభించనున్నాయి.

సలీల్ పరేఖ్ ఈ ఏడాది జనవరిలో ఇన్ఫోసిస్ సిఇఒగా నియమితులయ్యారు. సంస్థ సహ వ్యవస్థాపకులు ఎన్ఆర్ నారాయణమూర్తితో వివాదం ముదిరిన నేపథ్యం మాజీ సిఇఒ విశాల్ సిక్కా తన పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో పరేఖ్‌కు పగ్గాలు అప్పగించారు. వచ్చే ఆర్థిక సంవత్సరాని(2018-19)కి పరేఖ్ రూ.6.5 కోట్ల స్థిర వేతనం అందుకోనున్నారు. వచ్చేసారి ఆయనకు నిర్దేశించిన లక్ష్యాల సాధనపై ఆధారపడి గరిష్ఠంగా రూ.12.18 కోట్ల వరకు పారితోషికం అందుకునే అవకాశం ఉంటుంది.

డీజిల్‌పై సబ్సిడీ కొనసాగుతోందా..?

- ఎలక్ట్రిక్ కార్ల దిగుమతిపై 150 శాతం సుంకమా..?
- కేంద్రాన్ని వివరణ కోరిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ: వాతావరణ కాలుష్యంతోపాటు డీజిల్‌పై సబ్సిడీ, ఎలక్ట్రిక్ కార్లపై 150 శాతం దిగుమతి సుంకం అంశాలపై సుప్రీం కోర్టు కేంద్రం వివరణ కోరింది. ఇందుకు సంబంధించి నాలుగు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని న్యాయమూర్తులు ఎకె సిక్రీ, అశోక్ భూషణ్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. ఇందుకు మరికొంత సమయం కావాలని ప్రభుత్వం తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎఎన్ఎస్ నద్కర్ణీ న్యాయస్థానాన్ని కోరారు. ఒక్క ఢిల్లీ నగరంలోనే డీజిల్ వాహన విక్రయాలు 30 శాతం నుంచి దాదాపు 65 శాతానికి పెరిగిన నేపథ్యంలోనూ డీజిల్‌పై సబ్సిడీ కొనసాగించడమేంటని పిటిషనర్ల తరపున న్యాయవాది గోపాల్ శంకర్ నారాయణ్ ప్రశ్నించారు. అదే సమయంలో ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలపై 150 శాతం దిగుమతి సుంకం విధించడమేంటన్నారు. పిటిషనర్లు లేవనెత్తిన పంట వ్యర్థాల కాల్చివేత, వాహన కాలుష్యం అంశాన్ని మాత్రం జస్టిస్ మదన్ బి లోకుర్ అధ్యక్షతన ఏర్పాటైన బెంచ్ పరిశీలిస్తోందని నద్కర్ణీ కోర్టుకు తెలిపారు.

పదేళ్ల నుంచి కొనసాగిన నీరవ్ మోదీ దందా

ప్రత్యేక కోర్టుకు తెలిపిన సిబిఐ అధికారులు

ముంబై: తవ్వే కొద్దీ నీరవ్ మోదీ, అతడి మేనమామ మెహుల్ చోక్సీల మోసాలు బయటపడుతున్నాయి. అక్రమంగా ఎల్ఒయులు పొంది ఈ ఘరానా పెద్ద మనుషులు ప్రభుత్వ రంగంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్(పిఎన్‌బి)కు టోపీ పెట్టడం నిన్న మొన్నటిది కాదు. పదేళ్ల నుంచే (2010) ఈ బాగోతం నడుస్తోందని సిబిఐ సోమవారం ముంబైలోని సిబిఐ ప్రత్యేక న్యాయస్థానానికి తెలిపింది. ఆదివారం అరెస్టు చేసిన నీరవ్ మోదీ, చోక్సీ కంపెనీలకు చెందిన నలుగురు ఉద్యోగులను ప్రశ్నించినపుడు ఈ విషయాలు బయటికి వచ్చినట్టు పేర్కొంది. సిబిఐ అధికారులు తమదైన శైలిలో గుచ్చి గుచ్చి అడగడంతో అక్రమంగా ఎలా ఎల్ఒయులు పొందేవారు? వాటిని ఎలా నగదు చేసుకునేది పూసగుచ్చినట్టు వివరించినట్టు సమాచారం. పదేళ్ల నుంచి నడుస్తున్న ఈ అక్రమ దందాకు సహకరించిన పిఎన్‌బి ఉద్యోగుల పేర్లు కూడా వీరు వెల్లడించినట్టు భావిస్తున్నారు.

పిఎన్‌బి జిఎంను ప్రశ్నించిన సిబిఐ

మరోవైపు సిబిఐ అధికారులు సోమవారం పిఎన్‌బికి ట్రెజరీ డిపార్ట్‌మెంట్‌లో జిఎంగా పని చేస్తున్న ఎస్‌కె చంద్‌ను ప్రశ్నించారు. ఈ అధికారి నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీలకు అక్రమంగా ఎల్ఒయులు, ఫారిన్ లెటర్స్ ఆఫ్ క్రెడిట్ (ఎఫ్ఎల్‌సి)లు జారీ చేయడంలో కీలక పాత్ర పోషించినట్టు సిబిఐ భావిస్తోంది. నీరవ్ మోదీకి సంస్థలకు చెందిన ఇద్దరు అధికారుల, ఒక ఆడిటర్‌తో పాటు మెహుల్ చోక్సీ నాయకత్వంలోని గీతాంజలి గ్రూపు కంపెనీలకు చెందిన ఒక డైరెక్టర్‌ను అరెస్టు చేసిన మరుసటి రోజే సిబిఐ పిఎన్‌బికి చెందిన ఈ జిఎం స్థాయి అధికారిని ప్రశ్నించడం విశేషం.

అప్పు పుట్టిస్తాం..

పరపతిని ప్రజాస్వామీకరిస్తామంటున్న శుభ్ లోన్స్



బ్యాంకులు లేదా వ్యవస్థీకృత రంగంలోని సంస్థల నుంచి పరపతి అందుకోవడం సామాన్యులకు అంత సులభం కాదు. ఏటా కోట్లాది మంది బ్యాంకు రుణాల కోసం క్యూ కడుతున్నా అందులో 15 శాతం మందికి కూడా బ్యాంకుల నుంచి సహాయం లభించడం లేదు. కార్పొరేట్ సంస్థలకు భారీ మొత్తాల్లో రుణాలను అలవోకగా మంజూరు చేసే బ్యాంకులు సామాన్య ప్రజలు తమ అత్యవసర అక్కర కోసం లక్ష, రెండు లక్షల రూపాయలు కావాలని బ్యాంకుల చుట్టూ తిరిగినా ప్రయోజనం ఉండటం లేదు. అయితే ఇందుకు బ్యాంకులను తప్పుబట్టి ప్రయోజనం లేదంటున్నారు డేటాసైన్స్ వ్యవస్థాపకుల్లో ఒకరైన మోనిష్ ఆనంద్. డేటాసైన్స్ ప్రమోట్ చేసిన మొబైల్ లెండింగ్ అప్లికేషన్ శుభ్ లోన్స్ సామాన్య ప్రజలకు రుణాలను ఎలా అందుబాటులోకి తెస్తుందో ఆయన 'ఆంధ్రజ్యోతి బిజినెస్'కు వివరించారు.

అందరికీ అందాలి..

దేశంలో ఏటా 40 కోట్ల మంది రుణాల కోసం దరఖాస్తు చేస్తున్నట్టు అంచనా. ఇందులో ఏడుగురిలో ఒకరికి మాత్రమే వ్యవస్థీకృత రంగంలో రుణాలు లభిస్తున్నాయి. మేం ప్రమోట్ చేసిన శుభ్ లోన్స్ మిగతా ఆరుగురిని లక్ష్యంగా పెట్టుకుంది. నిజానికి బ్యాంకు రుణ దరఖాస్తు తిరస్కరించిన ఆరుగురిలో రుణాలకు అర్హులైన వారు ఉంటారు. అయితే పక్కాగా దరఖాస్తు చేయడంలో, అవసరమైన పత్రాలు జత చేయడంలో వైఫల్యం వల్ల వారికి రుణం లభించడంలేదు. ఎక్కువ వడ్డీ రేటుతో వారు అవ్యవస్థీకృత రంగంలో రుణాలు తీసుకోవాల్సి వస్తోంది. ఈ సమస్యను శుభ్ లోన్స్ పరిష్కరిస్తుంది.

ప్రాంతీయ భాషలోనే..

చిన్న మొత్తాల రుణ అవసరాల కోసం బ్యాంకులను ఆశ్రయించే వారిలో అధిక శాతం మందికి మొబైల్ యాప్‌ను ప్రాంతీయ భాషలో ఉపయోగించడమే ఎక్కువ సౌలభ్యంగా ఉంటుంది. అందుకే శుభ్ లోన్ యాప్‌ను ప్రాంతీయ భాషల్లో ఆవిష్కరించాం. తెలుగు, హిందీ, తమిళ్ వంటి ప్రాంతీయ భాషల్లో దీనిని అందుబాటులోకి తెచ్చాం. బ్యాంకులకు రుణ దరఖాస్తు ఎలా చేయాలో వివరించడంతో పాటు రుణ దరఖాస్తుదారుల క్రెడిట్ స్కోర్‌ను మాదైన పద్ధతిలో మదింపు వేస్తాం. అర్హతను బట్టి వారు ఎంతమేర లోన్ తీసుకోవచ్చో కూడా చెబుతాం. ఈ దరఖాస్తులను బ్యాంకులకు మా సూచనలతో ఫార్వర్డ్ చేస్తాం. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, చిన్నచిన్న వ్యాపారాలు నిర్వహిస్తున్న సంస్థలు మా సర్వీసులను ఉపయోగించుకుంటున్నాయి. ఇల్లు కదలకుండా యాప్ ద్వారా రుణాలను పొందగలిగే వెసులుబాటు కల్పిస్తున్నాం.

10 లక్షల మందికి..

2020 నాటికి మా సర్వీసులను ఉపయోగించి కనీసం 10 లక్షల మందికి రుణాల వెసులుబాటు కల్పించాలన్నది మా లక్ష్యం. ప్రస్తుతం తొమ్మిది బ్యాంకులు, ఫైనాన్షియల్ సంస్థలతో ఒప్పందం పెట్టుకున్నాం. సాధారణంగా 25 వేల రూపాయల నుంచి 5 లక్షల రూపాయల వరకు రుణాల కోసం శుభ్ లోన్స్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం	వెండి	రూపాయి డాలర్	ముడి చమురు
33746.78	10358.85	30665	38550	65.12	64.24
↓ 300.16	↓ 99.50	↑ 285	↑ 465	↑	↓

ముంబై 10 గ్రాములు (99.9 స్వచ్ఛత)



మహీంద్రా మోజోలో కొత్త వేరియంట్


ధర రూ.1.49 లక్షలు

ముంబై : మహీంద్రా టూవీలర్స్ తన 300సిసి ప్రీమియం స్పోర్ట్స్ టూరర్ బైక్ మోజోలో కొత్త వేరియంట్ 'మోజో యుటి 300'ను మార్కెట్లోకి విడుదల చేసింది. దీని ధర 1.49 లక్షల రూపాయలు. ఈ నెలలో బుక్ చేసుకున్న వారికి 10,000 రూపాయల ప్రయోజనాన్ని కల్పిస్తున్నట్టు కంపెనీ తెలిపింది. నవతరం బైక్ ఔత్సాహికుల కోసం ఈ కొత్త వేరియంట్‌ను తెచ్చామని కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (టూవీలర్ బిజినెస్) ప్రకాష్ వకాంకర్ తెలిపారు. ఈ బైక్‌లో 300 సిసి లిక్విడ్ కూల్డ్ ఇంజిన్, కాంపాక్ట్ డిజిటల్ ప్యానెల్, కార్బ్యురేటర్ ఫ్యూయల్ సిస్టమ్, 17 అంగుళాల ట్యూబ్‌లెస్ టైర్లు, 21 లీటర్ పెట్రోల్ ట్యాంక్ వంటివి ఈ బైక్‌లోని కొన్ని ముఖ్యమైన ఫీచర్లు.

సేవల రంగం పీఛేముడ్

ఫిబ్రవరిలో 6 నెలల కనిష్ఠ స్థాయి నమోదు

న్యూఢిల్లీ : దేశంలో సేవల రంగం మరోసారి తిరోగమనంలో పడింది. కొత్త ఆర్డర్లు ఏవీ రాకపోవడంతో సేవల రంగం పిఎంఐ ఫిబ్రవరిలో ఆరు నెలల కనిష్ఠ స్థాయి 47.8 పాయింట్లకు దిగజారింది. ఏ రంగంలో అయినా పురోగమనం, తిరోగమనం రెండింటికీ విభజన రేఖగా భావించే 50 పాయింట్లకన్నా దిగజారితే తిరోగమనంలో ఉన్నట్టు భావించాలి. సేవల రంగం ఈ స్థాయికి దిగజారడం మూడు నెలల కాలంలో ఇదే తొలిసారి. తిరోగమన తీవ్రత గత ఆగస్టు తర్వాత శక్తివంతంగా ఉండడం ఇదే ప్రథమమని నివేదిక రచయిత, ఐహెచ్ఎస్ మార్కిట్ ఆర్థికవేత్త అష్నా దోధియా అన్నారు. డిమాండు నిరుత్సాహపూరితంగానే ఉన్నప్పటికీ సేవల రంగంలోని సంస్థలు కొత్త నియామకాలు చేపట్టినట్టు సర్వేలో తేలింది.



అరబిందో ఫార్మా యూనిట్ 4పై

యుఎస్ఎఫ్‌డిఎ 9 అభ్యంతరాలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): అరబిందో ఫార్మాకు చెందిన యూనిట్ 4 ఇంజెక్టబుల్ ఉత్పత్తి కేంద్రంపై అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ మండలి (యుఎస్ఎఫ్‌డిఎ) 9 అభ్యంతరాలు వ్యక్తం చేసిం ది. ఫిబ్రవరి 12 నుంచి 20 వరకు హైదరాబాద్ సమీపంలోని పాశమైలారం వద్ద ఉన్న యూనిట్ 4లో ఎఫ్‌డిఎ తనిఖీలు నిర్వహించింది. తనిఖీల సందర్భంగా ఎక్విప్‌మెంట్ నిర్వహణ, పరికరాలకు సంబంధించి శుభ్రత, నిత్యావసరాలు, స్టెరిలిటీ, ఉద్యోగుల శిక్షణ, లాబ్, కంప్యూటర్ కంట్రోల్స్ వంటి వాటికి సంబంధించి తొమ్మిది అభ్యంతరాలను ఎఫ్‌డిఎ లేవనెత్తింది. యూనిట్ 4లో స్టెరైల్ ఇంజెక్టబుల్స్, ఆప్తాలిమిక్స్ ఔషధాలను అరబిందో ఫార్మా ఉత్పత్తి చేస్తోంది. ఎఫ్‌డిఎ లేవనెత్తిన అభ్యంతరాలన్నీ డేటా ఇంటిగ్రిటీకి సంబంధించినవేనని తెలిపింది. ఎఫ్‌డిఎ లేవనెత్తిన అభ్యంతరాలన్నింటికి 15 రోజుల్లో సమగ్రమైన, సంతృప్తికరమైన సమాధానాలను ఇవ్వనున్నట్లు అరబిందో వెల్లడించింది. ప్లాంట్ల తనిఖీల సందర్భంగా గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు సంబంధించి అభ్యంతరాలుంటే యుఎస్ఎఫ్‌డిఎ ఫారమ్ 483 జారీ చేస్తుంది. రెగ్యులేటరీ సంస్థ లేవనెత్తిన అభ్యంతరాలపై సదరు సంస్థ పదిహేను రోజుల్లో ప్రత్యుత్తరం ఇవ్వాల్సి ఉంటుంది.




యుఎస్ విక్రయాల్లో 15 శాతం వాటా

అమెరికా విక్రయాల్లో యూనిట్ 4 వాటా దాదాపు 15 శాతానికి పైగా ఉంది. భవిష్యత్‌లో అమెరికా విక్రయాల్లో ఈ యూనిట్ కీలకంగా ఉంటుందని కంపెనీ భావిస్తోంది. ఎఫ్‌డిఎకు కంపెనీ సమర్పించిన మొత్తం జెనరిక్ ఫైలింగ్స్‌లో ఈ యూనిట్ వాటా మూడో వంతుకు పైగా ఉండటమే ఇందుకు నిదర్శనం. యూనిట్ 4 నుంచి అనుమతుల కోసం దాఖలు చేసిన ఔషధాలు అత్యధిక రాబడులను ఇచ్చేవి కావటం విశేషం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఈ యూనిట్ నుంచి అమ్మకాల 18-18.5 కోట్ల డాలర్లకు ఉంటాయని కంపెనీ అంచనా వేస్తోంది. 2020 మార్చినాటికి అమ్మకాలను 25 కోట్ల డాలర్లకు చేర్చాలని భావిస్తోంది.

పతనమైన షేరు

యూనిట్ 4పై ఎఫ్‌డిఎ అభ్యంతరాలు వ్యక్తం చేయటంతో స్టాక్ మార్కెట్లో అరబిందో షేరు నష్టాలతో ప్రారంభమైంది. మార్కెట్ ప్రారంభంలోనే బలహీనంగా 605.40 రూపాయల వద్ద ప్రారంభమై ఇంట్రాడేలో 5.46 శాతానికి పైగా నష్టపోయి 590 రూపాయల స్థాయికి చేరుకుంది. చివరకు కొంత తేరుకుని 3.74 శాతం నష్టంతో 600.80 రూపాయల వద్ద స్థిరపడింది. కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ 1,365 కోట్ల రూపాయలు నష్టపోయి 35,199.22 కోట్ల రూపాయలకు చేరుకుంది. ఎన్ఎస్ఇలో కంపెనీ షేరు 3.91 శాతం నష్టపోయి 599.70 రూపాయల వద్ద స్థిరపడింది.



బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	31,540	---	---	31,400	30,640
క్రితం ముగింపు	31,520	31,500	31,280	31,400	30,680
22 క్యారెట్లు	29,210	---	---	29,120	29,180
క్రితం ముగింపు	29,180	29,200	28,770	29,120	29,220
వెండి (కిలో)	39,700	---	---	39,800	41,700
క్రితం ముగింపు	39,800	40,000	39,200	39,800	41,600

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	68.00	విజయవాడ	68.00
కరీంనగర్	69.00	గుంటూరు	68.00
వరంగల్	68.00	ఒంగోలు	70.00
మహబూబ్‌నగర్	68.00	చిత్తూరు	60.00
కర్నూలు	68.00	నెల్లూరు	61.00
విశాఖపట్నం	72.00	అనంతపురం	65.00
గోదావరి	68.00		

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.05 నెక్ (100 గుడ్లు)



హైదరాబాద్	345.00	చిత్తూరు	378.00
వరంగల్	347.00	చెన్నై	385.00
విజయవాడ	340.00	నమక్కల్	370.00
గోదావరి	340.00	బెంగళూరు	375.00
విశాఖపట్నం	350.00	ముంబై	390.00

భయపెట్టిన ట్రంప్ వాణిజ్యం



మరో 300 పాయింట్లు దిగజారిన సెన్సెక్స్

ముంబై : ఉక్కు, అల్యూమినియంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీగా సుంకాలు విధించడం వల్ల ప్రపంచ దేశాల్లో వాణిజ్య యుద్ధం చెలరేగవచ్చునన్న భయాలు సోమవారం ఇన్వెస్టర్లను భీతావహులను చేశాయి. అమ్మకాలు హోరెత్తడంతో వరుసగా నాలుగో సెషన్‌లో కూడా ఇండెక్స్‌లు భారీ నష్టాలు చవి చూశాయి. సెన్సెక్స్ రెండు వారాల కనిష్ఠ స్థాయికి దిగజారింది. ప్రధానంగా ట్రంప్ చర్యల భయం వల్ల మెటల్ స్టాక్‌లు యథేచ్ఛగా దిగజారి మార్కెట్‌ను కోలుకోకుండా చేశాయి. ఆసియా దేశాలకు చెందిన ప్రధాన ఇండెక్స్‌లన్నీ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దేశీయంగా సేవల రంగం ఫిబ్రవరిలో ఆరు మాసాల కనిష్ఠ స్థాయికి దిగజారడం కూడా సెంటిమెంట్‌ను ప్రభావితం చేసింది. మెటల్ స్టాక్‌లు భారీ నష్టాల్లో మునిగిపోయినా రూపాయి బలంగా నిలవడం కొంత మేరకు మార్కెట్‌కు మద్దతు ఇచ్చిందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ పరిశోధన విభాగం హెడ్ వినోద్ నాయర్ అన్నారు. మొత్తం మీద సర్వత్రా నిరాశావహమైన వాతావరణంలో ఇంట్రాడేలో 33653.41 పాయింట్లకు దిగజారిన సెన్సెక్స్ చివరికి 300.16 పాయింట్ల నష్టంతో 33746.78 పాయింట్ల వద్ద క్లోజైంది. గత నెల 20వ తేదీ తర్వాత కనిష్ఠ స్థాయి ముగింపు ఇదే. నిఫ్టీ కూడా ఇంట్రాడేలో 10323.90 పాయింట్ల కనిష్ఠ స్థాయికి దిగజారినప్పటికీ తదుపరి స్వల్పంగా కోలుకుని 99.50 పాయింట్ల నష్టంతో 10358.85 పాయింట్ల వద్ద క్లోజయింది. ఫిబ్రవరిలో విదేశీ నిధులు భారీగా తరలిపోవడం, బ్యాంకింగ్ రంగంలో కొనసాగుతున్న సంక్షోభం ఇన్వెస్టర్లను కలవరపెడుతూనే ఉన్నాయని మార్కెట్‌వర్గాలంటున్నాయి.

భారీగా పడిపోయిన మెటల్ షేర్లు

అమెరికాలో ఉక్కు, అల్యూమినియంపై ప్రతిపాదిత దిగుమతి సుంకాల ప్రభావంతో మెటల్ షేర్లు సగటున 3.30 శాతం దిగజారాయి. ఎన్ఎండిసి 5.85 శాతం, నాల్కో 4.98 శాతం, జెఎస్‌డబ్ల్యు స్టీల్ 4.68 శాతం, జిందాల్ స్టీల్ 4.32 శాతం, హిండాల్కో 4.29 శాతం నష్టాలతో అగ్రస్థానంలో నిలిచాయి. సెయిల్ (3.58 శాతం), టాటా స్టీల్ (2.95 శాతం), వేదాంత (2.51 శాతం), హిందుస్థాన్ జింక్ (0.71 శాతం) కూడా నష్టపోయిన షేర్లలో ఉన్నాయి.

- సెన్సెక్స్ షేర్లలో 5.04 శాతం నష్టంతో టాటా మోటార్స్ అగ్రస్థానంలో నిలిచింది. బజాజ్ ఆటో, ఆర్ఐఎల్, కోల్ ఇండియా, ఒఎన్‌జిసి, డాక్టర్ రెడ్డీస్, హెచ్‌యుఎల్, భారతి ఎయిర్‌టెల్, ఐటిసి, ఏషియన్ పెయింట్స్, మారుతి సుజుకీ షేర్లు కూడా నష్టపోయిన వాటిలో ఉన్నాయి.
- ట్రెండ్‌కు భిన్నంగా సన్‌ఫార్మా, టిసిఎస్, మహీంద్రా, ఎస్‌బిఐ మాత్రం లాభాలతో ముగిశాయి.

ఐపిఒకు దేవీ సీ ఫుడ్స్ దరఖాస్తు

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దేవీ సీఫుడ్స్ 900 కోట్ల రూపాయల పబ్లిక్ ఇష్యూ జారీకి అనుమతి కోరుతూ సెబికి దరఖాస్తు చేసింది. ఇష్యూలో భాగంగా కంపెనీ వాటాదారులైన పి బ్రహ్మానందం, పి సూర్యవతి, పి రమాదేవి, ఎన్ నవనీత తమ వాటాలను విక్రయిస్తారని దరఖాస్తులో తెలిపింది. బ్రాండ్ ఇమేజ్ పెంచుకోవడం, ప్రస్తుత షేర్‌హోల్డర్లకు లిక్విడిటీ కల్పించడం ఇష్యూ లక్ష్యాలని తెలిపింది. సముద్ర ఆహార ఉత్పత్తుల తయారీలోని మరో సంస్థ సంధ్య మెరైన్ గత నెలలోనే ఐపిఒకు దరఖాస్తు చేసింది.

మెడ్ జెనోమ్‌లో హెచ్‌డిఎఫ్‌సి పెట్టుబడి

జెనెటిక్ డయాగ్నోస్టిక్స్ విభాగంలోని మెడ్‌జెనోమ్‌లో హెచ్‌డిఎఫ్‌సి 4 కోట్ల డాలర్ల సీరీస్ సి ఫండింగ్‌ను అందించింది. క్లినికల్ జన్యు పరీక్షల మార్కెట్‌ను విస్తరించడానికి, ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో కూడా కార్యకలాపాలు ప్రారంభించడానికి ఈ నిధులు వినియోగించుకోనున్నట్టు మెడ్ జెనోమ్ ప్రకటించింది.

- హిందూజా గ్రూప్‌లోని ప్రధాన కంపెనీ అశోక్ లేలాండ్‌లో 5.97 కోట్ల షేర్లను విక్రయించడం ద్వారా తన వాటా 2.04 శాతం మేరకు తగ్గించుకున్నట్టు జీవిత బీమా రంగంలోని ప్రభుత్వ కంపెనీ ఎల్ఐసి ప్రకటించింది. దీంతో కంపెనీలో ఎల్ఐసి వాటా 5.16 శాతం నుంచి 3.11 శాతానికి తగ్గింది.

కీలక మద్దతు స్థాయికి చేరువలో..

టెక్ వ్యూ

నిఫ్టీ బలమైన రియాక్షన్‌లో ప్రారంభమై కీలక స్థాయి 10300 వరకు దిగజారింది. ఆ స్థాయిలో సుదీర్ఘ కన్సాలిడేషన్ అనంతరం మైనర్ రికవరీ సాధించినా 100 పాయింట్ల నష్టంతో ముగిసింది. మార్కెట్ డౌన్‌ట్రెండ్‌ను కొనసాగిస్తూ 10300 చేరువకు వచ్చింది. మరింత డౌన్‌ట్రెండ్ నివారించుకోవాలంటే ఇక్కడ బౌన్స్‌బ్యాక్ తప్పనిసరి. 100 డిఎంఎకన్నా స్వల్పంగా దిగువకు వచ్చింది.

- మైనర్ అప్‌ట్రెండ్ కోసం మైనర్ ఇంట్రాడే నిరోధం 10430 కన్నా పైన నిలదొక్కుకోవాలి. ప్రధాన మద్దతు స్థాయి 10500. ఆ పైన బలంగా ముగిసినప్పుడే ట్రెండ్‌లో సానుకూలత ఏర్పడుతుంది.
- 10300కన్నా దిగజారితే స్వల్పకాలిక కరెక్షన్ మరింతగా కొనసాగుతుంది. ప్రధాన మద్దతు స్థాయి 10000.
- బ్యాంక్ నిఫ్టీ డే గరిష్ఠ స్థాయిలో ముగిసింది. గత కొద్ది రోజులుగా 24800 వద్ద మద్దతు తీసుకుంటోంది.

మంగళవారం స్థాయిలివే...

నిరోధం : 10430 **మద్దతు :** 10300

■ వి.సుందర్ రాజా

మిడ్‌సెషన్ మెరుగు

ఆస్ట్రో వ్యూ

తిథి: ఫాల్గుణ బహుళ పంచమి **నక్షత్రం:** స్వాతి

ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి నక్షత్ర జాతకులు, వృశ్చిక, మీన రాశులవారు అప్రమత్తంగా ఉండాలి.

నిఫ్టీ: 10358.85 (- 99.50)

ట్రెండ్ మార్పు వేళలు: మధ్యాహ్నం 2.47 గంటలు

ధోరణి: గ్రహగతులను బట్టి నిలకడగా ప్రారంభమై ఉదయం 11 గంటల నుంచి ఒంటి గంట వరకు అదే మెరుగ్గా ట్రేడవుతూ ఆ తర్వాత చివరి ముగింపు వరకు నిస్తేజంగా మారే ఆస్కారం ఉంది.

ట్రేడింగ్ వ్యూహం...

నిఫ్టీ ఫ్యూచర్స్ ఉదయం 11 గంటల సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) పైన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో లాంగ్ పొజిషన్లు తీసుకుని ఒంటి గంట సమయానికి క్లోజ్ చేసుకోవాలి. మధ్యాహ్నం 1.15 గంటల తర్వాత ఎటిపి కన్నా దిగువకు వస్తే షార్ట్ పొజిషన్లు తీసుకుని ముగింపు సమయంలో క్లోజ్ చేసుకోవలసి ఉంటుంది.

నిరోధం: 10400, 10435 **మద్దతు స్థాయిలు:** 10320, 10285

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

గమనిక : ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి www.thefinanciala strologer.blogspot.in



ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో..)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	59.20	68.64
పౌండ్	81.63	94.65
యూరో	72.94	84.59
ఆస్ట్రేలియా డాలర్	45.85	53.07
బహ్రెయిన్ దినార్	160.32	183.72
కువైట్ దినార్	179.56	223.52
ఒమని రియాల్	157.00	179.62
సౌదీ రియాల్	15.74	19.23
సింగపూర్ డాలర్	44.87	53.15
యుఎఇ దిరమ్	16.11	18.83



సెజ్‌ల పాలసీలో మార్పులు

న్యూఢిల్లీ : ప్రత్యేక ఆర్థిక మండలుల (సెజ్) విధానంలో మార్పులు చేయనున్నట్టు కేంద్ర వాణిజ్య మంత్రి సురేశ్ ప్రభు ప్రకటించారు. లోక్‌సభలో ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రభు ఈ విషయం చెప్పారు. ఈ మార్పులు సూచించేందుకు త్వరలో ప్రత్యేక గ్రూపు ఏర్పాటు చేస్తామన్నారు.

ఇరాక్ నుంచి అత్యధిక చమురు దిగుమతి

భారత్‌కు ముడి చమురు ఎగుమతుల్లో ఇరాక్ మళ్లీ మొదటి స్థానానికి చేరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2017-18) మొదటి 10 నెలల్లో ఇరాక్ మన దేశానికి అత్యధికంగా 3.89 కోట్ల టన్నుల ముడి చమురు ఎగుమతి చేసింది. 3.09 కోట్ల టన్నుల ఎగుమతితో సౌది అరేబియా రెండో స్థానంలో, 1.84 కోట్ల టన్నులతో ఇరాన్ తృతీయ స్థానంలో ఉన్నాయి. కేంద్ర పెట్రోలియం మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లోక్‌సభలో ఒక లిఖిత పూర్వక ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం చెప్పారు.

త్వరలో 36 మినరల్ బ్లాక్‌ల వేలం

దేశంలోని వివిధ ప్రాంతాల్లో మరో 36 మినరల్ బ్లాక్‌లను త్వరలో వేలం వేయనున్నట్టు కేంద్ర గనులు, బొగ్గు మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి హరిభాయ్ పార్తిభాయ్ చౌదరి ప్రకటించారు. ప్రస్తుతం ఈ ప్రక్రియ వివిధ దశల్లో ఉందని రాజ్యసభలో ఒక లిఖిత పూర్వక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

రైతుకు మేలు చేసే చర్య

పామాయిల్ దిగుమతి సుంకం పెంపుపై పరిశ్రమ వర్గాల హర్షం



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ముడి పామాయిల్‌తోపాటు రిఫైండ్ పామాయిల్‌పై ప్రభుత్వం దిగుమతి సుంకం పెంచడాన్ని పరిశ్రమ వర్గాలు స్వాగతిస్తున్నాయి.. 'గత ఏడాది ఆగస్టు నుంచి ఇప్పటి వరకు మూడుసార్లు దిగుమతి సుంకం పెంచారు. దీంతో టన్ను ఆయిల్ పామ్ గెలలపై రైతులకు లభించే ధర 6,781 రూపాయల నుంచి 9,000 రూపాయలకు పెరిగింది. దీంతో రైతుల నికర ఆదాయం 33 శాతం పెరిగింది. ప్రభుత్వ తాజా చర్యతో ఆయిల్ పామ్ రైతులకు మరింత ధర లభిస్తుంది' అని ఆయిల్ పామ్ డెవలపర్స్ అండ్ ప్రాసెసర్స్ అసోసియేషన్ (ఒపిడిపిఎ) ప్రెసిడెంట్ సంజయ్ గోయెంకా తెలిపారు. తాజా చర్య రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న ప్రభుత్వ లక్ష్యానికి కూడా దోహదం చేస్తుందని పరిశ్రమవర్గాలు చెబుతున్నాయి. ఈ నెల 1న ప్రభుత్వం ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 30 శాతం నుంచి 44 శాతానికి, రిఫైండ్ పామాయిల్‌పై 40 శాతం నుంచి 54 శాతానికి పెంచింది. సోషల్ వెల్ఫేర్ సర్‌చార్జీని కూడా కలిపితే రిఫైండ్ పామాయిల్‌పై దిగుమతి సుంకం 59.40 శాతం వరకు ఉంటుందని ఒపిడిపిఎవర్గాలు తెలిపాయి.

టన్నుకు రూ.300 వరకు లాభం

ఈ చర్య ఎపి, తెలంగాణలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు టన్ను ఆయిల్ పామ్ గెలలపై రైతులకు అదనంగా 200 రూపాయల నుంచి 300 రూపాయల వరకు లభించే అవకాశం ఉందని పరిశ్రమవర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రస్తుతం టన్ను గెలలపై రైతులకు 9,000 రూపాయల వరకు లభిస్తోంది. అయితే ఇదే సమయంలో పామాయిల్ ఎక్కువగా ఎగుమతి చేసే మలేషియా, ఇండోనేషియా ఎగుమతి సుంకం తగ్గిస్తే మాత్రం మన రైతులకు పెద్దగా ప్రయోజనం ఉండకపోవచ్చని భావిస్తున్నారు. పామాయిల్‌పై భారత్ దిగుమతి సుంకం పెంచినప్పుడల్లా ఈ దేశాలు ఎగుమతి సుంకం తగ్గించి తమ ఎగుమతులు కాపాడుకుంటున్నాయి.

మిగతా వంట నూనెలపైనా పెంచాలి

కేవలం పామాయిల్ దిగుమతులపైనే దిగుమతి సుంకం పెంచడంపై పరిశ్రమవర్గాలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. పెద్ద ఎత్తున దిగుమతవుతున్న సోయా, పొద్దు తిరుగుడు (సన్‌ఫ్లవర్) వంట నూనెలపైనా సుంకం పెంచాలని పరిశ్రమకు ప్రాతినిధ్యం వహించే సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ (ఎస్ఇఎ) ప్రభుత్వాన్ని కోరింది. లేకపోతే రైతుల ఆదాయం రెట్టింపు చేయాలనే ప్రభుత్వ లక్ష్యం కలగానే మిగిలిపోతుందని హెచ్చరించింది. చౌకగా వెల్లువలా వచ్చిపడుతున్న వంట నూనెల దిగుమతులతో దేశంలో నూనె గింజల రైతులకు గిట్టుబాటు ధర కూడా లభించకపోవచ్చని ఆందోళన వ్యక్తం చేసింది.

కిలో రూ.8 వరకు భారం!

పామాయిల్‌పై దిగుమతి సుంకం పెంచడం వల్ల ఆయిల్ పామ్ రైతులకు మేలు జరిగినా.. వినియోగదారులపై మాత్రం పెద్ద మొత్తంలోనే భారం పడే అవకాశం ఉందని అంచనా. 'ధరల పెరుగుదల కిలోకు రూ.8 వరకు ఉంటుంది' అని పేరు చెప్పేందుకు ఇష్టపడని ఒక ప్రముఖ రిఫైనరీ కంపెనీ అధినేత 'ఆంధ్రజ్యోతి బిజినెస్'తో చెప్పారు. దీంతో అల్పాదాయవర్గాలు ఎక్కువగా ఉపయోగించే పామాయిల్ ధర మరింత కొండెక్కనుంది. దేశీయ ఆయిల్ పామ్ పరిశ్రమ వర్గాలు మాత్రం రిటైల్ ధర పెరుగుదల కిలోకు రూ.2-3 మించి ఉండకపోవచ్చని చెబుతున్నారు.



వచ్చే ఏడాది 7.5 శాతం వృద్ధి

రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ అంచనా

ముంబై: వచ్చే ఆర్థిక సంవత్సరం(2018-19)లో దేశ జిడిపి వృద్ధి 7.5 శాతానికి పుంజుకోగలదని దేశీయ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ తాజా నివేదికలో అంచనా వేసింది. ప్రపంచ జిడిపి మెరుగవుతున్న నేపథ్యంలో వినిమయం, విధానపరమైన నిర్ణయాలు దేశీయ వృద్ధిరేటుకు దన్నుగా నిలువనున్నాయని నివేదికలో పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2017-18)లో జిడిపి వృద్ధి 6.5 శాతంగా నమోదు కావచ్చని అంచనా. వచ్చే ఆర్థిక సంవత్సరం వృద్ధి 7-7.5 శాతంగా ఉండవచ్చని 'ఆర్థిక సర్వే-2018' పేర్కొంది. నివేదిక ముఖ్యాంశాలు..

- గత ఏడాది జిఎస్‌టి అమలు, అంతక్రితం సంవత్సరంలో పెద్ద నోట్ల రద్దు కారణంగా కుంటుపడిన వృద్ధిరేటు వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఏడున్నర శాతానికి చేరుకోవచ్చు.
- ప్రధానంగా నాలుగు అంశాలపై (బ్యాంకింగ్ రంగంలో మొండిబకాయిల సమస్య పరిష్కారం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పునరుత్తేజం, నిరంతర సంస్కరణల అమలు, ప్రపంచ ఆర్థిక వృద్ధి) దేశ జిడిపి వృద్ధి పెరుగుదల ఆధారపడి ఉంది.
- మొండిబకాయిల సమస్యతో బ్యాంకింగ్ రంగం తీవ్రంగా సతమతమవుతోంది. మొత్తం రుణాల్లో స్థూల ఎన్‌పిఏలు 10.5 శాతానికి చేరుకున్నాయి. ఈ సమస్య పరిష్కార ప్రక్రియ ప్రారంభంకాకపోతే అర్థవంతక, సుస్థిర వృద్ధి సాధ్యంకాకపోవచ్చు. అయితే, నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) పారదర్శకమైన, నిర్దిష్ట సమయ ప్రక్రియ కొంత ఆశాజనకం.
- మొండిబకాయిల సమస్య పరిష్కారంలో భాగంగా బ్యాంకులకు బకాయిల రికవరీ విషయంలో భారీగా గండిపడే అవకాశం ఉంది. రికవరీ పరిధి, సమయంపై బ్యాంకింగ్ రంగ పునరుద్ధరణ ఆధారపడి ఉంది.
- ఆర్థిక వ్యవస్థలో పరిస్థితులతోపాటు రుణ వితరణ మెరుగైతే కొత్తగా మొండిపద్దుల్లోకి చేరే బకాయిలు తగ్గుముఖం పట్టవచ్చు. అయినప్పటికీ, మార్చి 2019నాటికి ఎన్‌పిఎలు 11 శాతానికి చేరుకోవచ్చని అంచనా.
- గ్రామీణ పునరుత్తేజం, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం భారీగా పెట్టుబడులు పెట్టడం ద్వారా డిమాండ్, ఉద్యోగాల కల్పన పెంపుపై ప్రభుత్వం దృష్టిసారించడం వృద్ధికి దోహదపడనుంది.
- సమర్థవంతంగా జిఎస్‌టి, రెరా చట్టాల అమలు కూడా సుస్థిర వృద్ధిలో కీలకపాత్ర పోషించనుంది.
- జిఎస్‌టి సమస్యలకు సత్వర పరిష్కారంతోపాటు ప్రభుత్వ పెట్టుబడులు తగ్గిన పక్షంలో వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంస్థ అంచనా వేసిన వృద్ధి సాధ్యంకాకపోవచ్చు.

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు BSE

ACI INFOCOM 4.37(4.6)220
ADITYA SPIN. 8(8)335
AGRO TECH FO 652.95(657.9)246
AISHWARYA TE 5.67(5.95)3236
ALPHAGEO (I) 797.55(806.4)1468
ALU FLUORIDE 114.55(114.5)6598
AMAR RAJA BA 804.5(812.7)13420
ANDHRA BANK 44.2(45.2)236332
ANDHRA CEMEN 10.75(10.99)37557
ANDHRA PETRO 57.25(58.75)42372
ANJANI PORTL 188(190)835
ASTRA MICRO 90.3(89.65)35406
AUROB.PHARMA 600.8(624.1)444179
AVANTEL LTD 575.5(560.55)28868
AVANTI FEEDS 2433.6(2431.55)20650
B.N.RATHI SE 42.5(42.55)3094
BALAJI AMINE 624.4(633.25)7331
BAMBINO AGRO 241.1(247.85)138
BARTRONICSIN 13.39(13.23)125891
BHAGIRA.CHEM 304.45(309)1114
BHAGYA INL 46.25(48.05)22023
BHARATFIN 1028.15(1032.35)11867
BNR UDYOG 29(31)347
CAMBRIDGE 76.5(75.2)5553
CAT TECHN. 1.2(1.24)230
CCHHL 13.94(13.98)27569
CCL PRODUCTS 297.5(299.45)7791
CELESTIAL 16.3(16.55)2350
CIL SECURITS 30.35(30.5)172
COROM INTER 554.55(549.8)139172
CUBEX TUBING 25.6(25.9)106
CYBERMATE 3.09(3.1)35735
CYIENT 627.8(633.5)2498
DANLAW TECH. 68.65(69.85)11162
DECAN CEMENT 568(568.15)124
DHAN ROTO SP 54.95(55)3014
DIAMONPOWER 11.78(12.59)111420
DIVI'S LAB. 1010.2(1017.25)42442
DIVYA.GRANIT 93.95(94)23
DQ ENT 13.99(14.22)4613
DR.REDDY'S 2182.45(2228.05)20581
EMPEE SUGARS 3.91(4)7686
EVEREST ORG. 137.6(142.9)361
FACOR ALLOYS 2.93(3.02)362061
FIRSTOBJ 16.5(16.45)4117
GATI LTD. 108.95(111.8)98975
GAYATRI BIO 7.96(8.82)2580
GAYATRI PROJ 210.7(210.7)11454
GENNEX LAB 4.18(4.36)160112
GMR INFRASTR 18.5(18.6)2303502
GODAVARI DRU 34(34.9)4008
GOLDST INFRA 216.95(216.85)38443
GOLDSTONE EN 14.76(15.39)625
GRANULES (I) 113.8(116)106236
GVK POWERINF 15.7(16.5)881589
HBL P SYS 56.65(56.95)196997
HERITGFOOD 690.25(683.95)663
HIND.FLUROCA 11.47(12.07)1
HINDUSTN BIO .7(.7)100
I.C.S.A. IND 3.15(3.11)26505
IKF TECHNO .66(.66)93804
INCAP LTD. 88(91.35)202
IPAPPM 301.15(308.8)15430
IVRCL LTD 4.36(4.44)93082
KAKATIYA CEM 290.05(295.1)2625
KALLAM SPG. 31.3(31.05)61001
KAVERI SEED 487.6(493.5)18464
KCP LTD 122.8(127.75)18057
KERNEX MICRO 42.25(43)4620
KNR CONST 302.05(303.2)10765
KREBS BIOCHM 172.5(175.3)2332
LANCO INFRA 1.25(1.26)1492986
LOKESH MACH 63.05(66.05)29227
LOTUS CHOC 49.5(50.9)1528
MADHUCON PRJ 26.75(27.3)17947
MOLD-TEK TEC 59.9(60)82907
MOSCHIP SEMI 32.2(31.8)29084
MSR INDIA 48.4(50.8)4900
N C L IND. 223.25(233.25)8840
NACLIND 42.2(43.5)8605
NATCO PHARM 757.5(781.7)40793
NCC 126.8(130.55)467930
NEHA INTER. 7.24(6.92)13456
NETTLINX LTD 76.8(77.45)90548
NEULAND LAB. 703.3(714.5)10431
NIHAR INFO 13.33(14.03)100
NILE LTD. 822.1(798.9)5146
NTL 3.8(3.94)2508
OIL COUNTRY 41.1(42.4)3802
PADMALAYA TE 4.58(4.79)3559
PALRED 86.3(87.3)168
PANYAM CEMEN 46.85(47.65)7554
PENNAR STEEL 57.5(58.25)39899
PFL INFOTECH 8(8)6269
PHYTOCHEM I. 63.35(63.25)2005
PITTI LAMIN. 90.55(92.85)7861
POKARNA LTD 206.25(213.05)2824
PRAJAY ENGS. 11.81(11.25)85986
PREMIER EXPL 379.65(387.05)1084
PRISM CEMENT 123.6(126.5)94941
RAIN 369.15(362)651186
RAJ PACKAGIN 36.6(35.8)6247
RAJVIR IND 46(47.2)996
REG.CERAMIC 5.61(5.85)1310
RESTILE CER. 6.6(6.98)6618
SAGAR CEM. 939.85(966.35)184
SAMKRG PIST. 297.9(299.9)3472
SAMPRE NUTRI 53.95(51.4)4917
SANGHI IND. 114.4(117.7)19292
SATVAH.ISPAT 22.35(22.9)17547
SAVEN TECHNO 25.95(25.4)23738
SIBAR AUTO 23.15(22.75)7288
SMPL 1.39(1.39)24317
SMS PHARMACE 86.1(86.2)5340
SREE RAYALA 166.15(170.5)1112
STEEL EXCH 29.1(29.55)42306
SUJANA INDUS .86(.9)3580
SURANATP 5.5(5.5)724
SURYACHAKRA .9(.91)35730
SURYAMBA SP 75.9(76.8)1
SURYLAK.COTT 77.95(78.7)2486
SUVEN LIFE S 187.2(190.55)44093
TAJ GVK HOTL 164.7(164.95)468
TANLA 33.45(35.35)111950
TRANSCORP IN 33.4(33.45)3350
TRANSGENE BI 2.69(2.62)42840
TRANSPORT CO 275.75(271)9645
USHER AGRO 6(6.24)12595
VICEROY HOTE 14.95(15.65)40272
VIJAY TEXTIL 50.45(52.3)3540
VIMTA LABS 203.05(203.8)2920
VIRAT CRANE 55.05(54.3)19315
VIRINCHI 116.85(116.6)90713
VISAKA IND. 693(686)3685
VISTA PHARMA 48.35(50.85)34354
VIVIMED LABS 75.6(77.6)143819
VST INDUS. 3135.35(3172)99
WATERBASE 307.3(312.95)93444
XLENERGY 2.64(2.75)5530
YBRANTDIGI 5.56(5.3)267074
ZEN TECH 130.8(138.5)144751
ZENOTECH 40.85(42.5)16795



కువైత్‌లో ఇళ్లలో కాన్పులు!

పిల్లలకు లభించని గుర్తింపు.. జనన ధ్రువీకరణ, వీసాల్లేక ఇబ్బందులు

స్వదేశానికి రావడానికి ఇక్కట్లు.. ఆంధ్రప్రదేశ్ పిల్లలే అత్యధికం



ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి

కువైత్ ప్రభుత్వం ప్రకటించిన క్షమాభిక్ష పథకం కింద భారత్‌కు వచ్చేయాలని ప్రయత్నిస్తున్న వారికి అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రధానంగా కువైత్‌లో పుట్టి ఎలాంటి గుర్తింపు లేని చిన్నారులు భారత్‌కు తిరిగి రావడం కష్టమవుతోంది. తల్లిదండ్రుల వీసాల గడువు ముగియడం.. కువైత్‌లో చేసుకున్న పెళ్లికి చట్టపరమైన గుర్తింపు లేకపోవడం.. లేదా సహజీవనంతో పిల్లల్ని కనడం వంటి కారణాలతో చిన్నారులకు జనన నమోదు పత్రాలు లభించక క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటున్నారు.

స్వదేశానికి తిరిగి వెళ్లేందుకు ఇప్పటి వరకు 200కు పైగా పిల్లలు దరఖాస్తు చేసుకోగా వారిలో సగం మంది ఒక్క ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారే. వీరిని స్వదేశానికి తీసుకెళ్లడం తల్లిదండ్రులకు, స్థానిక భారత దౌత్యకార్యాలయ అధికారులకు కూడా కష్టతరంగా మారింది. ఈ పరిస్థితిని భారత అధికారులు ఢిల్లీలోని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. వాస్తవానికి భారత జనన, మరణ చట్టం ప్రకారం విదేశాల్లో భారతీయులకు జన్మించిన పిల్లలను ఏడాదిలోపు స్థానిక భారత ఎంబసీల్లో నమోదు చేయించాలి. అలా నమోదు చేసిన దరఖాస్తులను ఎంబసీలు కేంద్ర హోం శాఖకు నివేదిస్తాయి.

ఆస్పత్రుల్లో జన్మించిన వారికే..

కేవలం ఆస్పత్రుల్లో జన్మించినట్లుగా రికార్డులున్న కేసుల్లో మాత్రమే చిన్నారులకు జనన ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని కువైత్ అధికారులు సూచనప్రాయంగా నిర్ణయించారు. కానీ, ఇక్కడ ఇళ్లలో జరిగిన ప్రసవాలే ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. వీసా గడువు ముగిసిన తెలుగువారు కొందరు సాధారణంగా ఆయాల సహాయంతో ఇళ్లలోనే కాన్పులు చేయించుకుంటారు. అధికారులు ప్రస్తుతం ఇలాంటి పిల్లలకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. మరికొన్ని వారాల్లో దీనిపై స్పష్టత వస్తుందని భావిస్తున్నారు. చిన్నారుల జనన గుర్తింపు కేసుల్లో తల్లిదండ్రుల వీసా గడువు ముగియడం, తల్లిదండ్రులిద్దరూ ఆర్టికల్ 20 వీసా శ్రేణి కలిగినవే ఎక్కువగా ఉంటున్నాయి. కువైత్‌లో పని చేస్తున్న ప్రవాసాంధ్రుల్లో ఎక్కువ మంది ఆర్టికల్ 20 వీసా ఉన్నవారే. కువైత్ చట్టం ప్రకారం వీరు పిల్లలను కనడం, పెంచడం నిషిద్ధం. అత్యవసర పరిస్థితుల్లో ప్రసవం జరిగినా పుట్టిన పిల్లలను 2 నెలల్లోపు స్వదేశానికి తీసుకెళ్లాలి. కానీ, ఎక్కువ మంది ప్రవాసాంధ్రులు ఇక్కడే వేర్వేరుగా ఆర్టికల్ 20 వీసా కింద పనిచేస్తూ పిల్లలకు జన్మనివ్వడంతో వారికి చట్టబద్ధత గుర్తింపు కల్పించలేకపోయారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఓ వ్యక్తి ఏకంగా 20 ఏళ్ల పాటు అక్రమంగా ఉండడమేగాక ఎలాంటి గుర్తింపూ లేకుండా పుట్టి పెరిగిన అమ్మాయి పెళ్లికి నిశ్చితార్థం కూడా చేశాడు. ఇక మిగిలిన కేసుల్లో అన్నీ సరిగ్గా ఉన్నా కువైత్ చట్ట గుర్తింపు లేని పెళ్లి చేసుకోవడం లేదా భారతదేశంలో చేసుకొన్న పెళ్లికి తల్లిదండ్రుల పాస్‌పోర్టుల పేర్లలో వ్యత్యాసాలు ఉండడం వంటి కారణాలు ఉండగా.. మరికొందరు సహజీవనం చేస్తూ పిల్లలకు జన్మనిచ్చిన వారూ ఉన్నారు. కువైత్ చట్ట ప్రకారం స్థానికంగా పిల్లలకు జన్మనిచ్చిన విదేశీయులు రెండు నెలల్లోపు వారికి అఖమా(వీసా) కోసం దరఖాస్తు చేసుకోవాలి. కువైత్ ప్రభుత్వం ఇచ్చే జనన ధ్రువీకరణ పత్రం ఆధారంగా భారత ఎంబసీ కూడా సర్టిఫికెట్ జారీ చేస్తుంది. దాని ఆధారంగా భారతీయ పాస్‌పోర్టు కూడా ఇస్తారు. అప్పుడు ఆ పాస్‌పోర్టుపై కువైత్ ప్రభుత్వం హయా అల్ మాలుమాత్ అల్ మదనీ అనే విభాగం ద్వారా అఖమా(రెసిడెన్సీ వీసా)ను జారీ చేస్తుంది.

మలేసియాలో మనోళ్లు

తరాలు గడిచినా తల్లిభాషపై తరగని మమకారం

తెలుగును కాపాడుకునేందుకు నిరంతర కృషి

భారతదేశం తరవాత తెలుగు వారు ఎక్కువగా కన్పించే దేశం మలేసియా. మలేసియాలో తెలుగు వారి కథ నూటాయాభై సంవత్సరాల క్రితం మొదలైంది. వాస్తవానికి తెలుగు నేలతో వారికున్నది బీరకాయ పీచు చుట్టరికమే. వీరిలో చాలా మంది తెలుగు నేలను చూడలేదు. అయినా వారి పేర్లన్నీ తెలుగే, మాటలన్నీ తెలుగే. ఈ మలేసియా తెలుగు వారి కథ తెలుగు జాతికంతటికీ స్ఫూర్తి కలిగించేది, నరనరాల్లో ఆత్మగౌరవాన్ని రగిలించేది.

విద్యావంతులు..

ఒకప్పుడు కార్మికులు, కూలీలుగా పనిచేసిన తెలుగువారు తమ పిల్లలనైనా బాగా చదివించాలని నిర్ణయించుకున్నారట. అందుకే అక్కడ ప్రతి తెలుగింటి నుంచీ.. ప్రొఫెషనల్ కోర్సులు చేసినవారు ఇద్దరు ముగ్గురు కన్పిస్తారు. మలేసియాలో రెండు వేల మంది తెలుగు సంతతి డాక్టర్లు ఉన్నారు. డాక్టర్ల తరవాత మనవాళ్లు ఎక్కువగా కన్పించేది టీచర్లు, లెక్చరర్లు, అడ్వొకేట్లు, ట్యాక్సీలు నడిపేవారు.. హోటళ్లు, పెట్రోల్‌బంకులు, బట్టల దుకాణాలు తదితర వ్యాపారాల్లో స్థిరపడిన వారూ కనిపిస్తారు. అక్కడ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న వాళ్లూ ఉన్నారు. పామొలివ్, రబ్బరు తోటలు నిర్వహిస్తోన్న వ్యవసాయదారులూ కన్పిస్తారు. "పామొలివ్ తోటలు మనతో పాటు చైనీయులకూ ఉన్నాయి. నలభై ఏళ్లుగా కలిసే ఉంటున్నాం, ఒక్క రోజు కూడా చిన్న గొడవ జరగలేదని' మన వాళ్లు చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఆ దేశంలో ఎక్కడికి వెళ్లినా కానీ తమిళ హోటళ్లలో ఆ భాషలో బోర్డులు, కేలండర్లు ఉంటాయి. తెలుగు హోటళ్లలో కొద్ది చోట్ల మాత్రమే మన భాష బోర్డులు కన్పిస్తాయి. 'తెలుగు బోర్డులు పెట్టుకుంటే తమిళ కస్టమర్లు మిస్ అయ్యే అవకాశం లేకపోలేదని' అంటారు యజమానులు. ఆలయాల్లో మాత్రం దీనికి మినహాయింపు ఉంది. ఆయా భాషలకు సంబంధించిన బోర్డులు మాత్రమే కన్పిస్తాయి. వారంలో ఓ సాయంత్రం అక్కడి వారందరూ తమ సమీపంలోని గుడిలో చేరి భజన చేయడం ఓ సంప్రదాయంగా పాటిస్తున్నారు.



మలై, చైనీస్, ఇండియన్, ఇండోనేసియన్ జాతుల మేలుకలయిక మలేసియా. అందుకే అక్కడి ప్రభుత్వం 'మలేసియా.. ట్రూలీ ఏసియా' అంటూ ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తోంది. ఇన్ని జాతులున్నా కూడా 'మాది ఒన్ మలేసియా.. ఒరు మలేసియా.. ఒక్క మలేసియా' అంటూ అక్కడి ప్రధానమంత్రి నజీబ్ రజాక్ వివిధ భాషల్లో గర్వంగా చెప్పడం విశేషం. ప్రధాని నజీబ్‌కి తెలుగు సంతతి వారంటే విశేష అభిమానం. అక్కడి హోమ్ మినిస్టర్ డాక్టర్ అహ్మద్ జాహిద్ హమిది తెలుగు వారికి తండ్రిలాంటి వాడిగా పేరుతెచ్చుకున్నారు. దీనికి కారణం ఆయన నియోజకవర్గం బాగన్ దతూలో తెలుగు సంతతి వారు ఎక్కువగా ఉండడమే. మలేసియాలో దాదాపు 5 లక్షల మంది తెలుగువారుంటారని అంచనా. మన దేశం ఆంగ్లేయుల పాలనలో ఉన్నప్పుడు.. మలేసియాలోని రబ్బరు తోటలు, తగరపు గనుల్లో పనుల కోసం విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం పరిసర జిల్లాల నుంచి అనేక మంది తెలుగువారు ఓడల్లో మలేసియా వెళ్లారు. కౌలాలంపూర్, షా ఆలమ్, రవాంగ్, పెరాక్, బాగన్‌దతూ, తెరంగితాన్, ఇఫో, పెనాంగ్ ఇలా అనేక ప్రదేశాలలో తెలుగు వారు కన్పిస్తారు. 'తెరంగితాన్' అనే పేరు తెలుగు వారి నుంచే ఏర్పడిందట. అక్కడ కూడా తెలుగు అక్షరాలతో బోర్డులు, హోటళ్లు కన్పిస్తాయి. తెలుగు పర్యాటకుల దృష్టిని ఆకర్షిస్తాయి.



తప్పనిసరిగా నేర్చుకోవాలి

సాధారణంగా ఆదివారం అంటే పిల్లలకు ఆటవిడుపు. కానీ మలేసియాలో అలా కాదు. ఉదయమే తెలుగు బడికి వెళ్లాలి. మధ్యాహ్నం 12 గంటల వరకు తరగతుల్లో తెలుగు నేర్చుకోవాలి. ఈ తరగతుల్లో ఐదేళ్ల పిల్లల నుంచి అరవై ఏళ్ల వృద్ధుల వరకూ తెలుగు నేర్చుకుంటూ కనిపిస్తారు. తెలుగు మాట్లాడితే చాలదు రాయడం కూడా నేర్చుకోవాలన్నది వారి తపన. తెలుగుతోపాటు వారికి మలై, ఇంగ్లిష్, అరబిక్, తమిళం కూడా వచ్చి ఉంటాయి. ఇన్ని భాషలు వచ్చినా తమ పిల్లలు తెలుగు కూడా నేర్చుకోవాలని తాపత్రయపడుతున్నారు తల్లిదండ్రులు. 1956లో మలేసియాలో 60 తెలుగు బడులు ఉండేవట. ప్రభుత్వమే వీటిని నిర్వహించేదట. ఇప్పుడు కనీసం ఆప్షనల్ సబ్జెక్టుగా కూడా తెలుగు లేదు. అయినా తెలుగు సంఘం చొరవతీసుకుని వలంటీర్ల సహాయంతో తెలుగు తరగతులను ప్రత్యేకంగా నడిపిస్తోంది. ఏటా 5 వేల మందికి తెలుగు నేర్పించాలని మలేసియా తెలుగు సంఘం లక్ష్యంగా పెట్టుకుంది. తెలుగులో మరిన్ని కోర్సుల కోసం పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీతో అనుబంధం ఏర్పరచుకున్నారు. తమ తల్లి భాషను, సంస్కృతిని పరిరక్షించుకోవడానికి మలేసియా తెలుగువారి కృషి అభినందనీయం.

వీరభద్ర ఆరాధన

పట్టణం ఏదైనా కానీ ప్రతి తెలుగు ఇంటి ముందే ఏకస్తంభం మండపంలో వీరభద్రుడి పటాలను ఉంచి ఆరాధిస్తుంటారు. వాస్తవానికి ఇది చైనీయుల ఆచారం. కానీ మన తెలుగు వారు కూడా పాటిస్తున్నారు. అలాగే ప్రధాన ద్వారం మీద 'శ్రీరామజయం' అనే తెలుగు అక్షరాలున్న బోర్డు కన్పిస్తుంది. ఇక ఇళ్లలో లక్ష్మీదేవి విగ్రహం ఉన్న విద్యుత్ నీటి తొట్టెలు ఆకర్షిస్తాయి. లక్ష్మీ.. తమ ఇళ్లలో సిరులు కురిపిస్తుందని అక్కడివారి నమ్మకం. గోడల మీద తెలుగు సంప్రదాయ పద్ధతిలో జరిగిన పెళ్లి ఫొటోలకు ఫ్రేములు కట్టించి మరీ వేలాడదీసి ఉంచుతారు.

– డి.పి. అనురాధ



దక్షిణ కొరియాలో ఏడాదంతా పండుగలు

దక్షిణ కొరియా అనగానే చాలా మందికి కంప్యూటర్లు, టీవీల టెక్నాలజీ ప్రపంచమే గుర్తుకొస్తుంది. వీటితో పాటుగా దక్షిణ కొరియాలో అపారమైన ప్రకృతి సంపద కూడా ఉంది. ఆ దేశానికి వెళ్లిన పర్యాటకులు అక్కడి ప్రకృతి, సంస్కృతీసంప్రదాయాలను తప్పనిసరిగా పరిశీలించాలి. కొరియాలో రకరకాల గార్డెన్లు ఉంటాయి. వాటిలో ఏడాది పొడుగునా ఏదో ఒక ఫెస్టివల్ జరుగుతూనే ఉంటుంది. బటర్‌ఫ్లై ఫెస్టివల్ నుంచి మడ్ ఫెస్టివల్ దాకా అనేకం జరుగుతాయి. విదేశాల నుంచి వచ్చిన పర్యాటకుల కోసం అక్కడి టూరిస్టు కంపెనీలు వీటికి సంబంధించి ప్రత్యేకంగా టూర్లను ఏర్పాటు చేస్తుంటారు.

అవి తినాల్సిందే..

జపాన్ సుషి, మంగోలియా బార్బెక్యూ, చైనీస్ నూడిల్స్- ఇలా రకరకాల ఆహార పదార్థాలు ప్రపంచంలో ప్రసిద్ధి చెందాయి. కొరియాకు అలాంటి ఆహారం ఏది లేకపోవచ్చు కానీ కొరియా వెళ్లిన వాళ్లందరూ అక్కడ స్థానికంగా దొరికే ఆహారాన్ని తప్పనిసరిగా తినాలి. కొరియన్ ఆహారం చూడటానికి అంత బావుండదు కానీ తింటే చాలా బావుంటుందని ఫుడీలు అంటుంటారు. ఇక కొరియాకు వెళ్లిన మద్యపానప్రియులు అక్కడ దొరికే సోజు (బియ్యంతో తయారు చేసే బీరు)ను తప్పనిసరిగా తాగుతారు. ఇందులో 20 శాతం ఆల్కహాల్ ఉంటుంది. కొరియాలో ఎక్కడకు వెళ్లినా సోజు బార్లే ఎక్కువగా కనిపిస్తాయి.

ఏ దేశంలో ఏముంది? Foreign

సంప్రదాయాలు పాటించండి..

కొరియా ప్రజలు తమ సంప్రదాయాలకు చాలా విలువ ఇస్తారు. వాటిని ఎవరు పాటించకపోయినా ఇబ్బందిగా ఫీలవుతారు. ఉదాహరణకు కొరియాలో అరచేయి పైకి కనిపించేలా సైగ చేస్తే అవమానంగా భావిస్తారు. అందువల్ల వీలైనంత వరకూ అరచేతి ద్వారా సైగలు చేయకుండా ఉంటే మంచిది. కొరియాలో వృద్ధులకు ఎక్కువ గౌరవం ఇస్తారు. బస్సుల్లో మొదటి సగ భాగంలో వారికే సీట్లు కేటాయిస్తారు. వాటిలో ఇతరులు కూర్చుంటే అవమానంగా భావిస్తారు. అలాగే.. కొరియాలోని రెస్టారెంట్లలో టిప్‌లను ఇవ్వటం సంప్రదాయం కాదు. టిప్పులు ఇవ్వొద్దంటూ బోర్డులు కూడా పెడతారు.

– స్పెషల్ డెస్క్



టెక్సాస్ జడ్జి ఎన్నికల బరిలో భారత సంతతి మహిళ

టెక్సాస్‌లోని హ్యారీస్‌కంట్రీ జిల్లా సివిల్ కోర్టు జడ్జి ఎన్నికల్లో.. భారత సంతతికి చెందిన మహిళ శంపా ముఖర్జీ డెమోక్రటిక్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. మంగళవారం ఎన్నికలు జరుగనున్నాయి. ఆమె తల్లిదండ్రులు 1960లో అమెరికాకు వలస వెళ్లారు. హోస్టన్‌లో జన్మించిన శంపా ముఖర్జీ కమ్యూనికేషన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశారు. యూనివర్సిటీ ఆఫ్ హోస్టన్ లా సెంటర్ నుంచి న్యాయవాద పట్టా పొందారు. హోస్టన్ కేంద్రంగా 'హెల్త్ లా అండ్ పాలసీ' జర్నల్‌కు ఎడిటర్‌గా, కిందిస్థాయి కోర్టులో జడ్జిగా పనిచేశారు.



రియాధ్‌లో తెలంగాణ వేదిక వద్ద భారతీయ దౌత్యవేత్త అనిల్ నౌట్యాల్ ఇతర ప్రముఖులు

రియాద్‌లో తెలంగాణ దినోత్సవాలు

(ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి)

సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో అక్కడి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన జనద్రియా ఉత్సవాల్లో ఈసారి భారత్ అతిథి దేశంగా ఉంది. అందులో భాగంగా వివిధ రాష్ట్రాల ఉత్సవాలకు ప్రత్యేకించి ఒకటి, రెండు రోజులను కేటాయించారు. తెలంగాణ ప్రవాసీయుల సంఖ్య ఎక్కువగా ఉన్న నేపథ్యంలో.. తెలంగాణకు ఏకంగా ఐదు రోజులు కేటాయించడం విశేషం. ఈ వేడుకల్లో బతుకమ్మ, చార్మినార్, కాకతీయ ద్వారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సీనియర్ దౌత్యవేత్త అనిల్ నౌట్యాల్, ఇతర భారతీయ సౌదీ అరేబియా అధికారులు, ప్రముఖులు తెలంగాణ వేదికను ఆసక్తిగా తిలకించారు. రియాద్‌లోని తెలంగాణ ప్రముఖులు పొగాకు వేణుమాధవ్, నల్లగొండ మోబీన్, సాదిఖ్, అబ్దుల్ రహమాన్, సోహెబ్, ఖాలీద్, జబ్బార్, షమ్స్, తాహెర్, అజార్, గంభీర్, రాంబాబు తదితరులు కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.

స్కూల్ ఎడ్యుకేషన్

అన్నింటా మేటి... గురుకులాలు



కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా విద్యతోపాటు అన్ని రంగాల్లో విద్యార్థి సమగ్ర అభివృద్ధికి బాటలు వేస్తూ విద్యారంగంలో సరికొత్త ప్రమాణాలు నెలకొల్పుతున్నాయి.. తెలుగు రాష్ట్రాల్లోని గురుకులాలు. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, పోటీ పరీక్షలకు శిక్షణ, క్రీడలకు ప్రాధాన్యం, వసతి, భోజనం వంటి సదుపాయాలను ఉచితంగా కల్పించడమే కాకుండా విద్యార్థులకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించడంలోనూ ముందు నిలుస్తున్నాయి ఈ గురుకులాలు. 2018-19 విద్యా సంవత్సరానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని గురుకులాల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ వెలువడింది. ఈ నేపథ్యంలో గురుకులాల ప్రవేశ ప్రక్రియ, అర్హతలు తదితర అంశాలకు సంబంధించిన వివరాలను చూద్దాం..

తెలంగాణ

తెలంగాణలో మొత్తం 497 గురుకుల పాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో 232 సాంఘిక సంక్షేమ గురుకులాలు, 88 గిరిజన సంక్షేమ గురుకులాలు, 142 బీసీ సంక్షేమ గురుకులాలు, 35 టీఆర్ఈఐఎస్ జనరల్ గురుకులాలు. ఈ పాఠశాలల్లో ఐదో తరగతిలో ప్రవేశానికి ప్రస్తుతం నోటిఫికేషన్ వెలువడింది. వీటిలో స్టేట్ సిలబస్‌ను ఆంగ్ల మాధ్యమంలో బోధిస్తారు.

- అర్హత: 2017-18 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల నుంచి 4వ తరగతి చదువుతుండాలి
- వయసు: ఓసీ, బీసీలైతే 9 నుంచి 11 ఏళ్ల మధ్య ఉండాలి. అంటే సెప్టెంబరు 1, 2007 - ఆగస్టు 31, 2009 మధ్య జన్మించినవాళ్లు అరు లు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 9 నుంచి 13 ఏళ్ల మధ్య వయసులో ఉండాలి. అంటే సెప్టెంబరు 1, 2005 - ఆగస్టు 31, 2009 మధ్య జన్మించినవారు అర్హులు.
- ఆదాయ పరిమితి: తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారయితే రూ.1,50,000, పట్టణ ప్రాంతాల్లో నివసిస్తే రూ.2 లక్షలలోపు ఉండాలి. సైనికోద్యోగుల పిల్లలకు ఆదాయ పరిమితి వర్తించదు.

ప్రవేశం ఇలా

రాత పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు. రాత పరీక్ష 100 మార్కులకు ఉంటుంది. ఆబ్జెక్టివ్ విధానంలో 100 ప్రశ్నలు ఇస్తారు. వీటికి ఓఎంఆర్ షీట్‌పై రెండు గంటల్లో (120 నిమిషాలు) సమాధానాలను గుర్తించాలి. ప్రశ్నపత్రం తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ఉంటుంది. ఇందులో అడిగే సబ్జెక్టులు..

సబ్జెక్ట్	ప్రశ్నలు	మార్కులు
తెలుగు	20	20
ఇంగ్లీష్	25	25
గణితం	25	25
మెంటల్ ఎబిలిటీ	25	25
పరిసరాల విజ్ఞానం	5	5
మొత్తం	**100**	**100**

సీట్ల కేటాయింపు

- పాత జిల్లాలను యూనిట్‌గా చేసుకుని విద్యార్థులను ఎంపికచేస్తారు. ఇందుకోసం పరీక్షలో సాధించిన మార్కులు, స్థానికత, రిజర్వేషన్ విధానం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు.
- సర్వేల్ (నల్గొండ జిల్లా)లోని రీజనల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ పాఠశాల కోసం తెలంగాణలోని 31 జిల్లాలకు చెందిన విద్యార్థులు పోటీపడొచ్చు. ఇందుకు విద్యార్థి ప్రతిభ, రిజర్వేషన్‌ను ప్రాతిపదికగా ఎంచుకుంటారు.
- కొడిపల్లిలో గురుకులంలో కేవలం మత్స్యకార వృత్తికి చెందిన అన్ని వర్గాల పిల్లలకు ప్రవేశం కల్పిస్తారు.

దరఖాస్తు ఇలా

- ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఈ సమయంలో పేరు, పుట్టిన తేదీ, తల్లిదండ్రుల మొబైల్ నంబరు, ఆధార్ నెంబరు, జిల్లా పేరు తప్పులు లేకుండా నమోదు చేసుకోవాలి. దరఖాస్తు సమర్పించిన తర్వాత ఏవైనా తప్పులు దొర్లినట్లు గుర్తించినప్పటికీ మార్పులకు అవకాశం ఉండదు. అందువల్ల అప్‌లోడ్ చేయడానికి ముందే మరోసారి వివరాలు సరిచూసుకోవాలి.
- నెట్ బ్యాంకింగ్ / క్రెడిట్ కార్డ్ / డెబిట్ కార్డ్ ద్వారా ప్రవేశ పరీక్ష ఫీజు రూ. 50 చెల్లించాలి. తరవాత ఒక రిఫరెన్స్ ఐడీ నెంబర్, దరఖాస్తు ఫారం కనిపిస్తుంది. ఆ ఫారంలో అన్ని వివరాలు పూర్తి చేయాలి.
- పరీక్ష తేదీకి పది రోజుల ముందు నుంచి హాల్ టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పూర్తిచేసిన దరఖాస్తు నమూనా కాపీ, హాల్ టికెట్‌ను ప్రింట్ అవుట్ తీసుకొని ప్రవేశ ప్రక్రియ ముగిసే వరకు భద్రపరుచుకోవాలి.
- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేదీ: మార్చి 16, 2018.
- రాత పరీక్ష తేదీ: ఏప్రిల్ 8 (ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 వరకు), 2018.
- వెబ్‌సైట్: http://tgcet.cgg.gov.in

ప్రత్యేకతలు

- గురుకుల పాఠశాలలో సమర్థులైన ఉపాధ్యాయులతో బోధన, అందుకు అవసరమైన మెరుగైన వసతి సౌకర్యాలు ఉంటాయి. పుస్తకాలు, యూనిఫారంతో పాటు పాదరక్షలు, సబ్బు, దువ్వెన, పేస్టు, పీటీ డ్రెస్, ట్రాక్ సూట్, స్పోర్ట్స్ షూస్ ఇలా అవసరమైన సామగ్రి అందజేస్తారు. ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్య, మంచి పౌష్టికాహారం, ఆటపాటల్లో శిక్షణ.. ఇలా విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి దోహదపడేలా ఏర్పాట్లు ఉంటాయి. ఇక్కడి ఉపాధ్యాయులు కేవలం పాఠశాల సమయానికే పరిమితం కాకుండా నిరంతరం విద్యార్థులను పర్యవేక్షిస్తారు. పాఠశాల తరగతులు ముగిసిన తర్వాత ఆటలు, విరామం తర్వాత ఉపాధ్యాయుల పర్యవేక్షణలో స్టడీ అవర్స్ ఉంటాయి. సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవచ్చు. ప్రతి తరగతికీ హౌస్ టీచర్ ఉంటారు. వీరు విద్యార్థుల యోగక్షేమాలు తెలుసుకుంటారు. చదువులో వెనుకబడిన, ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తారు. అలాగే చదువు విషయంలో విద్యార్థులపై ఒత్తిడి ఉండదు.
- ఒలింపియాడ్, ఐఐటీ, నీట్, ఎంసెట్... తదితర పోటీ పరీక్షలకు శిక్షణ అందిస్తారు.
- పాఠ్యాంశాలతోపాటు క్షేత్ర పర్యటనలు, యూత్ పార్లమెంట్, వైజ్ఞానిక ప్రదర్శనలు, క్రీడలు, యోగా, ఫిజికల్ ఎడ్యుకేషన్, మార్షల్ ఆర్ట్స్, లలిత కళలు తదితర అంశాలపై దృష్టి సారిస్తారు.
- లైబ్రరీ, ల్యాబ్స్, కంప్యూటర్ ఎడ్యుకేషన్, డిజిటల్ తరగతులు మొదలైన సౌకర్యాలు ఉంటాయి.
- సెంట్రల్ యూనివర్సిటీలు, ఢిల్లీ యూనివర్సిటీ, నల్సార్, టిస్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో ప్రవేశం పొందేలా గైడెన్స్ ఇస్తారు.
- గురుకుల పాఠశాలలో ప్రవేశం లభిస్తే అయిదో తరగతి నుంచి పదో తరగతి వరకు ఉచితంగా చదువుకోవచ్చు. కార్పొరేట్ పాఠశాలల హవా నడుస్తోన్న ఈ రోజుల్లో గురుకులాలు కూడా మంచి ఫలితాలు సాధిస్తున్నాయి. ఇక్కడి విద్యార్థులు ఎందరో ఉన్నత విద్యాసంస్థల్లో అవకాశాలు సొంతం చేసుకుంటున్నారు. ప్రతి జిల్లాలోనూ బాలబాలికలకు ప్రత్యేకంగా గురుకులాలు ఉన్నాయి.
- ఏ అంశంలోనైనా ప్రత్యేక ప్రతిభ ఉంటే ప్రోత్సహిస్తారు. అందులో రాణించేలా ప్రత్యేక శిక్షణ సైతం అందిస్తారు.
- 21వ శతాబ్దపు సవాళ్లను ఎదుర్కొనేలా విద్యార్థులను తీర్చిదిద్దుతారు.

ఆంధ్రప్రదేశ్

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 308 గురుకుల పాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో 182 సాంఘిక సంక్షేమ గురుకులాలు (బాలయోగి గురుకులాలు), 35 గిరిజన సంక్షేమ గురుకులాలు, 41 బీసీ సంక్షేమ గురుకులాలు, ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్స్ 50. వీటిలో 24820 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ పాఠశాలల్లో ఐదో తరగతిలో ప్రవేశానికి ప్రస్తుతం నోటిఫికేషన్ వెలువడింది. స్టేట్ సిలబస్‌ను ఆంగ్ల మాధ్యమంలో బోధిస్తారు.

- అర్హత: 2017-18 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల నుంచి 4వ తరగతి చదువుతుండాలి.
- వయసు: ఎస్సీ, ఎస్టీ విద్యార్థులైతే సెప్టెంబరు 1, 2005 - ఆగస్టు 31, 2009 మధ్య జన్మించినవారై ఉండాలి. ఓసీ, బీసీ, ఈబీసీ, ఎస్సీ కన్వర్టెడ్ క్రిస్టియన్స్ విద్యార్థులు సెప్టెంబరు 1, 2007 - ఆగస్టు 31, 2009 మధ్య జన్మించాలి.
- ఆదాయం: తల్లిదండ్రులు / సంరక్షకుల వార్షికాదాయం రూ.లక్షలోపు ఉండాలి.

ప్రవేశం ఇలా

రాత పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు. రాత పరీక్ష 50 మార్కులకు ఉంటుంది. ఆబ్జెక్టివ్ విధానంలో 50 ప్రశ్నలు ఇస్తారు. ఆయా జిల్లాల్లో ఎంపిక చేసిన కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తారు. విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న పాఠశాలను పరీక్ష కేంద్రంగా ఎంచుకోవచ్చు. ప్రశ్నపత్రం తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ఉంటుంది. ఇందులో అడిగే సబ్జెక్టులు..

సబ్జెక్ట్	ప్రశ్నలు	మార్కులు
తెలుగు	10	10
ఇంగ్లీష్	10	10
గణితం	10	10
ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ (సైన్స్ + సోషల్)	20	20
మొత్తం	**50**	**50**

ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లో సైన్స్ నుంచి 10, సోషల్ నుంచి 10 ప్రశ్నలు ఇస్తారు.

సీట్ల కేటాయింపు

రాత పరీక్షలో చూపిన ప్రతిభ, రిజర్వేషన్, జిల్లాల ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తారు. బాలురు, బాలికలకు విడిగా మెరిట్ జాబితా సిద్ధం చేస్తారు. విద్యార్థులు రెండేళ్లపాటు 3, 4 తరగతులను (2016-17, 2017-18 విద్యా సంవత్సరాల్లో) చదువుకున్న జిల్లాకు స్థానికులవుతారు. ఆ జిల్లాలోని గురుకులాల్లో ప్రవేశం లభిస్తుంది. కొన్ని గురుకులాలకు మాత్రం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల విద్యార్థులూ పోటీ పడవచ్చు.

దరఖాస్తు ఇలా

ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఒకటి కంటే ఎక్కువ పాఠశాలలకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు రుసుము చెల్లించనవసరం లేదు. అందరూ ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చు. పూర్తిచేసిన దరఖాస్తు నమూనా కాపీ, హాల్ టికెట్‌ను ప్రింట్ అవుట్ తీసుకొని ప్రవేశ ప్రక్రియ ముగిసే వరకు భద్రపరుచుకోవాలి.

- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: మార్చి 20, 2018
- రాత పరీక్ష తేదీ: ఏప్రిల్ 8 (ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 వరకు), 2018.
- ఆన్‌లైన్ అప్లికేషన్ పూర్తిచేసిన తర్వాత హాల్ టికెట్ ప్రింట్ తీసుకుని పరీక్ష కేంద్రానికి వెళ్లొచ్చు.
- వెబ్‌సైట్: https://apgpcet.apcfss.in

దురాచారాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు

భారతదేశంలో పందొమ్మిదో శతాబ్ద ప్రారంభం నాటికి ఉన్నమూఢ విశ్వాసాలు, దురాచారాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు సాంఘిక, సాంస్కృతిక పునరుజ్జీవ ఉద్యమాలు జరిగాయి. ఇలాంటి ఉద్యమాలను నడిపించిన వారిలో కొందరి గురించి తెలుసుకుందాం..

దేవేంద్రనాథ్ ఠాగూర్ (1817 - 1905)


దేవేంద్రనాథ్ ఠాగూర్... రాజా రామ్మోహన్‌రాయ్ ప్రధాన శిష్యుల్లో ఒకడు. ఇతడు తత్వ బోధిని సభను 1839లో కలకత్తాలో స్థాపించాడు. బెంగాలీ భాషలో తత్వ బోధిని అనే పత్రికను కూడా ప్రారంభించాడు. దీని సంపాదకుడు అక్షయ కుమార్ దత్. ఈ పత్రికలో ఈశ్వర చంద్ర విద్యాసాగర్, రాజేంద్రలాల్ మిత్రాలు వ్యాసాలు రాసేవారు. 1840లో తత్వబోధిని పేరుతో పాఠశాలను కూడా నెలకొల్పారు. బ్రహ్మధర్మం అనే గ్రంథాన్ని రచించాడు. ఇది బ్రహ్మ సమాజానికి ప్రామాణిక గ్రంథం. ఇతనికి బ్రహ్మర్షి అనే బిరుదు ఉంది. 1843లో బ్రహ్మసమాజ్ బాధ్యతలను స్వీకరించాడు. 'బ్రహ్మోపాసన' అనే ప్రత్యేక పూజా పద్ధతిని ప్రవేశ పెట్టాడు. కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేశాడు.

బ్రహ్మ సమాజంలో చీలికలు

బ్రహ్మ సమాజంలో కేశవ చంద్ర సేన్ సాంఘిక సంస్కరణలకు ప్రాధాన్యం ఇచ్చాడు. దీంతో 1866లో బ్రహ్మ సమాజంలో చీలికలు వచ్చి సేన్ ఆధ్వర్యంలో భారతీయ బ్రహ్మ సమాజం, దేవేంద్రనాథ్ ఆధ్వర్యంలో ఆది బ్రహ్మ సమాజంగా విడిపోయింది. దేవేంద్ర నాయకత్వంలోని ఆది బ్రహ్మ సమాజం.. బ్రహ్మ సమాజాన్ని హిందూ మతంలో భాగంగా భావించింది.

కేశవ చంద్రసేన్ (1838 - 1884)

కేశవ చంద్ర సేన్ చిన్న వయసులోనే బ్రహ్మ సమాజ నాయకత్వాన్ని స్వీకరించాడు. 1866లో కేశవ చంద్రసేన్ ఆధ్వర్యంలో భారతీయ బ్రహ్మ సమాజ్ సాంఘిక సంస్కరణలకు ప్రాధాన్యం ఇచ్చింది. సేన్ కృషితో బ్రహ్మ సమాజం దక్షిణాదికి వ్యాప్తి చెందింది. సేన్ బాల్య వివాహాలను, పురోహితుల ఆధిపత్యాన్ని ఖండించాడు. వితంతు వివాహాలను ప్రోత్సహించాడు. ఇతని కృషి ఫలితంగా 1872లో స్వదేశీయ వివాహ చట్టం అమల్లోకి వచ్చింది. దీని ద్వారా జరిగే వివాహాలకు కనీస వయసును బాలురకు 18 ఏళ్లు, బాలికలకు 14 ఏళ్లుగా నిర్ణయించారు. చంద్రసేన్ ఏర్పాటు చేసిన సంగత్ సభలో చేరిన వారు మతాన్ని సూచించే గుర్తులను విడనాడి కులాంతర వివాహాలను ప్రోత్సహించాలని సూచించాడు. పరదా పద్ధతిని తొలగించరాదని తెలిపాడు. దీంతో బ్రహ్మ సమాజ్ ఆఫ్ ఇండియా రెండుగా చీలిపోయింది. కేశవ చంద్రసేన్ ఆధ్వర్యంలో నియో బ్రహ్మ సమాజం, శివనాథ శాస్త్రి ఆధ్వర్యంలో సాధారణ బ్రహ్మ సమాజం కొనసాగాయి.



పోటీ పరీక్షల ప్రత్యేకం
హిస్టరీ

కేశవ చంద్రసేన్ నడిపిన పత్రికలు: ❍ సులభ్ సమాచార్ ❍ న్యూడిప్ ❍ ఇండియన్ మిర్రర్ (1861) (భారతీయులు ప్రారంభించిన మొదటి ఆంగ్ల పత్రిక).

ప్రారంభించిన సంస్థలు: ❍ ఇండియన్ రిఫార్మ్ అసోసియేషన్ (భారతీయ సంస్కరణల సంఘం) ❍ నవ విధాన్ సభ ❍ 1860లో సంగత్ సభ

సాధారణ బ్రహ్మ సమాజం: దీన్ని శివనాథశాస్త్రి, ఆనంద మోహన్ బోస్‌లు స్థాపించారు. దక్షిణ భారతంలో సాధారణ బ్రహ్మ సమాజ సిద్ధాంతాలు వ్యాప్తి చెందాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఈ సమాజ సిద్ధాంతాలను కందుకూరి, రఘుపతి వెంకటరత్నం నాయుడు, దేశిరాజు పేద బాపయ్యలు వ్యాప్తి చేశారు. దీనికి రాజమండ్రి కేంద్రంగా ఉండేది. ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ సమాజంలో చేరిన మొదటి వ్యక్తి మన్నవ బుచ్చయ్య పంతులు. అంటరానితనాన్ని నివారించేందుకు ఈ సమాజం తరపున దాస్ ఆశ్రమాన్ని స్థాపించాడు. స్త్రీ విద్య, కరవు నివారణ, అనాథ శరణాలయాలను స్థాపించడం వంటి కార్యక్రమాల ప్రచారానికి తత్వ కౌముది, బ్రహ్మ పబ్లిక్ ఒపీనియన్, ఇండియన్ మెసెంజర్, సంజిబాని, నబ్యా భారత్, ప్రభోస్, మోడరన్ రివ్యూ వంటి పత్రికలను ప్రారంభించారు.

వేద సమాజ్: కేశవ చంద్రసేన్ సహకారంతో మద్రాస్‌లో (1864) సుబ్బరాయలు శెట్టి 'వేద సమాజ్' ఆస్తిక సభను స్థాపించారు. ఇది తత్వబోధిని అనే పత్రికను ప్రచురించింది. వేద సమాజ్ తరవాత దక్షిణ భారత బ్రహ్మ సమాజ్‌గా మారిపోయింది.

ప్రార్థనా సమాజం: కేశవ చంద్రసేన్ సహాయంతో బొంబాయి (1867)లో ఆత్మారాం పాండురంగ ప్రార్థనా సమాజాన్ని స్థాపించారు. ఎంజి రనడే, ఆర్‌జి బండార్కర్‌లు ఇందులో ముఖ్యమైన సభ్యులు. ప్రార్థనా సమాజం ఆధ్వర్యంలో సుబోధ అనే పత్రికను వెలువరించారు. ఈ సమాజం రాత్రి బడులను ఏర్పాటు చేసి వయోజన విద్యకు ప్రాధాన్యం కల్పించింది.



బి.వి. నారాయణరెడ్డి

జాబ్ కార్నర్

ట్రేడ్ అప్రెంటీస్‌లు

నేషనల్ హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌పీసీ) అప్రెంటీస్‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 6
- విభాగాల వారీగా ఖాళీలు: ట్రేడ్ అప్రెంటీస్‌లు - ఎలక్ట్రీషియన్ 1, ఫిట్టర్ 1, సెక్రటేరియల్ అసిస్టెంట్ 1. గ్రాడ్యుయేట్ అప్రెంటీస్‌లు - ఎలక్ట్రికల్ 1, మెకానికల్ 1, సివిల్ 1.
- అర్హత: ట్రేడ్ అప్రెంటీస్‌లకు పదో తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి. గ్రాడ్యుయేట్ అప్రెంటీస్‌లకు సంబంధిత విభాగంలో బిఈ / బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
- వయసు: దరఖాస్తు నాటికి 18 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి.
- స్టయిపెండ్: ట్రేడ్ అప్రెంటీస్‌లకు నెలకు రూ.5,808, గ్రాడ్యుయేట్ అప్రెంటీస్‌లకు నెలకు రూ.4,984.
- ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ట్రేడ్ అప్రెంటీస్‌లకు ఐటిఐ స్కోరుకు 70 శాతం, పదోతరగతి స్కోరుకు 30 శాతం వెయిటేజీ ఇస్తారు.
- దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 19, 2018.
- వెబ్‌సైట్: http://www.nhpcindia.com/

జూనియర్ రీసెర్చ్ ఫెలో

భారత పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని వైల్డ్‌లైఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా - పలు పోస్టుల భర్తీ కోసం దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 9
- పోస్టులు: జూనియర్ రీసెర్చ్ ఫెలో-3, జూనియర్ / సీనియర్ ప్రాజెక్ట్ ఫెలో-2, రీసెర్చ్ అసోసియేట్-1, ప్రాజెక్ట్ అసోసియేట్-1, ఫోరెన్సిక్ రీసెర్చర్-2.
- అర్హత: 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ (బోటనీ / ఫారెస్ట్రీ / ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్ / వైల్డ్ లైఫ్ సైన్సెస్ / జువాలజీ / లైఫ్ సైన్సెస్ / ఫారెస్ట్రీ/ ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్) లేదా పీహెచ్‌డీ (జువాలజీ / ఫిషరీ సైన్స్ / వైల్డ్‌లైఫ్ బయాలజీ / వైల్డ్ లైఫ్ సైన్స్ / ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ / లైఫ్ సైన్సెస్ / ఇన్‌స్ట్రుమెంటేషన్ టెక్నాలజీ / మేనేజ్‌మెంట్) పూర్తి చేసి ఉండాలి.
- వయసు: దరఖాస్తు నాటికి పోస్టును అనుసరించి 28 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
- ఫెలోషిప్: జూనియర్ రీసెర్చ్ ఫెలో, జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో, ఫోరెన్సిక్ రీసెర్చర్ పోస్టులకు నెలకు రూ.25,000; సీనియర్ ప్రాజెక్ట్ ఫెలో నెలకు రూ.28,000; ప్రాజెక్ట్ అసోసియేట్, రీసెర్చ్ అసోసియేట్‌లకు నెలకు రూ.36,000. దీంతోపాటు హెచ్‌ఆర్‌ఏ ఇస్తారు.
- ఎంపిక: రాత పరీక్ష ద్వారా
- రాత పరీక్ష తేదీ: ఏప్రిల్ 8, 2018.
- దరఖాస్తు ఫీజు: రూ.500
- దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
- దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 26, 2018.
- వెబ్‌సైట్: www.wii.gov.in

అంగన్వాడీ టీచర్లు

తెలంగాణ వనపర్తిలోని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ విభాగం - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: అంగన్వాడీ టీచర్, మినీ అంగన్వాడీ టీచర్, హెల్పర్
- అర్హత: పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి.
- వయసు: 21 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: మార్చి 11
- వెబ్‌సైట్: http://wdcw.tg.nic.in

మెయిల్ మోటార్ సర్వీస్

హైదరాబాద్ కోఠిలోని మెయిల్ మోటార్ సర్వీస్ - కాపర్ & టిన్ స్మిత్ (గ్రూప్ సి) పోస్టు భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- వేతనం: నెలకు రూ.19,900
- వయసు: 18 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి.
- అర్హత: ఎనిమిదో తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో టెక్నికల్ సర్టిఫికెట్ ఉండాలి. ఏడాది అనుభవం తప్పనిసరి.
- ఎంపిక: ట్రేడ్ టెస్ట్ ద్వారా
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: మార్చి 31
- చిరునామా: The Manager, Mail Motor Service, Koti, Hyderabad - 500095
- వెబ్‌సైట్: www.indiapost.gov.in


మను భాకర్


రవికుమార్

మను పసిడి గురి

న్యూఢిల్లీ: మెక్సికోలో జరుగుతున్న ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్‌లో భారత షూటర్లు రెండో రోజూ అదరగొట్టారు. హర్యానాకు చెందిన 16 ఏళ్ల మను భాకర్ మహిళల 10మీ. ఎయిర్ పిస్టల్ విభాగంలో స్వర్ణాన్ని సాధించగా, పురుషుల 10మీ. ఎయిర్ రైఫిల్ విభాగంలో రవికుమార్ కాంస్య పతకం కైవసం చేసుకున్నాడు. భాకర్ ఫైనల్స్‌లో స్థానిక క్రీడాకారిణి, ఫేవరెట్ అయిన అలెజాండ్ర జవలను ఓడించి పసిడి పతకం దక్కించుకుంది. 24 షాట్ల ఫైనల్లో మను చివరి షాట్‌కు 10.8 పాయింట్లు సాధించి మొత్తంగా 237.5 పాయింట్లతో అగ్రస్థానం పొందింది. అలెజాండ్ర 237.1 పాయింట్లతో రెండో స్థానానికి పరిమితమయింది. ఫ్రాన్స్‌కు చెందిన సెలిన్ గోబర్‌విల్లె 217 పాయింట్లతో కాంస్యం నెగ్గింది. బ్యూనస్‌ఎయిర్స్‌లో జరిగే 2018 యూత్ ఒలింపిక్స్‌కు ఇటీవలే అర్హత సాధించిన భాకర్ తానాడిన తొలి ప్రపంచకప్‌లో సత్తా చాటింది. అంతకుముందు జరిగిన పురుషుల 10మీ. ఎయిర్ రైఫిల్ పోటీలో రవికుమార్ 226.4 పాయింట్లతో కాంస్యం గెలుచుకున్నాడు. గత ఏడాది మూడు పోటీలలో ఫైనల్స్‌కు చేరినా నిరాశపరిచిన రవికుమార్ ఈ ఏడాది తొలి టోర్నీలోనే పతకంతో మెరిశాడు. ప్రపంచ నెంబర్ వన్, హంగరీకి చెందిన ఇస్త్వాన్ పెని స్వర్ణం, ఆస్ట్రియా షూటర్ అలెగ్జాండర్ స్మిర్ల్ రజతం గెలుచుకున్నారు.



రెండున్నర నెలల వ్యవధిలోనే మరోసారి భారత్, శ్రీలంక మధ్య టీ20 పోరు.. అయితే ఈసారి భారత జట్టులో అంతా కుర్రాళ్లదే హవా.. కోహ్లీ, ధోనీ సహా ఆరుగురు అగ్రశ్రేణి ఆటగాళ్లు లేకపోవడంతో యువ ఆటగాళ్లతో కూడిన ద్వితీయ శ్రేణి జట్టు ముక్కోణపు టోర్నీలో సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. అరుదుగా లభించే ఇలాంటి చాన్స్‌ను రిషభ్ పంత్.. దీపక్ హుడా.. సిరాజ్.. వాషింగ్టన్ సుందర్.. విజయ్ శంకర్.. శార్దుల్ ఠాకూర్ సద్వినియోగం చేసుకునేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. తద్వారా వచ్చే ప్రపంచకప్‌లో చోటు కోసం సెలెక్టర్ల దృష్టిలో పడాలని ఆరాటపడుతున్నారు. అటు తమ రిజర్వ్ బెంచ్ బలమెంతో కూడా తెలిసిపోతుందని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది.

మరోవైపు గతేడాది అన్ని ఫార్మాట్లలో భారత్ చేతిలో చావుదెబ్బ తిన్న శ్రీలంక ఈసారైనా ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటోంది. కానీ సిరీస్‌కు ముందే గాయాలతో కీలక ఆటగాళ్లు దూరమవడం వారిని ఇబ్బందిపెట్టే అంశం. అయినా సొంత గడ్డపై జరుగుతున్న మ్యాచ్‌ల్లో ప్రతాపం చూపిస్తూ బోణీ కొట్టాలనుకుంటోంది.

రాత్రి 7 గంటల నుంచి డీస్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం

కుర్రాళ్లకు భలే చాన్స్!

- నేటి నుంచి ముక్కోణపు టీ20 టోర్నీ
- తొలి మ్యాచ్‌లో శ్రీలంకతో భారత్ పోరు


ప్రాక్టీస్‌లో భారత క్రికెటర్లు

కొలంబో: భారత్, శ్రీలంక జట్ల మధ్య మ్యాచ్ అనగానే ప్రేక్షకులు ఉస్సూరుమంటున్నా కూడా ఈ రెండింటి మధ్య సిరీస్‌లు అలా సాగిపోతూనే ఉన్నాయి. తాజాగా నేటి (మంగళవారం) నుంచి జరిగే ముక్కోణపు సిరీస్‌లో ఈ రెండు జట్లు ప్రారంభ మ్యాచ్‌లో తలపడతున్నాయి. లంకకు స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడిచిన వేళ నిదాహస్ ట్రోఫీ పేరిట ఈ టోర్నీ జరుగుతోంది. మూడో జట్టుగా బంగ్లాదేశ్ ఆడుతోంది. ఒక్కో జట్టు ప్రత్యర్థితో రెండేసి సార్లు తలపడుతుంది. ఇక ఇప్పటికే ఈ సీజన్‌లో భారత్, శ్రీలంక జట్ల మధ్య 18 అంతర్జాతీయ మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో 6 టెస్టులు, 8 వన్డేలు, 4 టీ20లున్నాయి. చివరిసారి ఇక్కడ పర్యటించినప్పుడు భారత జట్టు మూడు ఫార్మాట్లలో కలిపి 9-0తో లంకను చితక్కొట్టింది. ఇప్పుడు సీనియర్లు లేని వేళ రోహిత్ శర్మ నేతృత్వంలో కొత్త కుర్రాళ్లు ఏమేరకు ఆకట్టుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. ఎందుకంటే వారికి ఈ సిరీస్ అత్యంత కీలకం. సీనియర్ జట్టులో పోటీ ఎలా ఉందో వారికి తెలియంది కాదు.. రెగ్యులర్ ఆటగాళ్లు విశ్రాంతి కారణంగా తమకు వచ్చిన సువర్ణావకాశాన్ని రెండు చేతులా పట్టేసుకోవాలని వారి ఆలోచన. రానున్న ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని సెలెక్టర్లు జట్టు కూర్పుపై ఇప్పటి నుంచే దృష్టి పెట్టారు. మిడిలార్డర్, రిజర్వ్ పేసర్ల కోసం వారు ఎదురుచూస్తున్నారు. ఈనేపథ్యంలో బ్యాట్స్‌మెన్, బౌలర్లు తమ ప్రతిభతో వారిని ఆకట్టుకోవాలనుకుంటున్నారు. మరోవైపు జనవరిలో బంగ్లాదేశ్‌లో జరిగిన ముక్కోణపు వన్డే టోర్నీని నెగ్గిన లంక కూడా జోష్‌లో ఉంది. యువ భారత్‌పై పైచేయి సాధించాలని చూస్తోంది.

ఫేవరెట్‌గా భారత్: టోర్నీలో మిగతా రెండు జట్లతో పోలిస్తే భారత్ అత్యంత పటిష్ఠంగా ఉందని చెప్పవచ్చు. జట్టులోని యువ ఆటగాళ్లు ఎప్పుడెప్పుడు బరిలోకి దిగుదామా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వివిధ స్థానాల్లో ఆటగాళ్లను పరీక్షించేందుకు ఇది మంచి అవకాశం. ఓపెనర్లుగా రోహిత్, ధవన్ రానుండగా సురేశ్ రైనా దక్షిణాఫ్రికాలో మూడో నెంబర్ ఆటగాడిగా రాణించాడు. ఈ సిరీస్‌లోనూ దూకుడు కనబరిచి వన్డేల్లోనూ తన స్థానాన్ని పక్కా చేసుకోవాలని అతడి లక్ష్యం. అయితే రోహిత్ సఫారీ టూర్‌లో పెద్దగా ఆకట్టుకుంది లేదు. అందుకే ఉపఖండ పిచ్‌లపై చెలరేగి ఆత్మవిశ్వాసాన్ని పెంచుకునేందుకు ఎదురుచూస్తున్నాడు. నాలుగో నెంబర్‌లో రాహుల్, మనీష్ పాండేల మధ్య పోటీ ఉంటుంది. లేక ఇద్దరూ జట్టులో ఉంటారా అనేది వేచిచూడాలి. ధోనీ లేకపోవడంతో వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్, దినేశ్ కార్తీక్‌లలో ఎవరికి అవకాశం దక్కుతుందనేది ఆసక్తికరం. ఒకవేళ దినేశ్ కార్తీక్ ఈ అవకాశాన్ని దక్కించుకుంటే స్పెషలిస్ట్ బ్యాట్స్‌మన్ స్థానం కోసం రిషబ్ పంత్, దీపక్ హుడా మధ్య పోటీ ఉండనుంది. బౌలింగ్‌లో ఉనాద్కట్, ఠాకూర్ కొత్త బంతిని షేర్ చేసుకోనున్నారు. చాహల్‌తో పాటు అవకాశం దక్కని అక్షర్ పటేల్ స్పిన్నర్లుగా బరిలోకి దిగే చాన్స్ ఉంది. అయితే జట్టు అదనపు పేసర్‌ను కోరుకుంటే సిరాజ్ జట్టులోకి రావచ్చు. ఒకవేళ ఆల్‌రౌండర్ కోసం చూస్తే వాషింగ్టన్ సుందర్ ఆడవచ్చు.

ప్రతీకారమే లక్ష్యంగా..: టోర్నీకి ముందే కెప్టెన్ మాథ్యూస్, గుణరత్నెతో పాటు అరంగేట్ర వన్డేలోనే హ్యాట్రిక్ తీసిన పేసర్ మధుశంక గాయాల కారణంగా తప్పుకొన్నారు. అయితే చాందిమల్ నాయకత్వంలో బరిలోకి దిగుతున్న లంక మిగతా సీనియర్ ఆటగాళ్లతోనే ఆడనుంది. తరంగ, కుశాల్ మెండిస్, పెరీరాలతో కూడిన బ్యాటింగ్ లైనప్ అద్భుతంగానే ఉన్నా నిలడకలేమి వారిని ఇబ్బందిపెడుతోంది. కానీ అనుభవం లేని భారత బౌలర్లపై ఆధిపత్యం చూపాలనుకుంటున్నారు. బౌలింగ్‌లో పేస్ త్రయం లక్మల్, చమీర, షనక సత్తా చూపాలనుకుంటున్నారు. మిస్టరీ స్పిన్నర్ ధనంజయ బంతులకు భారత బ్యాట్స్‌మెన్ ఇబ్బందిపడే అవకాశం ఉంది.


లంక ఆటగాళ్లు

జట్లు (అంచనా)

భారత్: రోహిత్ (కెప్టెన్), ధవన్, రైనా, రాహుల్, మనీష్ పాండే, రిషబ్/దినేశ్ కార్తీక్, వాషింగ్టన్ సుందర్/హుడా, చాహల్, ఠాకూర్, అక్షర్, ఉనాద్కట్.

శ్రీలంక: కుశాల్ మెండిస్, గుణతిలక, కుశాల్ పెరీరా, తరంగ, షనక, తిసార పెరీరా, చాందిమల్ (కెప్టెన్), ధనంజయ, అపోన్సో, లక్మల్, చమీర.

పిచ్, వాతావరణం

ప్రేమదాస మైదానం ఎక్కువగా స్లో పిచ్. అయితే సిరీస్ ఆరంభంలో పేసర్లకు అనుకూలించే అవకాశం ఉంది. ఆకాశం మేఘావృత్తంగా ఉంటుంది.

10 శ్రీలంకతో జరిగిన 14 టీ20 మ్యాచ్‌ల్లో భారత్ 10 నెగ్గింది.

6 ప్రేమదాస మైదానంలో ఆడిన 7 టీ20ల్లో భారత్ ఆరు గెలిచింది.

ఈ బుడ్డోడిని వెతకండి

పాక్ బాలుడి బౌలింగ్‌కు అక్రమ్ ఫిదా



న్యూఢిల్లీ: పాకిస్థాన్‌లోని ఓ ప్రదేశం అది. తన ఇంటి గోడకు ఓ కర్రను ఉంచిన ఒక బుడతడు దానిని లక్ష్యంగా చేసుకొని అదేపనిగా ఎడమచేయితో బంతులు విసరడం ప్రారంభించాడు. అలా ఆ బాలుడు 17 బంతులు వేయగా అందులో ఏడు ఆ కర్రను పడగొట్టాయి. అయితే ఇందులో విశేషం ఏమిటనేగా మీ సందేహం. పదేళ్లు కూడా లేని ఆ బాలుడు అచ్చం 'సుల్తాన్ ఆఫ్ స్వింగ్' వసీం అక్రమ్‌లా బౌలింగ్ చేయడమే. ఒక నిమిషం నిడివి కలిగిన ఈ వీడియోను ఫైజాన్ రంజాన్ అనే యువకుడు ట్విటర్‌లో పోస్ట్ చేశాడు. అది అక్రమ్ దృష్టికి వెళ్లడం దానిని అతడు చూడడం జరిగిపోయాయి. ఆ బాలుడు అచ్చం తనలానే బంతులు విసిరిన తీరుకు వసీం ఫిదా అయ్యాడు. వాటిలో కొన్ని ఇన్‌స్వింగింగ్ బంతులను చూసి అచ్చెరువొందిన అక్రమ్ ఆ బుడతడి గురించి ఆరా తీయాల్సిందిగా ఆదేశించాడు. దేశంలో ప్రతిభావంతులకు కొదవ లేదని, కాకపోతే వారిని వెలికి తీయడమే ముఖ్యమని ఈ సందర్భంగా వసీం పేర్కొన్నాడు. మట్టిలో మాణిక్యాలాంటి ఇలాంటి వారిని వెతికి పట్టుకొని సానపెడితే పాకిస్థాన్ క్రికెట్‌కు తిరుగుండదని కూడా అన్నాడు. ఇక అక్రమ్ భార్య షానేరియా అయితే ఆ బాలుడిని 'మరో వసీం అక్రమ్'గా అభివర్ణించడం విశేషం.

కర్ణాటక బోణీ
దేవ్‌ధర్ ట్రోఫీ

ధర్మశాల: దేవ్‌ధర్ ట్రోఫీలో కర్ణాటక శుభారంభం చేసింది. సోమవారం జరిగిన తమ తొలి మ్యాచ్‌లో కర్ణాటక ఆరు పరుగుల తేడాతో భారత్-బి జట్టును ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన కర్ణాటక.. నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 296 పరుగులు చేసింది. సమర్థ్ (117) సెంచరీతో ఆకట్టుకున్నాడు. ఛేదనలో మనోజ్ తివారి (120) శతకంతో పాటు సిద్దేశ్ లాడ్ (70) హాఫ్ సెంచరీతో పోరాడినా భారత్-బి ఓవర్లన్నీ ఆడి 9 వికెట్లకు 290 పరుగులే చేసి ఓడిపోయింది.

హాకీ అమ్మాయిల శుభారంభం

సియోల్: దక్షిణ కొరియా పర్యటనలో భారత మహిళల హాకీ జట్టు శుభారంభం చేసింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా సోమవారం జరిగిన తొలి పోరులో భారత్ 1-0తో ఆతిథ్య దక్షిణ కొరియాను ఓడించింది. ఐదో నిమిషంలోనే లాల్‌రెమ్సియామి ఏకైక గోల్ కొట్టగా.. ఆపై పదునైన డిఫెన్స్‌తో అమ్మాయిలు విజయాన్ని ఖాతాలో వేసుకున్నారు. దాంతో సిరీస్‌లో 1-0తో నిలిచి ఆత్మవిశ్వాసాన్ని ప్రోది చేసుకున్నారు. మ్యాచ్ ఆసాంతం భారత్ చక్కని ఆటతీరును కనబరిచింది. ప్రత్యర్థి గోల్ పోస్టుపై క్రమం తప్పకుండా దాడి చేయడంతో పాటు డిఫెన్స్‌లో సమష్టిగా రాణించింది. ఈ పోరుతో భారత హాకీ సారథి రాణి రాంపాల్ కెరీర్‌లో 200 మ్యాచ్‌ల మైలురాయిని చేరింది. అలాగే, మోనిక వంద మ్యాచ్‌లను పూర్తి చేసుకోవడం విశేషం.

అజ్లాన్ షాలో ఆసీస్‌తో భారత్ పోరు నేడు

మ.3.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్ -1లో



ఐఫో (మలేసియా): సుల్తాన్ అజ్లాన్ షా కప్‌లో తడబడుతున్న భారత హాకీ జట్టు.. మంగళవారం జరిగే మ్యాచ్‌లో పటిష్ఠ ఆస్ట్రేలియాను ఢీకొననుంది. రెండు మ్యాచ్‌ల్లో ఒక దాంట్లో ఓడి మరో దాన్ని డ్రా చేసుకున్న టీమిండియా ఆరు దేశాల టోర్నీలో ఒక్క పాయింట్‌తో నాలుగోస్థానంలో నిలిచింది. మరోవైపు ఫుల్‌ఫామ్‌లో ఉన్న వరల్డ్ చాంపియన్ ఆసీస్ రెండు మ్యాచ్‌ల్లో నెగ్గి ఆరు పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. మరో ఓటమి ఎదురైతే టీమిండియా ఫైనల్ ఆశలు అడుగంటే ప్రమాదం పొంచి ఉంది. ఈ నేపథ్యంలో ఆసీస్‌పై తప్పక విజయం సాధించాల్సిన పరిస్థితి ఏర్పడింది.



ఐపీఎల్ బడ్జెట్‌లో కోత

ఆరంభ వేడుకల తేదీ మార్చిన సీవోఏ!

న్యూఢిల్లీ: ఐపీఎల్ ప్రారంభ వేడుకలు ఎప్పుడూ ప్రత్యేకమే..! సెలెబ్రిటీలు, తారల ఆటపాటలు, విన్యాసాలతో లీగ్ ఎంతో అట్టహాసంగా మొదలవుతుంది. అయితే ఈసారి ఆరంభం మాత్రం సాదాసీదాగా జరిగే అవకాశాలున్నాయి. ప్రారంభోత్సవానికి సంబంధించిన బడ్జెట్‌లో కమిటీ ఆఫ్ అడ్మినిస్ట్రేటర్స్ (సీవోఏ) రూ. 20 కోట్ల మేర కోత విధించడమే అందుకు కారణం. దీంతోపాటు లీగ్ ప్రారంభోత్సవ తేదీ, వేదికను కూడా మార్చనున్నారు. వాస్తవంగా తొలి మ్యాచ్‌కు ముందు రోజు అంటే.. వచ్చే నెల 6న సీసీఐలో ఆరంభ వేడుక నిర్వహించాలని షెడ్యూల్ ఖరారు చేశారు. కానీ ఆరంభోత్సవాన్ని వచ్చే నెల 7న వాంఖడే స్టేడియంలోనే జరపాలని సీవోఏ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. ఈ వేడుక తర్వాత తొలి మ్యాచ్‌లో ముంబై, చెన్నై తలపడతాయి. ఆరంభ వేడుకల ఖర్చును 50 నుంచి 30 కోట్లకు తగ్గించారని బోర్డు అధికారి ఒకరు తెలిపారు.

సాకర్ సంబరం..ఫ్యాక్టరీలకు గండం!

మాస్కో: ప్రపంచకప్ ఫుట్‌బాల్ సందర్భంగా దేశంలోని పెద్ద ఫ్యాక్టరీలను మూసివేయాలని రష్యా నిర్ణయించింది. ప్రమాదాల నివారణకు, ఉగ్ర దాడులను నిరోధించేందుకు ప్రపంచకప్ పోటీలకు ఆతిథ్యమిచ్చే నగరాల్లోని భారీ కర్మాగారాలను మూసి వేయనున్నారు. ప్రపంచకప్ జూన్ 14న ప్రారంభమై ఐదు వారాలు జరగనుంది. ఇన్ని వారాలపాటు ఫ్యాక్టరీలు మూసివేస్తే తమకు భారీ నష్టం సంభవిస్తుందని యాజమాన్యాలు ఆందోళన చెందుతున్నాయి.

సోనీకి 'ఈసీబీ' ప్రసార హక్కులు

ముంబై: ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) నుంచి భారత ఉపఖండానికి సంబంధించిన మీడియా ప్రసార హక్కులను సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్ దక్కించుకుంది. 2018 నుంచి 2022 వరకూ..ఐదేళ్ల కాలానికి టెలివిజన్, డిజిటల్ ప్రసార హక్కులను సొంతం చేసుకుంది. ఈవిషయాన్ని ఎస్‌పీఎన్ సోమవారం ఇక్కడ వెల్లడించింది. ఈ ఐదేళ్లలో ఇంగ్లండ్‌లో జరిగే 80 మ్యాచ్‌లను భారత్‌తో పాటు, బంగ్లా, పాక్, లంకలో ప్రత్యక్ష ప్రసారం చేయనుంది.



వార్నర్ x డికాక్



- డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్తుండగా తీవ్ర వాగ్వాదం
- సీసీటీవీ వీడియోతో ఆలస్యంగా వెలుగులోకి
- వ్యక్తిగత దూషణే కారణం: స్మిత్, డుప్లెసిస్

డర్బన్: ఆస్ట్రేలియా స్టార్ బ్యాట్స్‌మన్ డేవిడ్ వార్నర్, సౌతాఫ్రికా వికెట్ కీపర్ క్వింటన్ డికాక్ వివాదంలో చిక్కుకున్నారు. వీరిద్దరూ పరస్పరం దూషించుకోవడంతో ఇరుజట్ల మధ్య తొలిటెస్టులో వివాదం రేగింది. నాలుగోరోజు టీ-సెషన్ ముగిశాక డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్తున్న సమయంలో వార్నర్, డికాక్ మధ్య జరిగిన ఈ ఘటన సీసీటీవీలో రికార్డయింది. ఆసీస్ స్థానిక మీడియా ఈ వీడియోను బయటపెట్టడంతో ఆలస్యంగా వెలుగుచూసింది. అంతకుముందు ఏం జరిగిందేమోగానీ.. డ్రెసింగ్ రూమ్‌కు వచ్చేందుకు ఇరుజట్ల ఆటగాళ్లు మెట్లు ఎక్కుతుండగా డికాక్‌ను వార్నర్ ఆవేశంగా దూషించాడు. దీనికి డికాక్ కూడా దీటుగానే సమాధానం ఇచ్చాడు. అయితే, సహచరులు టిమ్ పైన్, ఖవాజా, ఓ అధికారి వారిస్తున్నా వినకుండా వార్నర్.. క్వింటన్‌ను కొట్టేందుకు దూసుకెళ్లాడు. ఈ గొడవ ఎక్కువవడంతో అప్పటికే సఫారీ డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్న ఆ జట్టు కెప్టెన్ డుప్లెసిస్ బయటకు వచ్చాడు. అయినా వార్నర్ వెనక్కుతగ్గలేదు. చివరకు ఆసీస్ కెప్టెన్ స్మిత్ వచ్చి అతణ్ణి డ్రెస్సింగ్ రూమ్‌కు తీసుకెళ్లాడు.

ఇది సరైంది కాదు: వార్నర్, క్వింటన్ స్లెడ్జింగ్ వెనుక ఇద్దరి వ్యక్తిగత దూషణలు ఉన్నాయని ఇరుజట్ల కెప్టెన్లు చెబుతున్నారు. 'డికాక్ వ్యక్తిగతంగా వార్నర్‌ను ఏదో అన్నట్టున్నాడు. దానికి డేవిడ్ ఉద్వేగంగా బదులిచ్చాడు. ఇది ఇరుజట్లకు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాద'ని స్మిత్ పేర్కొన్నాడు. ఇక, మైదానంలో ఆటగాళ్ల ప్రవర్తన బాగుండేలా అంపైర్లు తగిన చర్యలు తీసుకోవాలని డుప్లెసిస్ అన్నాడు. 'రెండు వైపుల నుంచి వ్యక్తిగత విమర్శలు, దూషణలు చోటుచేసుకున్నాయని విన్నా. దీన్ని ఎవరు మొదలు పెట్టారో మాత్రం తెలియదు. ఒకవేళ ఇది మైదానంలోనే ప్రారంభమైతే.. దాన్ని మొగ్గదశలోనే తుంచాల్సింద'ని అభిప్రాయపడ్డాడు.



భార్య గురించి కామెంట్ చేశాడా?

వార్నర్ భార్య కాండిస్‌పై డికాక్ కామెంట్ చేశాడని.. అదే అతని ఆగ్రహానికి కారణమై ఉండొచ్చని ఆసీస్‌కు చెందిన ఒక వెబ్‌సైట్ తెలిపింది. కాండిస్.. ఆసీస్ ప్రొఫెషనల్ ట్రయాథ్లెట్, మోడల్, సర్ఫ్ లైఫ్ సేవర్. వార్నర్‌ను పెళ్లి చేసుకోవడానికి ముందు ఆమె పలువురు స్టార్ ప్లేయర్లతో డేటింగ్ చేసింది. వీటిని దృష్టిలో ఉంచుకొనే డికాక్ ఆమెపై కామెంట్ చేసి ఉంటాడనీ.. ఇదే గొడవకు కారణమై ఉంటుందని ఆ వెబ్‌సైట్ వెల్లడించింది. మొత్తానికి వీళ్లిద్దరి గొడవ ఇరుజట్ల మధ్య అగ్గి రాజేసినట్లయింది. ఈ ఘటనపై విచారణ చేపట్టిన మ్యాచ్ రెఫరీ జెఫ్ క్రోవ్ ఎలాంటి చర్యలు తీసుకుంటాడో చూడాలి. ఈ వివాదంపై ఐసీసీ కూడా ఆరా తీసినట్టు సమాచారం.

ఆసీస్‌దే తొలి టెస్టు

డర్బన్: దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌లో ఆస్ట్రేలియా అద్భుత ఆరంభం దక్కించుకుంది. తొలి టెస్టులో ఆసీస్ 118 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. నాలుగు టెస్టుల సిరీస్‌లో భాగంగా సోమవారం ముగిసిన ఈ మ్యాచ్‌లో ఆసీస్ నిర్దేశించిన 417 పరుగుల లక్ష్య ఛేదనలో 298 రన్స్‌కే కుప్పకూలిన ఆతిథ్య సఫారీ జట్టు ఘోరంగా ఓడిపోయింది. ఓవర్‌నైట్ స్కోరు 293/9తో చివరి రోజు ఆట కొనసాగించిన ఆ జట్టు మరో ఐదు పరుగులు మాత్రమే జోడించి ఆఖరి వికెట్ కోల్పోయింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ 227 పరుగులకు ఆలౌటవగా... తొలి ఇన్నింగ్స్‌లో కంగారులు 351, సఫారీలు 162 రన్స్ చేసిన సంగతి తెలిసిందే. కాగా, రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 9 వికెట్లు తీసిన ఆసీస్ పేసర్ మిచెల్ స్టార్క్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్టు ఈ నెల 9న పోర్ట్ ఎలిజబెత్‌లో మొదలవుతుంది.



వాట్సప్‌లో 'డిలీట్' అవకాశం

68 నిమిషాలకు పెంపు!

లండన్: వాట్సప్‌లో అన్ని సందేశాల్నీ అందరికీ పంపించలేం! స్నేహితులకో ప్రియురాలికో పంపాల్సిన మెసేజ్ పొరపాటున కుటుంబసభ్యులకు పంపేస్తే తలకాయనొప్పే. అలా పొరపాటున ఒకరికి పెట్టబోయి మరొకరికి పెట్టిన మెసేజ్‌లను తొలగించడానికి వాట్సప్ ఇప్పటికే ఒక అవకాశాన్ని అందుబాటులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. దానిప్రకారం.. మనం మెసేజ్ పెట్టిన ఏడు నిమిషాలలోపు డిలీట్ చేసుకునే వెసులుబాటు ఉంది. ఏడు నిమిషాలు దాటితే మాత్రం ఆ అవకాశం లేదు. ఈ గడువును 68 నిమిషాలకు పెంచేందుకు వాట్సప్ సిద్ధమైంది. ప్రస్తుతం బీటావర్షన్‌లో ఈ అప్‌డేట్‌ను పరిశీలిస్తోంది. అంతా అనుకున్నట్టే జరిగితే త్వరలోనే ఈ ఆప్షన్ అందరికీ అందుబాటులోకి వస్తుంది.

సిమ్‌లు, బ్యాంక్ ఖాతాలకు ఆధార్ అనుసంధానం..

ఈ నెల 31 చివరి గడువు



న్యూఢిల్లీ, మార్చి 5: ఇంకా మీ మొబైల్ సిమ్ కార్డులకు, బ్యాంక్ ఖాతాలకు ఆధార్ నంబర్‌ను అనుసంధానం చేయలేదా? అయితే.. ఆలస్యం చేయొద్దు. మార్చి 31 వరకే చివరి గడువు. అనుసంధానం చేయకపోతే .. మీ మొబైల్ నంబర్ పనిచేయదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే 80శాతం బ్యాంక్ అకౌంట్లకు, 60శాతం సిమ్ కార్డులకు ఆధార్ అనుసంధానం పూర్తయిందని యూఐడీఏఐ అధికారులు వెల్లడించారు. మొత్తం దేశవ్యాప్తంగా 109.9కోట్ల బ్యాంకు ఖాతాలు ఉండగా.. అందులో 87కోట్ల ఖాతాలకు అనుసంధానం ప్రక్రియ పూర్తయిందని వివరించారు. సిమ్ కార్డులకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలంటే ఆయా మొబైల్ సర్వీస్ ప్రొవైడర్ల (ఎయిర్‌టెల్, వొడాఫోన్, ఐడియా సెల్యూలార్ వంటివి) అవుట్‌లెట్లను సంప్రదించాలి. లేదంటే మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఇప్పటికే సర్వీస్ ప్రొవైడర్ల నుంచి వచ్చిన మెసేజ్‌లోని టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి గానీ, మెసేజ్ పంపిగానీ.. అనుసంధానం చేసుకోవచ్చు. బ్యాంక్ ఖాతాలకైతే ఆధార్‌ను తీసుకొని ఆయా బ్యాంక్ శాఖలను సంప్రదించాల్సి ఉంటుంది.

ఇకపై 45 కిలోల యూరియా బస్తాలు



న్యూఢిల్లీ, మార్చి 5: వ్యవసాయంలో యూరియా వినియోగాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో 50 కిలోల బస్తాల స్థానంలో.. ఇకపై 45 కేజీల బ్యాగులను విక్రయించనున్నట్లు కేంద్రం తెలిపింది. యూరియా వినియోగాన్ని తగ్గించాలని రైతులకు పదేపదే సూచనలు చేస్తున్నా.. ఆశించిన మార్పులు రాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎరువుల శాఖ అధికారి ఒకరు తెలిపారు. రైతులు బస్తాల లెక్కన యూరియాను వినియోగిస్తారని, ప్రతి బస్తాలో 5 కేజీలను తగ్గించడం వల్ల వినియోగాన్ని తగ్గించినట్లవుతుందని చెప్పారు. కేంద్రం యూరియాపై ఏటా రూ.40 వేల కోట్ల మేర సబ్సిడీని భరిస్తోందన్నారు.

చిక్కుల్లో చిదంబరం

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపాదించింది. 2014 మే 16 వ తేదీన- అంటే లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుగుతున్న రోజున అప్పటి ఆర్థికమంత్రి పి చిదంబరం- ఏడు ప్రముఖ వజ్రాభరణాల కంపెనీలకు ఆ స్కీంను ఉపయోగించుకొనే అవకాశం కల్పించే దస్త్రంపై సంతకం చేశారు. ఆ ఏడు సంస్థల్లో గీతాంజలి గ్రూప్ ఒకటి. కౌంటింగ్ రోజునే చిదంబరం 'ఆ ఆశీర్వాదాన్ని' ఇచ్చారు. ఏంటి దీన్లో మతలబు?" అని కేంద్ర న్యాయశాఖ మంత్రి, బీజేపీ నాయకుడు రవిశంకర్ ప్రసాద్ సూటిగా ప్రశ్నించారు. గీతాంజలి కోసం లాబీ చేసిన వారెవరు, ప్రతిఫలంగా ముట్టినదెంత? అని ఆయన నిలేశారు.

"ఇది చిదంబరం సొంతంగా తీసుకున్న నిర్ణయం అంటే నమ్మలేం. దీనికి ఇతర పెద్దల ఆశీస్సులు కచ్చితంగా ఉండితీరాలి. ఎవరువారు? కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ దీనికి బదులు చెప్పాలి. మే 16నే ఏడు సంస్థలకు ఎందుకు అనుమతి మంజూరు చేశారో రాహుల్, చిదంబరాలిద్దరూ స్పష్టంగా చెప్పాలి" అని రవిశంకర్ ప్రసాద్ నిలదీశారు. "ఆ రోజున ఇలాంటి నిర్ణయం తీసుకోవడం సిగ్గుచేటుకు పరాకాష్ఠ" అని ఆయన తీవ్రస్థాయిలో దుమ్మెత్తిపోశారు. 'చిదంబరం అసలు రంగేంటో ఇప్పటికే బట్టబయలయింది. ఆయన గురించి నిజమేంటో దేశానికి తెలియాలని వారు (కాంగ్రెస్) కోరుతున్నారు. ఇదే నిజం" అని రవిశంకర్ ప్రసాద్ దుయ్యబట్టారు.

"ఇది మాటల చమత్కారమా? అంకెల గారడీయా? ఉద్దేశపూర్వకంగా ఒక సంస్థకు మేలు చేయడమా? జడలు విప్పిన అవినీతా? ఏమనాలో చెప్పండి చిదంబరం గారూ?" అని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. 'మీరు తెచ్చిన ఆ బంగారం దిగుమతి స్కీంను ప్రధాని పదవి చేపట్టిన కొద్ది నెలల్లోనే నరేంద్ర మోదీ రద్దు చేశారు.. అదీ మా నిజాయితీ' అని ఆయన చెప్పుకొచ్చారు. మనీ లాండరింగ్ కేసులో జైలుకెళ్లి సీబీఐ, ఈడీల దర్యాప్తు ఎదుర్కొంటున్న తన కుమారుడు కార్తి విషయంలో చిక్కుల్లో పడ్డ చిదంబరానికి ఇది అనూహ్యంగా వచ్చి తగిలిన మరో దెబ్బ. ఐఎన్ఎక్స్ స్కాంలో సూత్రధారీ, కీలక పాత్రధారి కూడా నాటి ఆర్థికమంత్రి అయిన చిదంబరమేనని సీబీఐ ఇప్పటికే ఆరోపించింది. పార్లమెంట్ బడ్జెట్ మలి విడత సమావేశాల ప్రారంభం రోజునే బీజేపీ ఈ తాజా బాంబు పేల్చడం విశేషం. "ఆర్థికవేత్త ప్రధానిగా చెప్పుకొనే మన్మోహన్‌సింగ్ హయాంలోనే బ్యాంకింగ్ రంగం దారుణంగా దెబ్బతింది. నిరర్థక ఆస్తులు బ్యాంకుల ఖాతా పుస్తకాల్లో వెళ్ళకుండా చేశారు. 2008లో బ్యాంకులిచ్చిన పెద్ద రుణాల మొత్తం రూ 18.06 లక్షల కోట్లుంటే ఆరేళ్ళ కాలంలో అవి రూ 52.15 లక్షల కోట్లకు పెరిగాయని.. మన్మోహన్-చిదంబరాల జమానాలోనే బ్యాంకింగ్ వ్యవస్థ గాడి తప్పింది" అని రవిశంకర్ ప్రసాద్ ఆరోపించారు.





నష్టం 1.3 లక్షల కోట్లు

బంగారం దిగుమతి స్కీం దూరదృష్టి లేకుండా తీసుకున్న నిర్ణయమని కాగ్ 2016లో తన నివేదికలో పేర్కొంది. ఈ స్కీం వల్ల దాదాపు రూ.1.3 లక్షల కోట్ల మేర ఖజానాకు నష్టం వాటిల్లిందని తేల్చింది. పీఏసీ సభ్యుల్లో కొందరు ఈ విషయాన్నే లేవనెత్తారు. వజ్రాల వ్యాపారులకు రూ.60 ఆదాయం సమకూర్చడానికి సర్కారు రూ.221.75 ఖర్చు చేసిందని వివరించారు. "నల్లధనాన్ని మార్చుకోవడం కోసం వజ్రాల వ్యాపారులు స్వేచ్ఛగా చట్టబద్ధంగా మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారు. ఈ విషయం చిదంబరానికి తెలుసు" అని విమర్శించారు.

పీఏసీ సమావేశంలో...

పీఎన్‌బీ స్కాంపై విపక్షాలు ముప్పేటగా దాడి చేస్తున్న సమయంలో ఈ స్కీం వ్యవహారం బీజేపీకి అనుకోకుండా కలిసివచ్చింది. కిందటివారం పార్లమెంట్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశం జరిగింది. పీఏసీకి నేతృత్వం వహిస్తున్న వ్యక్తి బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే. పీఎన్‌బీ వ్యవహారం చర్చకొచ్చినపుడు దూబే- ఈ 80-20 స్కీం గురించి వివరాలు అడిగారు. ఈ స్కీంకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు తనకు సమర్పించాల్సిందిగా ఆయన రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అంతేకాక- ఈ స్కీంకు, పీఎన్‌బీ స్కాంకు మధ్య లింకేమైనా ఉందా ..అన్నది ఆరా తీయమని కోరారు.

ఏంటీ 80:20 స్కీం?

వజ్రాభరణాల వ్యాపారుల లాబీకి తలొగ్గి 2013లో అప్పటి యూపీఏ ప్రభుత్వం బంగారం దిగుమతిపై ఆంక్షలను సడలిస్తూ 80:20 స్కీమును ప్రతిపాదించింది. దీని ప్రకారం ప్రైవేటు సంస్థలు బంగారాన్ని దిగుమతి చేసుకొని అందులో 80 శాతం దేశీయంగా విక్రయించాలి. మిగలిన 20 శాతం తిరిగి ఎగుమతి చేసుకో వచ్చు. అంటే వజ్రాల నగలు తయారు చేసి విదేశాల్లో అమ్ముకోవచ్చు. ఇదీ స్కీం. కానీ ఈ పథకాన్ని కరెంట్ అకౌంట్ లోటు భర్తీకోసం బంగారం దిగుమతిపై ఆంక్షలు విధించాలనుకుంటున్న సమయంలో తేవడం వివాదాస్పదమయ్యింది. ఓ పక్క దేశీయంగా లోటు భర్తీకి చర్యలు తీసుకొంటూనే మరోపక్క ప్రైవేటు సంస్థలకు అనుకూలంగా ఆంక్షలెలా ఎత్తేస్తారని ఆనాడు విపక్షాలు ప్రశ్నించాయి.

సీనియర్ నేతకు 1.8 కోట్లు!

▸▸ కార్తి ఖాతా నుంచి బదలాయింపు

మనీ లాండరింగ్ కేసులో నిందితుడైన కార్తి చిదంబరం చుట్టూ ఈడీ ఉచ్చు బిగుసుకుంటోంది. కార్తి చెన్నైలోని తన బ్యాంకు ఖాతా నుంచి ఒక సీనియర్ రాజకీయ నాయకుడికి రూ.1.80కోట్ల నగదు బదిలీ చేసినట్లు ఈడీ అధికారులు కనుగొన్నారు. ఈ నగదును అందుకున్న నేత దశాబ్దాల తరబడి కేంద్రంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. చెన్నైలోని రాయల్ బ్యాంక్ ఆఫ్ స్కాట్లాండ్ నుంచి 2006-2009 మధ్య కాలంలో ఐదు విడతలుగా కార్తి ఈ డబ్బును పంపించారని వెల్లడించారు.

చిదంబరంపైనే ఎందుకు బీజేపీ గురి?

▸▸ నాడు మోదీ-అమిత్ షాలను ఇబ్బంది పెట్టినందుకేనా?



న్యూఢిల్లీ, మార్చి 5: కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి పి.చిదంబరానికి వరసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఎయిర్‌సెల్-మాక్సిస్ స్కాం, ఐఎన్ఎక్స్ కుంభకోణం, బంగారం దిగుమతి స్కీం స్కాం.. ఇలా ఒకదాని వెనుక మరొకటి ఎందుకు ఆయన మెడకే చుట్టుకొంటున్నాయి? అభిజ్ఞవర్గాల కథనం ప్రకారం చిదంబరం కేంద్రంలో చక్రం తిప్పుతున్న సమయంలో గుజరాత్‌లో అధికారంలో ఉన్నది మోదీ, అమిత్ షాలే. 2002 గోద్రా అల్లర్ల తర్వాత మోదీ రాజకీయంగా తీవ్ర ఇబ్బందులనెదుర్కొన్నారు. ఆ అల్లర్ల కేసుతో పాటు అనేక ఎన్‌కౌంటర్ల కేసులు కూడా ఆయన్ను చుట్టుముట్టాయి. వీటిలో ముఖ్యమైనది ఇష్రత్ జహాన్ అనే 20 ఏళ్ళ యువతితో పాటు మరో నలుగురి కాల్చివేత. ఇక 2005లో ఉగ్రవాది సొహ్రాబుద్దీన్ షేక్ ఎన్‌కౌంటర్ జరగడం అటు అమిత్ షాను కూడా ఇబ్బందుల్లోకి నెట్టింది. వారిద్దరూ ఆ కేసుల నుంచి ఒక పట్టాన బయటపడకుండా చేసినది చిదంబరమేనని బీజేపీ అభిప్రాయం. మోదీ ఓ ఐదారేళ్ళ తరువాత బయటపడ్డా అమిత్ షాకు ఇప్పటికీ విముక్తి లేదు. ఆయన నిందితుడిగా ఉన్న జడ్జి లోయా మృతి కేసును ప్రత్యేక దర్యాప్తు బృందం వేసి సమగ్రంగా విచారణ జరపాలని కాంగ్రెస్ ఈ మధ్యే రాష్ట్రపతిని కూడా కోరింది. ఆర్థిక శాఖతో పాటు మధ్యలో హోంశాఖను కూడా చిదంబరం నిర్వహించారు. ఆ సమయంలోనే అమిత్ షాపై ఉచ్చు బిగించారన్నది బీజేపీ అనుమానం. మంచి న్యాయనిపుణుడు కూడా కావడంతో తప్పించుకోడానికి ఉన్న మార్గాలన్నింటినీ చిదంబరం మూసేశారని ఆ పార్టీ భావిస్తోంది. ఇప్పుడు చిదంబరం లొసుగులు కొన్ని బయట పడుతుండడంతో బీజేపీ ఆయనపై గురిపెట్టడమే కాక కాంగ్రెస్‌నూ ఆత్మరక్షణలో పడేసిందని విశ్లేషకులంటున్నారు. సమాధానం లభించని కొన్ని ప్రశ్నలేంటంటే చిదంరం తీసుకొన్న నిర్ణయాలు కేబినెట్‌కు తెలియవా? సాధారణంగా ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ క్లియరెన్స్ దాటాకే పెద్ద పెద్ద నిర్ణయాలు అమలు జరిగేది. మరి చిదంబరం నాటి ప్రధాని మన్మోహన్‌ను ఏమార్చారా? లేక యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియాకు మన్మోహన్‌కు మధ్య ఉన్న సమాచార లోపాన్ని తెలివిగా క్యాష్ చేసుకోవాలనుకున్నారా? ఇప్పుడీ విషయాలపై బీజేపీ అనుకూల వర్గాలు దాడికి సిద్ధమవుతున్నాయి.

ఈశాన్యంలో మళ్లీ పాగా వేస్తాం: రాహుల్



న్యూఢిల్లీ, మార్చి 5 : ఈశాన్య రాష్ట్రాల్లో తాజాగా వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మంగళవారంట్విటర్‌లో స్పందించారు. ఈశాన్య రాష్ట్రాల్లో మళ్లీ పాగా వేస్తామన్నారు. మేఘాలయ, నాగాలాండ్, త్రిపురలో తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి ప్రజల విశ్వాసాన్ని మళ్లీ చూరగొంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ కోసం శ్రమించిన ప్రతీ కార్యకర్తకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మేఘాలయలో బీజేపీ మోసపూరితంగా అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. అవకాశవాద పొత్తు కుదుర్చుకోవడానికి ఆ పార్టీ భారీగా డబ్బు ఖర్చు చేసిందన్నారు. మేఘాలయలో ప్రజల తీర్పునకు తిలోదకాలు ఇచ్చి బీజేపీ అధికారంలోకి వచ్చిందని రాహుల్ దుయ్యబట్టారు.

బీజేపీ వల్ల ఈశాన్యంలో అస్థిరత: కాంగ్రెస్



బీజేపీది అధికార దాహమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రణ్‌దీప్ సుర్జేవాలా అన్నారు. ఈశాన్య రాష్ట్రాలను అస్థిరపరచి, ప్రజలను మోసం చేసి, అన్యాయంగా బీజేపీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఆ రాష్ట్రాల ప్రజల భద్రత, అభివృద్ధి, శాంతియుత వాతావరణం బీజేపీకి పట్టవని, ఎట్టి పరిస్థితుల్లోనూ, ఎలాగైనా అధికారంలోకి రావాలని బీజేపీ ప్రయత్నించినా ఈశాన్య రాష్ట్రాలను అస్థిరపరచలేరని అన్నారు. త్రిపురలో రాష్ట్ర విభజన డిమాండ్‌తో ఉన్న ఐపీఎఫ్‌టీతో బీజేపీ జతకట్టిందన్నారు. ఇప్పుడు దళితుడు ముఖ్యమంత్రి కావాలని ఐపీఎఫ్‌టీ డిమాండ్ చేస్తోంది. ఆ డిమాండ్‌ను, రాష్ట్ర విభజన డిమాండ్‌ను ప్రధాని మోదీ అంగీకరిస్తారా? అని ఆయన ప్రశ్నించారు.

లెఫ్ట్ అంతరిస్తే భారత్‌కు పెనుముప్పు: జైరాం



వామపక్ష పార్టీలు అంతరిస్తే భారత్‌కు ముప్పు తలెత్తుతుందని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ అన్నారు. భారత్‌లో లెఫ్ట్ పార్టీలు బలంగా ఉండాలన్నారు. రాజకీయంగా మాత్రమే తాము (కాంగ్రెస్, వామపక్షాలు) ప్రత్యర్థులమని, లెఫ్ట్ పార్టీలు అంతరిస్తే దేశం తట్టుకోలేదని జైరాం పేర్కొన్నారు. ప్రజల ఆలోచనలు, అభిరుచులు, సమాజం మారుతున్నందున వామపక్షాలు కూడా తమ వైఖరిని మార్చుకోవాలని ఆయన సూచించారు.

డబ్బు, మీడియా దాడితోనే ఓటమి: మాణిక్



అగర్తలా, మార్చి 5: ఊహకందనంత డబ్బు, మీడియా నిరంతర దాడి వల్లే త్రిపురలో తమ పార్టీ ఓడిపోయిందని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ పేర్కొన్నారు. ఆదివారం పార్టీ పత్రిక గణశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ఈ ఫలితాన్ని ఊహించలేదన్నారు. కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు బీజేపీ చేసిన ప్రయత్నాలను దేశ ప్రజలు గమనించారని తెలిపారు. ఇతర పథకాలతోపాటు ఉపాధి హామీ, హౌసింగ్ పథకాలకూ కేంద్ర నిధులను తగ్గించి రాష్ట్ర ప్రభుత్వాన్ని 'ఆర్థిక దిగ్బంధనం' చేశారని ఆరోపించారు. 'లెఫ్ట్ కార్యకర్తలపై దాడులు, లెఫ్ట్ కార్యాలయాలను తగలబెట్టడం ప్రారంభమైంది. బీజేపీకి ఓట్లేసిన ప్రజలు కూడా ఇప్పుడు ఇలాంటి పరిస్థితులను కోరుకోవడం లేదు. ఈ ఘటనలను ఆపేందుకు బీజేపీ-ఐపీఎఫ్‌టీ నాయకత్వం చర్యలు చేపడుతుందని ఆశిస్తున్నాం' అన్నారు.





నిర్మానుష్యంగా ఉన్న శ్రీనగర్ వీధుల్లో పోలీస్ పహారా.. భద్రతా బలగాలపై రాళ్లు రువ్వి పరుగెడుతున్న ఆందోళనకారులు

కశ్మీర్‌లో అల్లర్లు.. ఆరుగురి కాల్చివేత

▸▸ షోపియన్‌లోనే నలుగురు పౌరులు మృతి

▸▸ ఆర్మీ అధికారులపై కేసు: సుప్రీం స్టే

శ్రీనగర్, మార్చి 5: జమ్మూ కశ్మీర్‌లో మళ్లీ హింస ప్రబలింది. షోపియన్ జిల్లాలో లష్కరే తయాబా ఉగ్రవాదులకు, భద్రతా దళాలకు మధ్య జరిగిన కాల్పుల్లో ఆరుగురు మరణించారు. ఇందులో ఇద్దరు ఉగ్రవాదులు కాగా నలుగురు పౌరులు. ఒక ఉగ్రవాదిని వెంట తీసుకువచ్చినది గౌహర్ అహ్మద్ లోన్ అనే ఎంఫిల్ విద్యార్థి. ఈ ఇద్దరూ చనిపోయారు. పన్నెండేళ్ళ బాలుడు, మరో యువకుడు(22) కూడా ప్రాణాలు కోల్పోయారు. వారందరినీ తీసికెళ్లి కాల్చి చంపేశారని స్థానికులు ఆరోపించారు. అయితే పహ్నూ ఏరియా చెక్‌పోస్టు వద్దకు అతి వేగంగా వస్తున్న రెండు బైక్‌లను చూసి ఆపమని కోరినా ఆపకపోడంతో వాటిని వెంబడించామని సైన్యాధికారులు తెలిపారు. ఆ తరువాత ఓ ఇంటిలో నక్కి కాల్పులు మొదలెట్టారని, ఎన్‌కౌంటర్ 4 గంటల పాటు సాగిందని వివరించారు. ఈ కాల్చివేతపై కశ్మీర్ లోయలో నిరసన ప్రదర్శనలు మిన్నంటాయి. మరోవైపు షోపియన్ జిల్లాలోనే రెండు నెలల కిందట జరిగిన కాల్పుల కేసులో ఆర్మీ అధికారుల మీద కేసు పెట్టడాన్ని సుప్రీం కోర్టు తప్పుబట్టింది. 'వారు సైన్యాధికారులు.. నేరగాళ్లు కాదు' అంటూ వారిపై విచారణను ఏప్రిల్ 24 దాకా నిలుపుదల చేయాలని ఆదేశించింది.

ఆ పాపం నెహ్రూదే.. జిన్నాది కాదు: ఫరూఖ్

మాజీ ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లా సోమవారం ఓ కీలక వ్యాఖ్య చేశారు. దేశాన్ని విభజించిన పాపం జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభ్‌భాయ్ పటేల్, మౌలానా అబుల్ కలాం ఆజాద్‌లదే తప్ప మొహమ్మద్ అలీ జిన్నాది కాదని ఆయన అన్నారు. ముస్లింలు సహా మిగిలిన మైనారిటీలకు ప్రత్యేక ప్రాతినిధ్యం ఉండాలని ఆనాడు కోరారని, కానీ నెహ్రూ తదితరులు తిరస్కరించడం వల్లే జిన్నా ఈ వాదనను పైకి తెచ్చారని ఆయన అన్నారు. దీనిపై బీజేపీ మండిపడింది.

జైషే మహ్మద్ టాప్ కమాండర్ హతం

శ్రీనగర్, మార్చి 5: జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ టాప్ కమాండర్ ముఫ్తీ వకాస్ హతమయ్యాడు. సంజువాన్ సైనిక శిబిరంపై జరిగిన ఉగ్రదాడిలో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న ఇతడ్ని సైన్యం మట్టుబెట్టింది. దక్షిణ కశ్మీర్‌లోని అవంతిపురాలో ఓ ఇంట్లో వకాస్ దాక్కున్నట్లు అందిన పక్కా సమాచారం మేరకు సోమవారం సైనిక బృందాలు, స్థానిక పోలీసు బృందాలు సర్జికల్ ఆపరేషన్ నిర్వహించాయి. ఆ ప్రాంతాన్నంతా తమ ఆధీనంలోకి తీసుకొని ఉగ్రవాదిని కాల్చి చంపేశాయి.



ఉగ్రవాది ముఫ్తీ వకాస్ (ఫైల్)

ఎస్సెస్సీ పేపర్ లీక్‌పై సీబీ'ఐ'!

దర్యాప్తునకు ఆదేశించిన కేంద్ర ప్రభుత్వం.. అభ్యర్థులు ఆందోళనలు విరమించాలి: రాజ్‌నాథ్

న్యూఢిల్లీ, మార్చి 5: స్టాఫ్ సెలెక్షన్ కమిషన్(ఎస్సెస్సీ) పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. సోమవారం కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆందోళన చేస్తున్న అభ్యర్థుల డిమాండ్లను అంగీకరిస్తున్నామని, లీకేజీపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేశామని ప్రకటించారు. వెంటనే ఆందోళనలు విరమించాలని కోరారు. ఎస్సెస్సీ సీజీఎల్(టైర్-2) పరీక్షలు గత ఫిబ్రవరి 17నుంచి 22వరకూ నిర్వహించారు. 21న ఆన్‌లైన్‌లో నిర్వహించిన పేపర్-1 లీక్ అయిందని ఆరోపణలు రావడంతో ఆ పరీక్షను వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ విషయమై ఫిబ్రవరి 27నుంచి వేలాది మంది అభ్యర్థులు కమిషన్ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తున్నారు. అస్తవ్యస్త విధానాలతో, పోటీ పరీక్షల పేరిట నిరుద్యోగులను మోసం చేస్తూ, వారి భవిష్యత్‌తో ఆటలాడుతోందంటూ ఎస్సెస్సీ తీరును ఎండగడుతున్నారు. అలాగే కమిషన్ నిర్వాకంపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ సోషల్ మీడియాలోనూ సందేశాలు వెల్లువెత్తాయి. వీరికి వివిధ పార్టీలు మద్దతు ప్రకటించడంతో కేంద్రం రంగంలోకి దిగింది. కాగా, బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ ఆందోళనకారుల ప్రతినిధులతో కలిసి కమిషన్ ఛైర్మన్ ఆశిమ్ ఖురానాతో ఆదివారం భేటీ అయ్యారు. ప్రశ్నపత్రం లీకేజీ, తదనంతర పరిణామాలపై సీబీఐ దర్యాప్తు జరిపించాలని వారు డిమండ్ చేయగా ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం వారంతా ఇదే విషయమై రాజ్‌నాథ్ సింగ్‌తోనూ చర్చించారు.



స్టాఫ్ సెలక్షన్ కమిటీ పరీక్షకు సంబంధించిన ప్రశ్న పత్రం లీకైందని ఆరోపిస్తూ అలహాబాద్‌లోని ఎస్ఎస్‌సీ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న అభ్యర్థులు



జర్మనీ చాన్స్‌లర్‌గా

మళ్లీ మెర్కెల్

▸▸ నాలుగోసారి అధికార పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమం

బెర్లిన్, మార్చి 5: జర్మనీ చాన్స్‌లర్‌గా వరుసగా నాలుగోసారి ఏంజెలా మెర్కెల్ అధికార పగ్గాలు చేపట్టడానికి మార్గం సుగమమైంది. మెర్కెల్‌తో కలిసి సంకీర్ణం ఏర్పాటుకు సోషల్ డెమొక్రటిక్ పార్టీ (ఎస్పీడీ) ఎట్టకేలకు ముందుకు రావడంతో ఐదు నెలల సందిగ్ధానికి తెరపడింది. మెర్కెల్‌ను మళ్లీ చాన్స్లర్‌గా ఎన్నుకోవడానికి జర్మనీ పార్లమెంట్ మార్చి 14న సమావేశమయ్యే అవకాశం ఉంది. ఆ తర్వాత కొత్త ప్రభుత్వం కొలువుదీరుతుంది. పుష్కర కాలంగా చాన్స్‌లర్‌గా ఉన్న మెర్కెల్ ఈసారే బలహీన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈసారి కూడా ఆమె పూర్తికాలం పదవిలో కొనసాగితే, హెల్మెట్ కోల్ రికార్డును సమం చేసే అవకాశం ఉంది. నిజానికి, గత ఏడాది సెప్టెంబరులో జర్మనీలో ఎన్నికలు జరిగాయి. ప్రధాన పార్టీలైన మెర్కెల్ సారథ్యంలోని క్రిస్టియన్ డెమొక్రాట్లు, ఎస్పీడీకి పూర్తి మెజారిటీ రాలేదు. నాలుగోసారి కూడా మెర్కెల్ సులభంగా గెలుస్తారని అంచనా వేసినా.. ఎన్నికల్లో ఆమె పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది. దాంతో, మహా కూటమి ఏర్పాటుకు ముందుకొచ్చిన మెర్కెల్ వివిధ పార్టీలతో సంప్రదింపులు జరిపారు. అవి విఫలమయ్యాయి. కీలకమైన విదేశాంగ, కార్మిక, ఆర్థిక శాఖలు ఇచ్చేందుకు ఒప్పందం కుదరడంతో మద్దతు ఇచ్చేందుకు ఎస్పీడీ అంగీకరించింది. దాంతో మెర్కెల్ మళ్లీ అధికారం చేపట్టడానికి మార్గం సుగమమైంది.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., at the Aamoda press at Gollapalli road.,Dharmaram(B)Village,Dichpally Mandal, Nizamabad- 503230. Editor: K. Srinivas, Ph. Nos. 08461-245301, 245306. Fax 245307, RNI NO: AP TEL /2004/12975 .Managing Director : Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.